SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

## COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

రావణుడు

అర్కప్రకాశము

Madras, 1914

Record no 1678

# Rāvaṇuḍu

# Arkaprakāśamu

## Madras, 1914

Record no. 1678

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lıngampallı
Hyderabad – 500 044, Andhra Pradesh, Indıa

Bıblıographıc Record Target

రావణుడు

అర్కప్రకాశము / శ్రీరావణునిచే రచించబడినది , డి గోపాలాచార్యులు వ్రాయబడిన 'విద్యోత'మను నాంధ్రటీకతో కూడినది - Madras Ayurvedıc Prıntıng Works 1914

xxxıv 246 4 6 p port 18 cm

Record no 1678

Rāvanudu

Arkaprakāśamu / Śrīrāvanunıcē racıñcabadınadı Dı Gōpālācāryulu vrāyabadına "Vıdyōta'manu nāndhratīkatō kūdınadı - Madras Ayurvedıc Prıntıng Works 1914

xxxıv 246 4 6 p port 18 cm

Record no 1678

35 mm mıcrofilm
Image placement IA (IIA) IB IIB Date filmıng began

1678

వైద్యగ్రంథం

SC No 591

Acc No T94188

Ayurvedasrama Series—7.

# ARKAPRAKASA

A

Treatise on the Pharmacology and Therapeutics of the distillates of various drugs

BY

**RAVANA**

*with a telugu commentary*

**"VIDYOTHA"**

BY

**Vaidyaratna,**

**Ayurvedamarthanda, Bhishangmani,**

**Pandit, D. Gopalacharlu, A.V.S.,**

*Principal, Madras Ayurvedic College and*
*Senior Physician, Madras Ayurvedic Free Dispensary, Madras;*
*Examiner, Mysore Government Ayurveda Vidwat Examinations and of*
*D. A. V. College, Lahore and Ayurveda Mahamandal Allahabad;*
*Examiner & Member, Text Book Committee Delhi Ayurvedic & Unani Tibi College;*
*Member of the "Sree Sayajee Ayurveda Vidya Pitha";*
*Commentator on Susruta, Madhavanidana, Pathyapathya, &c.,*
*Ex President 7th Congress of Aryavaidya Samaj Malabar, 1909, and*
*Ex President Akhila Bharatavarsha Ayurvedic Conferrence Bombay, 1914;*
*and Gold Medallist in the Various Industrial and*
*Agricultural Exhibitions in India.*

**AYURVEDASRAMA, MADRAS.**

**1914.**

Registered Copy right.] [Price Rs. 2-0-0.

MADRAS:

PRINTED AT

**THE AYURVEDIC PRINTING WORKS**

*12 Thambu Chetty Street, George Town.*

AND PUBLISHED FROM

AYURVEDASRAMA, MADRAS.

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాల—౨.

శ్రీమద్ధన్వంతరయేనమః.

శ్రీ రావణునిచే రచించబడిన

# అర్క ప్రకాశము.

ఇది

చెన్నపురి ఆయుర్వేదకాలేజ్ ప్రిన్సిపాలును,
చెన్నపురి ధర్మ ఆయుర్వేద వైద్యశాలా ప్రధాన చికిత్సకులును,
మైసూరు దొరతనమువారియొక్కయు,
పంజాబు డి. ఏ. వి. కాలేజివారియొక్కయు, అల్లహాబాదు
ఆయుర్వేద మహామండలివారియొక్కయు ఆయుర్వేద విద్వత్పరీక్షకులును,
డిల్లి ఆయుర్వేద యూనాని తిబికాలేజియొక్క పఠనగ్రంథ నియమన
సభాసభ్యులును, ఆయుర్వేద విద్వత్పరీక్షకులును,
శ్రీసయాజీ ఆయుర్వేద విద్యాపీఠ సభ్యులును,
సుశ్రుత-మాధవనిదానాది గ్రంథములకు వ్యాఖ్యానకర్తలును,
కేరళ ఆయుర్వేదసమాజ సప్తమ సమ్మేళనాధ్యక్షులుగను,
బొంబాయి అఖిల భారతవర్షీయ ద్వితీయాయుర్వేద సమ్మేళనాధ్యక్షులుగను
నుండినట్టియు,
భరతఖండమందలి దేశీయమహాసభానుబంధముగ జరిగిన
మహాచిత్రవస్తు ప్రదర్శనములలో ననేక స్వర్ణపదకములను బొందినట్టియు,
శ్రీమత్పంచమజార్జి సార్వభౌమునిచే ప్రదత్తమగు
"వైద్యరత్న" బిరుదావళీవిరాజమానులునగు
ఆయుర్వేదమార్తాండ, భిషజ్మణి
పండిత **డి. గోపాలాచార్యులు,** ఎ. వి. ఎస్., గారిచే

విపులముగ విశేషార్థములతో వ్రాయబడిన
"పదార్థ్యోత" మను నాంధ్రటీకతోఁ గూడినది

రిజిష్టర్డు-కాపిరైటు.] ౧౯౧౮. [వెల రూ. ౨-౦-౦.



వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు,
ఏ. వి. ఎస్. అండ్ ఏ. ఎమ్. బి.

SCMC 591
Acc No 19488

# పీఠిక.

శ్రియఃపతియొక్క కరుణావశంబునను ఆంధ్రసోదరుల యభిమాన విశేషంబునను మాగ్రంథమాలయం దింతవరకు నారుగుచ్ఛంబుల బ్రకటించి యుంటిమి. తరువాత నేడవగుచ్ఛంబును బ్రకటింపందలంచి యాయుర్వేద గ్రంథరత్నముల బరిశీలింప నందు "అర్కప్రకాశమను" పేరున వైదిక తాంత్రిక వైద్యపద్ధతుల నూతనసరణిం దెలుపు గ్రంథమొండు మాదృష్టి నాకర్షించినది. ఇందు దోషములనంబరగు వాతపిత్తకఫములును, దూష్యము లనంబడు రసరక్తమాంసాది ధాతువులును, లోహములు మొదలగు ఖనిజములు, ఓషధులను నుద్భిజ్జములు, మృగాదులనంబరగు ప్రాణిజములు మొదలగు నౌషధద్రవ్యములును, దోషదూష్యజన్యమగు రోగములును, ఆయారోగముల నామములును, ఔషధద్రవ్యగణములును, శల్యశాలాక్యాద్యష్టాంగములును, మొదలగు నంశములన్నియు నాయుర్వేదపద్ధతి కెంతమాత్రమును విరుద్ధములు గాక ఔషధవిధానమునందు మాత్రము ప్రాచీనాయుర్వేద సంప్రదాయములగు కల్క, క్వాథ, ఫాంట, హిమ, ఆసవ, అరిష్టాది కల్పనలకంటె మిగుల మార్పునంది "అర్కః" అని సంస్కృతభాషయందును, "అరక్" అను పేరుచే హిందీభాషయందును జెప్పంబడు ద్రవద్రవ్యముయొక్క రూపము ననుసరించి యుండుటచే నియ్యది యాయుర్వేదప్రవర్తకులలో నొకానొక గొప్ప సంస్కర్తచే నేర్పరచబడియుండు పద్ధతియనియు ఇయ్యది యుపయోగమునకు దేబడిన చాల నుపయుక్తముగ నుండుననియు దోచి దీనికి విద్యోతమను నొకసరళమగు టీకనువ్రాసి ప్రచురించితిని.

## గ్రంథకర్తృత్వవిచారము.

మన పూర్వగ్రంథములయందు పీఠిక విపులముగ వ్రాయు నభ్యాసము ప్రాయికముగ లేకపోవుటచేతను చాలగ్రంథములలో పీఠికవలె వ్రాయబడు గ్రంథాదు లేవో కారణములచే సత్యమునకు భిన్నములుగ కూర్పబడుచుండుటచేతను గ్రంథకాలాది నిర్ణయము కేవలమూహాసాధ్యమైయుండును. ప్రస్తుతముగ నీగ్రంథమునకు కర్తయెవరని విచారించునపుడు గ్రంథాదినిబట్టి చూచినచో గర్భభారపరిక్రాంతయగు మండోదరీకన్య తనకు గర్భధారణవలన గలిగిన పీడాధిక్యమును స్వామియగు దశాస్యునకెరిగించి శమనోపాయము నరయవేడుటయు నారాక్షసేశ్వరుడును మున్నొకనాడు తనకును పార్వతికిని కలిగిన ప్రసంగమున నామె యోషధులనుండి యర్కమునుదీయు విధానమును తన కెరిగించిన తెరంగును తన ప్రియసతి కుపదేశించి యామె పీడాహరణోపాయంబు నాచరించెనని యగుపడుచుండుటచేతను శతకాంత గద్యములబట్టియు నీగ్రంథమునకు కర్త లంకాధిపతి రావణాచార్యుడని విదితమగుచున్నది. కాని యిదియంతగ విశ్వాసార్హముగ నగుపడదు. ఏలయన; వసిష్ఠుని ప్రియశిష్యుండును విశ్వామిత్రయాగరక్షణ దక్షుండును దశరథ రాజ ప్రియపుత్రుండునునగు శ్రీరామచంద్రునకు శత్రువై యాతని సమకాలికుడగు రావణాచార్యునిచే రచియింపబడిన ఈగ్రంథము ఋషిశైలికి వ్యతిరిక్తమైయుండుట తటస్థింపదు. మరియు శార్ఙ్గధరాచార్యునిచే క్షయరోగనాశకముగ గ్రహింపబడిన సితోపలాది చూర్ణమును నిందుకైనను భేదములేక క్షయనాశకార్కయోగముగ గ్రహించుటయు నరబ్బివైద్య సంప్రదాయమున ప్రచురప్రచారముగలిగి నవీనులగు భావమిశ్రాదులచే వాడుకలోనికి తేబడిన ఫరంగిరోగము ఫరంగిచెక్క (ద్వీపాంతరవచా), రేవలచిన్ని, కురాసానివోమము, మిరపకాయ, (చంద్రసారము), మాచికాయ, గసగసాలు, గంజాయి, నల్లమందు, మొదలగు వస్తువులును రోగములును దైత్యాధినాథుండగు దశాస్యునిగ్రంథమున వాడబడియుండుటయు సంగతముకాదు. కావున పైసంగతుల విచారించినచో శార్ఙ్గధరభావమిశ్రులకు పిదపనుండు నొకవైద్యశిఖామణి రచించి నవీనతాదోషహానికై రావణాచార్యుని పేరుబెట్టియుండుననియు లేక రావణనామకుడగు మరియొకడు రచించియుండవచ్చుననియు మండోదరీ ప్రియనాథుండగు రావణుడు మాత్రమీగ్రంథమునకు కర్తగాడనియు నిర్ణయింపదగియున్నది. అటుగాక రావణాచార్యకృత యోగాదులనే తరువాతివారగు శార్ఙ్గధర భావమిశ్రాదులు గ్రహించిరని చెప్పినచో యీ యర్కవిధానమును ఆయుర్వేద వైద్యసంప్రదాయ ప్రవర్తకులగు ,ఆత్రేయ చరకాచార్యాదులు విడిచియుండుట బాధించునుగాన నీగ్రంథకర్త యాశ్రీరామచంద్రుని సమకాలికుండగు రాక్షసరాజమూర్ధన్యుండగు లంకాధిపతియైన రావణుండుగాడనుట సుస్పష్టము.



## గ్రంథకర్తృ కాలనిర్ణయము.

మరియు నీతడు భావమిశ్రులకు పిదప నెప్పటివాడని విచారింపగడంగుదము. జగత్ప్రసిద్ధమై 1819వ క్రైస్తవశకాబ్దమునాటికే శ్రీశ్రీరాజా సర్ రాధాకాంతదేవు బహద్దూర్ మహామహునిచే కూర్పబడి ముద్రింపబడిన సంస్కృత శబ్దకల్పద్రుమ మహానిఘంటువునందు అర్కశబ్దప్రస్తావమున అర్కశబ్దమునకు నిర్యాసమని యర్థమువ్రాసి తన్నిర్ధారణకొరకే గ్రంథమునే ప్రమాణముగా గైకొని వరుసవిడువక మూడుశతకముల నుదహరించి తక్కిన భాగమును సంగ్రహముగ చూపియున్నాడు. అట్లు ప్రమాణముగ గ్రహింపదగిన గ్రంథము ఆనిఘంటుకర్తకు పూర్వమొక శతాబ్దమైనను గడచినదిగ నుండవలయును. కావున 1819 వ క్రైస్తవాబ్దమునకు పూర్వమునను 1550 వ క్రైస్తవాబ్దమున నుండిన భావమిశ్రులకు పరమునను ఈగ్రంథము నిర్మితమైయుండును. అనగా నీగ్రంథ రచన ప్రాయికముగ 17 వ శతాబ్దాంతమునగాని 18 వ శతాబ్దాదిని గాని జరిగియుండుననుట నిర్వివాదము.

ఈ గ్రంథమును హిందీటీకతో బొంబాయియందలి శ్రీ వెంకటేశ్వర ముద్రణాలయమున 1907 - వ క్రైస్తవ వత్సరమున ముద్రించినవారు గ్రంథ పీఠికయందు "ఈగ్రంథపు వ్రాతప్రతి విక్రమశకము 1207 సంవత్సరమునకు సరియైన 1156 - వ క్రైస్తవవత్సరమున వ్రాయబడినదొకటి దొరికినదనియు తరువాత దాని ప్రాశస్త్యమును దిలకించి అచ్చుటచ్చుటయందు కొన్ని ప్రతుల నింకను సంపాదించి సవరించి ముద్రించితి"మనియు వ్రాసియున్నారు. వారు వ్రాసినచొప్పున నా కాలమునకే యీగ్రంథము నిర్మితమై ప్రచారము గలిగియుండినచో క్రైస్తవశకము 14-వ శతాబ్దాదియందు మధ్యహిందూస్థానమున నాయుర్వేద సంప్రదాయమును ప్రసరింపజేసిన శార్ఙ్గధరాచార్యుడుగాని క్రైస్తవశకము 16 వ శతాబ్దాదిని వంగదేశ పరిసరముల నతులకీర్తిగణించిన వంగసేనాచార్యుడుకాని వారణాశీప్రాంతములసుప్రసిద్ధుడై వైద్యసంప్రదాయ ప్రవర్తకుడగు 1550-వ క్రైస్తవవత్సర కాలమునాటి భావమిశ్రాచార్యుడు గాని దక్షిణదేశమున మిగులవిఖ్యాతులగు బసవరాజు వల్ల భేంద్రుడు మొదలగు వారలుగాని అర్కసంప్రదాయ ప్రచారమునకు తరువాతివారైనను అర్కసిద్ధాంతముల తమగ్రంథముల వ్రాయుటగాని దానిని గురించి చర్చించుటగాని యేల జరిగించి యుండలేదనుటకు కారణమగుపడదు. పైవిషయములన్నిటిని విమర్శించి చూచినచో భావమిశ్రులు గ్రహించిన అరబ్బివైద్యమందలి యోషధులను ఫిరంగరోగము దానిచికిత్స మొదలగువానిని గూడ స్వీకరించి రోగసామాన్యమును మూలికాదులనుండి యంత్రసాహాయ్యమున దీయబడిన యర్కములచేతనే నివర్తింపంజేయ సమకట్టి యీనవీన సంస్కారమును ప్రచారముంజేయ నిప్పటికి దాదాపు రెండుశతాబ్దములకు పూర్వమొక యౌత్తరాహ వైద్యవిశారదునిచే నీగ్రంథము సమకూర్చబడినదని చెప్పుట కవకాశముకలుగుచున్నది.

## గ్రంథనామము.

ఈ గ్రంథమునకు అర్కప్రకాశమని పేరిడుట కవకాశముగలదా? ఈ గ్రంథకర్తచే నూతనముగ వివరింపబడిన నీద్రవ్యకల్పమునకు అర్కనామము



చెల్లునా? శబ్దకల్పద్రుమాది నిఘంటుకారులు అర్కశబ్దమునకు క్వాథవిశేషమగు నిర్యాసవిశేషమని అర్థమును వ్రాసియున్నారు. దానినిబట్టిచూచినచో ద్రవ్యములనుండి తీయబడు కషాయములలో నీవిధమగు దానికి అర్కమను పేరు కలుగుటచే నట్టియర్కముల వివరించు నీగ్రంథమునకు అర్కప్రకాశమని పేరుండుట యెంతయు తగియున్నది. కాని నిఘంటుకారులందరును అర్కశబ్దమునకు కషాయవిశేషమర్థముగ వ్రాయునపుడు తమ కాధారమగు ప్రమాణముగ నీగ్రంథమునే గ్రహించియున్నారు. కావున ఈగ్రంథమునందలి అర్కశబ్దమున కర్థము నిర్ణయించునపుడు నిఘంటువులను, నిఘంటుకారు లీపదమునకు నిర్యాసమర్థముగ వ్రాయునెడల నీగ్రంథమును ప్రమాణముగ గ్రహించుటచేత పై వ్యుత్పత్తిని గ్రహించునపుడు అన్యోన్యాశ్రయ దోషమగుపడుట నిశ్చయము. అయినను ఒకశబ్దమునకు తద్వాచ్యమర్థముగా గ్రహింపబడునపుడు శబ్దములన్నియు అనుగుణమగు వ్యుత్పత్తినికలిగి యుండవలయునను నిర్బంధము లేదు. అట్టి వ్యుత్పత్తినిగలిగియుండు శబ్దములును కేవల రూఢములగు శబ్దములునుగూడ గలవు. భాషాసామాన్యమున నిట్టివి కొంచెము తక్కువగనున్నను వైద్యాదిసంప్రదాయములకు సంబంధించిన సంజ్ఞాపదము లనేకములుండును. ఇందుకు భాషాసామాన్యమున కుడ్యకుసూలాదిపదములును వైద్యపరిభాషకు సంబంధించిన ఫాంట, కల్క, ఆరనాళ, అరిష్ట, ఆసవాదిపదములును నిదర్శనములు. ఇట్లే యంత్రాదుల సహాయమువలన ద్రవ్యములను శాస్త్రోక్తక్రమమున పరిణతినందించి తీయబడు ద్రవరూపపదార్థమునకే అర్కమను రూఢికలదు. దీనినే గ్రంథకర్త "ద్రవ్యకల్పః పంచధాస్యాత్ కల్కశ్చూర్ణం రసస్తథా। తైలమర్కః క్రమాజ్ఞేయం యథోత్తర గుణాంప్రియే" అని చెప్పియున్నాడు. ఇట్లర్కశబ్దవాచ్యమగు ద్రవ్యకల్పమును వివరించుగ్రంథ మర్కప్రకాశమగుటకాటంకమేమియు కలుగదు. అట్లుగాక అర్కశబ్దమునకు అర్థానుగుణమగు వ్యుత్పత్తియే ఆవశ్యకమయ్యెనేని అదియునంత దుర్లభముగాదు. ఎట్లన్న; చురాదులలోని "అర్క-తపనే" అనుధాతువుపై "అర్క్యతే ఇత్యర్కః" (తపింపజేయబడునుగాన అర్కమనంబడును) అను కర్మవ్యుత్పత్తియందు అచ్

ఘుఞ్ ప్రత్యయములలో నొకటిచేరిన అర్కశబ్దము కషాయార్థకముగ నిష్ప న్నమగును.

## గ్రంథవిషయము.

ఈగ్రంథకర్త తన నూతనసంస్కారమున చరకాద్యాయుర్వేదాచార్యులు జెప్పిన మార్గములనన్నిటి నవలంబించుటయే గాక అధునికాయుర్వేద సంప్రదాయ సంస్కర్తలలో గణనీయుడగు భావమిశ్రాచార్యులు పాశ్చాత్య అరబ్బువైద్యములనుండి గ్రహించిన నఖచికిని, రేవలచిన్ని, మాచికాయ, మిరపకాయ, పారసీకవస మొదలగునవియు పాశ్చాత్య వైద్యపుంగవులచే నిరూపింపంబడిన పరంగరోగమును తన్నాశకమగు పరంగిచెక్కనుకూడ గ్రహించియున్నాడు. మరియు ప్రాచీనాయుర్వేదాచార్యుల సరళిని గ్రహించినవాడయ్యును అందు కొంత స్వతంత్రమునుకూడ నాయాశతకములయందు జూపియున్నాడు. వానిలో కొన్నిటినిమాత్ర మిందు కనబరచెదను.

అందు ప్రథమశతకమున నోషధిభేదముల వివరించుతరి ప్రాచీనులు నిరూపించినట్లు ఓషధులు, వనస్పతులు, వీరుధులు, వృక్షములు అను నాలుగు విధములుగగాక లతలలోభేదమగు ప్రసరములను ప్రత్యేకముగ జెప్పుచు ఓష ధులు అయిదువిధములుగ దెలిపియున్నాడు.

మరియు నోషధుల నౌషధరూపముగ నుపయోగించుటకై కల్పితములగు కల్క, క్వాథ, హిమ, ఫాంట, స్వరసములను నైదింటికిని మారుగ ద్రవ్య కల్పము, కల్క, చూర్ణ, స్వరస, తైల అర్కములని నైదువిధముల నిరూపించుచు నందు అర్కమునకు నుత్తమగుణము నుపపాదించియున్నాడు. అర్కయంత్రనిర్మాణమున కనుకూలమగు మృత్తికను, యీక్రింద చూపబడిన విధముగనుండు యర్కయంత్రస్వరూపమును వర్ణించియున్నాడు.

## అర్కయంత్రము.






ప్రక్కపటమున నారవసంఖ్యచే చూపబడినది యంత్రముయొక్క మొదటి భాగమగు పాత్రము. అర్కముదీయుట కుపయోగింపబడు ద్రవ్యములను వల యునట్లు సిద్ధముచేసి యీపాత్రమునందుంచవలయును. తరువాత **1-2-3-4** సంఖ్యలచే కనుపరచబడిన భాగములతో కూడియుండు మూతను (6) సంఖ్యగల పాత్రముపైమూసి ఆవిరిబైకిపోకుండుటకై సంప్రదాయమునను సరించి మూడు నాలుగు వరుసలుగ చీరమన్నులనిచ్చి యెండబెట్టవలయును. పిదప నీయంత్ర మును (14) సంఖ్యచే చూపబడినట్లు ప్రాయ్యిపై నమర్చవలయును. **7** సంఖ్యచే చూపబడినచోట విధివిహితములగు క్రమాగ్నులచే మంటల బెట్టుచుండిన (6) సంఖ్యగలపాత్రయందుండు ద్రవ్యములన్నియు చక్కగ పక్వమై అందుండు సార మావిరిరూపమునంది పైకెగిరి (1) సంఖ్యగల మూతయొక్క లోపలిభాగ మున చేరియుండును. అట్లు చేరియుండెడి యావిరి ద్రవరూపమునంది యర్క ముగ పరిణమించుటకై మూతకుపై నుండునట్లమర్చబడిన కొళాయి (5-వ సంఖ్య) ని త్రిప్పివిడువవలయును. అట్లు త్రిప్పిన కొళాయినుండి చల్లనినీరు మూతకు పైభాగమున (3) సంఖ్యగల చిన్నతొట్టివంటి భాగమున పడును. అప్పుడు లోపలిభాగమున నుండెడి యావిరియంతయు చల్లబడి ద్రవరూపమునందును. అట్టి స్థితియందు పై భాగమున (3) సంఖ్యగల తొట్టియందుండు చల్లనినీరు వేడెక్కును. అప్పుడానీటిని తీసివేయవలయును. అందుకొరకై (4) సంఖ్యగల గొట్టమమర్చబడినది. ఆగొట్టమునుండి (3) సంఖ్యగలతొట్టియందలి వేడినీరు కారిపోవును. వెంటనే (5) సంఖ్యగల కొళాయినుండి చల్లనినీరువచ్చి చేరుచుండును. ఇట్లు చేయుచుండిన (1) సంఖ్యగల మూతయొక్క లోపలిభాగమున నుండు ఆవిరియంతయు అర్కరూపముగ మారి (2) సంఖ్యగల గొట్టమునుండి స్రవింప నారంభించును. అట్లు కారెడి యర్కమును గ్రహించుటకై అర్క యంత్రమున కెడమవైపుననుండునట్టి యేర్పాటును చేయవలయును. అందు

(10) సంఖ్యచే చూపబడినట్లు కొయ్యతోగాని లోహముతోగాని నీరుకార నట్టి తొట్టి నొకదానినమర్చి దానిప్రక్క (12) సంఖ్యను కనబడునట్లొక కంబము (Stand) నాటి ఆ కంబమునకు నడుమ (9) సంఖ్యగల అర్క పాత్రమును పడిపోకుండ పట్టుటకై (13) సంఖ్యగల దానివలె గ్రాహకము నొకదాని నమర్చి యాగ్రాహకమునకు (9) సంఖ్యచే చూపబడినట్లు రాగిచే గాని యిత్తడిచేగాని చేయబడిన పాత్రను తగిల్చి ఆ (9) పాత్రముఖము అర్కము స్రవించు (2) గొట్టమునకు సరిగనుండునట్లుచేసి (10) తొట్టియం దమర్చి పడిపోకుండునట్లు గ్రాహకముయొక్క (13) సంఖ్యగల మరను చక్కగ బిగించియుంచవలయును. అట్లుంచినచో మూతయొక్క (1) భాగ మున సిద్ధమైన యర్కమంతయు (2) గొట్టమునుండి స్రవించి (9) పాత్ర మున పడుచుండును. అట్లు (9) పాత్రమునందు చేరిన అర్కముయొక్క వేడిమి తగ్గుటకై (8) సంఖ్యచే చూపబడిన కొళాయిని త్రిప్పవలయును. అట్లు త్రిప్పిన కొళాయినుండి చల్లనినీరు (10) తొట్టిలోపడి (9) పాత్ర యందలి అర్కమును చల్లబరచును. అర్కమును చల్లబరచిన తొట్టిలోని నీరు వేడెక్కుటచే దానిని (11) సంఖ్యచే కనుపరచబడిన తొట్టియొక్క గొట్టము నుండి విడుచుచుండవలయును. (5), (8) కొళాయీలమరనిచోట్ల బిందెలతో చల్లనినీటిని సిద్ధముచేసియుంచి పోయుచుండవచ్చును. పై యర్కయం త్రము నిత్తడి, రాగి, లేక సత్తురేకులతో చిత్రపటమున గనుపరచినప్రకా రము జేయుటయుచితము, ఇట్టిది దొరకనిచో మనదేశీయవైద్యులు మామూ లుగా ద్రావకములదీయుటకై యుపయోగించెడు మట్టితో జేయబడిన యంత్ర మునుకూడ నుపయోగింపందగును. గాని ద్రావకముమాత్రము పై యంత్ర ముతో దీసినదానికుండునంత శక్తియు పరిశుభ్రతయు గలిగియుండదు.



మరియు భోజనపాత్రల కనుకూలమగు మృత్తికలును దాని నిర్మాణ మును నిరూపితములు. రోగముల సాధ్యాసాధ్యతలం దెలిసికొనుటకై యనుకూల మగు నాతురోద్ధారచక్రలక్షణమును జూపియున్నాడు.

ఈ చక్రమును గురించి మొదటిశతకముయొక్క చివర వ్రాయబడిన ౯౭ మొదలు ౧౦౦ వరకుంగల శ్లోకములకర్థము. ఏకాదశసు=పదునొకటి యగు, కోష్ఠేషు=కోష్ఠములయందు, నపుంసకాంత్యైః = నపుంసకవర్ణముల తోను, అంత్యవర్ణముతోను, ఊనాః=తక్కువయగు, ఏకాదశ = పదునొకటి యగు, స్వరాః=అచ్చులు, ("అకారాదిహకారాంతా న్నపుంసకవివర్జితాన్ । నామాద్యక్షరమారభ్య మంత్రార్ణావధిశోధయేత్" అను మంత్రమహోదధి యందలి 25 తరంగమందలి 54 శ్లోకమునకు "మహీధరభట్టాచార్యుఁడు" "నపుంసకాః = ఋ ౠ ఌ ౡ వర్ణాః" అని వ్యాఖ్యానము చేయుట చేత నానాలుఁగువర్ణములు నపుంసకసంజ్ఞగలవి. గాన పదియారగు నచ్చు లలో నానాలుగువర్ణములను, అంత్యమగు విసర్జనీయమును, విసర్జించి మిగిలిన పదునొకయచ్చులను వ్రాయవలెను. అనగా అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ, అం, అనువానిని వ్రాయవలెనని తాత్పర్యము) తత్సంఖ్యకాః= పూర్వోక్తసంఖ్యగల కచటాద్యాః=కచట మొదలగు, వర్గాః = వర్గములు, తత్తలే=పూర్వపువాని యడుగుభాగమున, లేఖ్యాః=వ్రాయఁదగినవి.

(క, చ, ట, త, ప, య, శ, క్ష, అనునవి యష్టవర్గంబులని ప్రాకృత భాషామంజరియందు చెప్పుటచేతను, ళ, క్ష, యనునవి ప్రత్యేకాక్షరములని మంత్రశాస్త్రమునందు నుడువుటచేతను, అనునాసిక గూడ నొక వర్ణమని సిద్ధాంతకౌముదియందు సిద్ధాంతీకరించుటచేతను, నాపదునొక యక్షరములను వ్రాసి వానిక్రింద నాయావర్ణాక్షరములను వ్రాయవలెను.) వానిక్రింద రసాః=7, త్రయః=3, ద్వయం=2, వేదాః=4, పర్వతాః=7, ఋతవః =6, కృతాః=4, వహ్నయః=3, పృథివీ=1, శూన్యం=౦, చంద్రమాః=1, ఇతిహి=ఇట్లను సంఖ్యలను, క్రమాత్=క్రమముగా వ్రాయవలెను. పిమ్మట

దూతస్య=దూతయొక్క, నామాక్షరసుయోజనం=నామమందలియక్షర సంయోజనను, విధాయ = చేసి, ("దూతయొక్క పేరునందలి మొదటియక్కరముఏకోష్ఠమునందు గలదో ఆవరుసనున్న యక్షరములను, క్రిందనున్న సంఖ్యనుగలపి") ఆతురే=రోగియందు, ఏకమేవ=ఒకసంఖ్యను, యుక్త్వా =కలపి, (అనగా పూర్వమువలెనే రోగియొక్క నామమందలి మొదటియక్కరముగల కోష్ఠమందలి యక్షరములును, క్రిందనున్న సంఖ్యనుగలపి పైగా నొకసంఖ్య జేర్చుము) ద్వయోః=రెండిటియందును, అష్టావశేషితమ్=ఎనిమిదవభాగము మిగులునట్లుగా, కృత్వా=చేసి చూడుము.

ద్వయోః=రెండిటియందలి, అంకయోగం = అంకము, గదినః=రోగియొక్క (అంకము) అధికశేషే=(దూతయొక్క అంకముకంటె) అధికముగానున్నయెడల, శుభం=మంగళము, భవేత్=అగును, సమశేషే = సమముగానున్నచో, దీర్ఘరోగః = దీర్ఘరోగియగును, న్యూనశేషే = తక్కువగానుండినచో, మృతిః = మారకము, భవేత్ = అగును.

## ఉదాహరణము.

"నారాయణ" ఈతఁడు రోగియొక్కదూత, ఇందు ప్రథమాక్షరము "న" అనునది. ఈ "న" 4 వ కోష్ఠమునందుగలదు. ఈ కోష్ఠమునందుగల యక్షరంబులు ఆరిటిని, క్రిందగల 4 సంఖ్యనుకలపగా 10 అయినది. దీనిలో ఎనిమిదవభాగము 1-25, or 1¼ ఆయి ఉన్నది.

"వాసుదేవుఁడు" ఈతఁడు రోగి, ఇందలి ప్రథమవర్ణము "వా" అనునది 6 వ కోష్ఠమునందు గలదు. ఆకోష్ఠమందలి 5 వర్ణములును, క్రిందనున్న 6 అనుదానిని కలపగా 11 వచ్చినది, "ఏకమేవాతురేయుక్త్వా" అను ప్రకారము దీనిలో 1 అనుదానిని కలుపవలెను. అనగా 12 అయినది దీనిలో ఎనిమిదవభాగము 1½ అయినది. ఇప్పుఁడు దూతయొక్క అంకముకంటె రోగియొక్క అంకము అధికముగానున్నదిగాన రోగికి శుభంబగును.

## ఆతురోద్ధారచక్రము.

| కోష్ఠసంఖ్య. | ౧ | ౨ | ౩ | ౪ | ౫ | ౬ | ౭ | ౮ | ౯ | ౧౦ | ౧౧ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స్వరములు. | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఏ | ఐ | ఓ | ఔ | అం |
| వర్గములు. | క | చ | ట | త | ప | య | శ | క్ష | ఱ | జ్ఞ | ః |
| ,, | ఖ | ఛ | ఠ | థ | ఫ | ర | ష | ౦ | ౦ | ౦ | ౦ |
| ,, | గ | జ | డ | ద | బ | ల | స | ౦ | ౦ | ౦ | ౦ |
| ,, | ఘ | ఝ | ఢ | ధ | భ | వ | హ | ౦ | ౦ | ౦ | ౦ |
| ,, | ఙ | ఞ | ణ | న | మ | ౦ | ౦ | ౦ | ౦ | ౦ | ౦ |
| అంకెలు. | ౬ | ౩ | ౨ | ౪ | ౭ | ౬ | ౪ | ౩ | ౧ | ౦ | ౧ |

రెండవశతకమున నర్కోపయోజ్యమగు ద్రవ్యసామాన్యము అత్యంత కఠినము, కఠినము, ఆర్ద్రము, బుల్బులము, ద్రవద్రవ్యము, అని నైదువిధములుగ నిరూపితము.

మరియు పత్ర, పుష్ప, ఫల, త్వక్, క్షీర, మాంసాది ద్రవ్యములనుండి యర్కముదీయు విధానమును, అర్కమునకు సుగంధపరికల్పనమును, దెలిపియున్నాడు. వెండియు శంఖద్రవమును జేయుటకై యనుకూలమగు యంత్రమును ప్రత్యేకముగ గాజుతోకూడినదిగ జెప్పియున్నాడు. ఈయంత్రవర్ణనజూడ ఆంగ్లేయవైద్యు లుపయోగించెడు రిటార్ట్సుకును దీనికిని నెట్టిభేదమున్నట్టు గానరాదు. మరియు ఆసవారిష్టాదులకై వినియోగించెడు యోగములయందలి ద్రవ్యములనె యర్కమునకై వినియోగించి వానిచేనగు నర్కములకుకూడ వారుణి, శీధువు ఇత్యాది నామధేయముల గనబరచియున్నాడు.

మూడవశతకమున శొంఠి, పిప్పలి, చవ్యము, పరంగిచెక్క మొదలగు ప్రతియోషధినుండియు దీయబడిన యర్కము లేయే వ్యాధులను బోగొట్టునదియు దెలిపియున్నాడు. మరియు నిందు పరంగిచెక్క, గంజాయి, నల్లమందు, మాచికాయ, మిరపకాయ మొదలగు అరబ్బివైద్యమందలి ద్రవ్యములనుండి దీయబడిన యర్కముల గుణములనుకూడ దెలిపియున్నాడు.

నాలవశతకమున త్రికటుక, త్రిఫల, లఘుపంచమూల, దశమూలాది గణములనుండి తీయబడిన యర్కముల గుణములను జూపియున్నాడు. మరియు మాంసములను గురించి ప్రాచీనులు విభజించిన మృగ మహామృగా ద్యష్టవిధ విభాగములుగాక, పర్ణమృగ, కూలచర, ప్లవ, కోశస్థ పాది అనునివి మొదలుగాగల ప్రత్యేకవిభాగములను గనుబరచియున్నాడు.

అయిదవ శతకమున జ్వరాది విషాంతములగు రోగములకు ప్రాయికముగ మాధవకర, బృందమాధవ, చక్రపాణి మొదలగువారలు అనుసరించిన వరుసను విడువక తత్తద్రోగనాశకములగు నర్కములను బహు



సులభమగురీతిని నిరూపించియున్నాడు. అందు నవీనముగ జేర్చిన వస్తువులలో నఖచికిని, అర్శోనాశకముగను, గసగసాలు, శుష్కకాసనాశకముగను భూతోన్మాదమునకు మిరపకాయలయర్క ముచితమైనదనియు, దెలుపుచు నిందు జ్వరాది సిధ్మరోగ పర్యంతమును చికిత్సలం దెలిపియున్నాడు.

ఆరవశతకమున పై యైదవశతకమున చెప్పగా మిగిలిన వ్యాధులలోగల గలగండ గండమాలావ్యాధులు మొదలు మసూరికా వ్యాధ్యంతమును అర్కములచే చికిత్స దెలుపబడినది. అందు నూతనద్రవ్యములలో జేరిన అహిఫేన, అహిఫేనముల యర్కమువలన విద్రధులు నాశమొందుననియు, శంఖద్రవముచే పారదభస్మవిధానమును, ఆభస్మచే పరంగరోగ నాశమునుకూడ దెలిపియున్నాడు. మరియు అపక్వమగు వ్రణములకుంగలవాపులు శృంగి, కాలకూటము మొదలగు విషముల యర్కమునుండియు గంజాయి, గురిగింజలు, గసగసాలు మొదలగు నుపవిషముల యర్కములనుండియు మాన్పవచ్చుననియు, నావాపులను తిల, సర్షప, శణమూలాదుల యర్కములనుండి, పండునట్లు జేయవచ్చుననియు, శస్త్రసహాయములేకనే "బద్ధమూలాంతి పక్వము" చే ఛేదించవచ్చుననియు, వ్రణసామాన్యము నార్చుటకు జాత్యాద్యర్కము ప్రశస్తమనియు విరిగిన యెముకలతుకుకొనుటకై అస్థిసంహారికార్కముచితమనియు దెలిపియున్నాడు.

ఏడవశతకమున - నారవశతకమున జెప్పగ మిగిలిన వ్యాధులగు ఇంద్రలుప్తము మొదలు వాజీకరణము వరకును నాయావ్యాధుల నివర్తించు అర్కములను నిరూపించియున్నాడు. అందు, నవీనవస్తువులలో జేరిన యహిఫేనార్కము నేత్రరోగనాశకమనియు, శంఖద్రవము చర్మకీలము, జతుమణి మొదలగు చర్మవ్యాధులకు పూశినమాత్రమువనె దురుముననియు నిరూపించెను. మరియు కర్ణ, నేత్ర, శిరోరోగాది రోగములు కేవలార్కములచేతనే నివర్తించుననియు దెలిపియున్నాడు.

అష్టమశతకము-ఇందు చికిత్సాదుల కనుకూలములగు విషయములు లేకపోవుటచే నిందు ముద్రించియుండలేదు.

నవమశతకము. ఇందు నేత్ర్యగణము, రంజనగణము, జలపుష్పగణము, కందగణము మొదలగు గణములను దెలిపియున్నాడు. కందగణమున నాలుకాది భేదములు విస్తారముగను ఫలవర్గమున గౌరిఫలాదులధికముగను నున్నట్లు దెలియుచున్నది. మరియు ఖనిజములగు స్వర్ణాది సప్తధాతువులగు వానికి నుపధాతువులను రసములగు సూతాదులకు ఉపరసములను నిరూపించిన విభాగమునుజూడ నీవిధాన మిదివరకుంగల విభాగములతో సరిబోలియుండక విజాతీయముగ నున్నట్లు దోచుచున్నది. మరియు రత్నోపరత్నముల విభాగముగూడ నవీనసరళినే దెలుపుచున్నది.

పదియవశతకమున స్వర్ణాది ఖనిజలక్షణములును సప్తధాతుశోధన మారణములును నిరూపించబడెను. ఇందు గంధకశోధన, హింగులశోధనములకు నితడు జూపినమార్గము మిక్కిలి ప్రశంసార్హముగా దోచుచున్నది. మరియు అభ్రికశోధన మారణోపాయములు వందనీయములు. ఇంతయేల ధాతూపధాతువుల శోధనాదుల కీతడుజూపిన యర్కాద్యుపాయములు లఘువుగను, సులభసాధ్యములుగను విశేషఫలదాయకములుగను నున్నట్లు దోచెడిని.

ఈ గ్రంథకర్త పై పదిశతకములయందును జూపిన స్వతంత్రమును సూక్ష్మముగ జూపియున్నాడ. మరియు గ్రంధరచనయందును శైలియందును మిక్కిలి సౌలభ్యమును సారళ్యమును గనబరచినదెగాక నక్కడక్కడ పారసీకాదిపదములను సంస్కృతపదములకు మారుగ బ్రయోగించియున్నాడు. ఇట్టి ప్రయోగసరళికి నితడు అరబ్బివైద్యమందలి మూలికాదులను గ్రహించుటయే కారణమని తోచెడిని.

మరియు నీగ్రంథకర్త అరబ్బివైద్యక పద్ధతులయందుగల "అరఖ్" అను ద్రవరూపముగు నౌషధముయొక్క పద్ధతిని మనస్సున నిడికొని ఆయుర్వేద పద్ధతుల సంస్కరింపంబూని యాయుర్వేద మార్గములలో నంతర్భూతములగు కషాయాదులతోపాటు అరఖునుకూడ నందు చేర్చి యీ "అరఖ్" అను ప్రక్రియావిభాగమునకే "అర్కః" అని పేరుబెట్టెననియు కొందరు జెప్పుదురు. ఇతడు అరబ్బి వైద్యశాస్త్రమందలి మార్గముల



ననుసరించి ఆయుర్వేదపద్ధతులను విడనాడక యీ గ్రంథమును రచించెనో లేక యీయాయుర్వేదపద్ధతులనె స్వయముగ నవీనసంస్కారమునకుం దెచ్చెనో అద్దాని విమర్శనము నిచట గ్రంథవిస్తరభీతిచే విరమించితిని.

మొత్తమున నీగ్రంథకర్త తన గ్రంథమునజూపిన యీసంస్కారము మిక్కిలి ప్రశంసార్హము. అర్కసామాన్యమునందుంగల యోషధుల శక్తియల్ప ప్రమాణమైన దగుటచేత నిరపాయకరమైనదిగ దెలియదగియున్నది. మరియు నీయర్కములు కషాయాదులవలె నెట్టి యసహ్యాదులను గలిగించక చూచుటకు మనోహరముగను పుచ్చుకొనుటకు హితవుగను రుచికరముగను నుండును. మరియు బాలులు సుకుమారులు మొదలగువారిచే పేర్మిపూర్వకముగ నపేక్షించబడు నౌషధముగనుండును. వెండియు కల్కములు కషాయములు మొదలగువానివలె కొన్ని ఘంటలు కొన్ని యామముల కాలములోపలనే మందుయొక్క గుణము జెడునట్టిదిగాక నీయర్కము చిరకాలమువరకు తననిజశక్తితో కూడియుండునదిగను దెలియుచున్నది. శ్రీ భావమిశ్రాదులకు పిదప ఆయుర్వేదవైద్యమున నవీనసంస్కారమును జూపినవారలలో నీ గ్రంథకర్త యగ్రస్థానమును వహించి సకలజనస్తుతులకు పాత్రుడై విఖ్యాతింగాంచె.

ఈగ్రంథమునందలి వైద్యశాస్త్రమునకు సంబంధించకుండు నష్టమశతకమును సంపూర్ణముగ నిందు వదలినాడ. మరియు నవమశతకమందలి కడపటి కొన్ని భాగములుకూడ దీసివేయబడెను.

ఈ గ్రంథమునకు వ్యాఖ్యను రచించుటలో సాధ్యమగునంతవరకు సంప్రదాయవిషయములను విడువక విషయప్రకటనచేయుటయె ముఖ్యముగ గ్రహించుటంబట్టి భాషా శైలి మొదలగు వానియందు పెక్కుదోషంబు లుండవచ్చును. అట్టిదోషములను క్షమించి గుణములనుమాత్రము గ్రహించ పండితప్రకాండుల ప్రార్థించుచున్నాడ. మరియు నీగ్రంథమును ఒకటిరెండు ప్రత్యంతరముల సాయమున సాధ్యమగునంతవరకు సవరించి ముద్రించినాడ. విద్వద్విశారదులు పరిశీలననుండి యీ గ్రంథమున పాఠభేదములు విషయ

భేదములు మొదలగునవి గనుగొనుచు నయ్యవి నాకంపిన వందనంబులతో స్వీకరించి ద్వితీయముద్రణమున నిందు జేర్చుచున్నాడ.

ఈగ్రంథపు ప్రథమశతకాంతమునంగల యాతురోద్ధార చక్రమును గురించి మంత్రశాస్త్రానుసారములగు* నర్థములను వ్రాసిదయతో పంపిన సాహిత్యాలంకార చక్రవర్తులును విద్వత్పక్షపాతులును నగు బ్రహ్మశ్రీ- వేమూరి. రామగోవింద శాస్త్రులవారికి వందనశతంబుల నర్పించుచున్నాడ.

ఈయాంధ్ర వ్యాఖ్యానమును రచించునప్పుడు నాకు మిక్కిలి సహాయులై యధికశ్రద్ధతో సంస్కరించిన ఆయుర్వేదాశ్రమాస్థాన విద్వద్వరేణ్యులగు బ్రహ్మశ్రీ వైయ్యాకరణ విద్వాన్, నుదురుపాటి. విశ్వనాథశాస్త్రులవారి యెడలను, శ్రీమాన్, వైయ్యాకరణ విద్వాన్ ప్రతివాదిభయంకర. కృష్ణమాచార్యులవారియెడలను కృతజ్ఞుడనైయున్నాడను.

| | |
|---|---|
| ఆయుర్వేదకళాశాల, 12, తంబుశెట్టివీధి. శ్రీకృష్ణజన్మాష్టమి. 13—8—14. | వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్యులు, ఎ.వి.ఎస్., ఎ.ఎమ్.బి. |

---

* పీఠిక 11, 12, 13 పేజిలయందు గనబరచబడియున్నది.

శ్రీ

# విషయానుక్రమణిక.


| విషయము. | పుట. |
|---|---|
| **ప్రథమశతకము.** | |
| వ్యాఖ్యానప్రారంభము | ౧ |
| ఓషధిభేదములు | ౫ |
| లతాదివివరణము | ౬ |
| పంచాంగములు | ,, |
| పంచాంగములవిషయవిభాగము | ,, |
| ద్రవ్యస్వరూపము | ౭ |
| రసములు | ,, |
| మధురరసగుణములు | ౮ |
| అమ్లరసగుణములు | ,, |
| లవణరసగుణములు | ,, |
| తిక్తరసగుణములు | ౯ |
| కటురసగుణములు | ,, |
| కషాయరసగుణములు | ,, |
| గుణములు | ,, |
| గుర్వాదిగుణముల కృత్యములు | ౧౦ |
| వీర్యము | ౧౧ |
| జాంగలజ అనూపద్రవ్యగుణములు | ,, |
| త్రివిధవిపాకములు | ౧౨ |
| మధురాది విపాకకృత్యములు | ౧౩ |
| ప్రభావలక్షణము,తత్కృత్యములు | ,, |
| ద్రవ్యకల్పనాభేదములు | ౧౪ |
| అర్కయంత్రనిర్మాణము | ౧౭ |
| జీర్ణాస్థినిమృత్తికగాజేయువిధము | ౧౯ |
| విషము మున్నగువానినుండి యర్కము దీయుటకు పాత్ర నిర్ణయము | ౨౦ |
| అర్కగుణ తారతమ్యము | ౨౧ |
| ప్రశస్తార్కలక్షణము | ,, |
| దుష్టార్కమునగల్గు దోషములు | ౨౨ |
| అర్కముల కగ్నినిర్ణయము | ౨౩ |
| ధూమాగ్నిలక్షణము | ,, |
| దీపాగ్ని | ,, |
| మందాగ్ని | ,, |
| మధ్యమాగ్ని | ౨౪ |
| ఖరాగ్ని | ,, |
| భటాగ్ని | ,, |
| అర్కాగ్నులకు కాలనియమము | ,, |
| అర్కమునుదీయుటకింధనములు | ౨౫ |
| అర్కమునుంచదగిన పాత్ర నిర్ణయము | ,, |
| అర్కమును ద్రాగువిధము | ,, |
| అర్కములకు గుణనియమము | ౨౬ |
| అర్కతైలము నుపయోగించు నియమము | ,, |
| ఆతురోద్ధారచక్రము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| **ద్వితీయశతకము.** | |
| పంచవిధ ద్రవ్యభేదములు | ౩౦ |
| అత్యంత కఠినద్రవ్యమునుండి యర్కముదీయువిధము | „ |
| అర్కమున కుపయోగింపందగని ద్రవ్యము | ౩౧ |
| ఆర్ద్రద్రవ్యభేదములు | ౩౨ |
| ఆర్ద్రద్రవ్యముల నర్కము జేయు విధము | ౩౩ |
| ఆకులనుండి యర్కము దీయువిధము | „ |
| నీరసార్ద్ర ద్రవ్యముల యర్కవిధానము | „ |
| పాలుగలయోషధుల భేదము | ౩౪ |
| తీక్ష్ణదుగ్ధముగల యోషధుల యర్కము | „ |
| మృదుగుణముగల పాలతో గూడిన యోషధులయర్కము | „ |
| పచ్చికాయలనుండి యర్కము దీయుట | ౩౫ |
| ఫలార్కము | ౩౬ |
| పుష్పార్కము | „ |
| పిచ్ఛిలద్రవ్యములనుండి యర్కమును దీయువిధము | „ |
| ద్రవద్రవ్యములనుండి యర్కమును దీయువిధము | ౩౭ |
| పొంగకుండుటకు మూయునుపాయములు | „ |

| విషయము. | పుట. |
|---|---|
| పాలువున్నగు ద్రవద్రవ్యములనుండి యర్కమును దీయువిధము | „ |
| స్తంభకద్రవ్యములు | ౩౮ |
| అర్కములకు సుగంధమును కలిగించువిధము | ౩౯ |
| గంధకముచేవాసనగల్గించువిధము | „ |
| వాతాదిదోషానుసారముగ వాసనగల్గించువిధము | „ |
| దశాంగధూపము | ౪౦ |
| దశాంగగణద్రవ్యములు | ౪౧ |
| ఉల్లిగడ్డమొదలగువాని దుర్గంధమును పోగొట్టువిధము | „ |
| మాంసార్కప్రాశస్త్యము | ౪౩ |
| మాంసత్రైవిధ్యము | ౪౪ |
| మృదుమాంసమునం దర్కమును దీయువిధము | „ |
| కఠినమాంసమునుండి యర్కమునుదీయువిధము | ౪౫ |
| ఘనమాంసార్కవిధానము | „ |
| శంఖద్రవవిధి | ౪౬ |
| మృదుమాంసములు | ౪౮ |
| కఠినమాంసములు | „ |
| ఘనమాంసములు | „ |
| అన్నాదులచేనగు మద్యములు | ౪౯ |
| తుషోదకాది విధానము | „ |
| ఆరనాళాదులవిధానము | ౫౦ |
| అరిష్టము | „ |
| సురావారుణీలక్షణములు | ౫౧ |





| విషయము. | పుట. |
|---|---|
| శీధుకల్పనము | „ |
| మద్యకల్పనము | „ |
| సాత్వికాదిమద్యములకృత్యములు | ౫౨ |
| వారుణీకల్పనము | „ |
| బంగిమొదలగువానియర్కములు | „ |
| ఉమ్మెత్తగింజలయర్కము | ౫౩ |
| **తృతీయశతకము.** | |
| కరక్కాయలయర్కగుణము | ౫౪ |
| తానికాయలయర్కగుణము | „ |
| ఉశిరికాయలయర్కగుణము | „ |
| శుంఠ్యర్కము | „ |
| అల్లపు అర్కము | ౫౫ |
| పిప్పళ్ళయర్కము | „ |
| మిరియాల అర్కము | „ |
| పిప్పలమోడియర్కము | „ |
| చవ్యార్కము | „ |
| ఏనుగుపిప్పళ్ళయర్కము | „ |
| చిత్రమూలార్కము | ౫౬ |
| అడవిఓమముయొక్క అర్కము | „ |
| ఓమముయొక్క అర్కము | „ |
| కురాసానిఓమముయొక్క అర్కము | „ |
| జీలకఱ్ఱయొక్క అర్కము | „ |
| నల్లజీలకఱ్ఱ యర్కము | ౫౭ |
| పిన్నజీలకఱ్ఱ యర్కము | „ |
| దనియాల యర్కము | „ |
| సదాప యర్కము | „ |
| అడవిసదాప యర్కము | „ |

| విషయము. | పుట. |
|---|---|
| మిరపకాయలయర్కము | „ |
| మెంతుల యర్కము | ౫౮ |
| అడవిమెంతుల యర్కము | „ |
| చంద్రసూరార్కము | „ |
| హింగ్వర్కము | „ |
| వచార్కము | „ |
| పారశీక వచార్కము | ౫౯ |
| కులింజనార్కము | „ |
| స్థూలగ్రంథ్యర్కము | „ |
| పరంగిచెక్క యర్కము | „ |
| బోడతరముయొక్క అర్కము | „ |
| పెద్దబోడతరముయొక్కయర్కము | „ |
| వాయువిడంగముల యర్కము | ౬౦ |
| తుంబుర్ల యర్కము | „ |
| తవక్షీరి యర్కము | „ |
| సముద్రఫేనార్కము | „ |
| జీవకార్కము | „ |
| ఋషభకార్కము | ౬౧ |
| మేదార్కము | „ |
| మహామేదార్కము | „ |
| కాకోల్యర్కము | „ |
| క్షీరకాకోల్యర్కము | „ |
| ఋద్ధ్యర్కము | ౬౨ |
| వృద్ధ్యర్కము | „ |
| అతిమధురముయొక్క అర్కము | „ |
| నీటియతిమధురముయొక్క అర్కము | „ |
| కంపిల్లార్కము | „ |
| శేలయర్కము | ౬౩ |
| నేలవేముయొక్క అర్కము | „ |

| విషయము. | పుట. |
|---|---|
| తుంగగడ్డలయర్కము | ,, |
| మదనార్కము | ,, |
| సన్నరాష్ట్రిముచేసైనయర్కము | ౧౪ |
| నాగభిన్నా (ఈశ్వరిచెట్టు)ర్కము | ,, |
| మాచికాయల యర్కము | ,, |
| తేజస్విన్యర్కము | ,, |
| జ్యోతిష్మత్యర్కము | ,, |
| చెంగల్వకోష్టుయొక్క అర్కము | ౧౫ |
| పుష్కరమూలార్కము | ,, |
| స్వర్ణక్షీరియర్కము | ,, |
| కర్కాటకశృంగ్యర్కము | ,, |
| కాయుఫలార్కము | ,, |
| భారంగియర్కము | ,, |
| కొండపిండి యర్కము | ౧౬ |
| ఆరెపువ్వుల యర్కము | ,, |
| మంజిష్ఠార్కము | ,, |
| కుసుంబార్కము | ,, |
| లాక్షార్కము | ,, |
| హరిద్రార్కము | ౧౭ |
| అడవిపసుపుయొక్క అర్కము | ,, |
| కర్పూరక హరిద్రార్కము | ,, |
| మ్రానిపసుపు అర్కము | ,, |
| రసాంజనార్కము | ,, |
| బావంచివిత్తుల యర్కము | ,, |
| తగిరసవిత్తుల యర్కము | ౧౮ |
| అతివిషార్కము | ,, |
| లోధ్రార్కము | ,, |
| తెల్లలొద్దుగ యర్కము | ,, |
| భల్లాతకార్కము | ,, |
| తిప్పతీగె యర్కము | ౧౯ |
| తాంబూల్యర్కము | ,, |
| బిల్వార్కము | ,, |
| గుమ్మడియర్కము | ,, |
| పాదిరి యర్కము | ,, |
| అగ్నిమంథార్కము | ,, |
| దుండిగపు అర్కము | ౨౦ |
| కోలపొన్న యర్కము | ,, |
| ముయ్యాకుపొన్న యర్కము | ,, |
| వార్తాక్యర్కము | ,, |
| కంటకార్యర్కము | ,, |
| గోక్షురార్కము | ౨౧ |
| జీవన్త్యర్కము | ,, |
| కారుపెసలయర్కము | ,, |
| కారుమినపయర్కము | ,, |
| ఆముదపుగింజలయర్కము | ,, |
| హబకోద్ధార్కము | ౨౨ |
| తెల్లజిల్లేడుయొక్క అర్కము | ,, |
| జిల్లేడుయొక్క అర్కము | ,, |
| జెముడుయొక్క అర్కము | ,, |
| సంబరేణుయొక్క అర్కము | ,, |
| పొత్తిగడ్డ యర్కము | ,, |
| గన్నేరుయొక్క అర్కము | ౨౩ |
| ఎఱ్ఱగన్నేరర్కము | ,, |
| ఉమ్మెత్త యర్కము | ,, |
| అడ్డసరముచేసైన యర్కము | ,, |
| పర్పాటకార్కము | ,, |
| వేపయొక్క అర్కము | ౨౪ |
| మహానింబార్కము | ,, |





| విషయము. | పుట. |
|---|---|
| కొండవేముచేసైన యర్కము | ,, |
| కాంచనారార్కము | ,, |
| కోవిదారార్కము | ,, |
| నల్లమునగ యర్కము | ,, |
| తియ్యమునగ యర్కము | ౨౫ |
| తెల్లమునగ యర్కము | ,, |
| దింటెన యర్కము | ,, |
| వావిలి యర్కము | ,, |
| నల్లవావిలి యర్కము | ,, |
| కొడిశపాల యర్కము | ౨౬ |
| కానుగ యర్కము | ,, |
| ఘృతకరంజార్కము | ,, |
| పూతికరంజార్కము | ,, |
| ఉచ్చటార్కము | ,, |
| గురిగింజయర్కము | ౨౭ |
| మాలగొండియర్కము | ,, |
| మాంసరోహిణ్యర్కము | ,, |
| చిక్లీకార్కము | ,, |
| కంటకార్యర్కము | ,, |
| ప్రబ్బలియర్కము | ,, |
| నీరుప్రబ్బలియర్కము | ౨౮ |
| పెద్దగన్నేరుయొక్క అర్కము | ,, |
| అంకోలార్కము | ,, |
| బలార్కము | ,, |
| అతిబలార్కము | ,, |
| మహాబలార్కము | ౨౯ |
| నాగబలార్కము | ,, |
| లక్ష్మణార్కము | ,, |
| స్వర్ణవల్ల్యర్కము | ,, |
| కార్పాసార్కము | ,, |
| వంశార్కము | ౩౦ |
| నలార్కము | ,, |
| అతిమధురయర్కము | ,, |
| తెల్లతెగడ యర్కము | ,, |
| ములువెంపలియర్కము | ,, |
| యవాసార్కము | ౩౧ |
| చిత్రికూర యర్కము | ,, |
| ఉత్తరేణి యర్కము | ,, |
| ఎఱ్ఱవుత్తరేణి యర్కము | ,, |
| నీరుగొబ్బియర్కము | ,, |
| అస్థిసంహారికార్కము | ,, |
| కలబందయర్కము | ౩౨ |
| తెల్లగలిజేరుయొక్క అర్కము | ,, |
| ఎఱ్ఱగలిజేరుయొక్క అర్కము | ,, |
| గొంతెమగోరర్కము | ,, |
| సుగంధిపాల యర్కము | ,, |
| గుంటకలగర యర్కము | ,, |
| జనుముయొక్క అర్కము | ౩౩ |
| కలుగానుగ యర్కము | ,, |
| మూర్వార్కము | ,, |
| కాకమాచ్యర్కము | ,, |
| కాకిదొండ యర్కము | ,, |
| కాకజంఘార్కము | ,, |
| నాగపుష్పార్కము | ౩౪ |
| మేషశృంగ్యర్కము | ,, |
| హంసపాది యర్కము | ,, |
| సోమలతార్కము | ,, |
| ఆకాశవల్ల్యర్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| దూసరితీగె యర్కము | ౮౫ |
| బదనిక యర్కము | ,, |
| వటపత్రి యర్కము | ,, |
| హింగుపత్రి యర్కము | ,, |
| వంశపత్ర్యర్కము | ,, |
| పొన్నగంటి యర్కము | ,, |
| సర్పాక్ష్యర్కము | ౮౬ |
| గంటెన యర్కము | ,, |
| అర్కపుష్ప్యర్కము | ,, |
| లజ్జాళు అర్కము | ,, |
| అలంబుస యర్కము | ,, |
| చిన్నపాల యర్కము | ౮౭ |
| నేలవుసిరిక యర్కము | ,, |
| బ్రాహ్మ్యర్కము | ,, |
| మండూకబ్రహ్మ్యర్కము | ,, |
| ద్రోణపుష్ప్యర్కము | ,, |
| సూర్యముఖి యర్కము | ౮౮ |
| అడవిదోస యర్కము | ,, |
| ములుదోస యర్కము | ,, |
| దేవదార్వర్కము | ,, |
| తెల్లఉమ్మెత్త యర్కము | ,, |
| బెండచెట్టు అర్కము | ౮౯ |
| నాగపుష్ప్యర్కము | ,, |
| వెల్లంతర్యర్కము | ,, |
| ఛిక్కన్యర్కము | ,, |
| కుకుందరార్కము | ,, |
| సుదర్శనార్కము | ,, |
| తరుణ్యర్కము | ౯౦ |
| ఏలకుల యర్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| పిన్నయేలకుల యర్కము | ,, |
| కంటకార్యర్కము | ,, |
| మెంగలియర్కము | ౯౧ |


## చతుర్థశతకము.


| విషయము. | పుట. |
|---|---|
| షడ్రసార్కము | ౯౨ |
| ఉన్మత్తపంచకార్కము | ,, |
| త్రిసుగంధార్కము | ౯౩ |
| చాతుర్జాతార్కము | ,, |
| త్రిఫలార్కము | ,, |
| త్రికటుకార్కము | ,, |
| చతురూషణార్కము | ౯౪ |
| పంచకోలార్కము | ,, |
| షడూషణార్కము | ,, |
| చతుర్బీజార్కము | ,, |
| అష్టవర్గార్కము | ౯౫ |
| మహాపంచమూలార్కము | ,, |
| లఘుపంచమూలార్కము | ,, |
| దశమూలార్కము | ,, |
| జీవనీయగణార్కము | ౯౬ |
| సుగంధార్కము | ,, |
| వీరణార్కము | ౯౭ |
| దుగ్ధకందగణార్కము | ౯౮ |
| దంత్యర్కము | ,, |
| మఱ్ఱికాయల యర్కము | ,, |
| రావికాయల యర్కము | ౯౯ |
| మామిడిగింజల యర్కము | ,, |
| తుమ్మిపండ్ల యర్కము | ,, |
| క్షీరిపంచకార్కము | ౧౦౦ |





| విషయము. | పుట. |
|---|---|
| పుష్పార్కము | ,, |
| విషముల యర్కము | ౧౦౧ |
| శాలిధాన్యార్కము | ౧౦౨ |
| శింబీధాన్యార్కము | ౧౦౩ |
| తైలధాన్యార్కము | ౧౦౪ |
| మధు (తేనె) భేదములు | ౧౦౫ |
| ఇక్షు (చెఱకు) భేదములు | ౧౦౬ |
| ఆమ్లవర్గము | ,, |
| రాజవారుణీప్రకారము | ౧౦౭ |
| సర్వధాన్యార్కము(క్షుద్రవారుణి) | ౧౦౯ |
| మాంసార్కము | ౧౧౦ |
| బిలేశయ మాంసార్కము | ౧౧౧ |
| గుహాశయ మాంసార్కము | ,, |
| పర్ణమృగ మాంసార్కము | ,, |
| విష్కిర మాంసార్కము | ౧౧౨ |
| ప్రతుద మాంసార్కము | ,, |
| ప్రసహ మాంసార్కము | ౧౧౩ |
| గ్రామ్యజంతు మాంసార్కము | ,, |
| కూలచరమృగ మాంసార్కము | ,, |
| ప్లవమాంసార్కము | ౧౧౪ |
| కోశస్థజంతు మాంసార్కము | ,, |
| పాదిజంతు మాంసార్కము | ,, |
| మత్స్యార్కము | ౧౧౫ |
| పురుషజాతిమత్స్యార్కగుణము | ,, |
| మనుష్య మాంసార్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| అండార్కము | ౧౧౬ |
| ఆయా ఋతువులయందు సేవించదగు నర్కములు | ,, |


## పంచమశతకము.


| విషయము. | పుట. |
|---|---|
| జ్వరస్తంభనార్కము | ౧౧౭ |
| శీతజ్వరమున కర్కయోగము | ,, |
| క్షయమునకు మెంతులయర్కము | ,, |
| జ్వరమునకు ప్రవాళార్కము | ౧౧౮ |
| విషమజ్వరములకు సుర | ,, |
| సన్నిపాత జ్వరమునకు దశమూలార్కము | ,, |
| ఆమాతిసారమునకు శృంగబేరాద్యర్కము | ,, |
| పక్వాతిసారములకు ధాతక్యాద్యర్కము | ,, |
| రక్తాతిసారములకు వత్సకాద్యర్కము | ౧౨౦ |
| ప్రవాహికకు ధాతక్యాద్యర్కము | ,, |
| సంగ్రహణికి ముద్గార్కము | ,, |
| అర్శోవ్యాధి కర్కము | ,, |
| చర్మకీలములకు బంధనవిశేషము | ౧౨౧ |
| సర్వగ్రహవిమోచన ధూపము | ,, |
| సర్వగ్రహవిమోచనకు మరియొకధూపము | ,, |
| అగ్నిమాంద్యమునకు శుంఠ్యాది వారుణి | ౧౨౨ |

| విషయము. | పుట. |
|---|---|
| విసూచికి పంచకోలాద్యర్కము | ,, |
| అజీర్ణమునకు యవాన్యర్కము | ౧౨౩ |
| విషమాగ్నికి శుంఠ్యాద్యర్కము | ,, |
| భస్మకాగ్నికి అర్కప్రయోగము | ,, |
| జంతువులు నశించుటకు యవాన్యాద్యర్కము | ,, |
| వేలకు అర్కము | ౧౨౪ |
| నల్లులు మొదలగువానిని నశింపంజేయుట కర్కము | ,, |
| క్రిములకు పలాశబీజార్కము | ,, |
| రక్తమందలి క్రిములకు గంధకార్కము | ,, |
| పాండురోగములకు లోహచూర్ణార్కము | ౧౨౫ |
| కామలా రోగమునకు త్రిఫలాద్యర్కములు | ,, |
| మృద్భక్షణముచే జనించిన పాండువునకుహరీతక్యాద్యర్కము | ,, |
| కుంభకామలారోగమునకు శిలాజత్వర్కము | ,, |
| హలీమకకు లోహచూర్ణాద్యర్కము | ౧౨౬ |
| రక్తపిత్తమునకు ఆటరూషాద్యర్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| రక్తపిత్తమునకులోధ్రాద్యర్కము | ,, |
| నాసారోగమునకు అర్కయోగములు | ,, |
| ఆమ్లపిత్తమున కమృతాద్యర్కము | ౧౨౭ |
| కంఠదాహమునకు ద్రాక్షాద్యర్కము | ,, |
| క్షయనాశక సితోపలాద్యర్కము | ,, |
| క్షయనాశక అజమాంసాద్యర్కము | ౧౨౮ |
| అర్ధ్వదోషనాశక చందనాద్యర్కము | ,, |
| వ్రణశోఫలకు కటుత్రయార్కము | ,, |
| ఉరఃక్షతములకుబలాద్యర్కము | ,, |
| క్రూరకఫనాశక ధూర్తబీజాద్యర్కము | ౧౨౯ |
| కాసక్షయాదులకుకంటకార్యాద్యర్కము | ,, |
| శుష్క కాసమునకు కంటకార్యాద్యర్కము | ,, |
| శ్వాసకు కూశ్మాండకార్కము | ౧౩౦ |
| శ్వాసరోగమునకార్ద్రకార్కము | ,, |
| హిక్క (వెక్కిళ్ళ)కు శుంఠ్యర్కము | ,, |





| విషయము. | పుట. |
|---|---|
| స్వరభేదమునకు పంచకోలార్కము | ,, |
| స్వరభేదమునకు కులింజనార్కము | ,, |
| వాంతుల కశ్వత్థాద్యర్కములు | ౧౩౧ |
| అరోచకమునకు పిప్పలిమూలాద్యర్కము | ,, |
| దప్పికి ముస్తాద్యర్కము | ,, |
| ముఖశోషమునకు ఆమలకాద్యర్కము | ,, |
| క్షయలకు మధ్వాద్యర్కములు | ౧౩౨ |
| ఆమజాది తృష్ణలకు షడూషణాద్యర్కములు | ,, |
| బలహీనతవలనగలుగుదప్పికి దుగ్ధార్కము | ,, |
| మూర్ఛలకు కోలమజ్జాద్యర్కము | ౧౩౩ |
| ప్రజ్ఞగలుగుటకు మధూకసారార్కము | ,, |
| విషమువలనగలుగు మూర్ఛలకు నిర్విషార్కము | ,, |
| ఆమ్లపిత్తమునకు దూలగొండి యర్కము | ,, |
| తంద్రకు మిరియముల యర్కము | ౧౩౪ |
| నిద్రానివారణకు సైంధవాద్యర్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| మద్యముచే కలుగు మత్తులకు ఖర్జూరాదిమద్యము | ,, |
| ఆరుకలమదమునకు కూష్మాండార్కము | ,, |
| ఉమ్మెత్తగింజలచే కలుగు మదమునకు దుగ్ధార్కము | ,, |
| మూర్ఛాతిసారజన్యమదములకు జలార్కము | ౧౩౫ |
| తాంబూలాదులచే కలుగు మదములకు చూర్ణాద్యర్కము | ,, |
| జాతీఫలాదులచే కలుగు మదములకు శర్కరాద్యర్కము | ,, |
| తానికాయ మొదలగువాని మదములకు శర్కరాద్యర్కము | ,, |
| సర్వదాహములకు కోలామలకార్కము | ౧౩౬ |
| అర్ధాంగస్వేదమునకు వార్తాకార్కము | ,, |
| ఉన్మాదములకు శంఖపుష్ప్యాద్యర్కము | ,, |
| భూతోన్మాదమునకు మిరపకాయలయర్కము | ,, |
| అపస్మారమునకు చిల్లగింజలయర్కము | ౧౩౭ |
| చెముడునకు వచాద్యర్కము | ,, |
| బాహుశోషమునకు చిట్టాముట్టివేళ్ళ యర్కము | ,, |
| కడుపుబ్బరమునకు త్రివృదాద్యర్కము | ,, |

| విషయము. | పుట. |
| --- | --- |
| గృధ్రసీవాతమునకు ఏరండబీజార్కము | ౧౩౮ |
| క్రోష్టుశీర్ష వాతమునకు గుగ్గుల్వర్కము | ,, |
| వాతవ్యాధులకు శేఫాల్యాద్యర్కము | ,, |
| వాతరక్తమునకు గుడూచ్యాద్యర్కము | ,, |
| ఊరుస్తంభమునకు త్రిఫలాద్యర్కము | ౧౩౯ |
| ఆమవాతమునకు సట్యాద్యర్కము | ,, |
| పిత్తరోగములకు శతపత్ర్యాద్యర్కములు | ,, |
| వాంతిహర విరేచనకరార్కములు | ,, |
| కఫరోగములకు తుంబురార్కము | ౧౪౦ |
| సాధ్యాఽసాధ్యశూలలకు అశ్వవిష్ఠార్కము | ,, |
| పంక్తిశూలమునకు త్రివృదాద్యర్కములు | ,, |
| ఉదావర్తమునకు వ్యోషాద్యర్కము | ,, |
| ఆధ్మానమునకు త్రివృదాద్యర్కము | ౧౪౧ |
| హృద్రోగమునకు హరీతక్యాద్యర్కములు | ,, |
| గుల్మములకు కుమారికాగ్ర్యాదులు | ,, |

| విషయము. | పుట. |
| --- | --- |
| రక్తగుల్మమునకు క్షారార్కము | ,, |
| ప్లీహరోగమునకు సముద్రశుక్త్యర్కాదులు | ౧౪౨ |
| యకృచ్ఛూలమునకు కృష్ణాద్యర్కములు | ,, |
| శోథములకు పునర్నవాద్యర్కము | ,, |
| మూత్రకృఛ్రమునకు ఆరగ్వధాద్యర్కము | ,, |
| మూత్రాఘాతమునకు కుశాద్యర్కము | ౧౪౩ |
| అశ్మరీరోగమునకు కూశ్మాండార్కము | ,, |
| శర్కరామేహమునకు శరపుంఖ్యర్కము | ,, |
| ప్రమేహమునకు గుడూచ్యాద్యర్కములు | ,, |
| మహామేహములకు పిప్పల్యర్కము | ,, |
| దేహదుర్గంధమునకు బిల్వపత్రార్కము | ౧౪౪ |
| స్థౌల్యమునకు అశ్వగంధాద్యర్కము | ,, |
| కుష్ఠములకు మంజిష్ఠాద్యర్కము | ,, |
| సిధ్మరోగమునకు సర్షపాద్యర్కము | ,, |
| తీటలకు మంజిష్ఠాద్యర్కము | ౧౪౫ |




## షష్ఠశతకము.


| విషయము. | పుట. |
| --- | --- |
| గలగండములకు విష్ణుక్రాంతయర్కము | ౧౪౬ |
| దద్రుకుష్ఠమునకు కుష్ఠాద్యర్కము | ,, |
| గండమాలకుకాంచనారార్కము | ,, |
| గ్రంథులకు సర్జక్షారాద్యర్కము | ,, |
| మేదోర్బుదములకు హరిద్రాద్యర్కము | ౧౪౭ |
| అధ్యర్బుదమునకుకుష్ఠాద్యర్కము | ,, |
| శ్లీపదమునకు ధత్తూరాద్యర్కము | ,, |
| విద్రధులకు విషముష్ట్యర్కము | ,, |
| పక్వవిద్రధికి క్షుద్రార్కము | ౧౪౮ |
| వాతశోఫహరార్కములు | ,, |
| పిత్తాదిశోఫమునకు క్షీరాద్యర్కము | ,, |
| శ్లేష్మశోఫమునకు తైలాద్యర్కములు | ,, |
| వ్రణశోఫములకు విషార్కము | ౧౪౯ |
| కఠినశోఫములను పరిపక్వము జేయువిధానము | ,, |
| శోఫముల పచింపజేయు ద్రవ్యములు | ,, |
| వ్రణభేదనము | ౧౫౦ |

| విషయము. | పుట. |
| --- | --- |
| కఠినవ్రణములకు సాధనము | ,, |
| అశుద్ధవ్రణములకర్కము | ,, |
| వ్రణములమాన్పుట కశ్వగంధాద్యర్కము | ౧౫౧ |
| కత్తిమొదలగువానిచేగలుగు గాయములకు నాగబలార్కము | ,, |
| సకలవ్రణములకును జాత్యాద్యర్కము | ,, |
| కాలినవ్రణములకు కాండవల్ల్యాద్యర్కము | ౧౫౨ |
| విరిగినయెముకలదుకుటకర్కము | ,, |
| చెడిన రక్తమునకు హరిద్రాద్యర్కము | ౧౫౩ |
| కోష్ఠరోగములకుకృష్ణకుక్కుటార్కము | ,, |
| నాడీవ్రణములకు వర్తి | ,, |
| భగందరములకు శుంఠ్యాద్యర్కము | ,, |
| ఉపదంశములకు లోధ్రాద్యర్కము | ౧౫౪ |
| శూకదోషమునకశ్వగంధాద్యర్కము | ,, |
| విసర్పమునకు యష్ట్యాద్యర్కము | ,, |
| స్నాయురోగమునకు నిర్గుండ్యాద్యర్కము | ,, |
| విస్ఫోటకములకు ఇంద్రయవార్కము | ౧౫౫ |

| విషయము. | పుట. |
|---|---|
| విస్ఫోటకములకు ఉత్పలాద్యర్కము | ,, |
| ఫిరంగరోగమునకు చికిత్స | ,, |
| ఫిరంగరోగమునకు ద్రోణపుష్పార్కలేపము | ౧౫౬ |
| ఫిరంగరోగమునకు పలాశపత్రాద్యర్కము | ,, |
| మసూరికకు స్నుహ్యర్కము | ,, |
| మసూరికకు నిమ్బపర్పటాద్యర్కము | ,, |
| మసూరికకు గోమయార్కము | ౧౫౭ |
| కాలపురుషోత్పత్తి | ,, |
| భవితవ్యతాజననము | ౧౫౮ |
| కాలుడు జ్వరమున్నగు భృత్యగణమును సృజించుట | ౧౬౦ |
| శీతలాజననము | ౧౬౨ |
| కాలుడు శీతలను స్తుతించుట | ౧౬౩ |
| శీతలాదేవి కాలునకు వరములొసగుట | ౧౬౪ |
| శీతలాహారంబులైనయర్కములు | ౧౬౫ |
| శీతలామంత్రము | ,, |
| **సప్తమశతకము.** | |
| నెఱసిన వెండ్రుకలు నల్లబడుటకు త్రిఫలాద్యర్కము | ౧౬౯ |
| ఇంద్రలుప్తచికిత్స | ,, |
| దారుణకరోగమునకు ఆమ్రబీజాద్యర్కము | ,, |
| అరూంషికకు నీలోత్పలాద్యర్కము | ౧౭౦ |
| మటిమలకు శాల్మల్యాద్యర్కము | ,, |
| వ్యంగమునకు వటాఙ్కురాద్యర్కము | ,, |
| గోరుమిట్టుకు కాశ్మర్యాద్యర్కము | ,, |
| రొంటియందుకలిగిన దురదకు సర్జకాద్యర్కము | ౧౭౧ |
| బాలులకు గుదస్థానమునగలుగు దురదకు శఙ్ఖకాద్యర్కము | ,, |
| గుదభ్రంశమునకు పద్మిన్యాద్యర్కము | ,, |
| సూర్యావర్తమునకు భృంగరాజార్కము | ౧౭౨ |
| అర్ధావభేదమునకు విడంగాద్యర్కము | ,, |
| శిరోరోగములకు పథ్యాద్యర్కము | ,, |
| శంఖకశిరోరోగమునకు దార్వ్యాద్యర్కము | ,, |
| అలసకమున (అడుసుపుండ్లు) కు ఆరనాళాద్యర్కము | ౧౭౩ |
| అలసకమునకు భృంగరాజాద్యర్కము | ,, |
| చర్మకీలాదిరోగములకు చికిత్స | ,, |
| నేత్రాభిష్యందమునకు అహిఫేనాద్యర్కము | ,, |
| నేత్రరోగములకు తర్పణవిధి | ౧౭౪ |





| విషయము. | పుట. |
|---|---|
| ఆయా నేత్రరోగములననుసరించి తర్పణమునకు కాలనియమము | ౧౭౫ |
| నేత్రరోగములకన్నింటికిని పునర్నవాద్యర్కము | ౧౭౬ |
| రేజీకటికి రసాఞ్జనాద్యర్కము | ,, |
| కాచాది నేత్రరోగములకు శఙ్ఖనాభ్యాద్యర్కము | ,, |
| కర్ణరోగములకు శృఙ్గబేరాద్యర్కము | ౧౭౭ |
| కర్ణరోగములకు ఛాగమూత్రార్కము | ,, |
| చెవిలో చీముకారుటకు ఆమ్రాద్యర్కము | ,, |
| కంటిలో పువ్వులకు వర్తిప్రయోగము | ,, |
| క్లిన్నవర్త్మమను నేత్రరోగమునకు రసాఞ్జనాద్యర్కము | ౧౭౮ |
| నేత్రస్రావమునకు బబ్బూలార్కము | ,, |
| నేత్రరోగములకు పునర్నవార్కము | ,, |
| పీనసాదిరోగములకు కట్ఫలాద్యర్కము | ౧౭౯ |
| నాసికారోగమునకు వ్యాఘ్ర్యాద్యర్కము | ,, |
| శిరోరోగమునకు శుంఠ్యాద్యర్కము | ౧౮౦ |
| నాసార్శోరోగమునకు గృహధూమాద్యర్కము | ,, |
| అతినిద్రకు అంజనము | ,, |
| నేత్రరోగములకు రసకాద్యంజనము | ,, |
| క్రిమిదన్తములకు నీల్యాద్యర్కగండూషము | ౧౮౧ |
| దన్తరోగములకు త్రిఫలాదిలేపము | ,, |
| ఉపజిహ్వకారోగమునకు వ్యోషాదిచూర్ణలేపము | ౧౮౨ |
| జిహ్వాగతరోగములకు కటుత్రయాదివటి | ,, |
| తాలురోగములకు వచాదికవలగ్రహము | ,, |
| కంఠరోగములకు గోమూత్రాద్యర్కము | ౧౮౩ |
| నోటిపుండుకు జాతీపత్రాద్యర్కగండూషము | ,, |
| ముఖదుర్గంధమునకు కృష్ణజీరకాద్యర్కము | ,, |
| జొల్లుకారుటకుమధుకాద్యర్కము | ,, |
| విషములకు మదనాద్యర్కము | ౧౮౪ |
| దూషీవిషచికిత్స | ,, |
| సర్పవిషములకు పిప్పల్యాది గుటిక | ౧౮౫ |
| తేలువిషమునకు సూర్యావర్తార్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| శుక్లవిషమునకు అపామార్గాద్యర్కము | ,, |
| లూతావిషమునకు రజన్యాదిలేపము | ,, |
| మూషికాదివిషములకు చికిత్స | ౧౮౬ |
| చీమకాటుకు శుంఠ్యర్కలేపము | ,, |
| రక్తప్రదరమునకు మాషార్కయోగము | ,, |
| రక్తప్రదరమునకుఅశోకార్కము | ,, |
| ప్రదరమునకు దార్వ్యాద్యర్కము | ౧౮౭ |
| సోమరోగమునకు కదళీఫలాదియోగము | ,, |
| అతిమూత్రమునకు చక్రమర్దకాద్యర్కము | ,, |
| ఆర్తవోత్పత్తికి జ్యోతిష్మత్యాద్యర్కము | ,, |
| గర్భధారణమునకు అశ్వగంధార్కము | ౧౮౮ |
| వంధ్యాత్వమునకు జపాకుసుమాదియోగము | ,, |
| యోనివ్యాపత్తుల కుపచారము | ,, |
| స్కందాపస్మారమునకు బిల్వాద్యర్కము | ౧౮౯ |
| శిశువులజ్వరాదులకు ఘనకృష్ణాద్యర్కము | ౧౯౦ |
| శిశువుల యామాతిసారమునకు విడంగాద్యర్కము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| బాలుల గ్రహణ్యాదిరోగములకు రజన్యాద్యర్కములు | ,, |
| శిశువులమూత్రబంధమునకు పిప్పల్యాద్యర్కము | ౧౯౧ |
| వాజీకరణయోగములు | ,, |


## నవమశతకము.


| విషయము. | పుట. |
|---|---|
| కర్ణ్యగణము | ౧౯౫ |
| వామనీయగణము | ,, |
| రంజనగణము | ,, |
| నేత్ర్యగణము | ౧౯౬ |
| త్వచ్యగణము | ,, |
| ఉపవిషగణము | ౧౯౭ |
| జలపుష్పగణము | ,, |
| కందగణము | ౧౯౮ |
| లవణవర్గము | ౧౯౯ |
| క్షారవర్గము | ,, |
| అమ్లవర్గము | ,, |
| ఫలవర్గము | ౨౦౦ |
| శాలిగణము | ౨౦౧ |
| శింబీధాన్యగణము | ౨౦౨ |
| క్షుద్రధాన్యగణము | ౨౦౩ |
| పత్రశాకగణము | ,, |
| పుష్పశాకగణము | ౨౦౪ |
| ఫలశాకగణము | ,, |
| జాంగలజంతువులు | ౨౦౫ |
| జంఘాలములు | ,, |
| బిలేశయములు | ౨౦౬ |





| విషయము | పుట. |
|---|---|
| గుహాశయములు | ,, |
| పర్ణమృగగణము | ,, |
| విష్కిరగణము | ౨౦౭ |
| ప్రతుదగణము | ,, |
| ప్రసహగణము | ,, |
| గ్రామ్యమృగగణము | ౨౦౮ |
| ఆనూపజంతువులు | ,, |
| కూలచరగణము | ,, |
| ప్లవగణము | ,, |
| కోశగగణము | ,, |
| పాదిగణము | ౨౦౯ |
| మత్స్యజాతీయగణము | ,, |
| రేచనగణము | ౨౧౦ |
| పాచనగణము | ,, |
| దీపనగణము | ౨౧౧ |
| పౌష్టికగణము | ,, |
| వాతహరగణము | ౨౧౨ |
| క్రిమిహరగణము | ,, |
| తృణగణము | ,, |
| ప్రసరగణము | ౨౧౩ |
| వృక్షగణము | ,, |
| గుల్మగణము | ౨౧౪ |
| లతాగణము | ౨౧౫ |
| పుష్పగణము | ,, |
| క్షీరిగణము | ౨౧౬ |
| ధూపగణము | ౨౧౭ |
| సుగంధద్రవ్యగణము | ,, |
| ద్వితీయధూపగణము | ౨౧౮ |
| దుగ్ధాదిగణము | ౨౧౯ |

| విషయము. | పుట. |
|---|---|
| సప్తధాతుగణము | ,, |
| సప్తోపధాతువులు | ౨౨౦ |
| రసములు | ,, |
| ఉపరసములు | ౨౨౧ |
| రత్నములు | ,, |
| రత్నజాతులు | ,, |


## దశమశతకము.


| విషయము. | పుట. |
|---|---|
| హేమలక్షణము | ౨౨౩ |
| హేమాదిసప్తధాతు శోధనమారణములు | ,, |
| హేమభస్మముపయోగించు విధము | ౨౨౫ |
| రజతలక్షణము | ౨౨౬ |
| రజతమునకనుపాన భేదముచేగల్గు విశేషగుణములు | ,, |
| తామ్రలక్షణము | ౨౨౭ |
| తామ్రభస్మముచేగల్గుగుణములు | ,, |
| శుద్ధముగాని తామ్రముచే గల్గు దోషములు | ౨౨౮ |
| వంగలక్షణము | ,, |
| వంగభస్మముచేకలుగుగుణములు | ,, |
| అశుద్ధవంగముచేగల్గుదోషములు | ,, |
| జసదలక్షణము | ౨౨౯ |
| జసదగుణములు | ,, |
| అశుద్ధజసదముచేగల్గుదోషములు | ,, |
| శుద్ధనాగలక్షణము | ౨౩౦ |
| నాగగుణములు | ,, |
| అశుద్ధనాగముచేగల్గుదోషములు | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| సారలోహలక్షణము | ,, |
| సారలోహభస్మవిధానము | ౨౩౧ |
| సారలోహభస్మానుపానములు | ,, |
| సారలోహభస్మముచేనివర్తించు వ్యాధులు | ౨౩౨ |
| అశుద్ధలోహభస్మదోషములు | ,, |
| ఉపధాతువులశోధనమారణవిధి | ,, |
| ఉపధాతువులశుద్ధి చేయనిచో కలుగుదోషములు | ౨౩౪ |
| పారదశుద్ధి | ,, |
| హింగులశుద్ధి | ౨౩౬ |
| గంధకశుద్ధి | ౨౩౭ |
| అభ్రికశోధనమారణములు | ౨౩౮ |
| హరితాళశోధనమారణములు | ,, |
| తాళకభస్మానుపానములు | ౨౪౧ |
| మనశ్శిలాశుద్ధి | ,, |
| మనశ్శిలానుపాననియమము | ,, |
| కపరిశోధనము | ౨౪౨ |
| ఉపరససామాన్యశోధనము | ,, |
| వజ్రశోధనమారణములు | ౨౪౩ |
| విషోపవిషశోధనము | ,, |
| నేపాళముశుద్ధి | ౨౪౪ |
| గ్రంథోపసంహారము | ,, |


---

శ్రీరస్తు.

శ్రీమతే శ్రీనివాసాయనమః

శ్రీధన్వన్తరయేనమః.

# అర్క ప్రకాశము.

## ఆన్ధ్ర తాత్పర్య సహితము.

## ప్రథమ శతకము.

ఓం నమో వైద్యవిద్యా సంప్రదాయకర్తృభ్యో ధన్వన్తరి కాశ్యపభేడ చరక సుశ్రుత ప్రభృతిభ్యో మునిభ్యో మహద్భ్యశ్చ గురుభ్యః.

శ్లో॥ ఫాలచన్ద్రాయ శాన్తాయ శ్వేతవర్ణాయ శమ్భవే।
కాలకాలాయ నీలాయ పార్వతీపతయే నమః॥ ౧॥

వ్యాఖ్యాన ప్రారంభము.

శ్లో॥ శ్రీదస్సకలధరోఽసావతిసుఖదో మాధవస్సదా పాయాత్।
యోగజ్ఞామప్యవహత్సతాం ముదే మునిజనార్తి హరణాయ॥
చరకాచార్యం సుశ్రుతమాత్రేయం చాశ్వినౌ తథా దృ్యసదామ్।
భిషజౌ వాగ్భటమార్యం భేడం ధన్వన్తరిం తథాచార్యమ్॥
అన్యా నాయుర్వేదాచార్యానపి సంస్మరన్ సదా హృదయే।
అర్కప్రకాశటీకాం కుర్వే విద్యోతనామికామేతామ్॥

తా॥ నిటలభాగమున చంద్రుని ధరించినవాడును, శాంతస్వరూపుడును, తెల్లని కాంతిగలవాడును, ఎల్లరకును సుఖము గలిగించువాడును, మృత్యువునుంగూడ జయించినవాడును, కంఠమున నల్లని కాంతిగలవాడును, ఉమాకాంతుండునునగు పరమేశునకు నమస్కృతు లొనరించెద.

ఇచ్చట నమస్కారరూపమగు మంగళము నాచరించుతరి దేవునకు విశేషణములగు 'ఫాలచంద్రాయ' ఇది మొదలగు పదములలో చంద్రపదముచేత నీక్రింద వివరింపబడు ఔషధములు చంద్రునింబోలె నమృతమయములై యుండుననియు, 'శంభవే' అనుటచేత వీని సేవించువారికెల్ల నిరతిశయ సౌఖ్యమొనగూడుననియు, 'కాలకాలాయ' అనుటవలన వీనిని సేవించుటవలన జరామరణ వర్జితులైయుందురనియు నర్థాన్తరము ధ్వనించుటంజేసి యిందు వర్ణింపబడు యోగములన్నియు మిక్కిలి ఫలవంతములై యుండునని తెలుపంబడియె.

శ్లో॥ గర్భభార పరిక్రాన్తా కన్యా మణ్డోదరీ శుభా।
రావణం పరిపప్రచ్ఛ పూజాన్తే తుష్టమానసమ్॥ ౧॥

తా॥ ఒక్కనాడు రావణుండు నిత్యపూజలొనర్చి సంతుష్టచిత్తుండై యున్నతరి నిత్యకన్యకయగు మండోదరి గర్భభారముచే మిక్కిలి శ్రమనొందినదియై తనవల్లభుండగు రావణుంగాంచి యిత్తెరంగున నడిగెను.

శ్లో॥ స్వామిన్ దైత్యసురారాధ్య చతుర్వేదవిశారద।
సదాఽణిమాద్యాత్మకామ భువనత్రయపాలక॥ ౩॥
ఇదం శుక్రమమోఘం తే యదారభ్యోదరే స్థితమ్।
తదారభ్య న శక్నోమి వక్తుం వక్తుమనా మనాక్॥ ౪॥
దుఃఖం రోగశ్చ కాలశ్చ త్వత్ప్రసాదాన్మనాగపి।
రక్షోగణా న్న స్పృశన్తి త్వేషా పీడా కథం మమ॥ ౫॥



ఉపాయం బ్రూహి మే నాథ! గర్భిణ్యా హి యథోచితమ్।
యథా వివర్ధతేగర్భో జాయతే చ బలం మమ॥ ౬॥

తా॥ నాల్గువేదముల జక్కగ నధ్యయనము జేసి యెల్లప్పుడును అణిమాద్యష్టసిద్ధి సంపన్నుండై దేవదానవులెల్ల గొలుచుచుండ ముల్లోకముల పరిపాలన మొనరించునో నాథా! అమోఘంబగు రసాది ధాతుసారంబగు నీ వీర్యంబు గర్భరూపంబుగ నాయుదరంబున బ్రవేశించినది మొదలుజేసి మీతో మందలింప నిచ్ఛగొనియున్నను శక్తిలేమింజేసి యించుకేనియు బలుకకున్నదాన, నీ యనుగ్రహబలమున రాక్షసులందరును దుఃఖమునైనను, ఎట్టిరోగములనైన నెరుంగక కాలునివలన భీతియుజెందక సుఖించుచున్నవారుగదా? గర్భిణినై యున్న నాకేల యిట్టి కష్టములనుభవింపవలెసె? గర్భిణినైయున్న నాకుచితంబును. బలమును గల్గించునదియు గర్భమును నిరపాయముగ వృద్ధినొందించునదియునగు నుపాయము నానతీయవేడెదనని మండోదరి యడుగ రావణుండిత్తెరంగున జెప్పందొడంగెను.

శ్లో॥ ఏకదా హి మయాపృష్టా పార్వతీ ప్రీతమానసా।
ఉమే! తే హి జగన్మాతః తవదేహోద్భవాస్సుతాః॥ ౭॥
కథం? నహి గణేశాద్యాః సదృశాస్తవ బాలకాః॥
తిష్ఠన్తి నాఽనురూపాస్తే కారణం బ్రూహి మే శివే॥౮॥

తా॥ మున్నొకసమయమున నేను పార్వతియొద్దకుబోయి జగన్మాతవైన నీశరీరమున జనించిన గణపతి మున్నగు నీకుమారులు నిన్నుంబోలి నీకనురూపులైయుండమికింగతం బెద్దియని యడిగితిని.

శ్లో॥ కామినోఽనజ్ఞనాశాయ జాయన్తే బాలకాస్సుత!।
భార్యాపి వృద్ధా భవతి తరుణ్యపి సుతే సతి॥ ౯॥

ఏవం సదా శివం రంతుం సదైవాహం కుమారికా ॥
గణేశస్కన్ద నన్దాద్యాః కల్పితా మానసాస్సుతాః॥ ౧౦॥

తా॥ అంత నప్పరమేశ్వరియు "లోకమున కాముకులగు పురుషులకు తత్కాలమునగల్గు మన్మథోద్దీపనము శమించుటకై బిడ్డలు గల్గెదరు. మిక్కిలి యౌవనవతియగు స్త్రీయైనను ఒక్కసుతుడు జనించినతోడనే అట్టి యౌవనము నశించి వృద్ధురాలగుచున్నది; కావున నేనెల్లప్పుడును కుమారికనై పరమేశునితో నిర్విఘ్నముగనే క్రీడానంద మనుభవింపగోరి యౌవనమును కాపాడుటకై గణపతి, కుమారస్వామి, నంది, మున్నగు కుమారులను మనస్సుననే కల్పించితిగాని వారు నా శరీరమువలన జనించినవారుగారు; దానంజేసి వారు నాపోలిక లేకున్నవారనియు, నేనుకుమారికనైయున్న దానను" అనియు రావణునకు జెప్పెను.

శ్లో॥ నమస్తుభ్యం మయా కిం హి సంసారాఽఽకృష్టచేతసా ।
వివాహం న కరిష్యామి ప్రత్యుత స్యాం కుమారకః॥౧౧॥

తా॥ నేను నప్పరమేశ్వరి వాక్యముల నాలించి వందనమాచరించి సంసారముచే నాక్రమింప బడిన నేమిఫలము? నేను వివాహముజేసి కొనకుండునేని యెప్పటికిని కుమారునివలె యౌవనయుక్తుడనగుదునని యాపార్వతితో బల్కితిని.

శ్లో॥ ఇతి మద్వచనం శ్రుత్వా పార్వతీ వాక్యమబ్రవీత్ ।
నిర్విణ్ణో భవ మా పుత్ర! కురు రాజ్యం చిరం స్థిరమ్॥౧౨॥
మయా సహాకృతే శ్రేయం విష్ణుపత్న్యతిచఞ్చలా ।
త్వయా గృహే సమానేయా స్థాప్యా వై బన్ధనేఽరివత్ ॥
త్వయోన్నత్తా స్సురాస్సర్వే నిర్జేతవ్యా మహాబలాః ।
మమ ప్రకృతిదేహస్థరోమేభ్య శ్శతశోఽభవన్॥ ౧౪॥



ఓషధ్యస్తద్బలా దేవం త్వం విశ్వం జయ బాలక ।
ఇత్యుక్త్వా మామకథయత్ పార్వతీ ముదితా తదా ॥
దివ్యౌషధీనాం కల్పస్తు కథితః ప్రీతయా తయా ।
తమహం సంప్రవక్ష్యామి శ్రుణుష్వాఽవహితా ప్రియే॥ ౧౭॥

తా॥ ఆపార్వతియు నామాటలువిని సంతసించి నీవు నిర్వేదమునొందక చిరకాలము స్థిరముగ రాజ్యమునుపరిపాలించుము. నాయందసూయపడుచుండు మిక్కిలి చంచల స్వభావముకల మహాలక్ష్మిని (శ్రీరాములభార్యయగు సీతను) నీవు గొనిపోయి నీయింట శత్రువులనుంచుమాడ్కి చెరసాలలో నుంచవలయు, మఱియు నా ప్రాకృత శరీరమునందలి రోమములనుండి లెక్కకు మిక్కుటంబులగు నోషధులు జనించియున్నవి. వాని బలముచే నీవు మిక్కిలి బలవంతులై మదించిన పెక్కండ్రు దేవతల నిర్జించి జయంబు గైకొనుమని నన్నాదరించి యట్టి దివ్యౌషధుల ప్రభావమును వానికల్పంబులను విశదముగ నెఱింగించెను. అట్టి కల్పములను నీకెఱింగించెద నిశ్చలచిత్తవై వినుమని మండోదరికి రావణుడు ఓషధుల విభాగమును జెప్పందొడంగెను.

## —॥ ఓషధిభేదములు. ॥—

శ్లో॥ ఓషధ్యః పఞ్చధా ఖ్యాతాః లతా గుల్మాశ్చ శాఖినః।
పాదపాః ప్రసరాశ్చేతి తేషాం వక్ష్యామి లక్షణమ్॥ ౧౮॥

తా॥ లతలు (సమీపముననుండు చెట్లు మొదలగువానిని ఆధారములుగ జేసి యల్లికొనుతీవెలు), గుల్మములు (చెట్లయొక్క వేళ్లకును కొమ్మలకును నడుమ స్తంభాకారముగ లేక మొదటనుండియే కొమ్మలతో వెడలి ఆకులు దట్టముగ కల్గినవి), శాఖులు (పెద్దకొమ్మలుకల్గినవి), పాదపములు (పెద్దవేళ్లు గల్గినవి), ప్రసరములు (భూమిమీదనైన అల్లికొనునవి), అని ఓషధులు ఐదువిధములై యుండును, వాని లక్షణములు క్రిందవివరింపబడును.

—॥ లతాది వివరణము. ॥—

శ్లో॥ గుడూచ్యాద్యా లతాః ప్రోక్తాః గుల్మాః పర్పటకాదయః।
ఆమ్రాద్యాశ్శాఖినో జ్ఞేయాః వటాశ్వత్థాశ్చ పాదపాః॥
కణ్టకార్యాదికాస్సర్వాః ప్రసరా ఇతి కీర్తితాః।

తా॥ అందు తిప్పతీగె మున్నగునవి లతలనియు, పర్పాటకము మున్నగునవి గుల్మములనియు, మామిడిమున్నగునవి శాఖులనియు, మఱ్ఱి, రావి, జువ్వి మున్నగునవి పాదపములనియు, వాకుడు మున్నగునవి ప్రసరములనియు వాని విభాగము నెఱుంగునది.

—॥ పంచాంగములు. ॥—

శ్లో॥ తాసాం పఞ్చైవ చాఙ్గాని ప్రబలాని యథా క్రమమ్॥౧౯॥
పత్రం పుష్పం వల్కలఞ్చ ఫలం మూలం క్రమేణ చ।
అనుక్తే బలమే తేషాముక్తేఽఙ్గే తు యథోచితమ్॥ ౨౦॥

తా॥ పైజెప్పబడిన యోషధులకు ఆకులు, పువ్వులు, పట్ట, కాయలు, వేరు, ఇవి యైదును అంగములైయుండును. ఇందులోనే యోషధికైన పైజెప్పబడిన యంగములలో నొక్కదానిని విశేషవిధిగా జెప్పకున్నయెడ నొకదానికన్న నొకటి వరుసగ బలాఢ్యమైయుండును. (ఆకులకన్న పువ్వులు, పువ్వులకన్న పట్ట, పట్టకన్న కాయలు, కాయలకన్న వేరును బలవత్తరములని భావము) అటుగాక యెద్దానినైన నిర్దేశించియున్నచో నిర్దిష్టమైన యంగమే బలిష్ఠమగును.

—॥ పంచాంగముల విషయ విభాగము. ॥—

శ్లో॥ తాలీసాదేస్తు పత్రాణి సుమనో ధాతకీముఖాత్।
న్యగ్రోధాదేస్త్వచో గ్రాహ్యాః ఫలం స్యాత్త్రిఫలాదితః॥



పఞ్చాఙ్గులాదేర్మూలాని హ్యనుక్తే పరికల్పయేత్।
ఖదిరాఽసనకాదీనాం సారోఽపి పరిగృహ్యతే॥ ౨౧॥

తా॥ మఱియు నేయోగమునందైన నోషధినిమాత్రముజెప్పి వాని యంగమును నిర్దేశింపకున్న నట్టియెడ తాలిసపత్రి మున్నగు వానినుండి యాకులను, ఆరెచెట్టు మున్నగువానినుండి పువ్వులను, మఱ్ఱి మొదలగువానినుండి పట్టను, త్రిఫలములు మున్నగువానినుండికాయలను, ఆముదపుచెట్టు మున్నగు వానినుండి వేళ్లను గ్రహించవలెను. మఱియు చంద్ర, వేగిసమున్నగు వానినుండి చేవప్రధానముగ గ్రహింపదగును. ¶

—॥ ద్రవ్యస్వరూపము. ॥—

శ్లో॥ రసో గుణా స్తథా వీర్యం విపాక శ్శక్తిరేవ చ।
పఞ్చానాం యస్సమాహార స్తద్ద్రవ్యమితి కీర్త్యతే॥ ౨౩॥

తా॥ రసము, గుణము, వీర్యము, విపాకము, శక్తి (ప్రభావము), ఈ యైదును ఏవస్తువునందిమిడియుండునో అయ్యది ద్రవ్యమని చెప్పంబడును.

—॥ రసములు. ॥—

శ్లో॥ స్వాద్వమ్లౌ లవణస్తిక్తః కటుకశ్చ కషాయకః।
అమీషట్చ రసాః ఖ్యాతాః నిర్బలోఽత్రపరః పరః॥ ౨౪॥

తా॥ స్వాదువు (తీపి), అమ్లము (పులుపు), లవణము (ఉప్పు), తిక్తము (చేదు), కటువు (కారము), కషాయము (వగరు), అను నీయాఱును రసములు. ఇందు క్రమముగ నొకటికన్న నొకటి బలహీనముగ నుండును.

¶ ఈ విషయములు సవిస్తరముగ మా యాయుర్వేదపరిభాషలో కందసారాది ప్రకరణమున జూచునది.

—॥ మధురరస గుణములు. ॥—

శ్లో॥ మధురః పిచ్ఛిలశ్శీతో ధాతుస్తన్యబలప్రదః ।
చక్షుష్యోవాతపిత్తఘ్నః కుర్యాత్ స్థౌల్యమలక్రిమీన్ ॥

తా॥ మధురరసము పిచ్ఛిలంబును, శీతవీర్యంబును, రసరక్తాది ధాతువులకును స్తన్యమునకును బలమును గల్గించునదియు, నేత్రములకు హితకరంబును, వాతపిత్తముల హరించునదియు, శరీరస్థౌల్యమును మలమునక్రిములను గల్గించునదియు నగును.

—॥ అమ్లరసగుణములు ॥—

శ్లో॥ అమ్ల ఉష్ణోఽన్తర్బహిశ్శీతో రుచ్యః పిత్తకఫాస్రదః ।
విబన్ధానాహదృష్టిఘ్నో దన్తాక్షిభ్రూనికోచనః॥ ౨౬॥

తా॥ అమ్లరసము లోపలికి తీసుకొన్నచో నుష్ణవీర్యంబును, లేపనాదులచే నైకశీతంబును, రుచికరంబును, పిత్తమును కఫమును రక్తపిత్తమనువ్యాధిని కల్గించునదియు, మలబంధమును కడుపుబ్బరమును హరించునదియు, దృష్టిని నశింపజేయునదియు, దన్తములను నేత్రములను కనుబొమలను సంకోచము నొందించునది (చిటారింపజేయునది)యు నగును.

—॥ లవణరసగుణములు. ॥—

శ్లో॥ లవణ శ్శోధనో రుచ్యః పాచనః కఫపిత్తదః ।
పుంస్త్వవాతహరః కాయశైథిల్యమృదుకారకః॥ ౨౭॥

తా॥ లవణరసము శోధనంబును (మలముల నూర్ధ్వాధోమార్గములనుండి వెడలించునది), రుచికరంబును, భుజించిన పదార్థముల పచింపజేయునదియు, కఫపిత్తముల వృద్ధినొందించునదియు, పుంస్త్వమును వాతమును నశింపజేయునదియు, అవయవముల శిథిలములుగ జేయునదియు, శరీరమునకు సౌకుమార్యమును గల్గించునదియు నగును.



—॥ తిక్తరసగుణములు. ॥—

శ్లో॥ తిక్త శ్శీత స్తృషా మూర్ఛా జ్వర పిత్తకఫాన్ జయేత్ ।
రుచ్యస్స్వయమరోచిష్ణుః కణ్ఠ్యస్తన్యాఽవ శోధనః॥

తా॥ తిక్తరసము శీతవీర్యంబును, దప్పి, మూర్ఛ, జ్వరము, పిత్తము, కఫము వీనినెల్ల శమింపజేయునదియు, రుచికరంబును, తనయందు రుచిలేనిదియు, కంఠస్వరమునకు హితమును జేయునదియు, స్తన్యమును శుభ్రము జేయునదియునగును.

—॥ కటురసగుణములు. ॥—

శ్లో॥ కటూ రూక్ష స్స్తన్యమేదశ్శ్లేష్మకణ్డూ విషాపహః ।
వాతపిత్తకృదాగ్నేయః శోషీ పాచనరోచకృత్॥ ౨౮॥

తా॥ కటురసము రూక్షగుణము గల్గినదియు, స్తన్యమును. మేదస్సును, శ్లేష్మమును, దురదను, విషమును బోగొట్టునదియు, వాతపిత్తముల వృద్ధి నొందించునదియు, ఉష్ణవీర్యముగల్గినదియు, ఆమరసమును శోషింపజేసి పచింపజేయునదియు, రుచినిగల్గించునదియు నగును.

—॥ కషాయరస గుణములు. ॥—

శ్లో॥ కషాయో రోపణో గ్రాహీ స్తమ్భనశ్శోధనోహిమః।
కఫశోణిత పిత్తఘ్నో జిహ్వాజాడ్యకరో లఘుః॥ ౩౦॥

తా॥ కషాయరసము వ్రణములమాన్పునదియు, మలమును గట్టిపరచునదియు, స్తంభనంబును (వాతమునువృద్ధినొందించునది), మలమును శోధించునదియు, శీతవీర్యంబును, కఫమును రక్తపిత్తమును హరించునదియు, నాలుకను రుచి దెలియక మొద్దుబారునట్టులు జేయునదియు, తేలికయైనదియునగును.

—॥ గుణములు. ॥—

శ్లో॥ గురుస్నిగ్ధస్తీక్ష్ణరూక్షౌ లఘురేతే గుణాస్స్మృతాః ।
పఞ్చభూతేషు తిష్ఠన్తి ఆధిక్యాదుపలక్షయేత్ ॥ ౩౧॥

తా॥ గురుత్వము (బరువు), స్నిగ్ధత్వము (జిడ్డు), తీక్ష్ణత్వము (వేడిమి), రూక్షత్వము (జిడ్డులేకుండుట), లఘుత్వము (తేలిక), అనునీవైదును గుణములు. ఇయ్యవి వరుసగ పృథివి, అప్పు (ఉదకము), తేజస్సు, వాయువు, ఆకాశము, అను నీపంచభూతముల నాశ్రయించియుండును. మఱియు నీపంచభూతములయందును గురుత్వాదిగుణములు అధికముగనుండుటంబట్టి పృథివియందు గురుత్వమును, జలమునందు స్నిగ్ధత్వమును, తేజస్సునందు తీక్ష్ణత్వమును, వాయువునందు రూక్షత్వమును, ఆకసమునందు లఘుత్వమును వరుసగ నెఱుంగవలెనని భావము.

—॥ గుర్వాది గుణముల కృత్యములు. ॥—

శ్లో॥ గురుర్వాతహరః పుష్టిశ్లేష్మ కృచ్చిరపాచకః ।
స్నిగ్ధో వాతహర శ్శ్లేష్మకారీ వృష్యో బలప్రదః॥ ౩౨॥
తీక్ష్ణం పిత్తకరం ప్రాయో లేఖనం కఫవాతహృత్ ।
రూక్షం సమీరణకరం పరం కఫహరం పరమ్॥ ౩౩॥
లఘు పథ్యం పరం ప్రోక్తం కఫఘ్నం లఘుపాకి చ ।
పృథివ్యాదిగుణాధిక్యాత్ గుణం ద్రవ్యేషు కల్పయేత్॥

తా॥ అందు పృథివీగుణమగు గురుత్వము వాతమును హరించునదియు, పుష్టిని కఫమును వృద్ధినొందించునదియు, ఆహారపదార్థములను చిరకాలమునకు జీర్ణమునొందించునదియునగును. జలగుణమగు స్నిగ్ధత్వము వాతమును హరించునదియు, కఫమును వృద్ధిజేయునదియు, వృష్యంబును (తత్కాలమున శుక్రమును వృద్ధినొందించునదియు), బలమునిచ్చునదియునగును.

అగ్నిగుణమగు తీక్ష్ణత్వము పిత్తమును వృద్ధిజేయునదియు, లేఖనంబును (ధాతుమలములను శుష్కింపజేసి నశింపజేయునది), కఫవాతముల హరించునదియునగును.



వాయుగుణంబగు రూక్షత్వము వాతము నధికముగ వృద్ధినొందించునదియు, కఫమును హరించునదియునగును.

ఆకాశగుణమగు లఘుత్వము మిక్కిలి హితంబును, కఫహరంబును, శీఘ్రకాలమున పక్వమగునదియునగును.

మఱియు సకల ద్రవ్యములును పంచభూతాత్మకములైయున్నను ఏద్రవ్యమునం దేగుణము అధికముగ కానబడునో అట్టిగుణమునుబట్టి ద్రవ్యములకు పార్థివాది భేదముల గల్పించునది. (గురుత్వమధికమగుచో పార్థివమనియు, మిక్కిలి స్నిగ్ధమగునది ఆప్యమనియు, తీక్ష్ణత్వమధికముగ గల్గినది తైజసమనియు, రూక్షత్వమధికముగనున్నది వాయవ్యమనియు, లాఘవమధికముగ గల్గినది నాభసమనియు నెఱుంగదగునని భావము).

—॥ వీర్యము. ॥—

శ్లో॥ ఉష్ణం శీతం ద్విధా వీర్యం తత్కాలాదుపలక్షయేత్ ।
స్థలాదపి తయోర్యోగాదయోగాన్మధ్యమంతు తత్॥

తా॥ ఉష్ణంబనియు, శీతంబనియు వీర్యము రెండువిధములైయుండును. మఱియు ఉష్ణశీతంబులను కాలములయొక్కయు, జాంగల, అనూపంబులను దేశములయొక్కయు సంబంధమునుబట్టి ద్రవ్యములకు ఉష్ణశీతవీర్యముల నెఱుంగవలెను. (ఉష్ణకాలమునందును జాంగల (మెట్ట) దేశమునందును జనించు ద్రవ్యము ఉష్ణవీర్యంబనియు, శీతకాలంబునను అనూప (జలప్రాయ) దేశంబునను జనించిన ద్రవ్యము శీతవీర్యంబనియు భావము). మఱియు అట్టి కాలదేశసంబంధము లేక జనించిన ద్రవ్యము సమంబుగనుండును. (శీతోష్ణవీర్యములు సూక్ష్మరూపముగ సంక్రమించియుండుటంజేసి సమంబనుట).

—॥ జాంగలజ అనూపద్రవ్య గుణములు. ॥—

శ్లో॥ సర్వం జాఙ్గలసమ్భూతం ప్రాయో భవతి వాతకృత్ ।
అనూపసమ్భవం సర్వం ప్రాయః కఫకరం భవేత్॥ ౩౬॥

తా॥ జాంగల (ఉదకము, వృక్షములు, పర్వతములు మొదలగునవి కొంచముగగల) దేశమున బుట్టిన ద్రవ్యములన్నియు ప్రాయికముగ వాతమును వృద్ధినొందించును. అనూప (ఉదకము మున్నగునవి ప్రబలముగగల) దేశమున జనించినవి యన్నియు ప్రాయికముగ కఫమును వృద్ధినొందించును.

శ్లో॥ తత్కాలోష్ణం జాఙ్గలజం పరిణామేతు శీతలమ్ ।
సాధారణసమ్భూతం విపరీతం తు తత్స్మృతమ్॥ ౩౭॥

తా॥ జాంగలదేశమున బుట్టిన ద్రవ్యము తత్కాలమున నుష్ణంబును, విపాకమున శీతంబునగును. సాధారణదేశమున బుట్టిన ద్రవ్యము పైజెప్పిన గుణములకు విరుద్ధముగనుండును. (తత్కాలమున శీతంబును, పరిపాకసమయమున నుష్ణంబునగునని భావము).

శ్లో॥ ఆనూపసమ్భవం సర్వం యథోక్తగుణమాదిశేత్ ।

తా॥ ఆనూపదేశమున (జలప్రాయదేశమున) బుట్టిన ద్రవ్యములన్నియు ఆయా ద్రవ్యములకు జెప్పిన గుణములు గల్గియుండును.

—॥ త్రివిధ విపాకములు. ॥—

శ్లో॥ విపాకస్తు త్రిధా ప్రోక్తః స్వాద్వమ్లకటుకాత్మకః ॥౩౮॥
క్రమాద్ధీనబలో జ్ఞేయః

తా॥ స్వాదు (మధుర) విపాకమనియు, అమ్లవిపాకమనియు, కటువిపాకమనియు విపాకము మూడు తెరంగులైయుండును. అందు మధురమునకన్న నమ్లవిపాకంబును, అమ్లమునకన్న కటువిపాకంబును బలహీనముగ నుండును.

(ఇచ్చట విపాకమనగా భుజింపబడిన మధురాది రసయుక్తములగు పదార్థములకు జాఠరాగ్నిసంబంధము చేగల్గు రసాన్తరవిశేషమని యెఱుంగునది).

శ్లో॥ మధురం మధురః పటుః॥౩౯॥



పచత్యమ్లోఽమ్లమితరే రసాః కటువిపాకినః ।

తా॥ మధురరసముగల బెల్లము మున్నగునవియు, లవణరసముగల సైంధవలవణము మున్నగునవియు మధురముగ (తీపి) విపాకము నొందును. అమ్లరసముగల పెరుగు మున్నగునవి యమ్లముగనే (పులుపు) పాకమునొందును. తక్కినతిక్త కటు కషాయరసములు మూడును కటువుగనే (కారము) విపాకమునొందును.

—॥ మధురాది విపాక కృత్యములు. ॥—

శ్లో॥ శ్లేష్మకృన్మధురః పాకో వాతపిత్తహరో మతః ॥ ౪౦॥
అమ్లస్తు కురుతే పిత్తం వాతశ్లేష్మగదాపహః ।
కటుః కరోతి పవనం కఫం పిత్తం చ నాశయేత్ ॥ ౪౧॥
విశేష ఏష రసజో విపాకానాం ప్రదర్శితః ।

తా॥ అందు మధురవిపాకము కఫమును వృద్ధినొందించునదియు, వాతపిత్తముల హరించునదియు నగును. అమ్లవిపాకము పిత్తమును వృద్ధినొందించునదియు, వాతకఫరోగముల బోగొట్టునదియునగును. కటువిపాకము వాతమును వృద్ధినొందించునదియు,కఫపిత్తముల హరించునదియునగును. ఇత్తెఱంగున మధురాది రసములవలన విపాకములకుగల్గు భేదముల నెఱుంగునది.

—॥ ప్రభావలక్షణము, తత్కృత్యములు. ॥—

శ్లో॥ రసాది సామ్యే యత్కర్మ విశిష్టం తత్స్వభావజమ్॥ ౪౨॥
దన్తీరసాద్యైస్తుల్యాపి చిత్రకస్య విరేచనీ ।
మధూకస్య తు మృద్వీకా ఘృతం క్షీరస్య దీపనమ్॥౪౩॥
ప్రభావతో యథాధాత్రీ లకుచస్య రసాదిభిః ।
సమాపి కురుతే దోషత్రితయస్య వినాశనమ్ ॥ ౪౪॥

క్వచిత్తు కేవలం ద్రవ్యం కర్మ కుర్యాత్ప్రభావతః ।
జ్వరంహన్తి శిరోబద్ధా సహదేవీజటా యథా ॥ ౪౫॥
ధృతానివారయేల్లోహంపుష్యాఽర్కేఽజోఽలమూలికా।

తా॥ రెండు ద్రవ్యములకు రసవీర్యవిపాకములు సమములైయున్నను ఆరెండు ద్రవ్యములును ఒక్కవిధమైన కృత్యము నేచేయక అందొకటి యొక విధమైన కృత్యమును, వేరొండు మఱియొక కృత్యమును జేయుట ప్రభావమని చెప్పంబడును.

అది యెట్లులనిన: నేపాళము రసవీర్యవిపాకములచే చిత్రమూలమునకు సమముగనున్న రసాదులకన్న భిన్నమగు విరేచనకృత్యము జేయుచున్నది. చిత్రమూలము విరేచనము జేయుటలేదు. ద్రాక్షపండు రసాదులచే నతిమధురమునకు సమమైయున్నను విరేచనకారియగుచున్నది. అతిమధురము విరేచనమును గల్గించుటలేదు. నెయ్యి రసాదులచే క్షీరమునకు తుల్యమైనను అగ్నినిదీపింపజేయుచున్నది. క్షీరము దీపింపజేయుటలేదు. ఉసిరికెకాయ రసాదులచే లకుచమునకు (కమ్మరేగుకు) సమానమైయున్నను దోషత్రయమును హరించుచున్నది. కమ్మరేగుహరించుటలేదు. (ఇత్తెరంగున రసవీర్య విపాకాది గుణముల నుల్లంఘించి కార్యాంతరమును జేయు ద్రవ్యస్వభావమే ప్రభావమని భావము).

మఱియు సహదేవివేరును శిరంబునగట్టినచో రసాదిసంబంధములేకున్నను ప్రభావముచేతనే జ్వరమును హరించును. పుష్యమీ నక్షత్రముతో గూడిన భానువారమునాడు ఊడుగవేరునుదీసి ధరించినచో దాని ప్రభావముచేత లోహమయములగు ఖడ్గాదులచేగల్గు బాధల నివర్తింపజేయును.

### — ద్రవ్యకల్పనా భేదములు. —

శ్లో॥ ద్రవ్యకల్పః పఞ్చధా స్యాత్కల్కశ్చూర్ణం రసస్తథా ॥
తైలమర్కః క్రమాజ్జ్ఞేయం యథోత్తరగుణం ప్రియే ।



తా॥ కల్కము (నూరినముద్ద), చూర్ణము (పొడి), రసము (స్వరసము), తైలము, అర్కము (అరఖు), అని ద్రవ్యముల కల్పనము ఐదువిధములు; అందు వరుసగ కల్కమునకంటె చూర్ణంబును, దానికన్న స్వరసంబును, అంతకన్న తైలంబును, వీని కన్నిటికన్న యర్కంబును గుణవంతముగ నుండును.

శ్లో॥ పృథగ్ద్వన్ద్వే సన్నిపాతే సఙ్కరేఽసాధ్యరోగిణామ్ ॥౪౭॥
క్రమాదేతే ప్రయోక్తవ్యాః కాలమగ్నిం నిరీక్ష్య చ ।

తా॥ వాతపిత్తశ్లేష్మములను త్రిదోషములు వేర్వేరుగనే రోగముల గల్గించునపుడును, రెండు దోషములుజేరి రోగముల గల్గించునపుడును, త్రిదోషసన్నిపాతమునందును, వ్యాధిసంకరమునందును, అసాధ్య రోగములయందును, శీతోష్ణాది కాలభేదములను, మందతీక్ష్ణ విషమ మధ్యంబులను జాఠరాగ్ని భేదములను జక్కగ పరిశీలించి తత్తదనుగుణముగ పైజెప్పబడిన కల్కాదుల నుపయోగించవలెను.

శ్లో॥ ఆద్యే గుణే గుణాస్సర్వే ద్వితీయే స్యాల్పతస్స్మృతాః॥
తృతీయం శీఘ్రకారిస్యాచ్చతుర్థం నాతిదోషకృత్ ।
పఞ్చమం దోషరహితం గుణసఙ్ఘప్రకాశకమ్ ॥ ౪౮॥

తా॥ పైజెప్పంబడిన కల్కాదులలో కల్కము సంపూర్ణ గుణవంతముగను, చూర్ణము కల్కమునకంటె స్వల్పగుణముగను, స్వరసము శీఘ్రకారిగ (వేగముగ పనిజేయునదిగ)ను, తైలము మిక్కుటముగ దోషముల ప్రకోపింపజేయనిదిగను, అర్కము నిర్దుష్టమై గుణములనెల్ల బ్రకాశింపజేయునదిగ నుండును.

శ్లో॥ పఞ్చమస్య తు సామర్థ్యం స్వయం పఞ్చాననోఽబ్రవీత్ ।
వర్ణానాం తు సహస్రాణి కథ్యన్తేఽహర్నిశం మయా॥

సమ్పూర్ణో నైవజాయేత కల్పోఽర్కస్య దశానన ।

తా॥ ప్రతిదినమునందును వేలకొలది గ్రన్థముల వచించుచున్నను అర్కముయొక్క కల్పము సమ్పూర్ణముగ తుదముట్టకున్నది యని యర్కము యొక్క ప్రాశస్త్యమును ఈశ్వరుడు స్వయముగనే కొనియాడెను.

శ్లో॥ పుంవారేపురుషర్క్షేచ దివాఽర్కోయస్తు నిర్మితః ॥ ౫౧॥
రమణీషు ప్రదాతవ్యో విలోమాత్పుంసి యోజయేత్ ।

తా॥ పురుషవారమునందును పురుషనక్షత్రమునందును పవటియందును దీయబడిన యర్కము స్త్రీలకుపయోగింపందగును. ఈనియమమునకు విలోమముగ (స్త్రీవారమునందును స్త్రీనక్షత్రంబునను రాత్రియందును) తీయబడిన యర్కమును పురుషులకుపయోగించునది.

శ్లో॥ లోహచూర్ణం గైరికంచ స్ఫటికం కృష్ణమృత్తికా। ౫౨॥
మృత్తికాస్థిభవంచూర్ణం కాచజం కంసజం రజః ।
ఏతాని సమభాగాని సర్వతుల్యా చ మృత్తికా ॥ ౫౩॥
భ్రంశనీయా పఞ్చమూత్రైః గవాఽశ్వమహిషోద్భవైః ।
గజాఽజసంభవాభ్యాం చ శటితం తద్విశోషయేత్ ॥౫౪॥
యావద్గన్ధవినాశస్స్యాత్తావత్సం మర్దయేచ్చ తాః ।

తా॥ ఇనుపరాపొడి, జేగురు, స్ఫటికము, నల్లమట్టి, సాధారణమగు ఎఱ్ఱనిమన్ను, ఎముకలపొడి (మృత్తికారూపముగ పరిణమించిన యెముకలపొడి), గాజుపొడి, కంచురాపొడి, వీనినన్నిటిని సమభాగముగ గూర్చి, అన్నింటికిని సమముగ నుండునట్టులు సాధారణమగు మట్టిని జేర్చి మంగలమునవేంచి అందు ఆవు, గుఱ్ఱము, ఏనుబోతు, ఏనుగు, మేకలు, అను నీ యైదిటి మూత్రముల గలిపి మురుగునట్టులు నానబెట్టి ఎండలో నెండబెట్టి మూత్రములంగల దుర్గన్ధములు నివర్తించు దనుక మర్దన మొనరించవలెను.



—॥ అర్కయంత్ర నిర్మాణము. ॥—

శ్లో॥ లఘుహస్తైః కులాలైస్తు కుర్యాద్యన్త్రం సునిర్మలమ్ ॥
యథేచ్ఛం స్థాలికాం కుర్యాత్త్ర్యఙ్గుల ప్రాన్తసారికామ్ ।
పృథుబ్రధ్నో దరాకారాం ద్వ్యఙ్గులా సన్నివేష్టితామ్ ॥
సారికాన్తేతు పరిధిం త్ర్యఙ్గులోత్సేధ శోభితామ్ ।
వినిర్మాయాథ సాన్త్యన్తే యథాశిల్ప వినిర్మితమ్ ॥ ౫౫॥
ఛిద్రం కృత్వా నలం దద్యాద్గజ శుణ్డాసమం సుధీః ।
సారికాన్తే తు పరిధేరన్తః కుర్యాత్పిధానకమ్ ॥ ౫౬॥
అర్ధనిమ్బా ఫలసమం పరిధిం తస్య చాన్తతః ।
వేదాఙ్గుళం మస్తకోర్ధ్వం కార్యం తోయస్య ధారణే ॥
సమర్థాం తస్య నలికాం కుర్యాత్తోయవిమోచనీమ్ ।
తస్యైవాఽన్తరతో లేప్యా ఘనా జీర్ణాఽస్థిమృత్తికా॥
అథవా శ్వేతకాచంచ సర్వదోషాఽపనుత్తయే ।

తా॥ పిమ్మట పైజెప్పబడిన మట్టితో మిక్కిలి నేర్పరులగు కుమ్మరివాండ్రచే చక్కగ నర్కయంత్రమును నిర్మించవలెను. అది యెట్టులనిన, తొలుత నొక కుండనుచేసి దాని మూతిచుట్టును మూడంగుళముల మాత్రము వెడలుపు గల్గియుండునట్టులు అంచుకట్టి ఆయంచునందు రెండంగుళముల మాత్రము లావును మూడంగుళముల పొడవునుగల్గి పైమూతయొక్క ముఖమును పట్టుకొని యుండునట్టులొక పరిధిని (మండలాకారముగనుండి మరియొక దానిని పట్టుకొనియుండు నవయవ విశేషమును) గల్పించవలెను.

¶ అడుగుననుండు కుండయందుంచబడిన యోషధులచే నావిరిరూపముగ పరిణమించిన యర్కము నిలుచుటకనుకూలముగ పైమూత కధోభాగము

¶ పీఠికలో గనబరచు ప్రకారము.

లోనికి మూడంగుళముల విశాలముగల్గి దొప్పవంటి యాకారముండునట్టులును, మూతను బోరగిలనునిచిన నిమ్మకాయలో సగమునుబోలె నడుమ నున్నతమై మూకుడువలె నుండునట్టులు ఒకపాత్రమును జేసి దానిపైన నీళ్లు నిలచుట కనుకూలముగ చుట్టును నాల్గంగుళముల యెత్తుగల్గి గోడవలెనుండు అంచును నిర్మించవలెను. ఈరీతిగ నిర్మించబడిన మూతకైన పాత్రమున కధోభాగమున దొప్పవలెనుండి యావిరినీరు నిలచుచోట అర్కము స్రవించుట కనుగుణముగ నొకరంధ్రమును జేసి యందు ఏనుగుతుండముబోలె మొదట లావుగను కొన సన్నముగనుండు నాళమును (గొట్టమును) మట్టితో జేసి క్రిందికి వాలియుండు నట్టులు బుద్ధికుశలతచే నమర్చవలెను. దీనినుండియే అర్కము స్రవించును.

మఱియు మూత పైభాగమున నుంచబడిన నీరు వేడియైనతోడనే విసర్జించుట కనురూపముగ మూతపైనుండు గోడయందు తగురీతిగ నొకరంధ్రముజేసి యారంధ్రమునందు నొకనాళము నిమిడించవలెను. ఇట్లు సిద్ధము జేయబడిన యాయంత్రముయొక్క లోభాగమున జీర్ణాస్థి మృత్తికనైనను తెల్లని గాజుపెంకులను మెత్తగ నూరియైనను పూయవలెను.

పై జెప్పిన రీతిగ రెండుపాత్రములను సిద్ధము జేసి అందు క్రింది పాత్రములో అర్కమును దీయదలచిన ద్రవ్యమునునిచి దానిపైన గొట్టములుగల రెండవపాత్రను మూతమూసి యా రెండు పాత్రముల సంధిస్థానమున సందు నుండి యావిరి బైట వెడలకుండునట్టులు గట్టిగ జీర్ణాస్థి మృత్తికను లేక పుట్టమన్నునైనను బూసి మూతగానిడిన పాత్రమున నీళ్లుబోసి పొయిమీద బెట్టి క్రింద జెప్పబడు నారువిధములగు అగ్నులచే క్రమముగ మంటవేసిన నందుండీ ద్రవరూపముగ నర్కము పైమూతకు క్రిందిభాగమునంగల గొట్టమునుండి వెలువడును. ఆ గొట్టముక్రింద నొక పాత్రమునునిచి దానిని గ్రహించవలెనని యెఱుంగునది.



—॥ జీర్ణాస్థిని మృత్తికగాజేయువిధము. ॥—

శ్లో॥ అథవక్ష్యేతు జీర్ణాస్థి మృత్తికా కరణంక్రియే ॥ ౬౧॥
శిలాజతుస్థలే కుర్యా ద్దీర్ఘగర్తం మనోహరమ్ ।
నిక్షిపేత్తత్ర నానాస్థిసఞ్చయం ద్విచతుష్పదామ్॥ ౬౨॥
స్వర్జక్షారం మహాక్షారం మృత్క్షారం లవణాని చ ।
గన్ధకోష్ణజలం క్షేప్యం నానామూత్రాణి తత్ర చ ॥౬౩॥
ఏవం కృత్వా మాసషట్కం దద్యాత్పాషాణమృత్తికామ్ ।
పఞ్చస్థూర్ధ్వం తదూర్ధ్వన్తుకుర్యాద్వహ్నిశిఖాశ్శుభాః॥
త్రివర్షాజ్జాయతే సర్వమేకీభూతం ద్రవత్సమమ్ ।
తతో నిష్కాస్య తచ్చూర్ణం కృత్వాపాత్రాణి కారయేత్॥
ప్రశస్తం భోజనం తత్ర న భవేద్దూషణం ధ్రువమ్।
మహావిషస్య సంయోగా త్తస్య భఙ్గః ప్రజాయతే॥ ౬౪॥
దూషీవిషాదిసంయోగా త్తస్యస్ఫోటా భవన్తిహి ।
తత్ర క్షిప్తం క్షుద్రవిషం పాత్రం కృష్ణం కరోతి చ॥ ౬౫॥
ఏవం జ్ఞాత్వా తత్ర దద్యా న్నకదాచి ద్విషాదికమ్ ।

తా॥ ఇంక జీర్ణాస్థులను మట్టిచేయువిధము చెప్పబడును. శిలాజతువు జనించు ప్రదేశమున విస్తీర్ణమగు నొక గుంతత్రవ్వి యందు ద్విపాదులగు మనుష్యాదులయొక్కయు, చతుష్పాదులగు పశు మృగాదులయొక్కయు ఎముకలసముదాయము నునిచి దానిపైని స్వర్జక్షారమును, మహాక్షారమును, మృత్తికాక్షారమును (చౌటిమన్ను), పంచలవణములను, గంధకమును, వేడినీటిని, గోవులు మున్నగువాని మూత్రములను, వీనినన్నింటి నునిచి ఆరుమాసములదనుక మిగుల జాగ్రత్తతో కాపాడి పిమ్మట నాయస్థులమీద రాతి మట్టినిబోసి దానిపై తీక్ష్ణమగు నగ్నిని జ్వలింపజేసి పాతి యుంచవలెను.

మూడు సంవత్సరములు కడచిన పిదప నందుంచిన యస్థులుకరిగి యన్నియు నొక్కరూపమగును. పిమ్మట వానినెల్ల వెలికిందీసి చూర్ణముగనూరిన నయ్యది యస్థి మృత్తికయనంబరగు. దానిచే నానావిధములగు పాత్రముల జేయంజను. మఱియు నప్పాత్రమునందాహార పదార్థముల నునిచిన నిందుకేనియు జెడకుండఁనుగాన నందు భుజించుట మిగుల ప్రశస్తము. అట్టి పాత్రమున కాలకూటాది మహావిషముల నునిచినచో పాత్రము పగిలిపోవును. దూషీవిషము మున్నగునవి తగిలినయెడ రంధ్రములు గల్గును. అందు క్షుద్రవిషము నునిచినచో నప్పాత్రము నల్లవడును. కావున నీవిషయమును జక్కగ దెలిసి అస్థి మృత్తికచే జేయంబడిన పాత్రములయందు విషము మున్నగువాని నెక్కప్పుడు నుంచదగదనిభావము.

—॥ విషము మున్నగువానినుండి యర్కముదీయుటకు పాత్రనిర్ణయము. ॥—

శ్లో॥ విషాదీనా మర్కసిద్ధ్యా కుర్యాత్పాత్రం తు లోహజమ్॥
స్వర్ణజం రౌప్యజం వాఽపి కుర్యాత్పాత్ర మకల్మషమ్।
అథవా తామ్రజం వాపి స్యాన్తర్వఙ్గవిలేపితమ్ ॥ ౧౯॥
పాత్రం తు బుధ్వా కుర్వీత కషాయో న భవేద్రసః।

తా॥ విషములు మున్నగువానినుండి యర్కముల దీయునెడ ఇనుము, బంగరు, వెండి, వీనిలో నెద్దానిచేనైన చేయంబడిన నిర్మలమగు పాత్రములో నునిచి తీయవలెను. లేక రాగిపాత్రమునకు లోప్రక్క తగరమునుబూసి యందునిచియైన దీయదగును. ఏపాత్రముననుండి దీసినను అర్కరసము చిలుముచే చెడక్క చెడకుండునట్టులు మిక్కిలి మెలకువతో దీయవలెను.

శ్లో॥ ద్రవ్యాన్తరస్య సంయోగా దర్కస్తైలంచ గుర్విణః॥ ౨౦॥
సర్వేషాం నిస్సరత్యేవం పాషాణస్య తు కిం పునః।

తా॥ మిగుల గుణవంతమగు నితరద్రవ్యముయొక్క సంసర్గముచేత రాతినుండియైనను అర్కంబును తైలంబును వెడలుచుండ తక్కిన ద్రవ్యములనుండి వెడలుననుటకు సందియమించుకేనియు లేదుగదా,



శ్లో॥ అనగ్న్యర్క స్తథా తైలం గన్ధతైలాది సమ్భవమ్ ॥ ౨౧॥
వేధకం సర్వధాతూనాం దేహస్యాఽపిచ పుష్టిదమ్ ।

తా॥ అగ్నియొక్క సంబంధములేకయే చేయబడిన యర్కంబును, గంధతైలాది విధానములచే నుత్పన్నంబగు తైలంబును సకలధాతువులకును వేధకములై శరీరమునకు మిగుల బలమును గల్గించును. (ఇచ్చట పాలు కాగుచున్నపుడు గంధకమును పొడిచేసి పాలలోవైచి పేరబెట్టి యాపెరుగును చిలికిన పుట్టునట్టి వెన్నను కాచినదాన జనించు నెయ్యి గంధతైలమని యెరుంగునది).

శ్లో॥ యస్తైలకరణే దక్ష శ్చాఽర్క నిష్కాసనే క్షమః॥ ౨౨॥
తస్యసేవా భవేన్నిత్యం రోగైశ్చ న స బాధ్యతే।

తా॥ తైలముల జేయుటకు సమర్థుండును అర్కములదీయుటకు నేర్పరియునగు మనుజుండెప్పుడును పూజితుండునగును. వానికెవ్విధములగు రోగములును కలుగవు.

—॥ అర్కగుణతారతమ్యము. ॥—

శ్లో॥ కుత్సితార్కస్తు యామేన ద్వియామాభ్యాన్తు మధ్యమః॥
త్రిభిర్యామై ర్భవేచ్ఛ్రేష్ఠః అర్కోఽమిత గుణప్రదః।

తా॥ ఒకజాముకాలమునకు సిద్ధమైన యర్కము నింద్యమనియు, రెండుజాముల కాలమునకు సిద్ధమైనచో మధ్యమమనియు, మూడుజాములకు సిద్ధమగునేని యుత్తమమనియు నర్కములగుణము నెరుంగునది.

—॥ ప్రశస్తార్కలక్షణము. ॥—

శ్లో॥ ద్రవ్యాదధిక సౌగన్ధ్యం యస్మిన్నర్కే ప్రదృశ్యతే॥ ౨౪॥
జీర్ణాఽస్థిపాత్ర సంక్షిప్తే ద్రవ్యవర్ణః ప్రదృశ్యతే।
శఙ్ఖకున్దేన్దు ధవళో ఽన్యథా పాత్రాన్తరస్థితః ॥ ౨౫॥
జిహ్వా పరిగతస్స్వాదుం దద్యాద్ద్రవ్యభవన్తు యః।
తమేవాఽర్కం విజానీయా దన్యస్తుస్యా ద్రసాదివత్ ॥

తా॥ ఏద్రవ్యమునుండి యర్కము దీయబడునో అట్టి ద్రవ్యమునకన్న నధికమగు పరిమళముగల్గి మున్ను వచించిన జీర్ణాస్థిపాత్రమున నుంచినచో ద్రవ్యవర్ణము శంఖమును మొల్లలను చంద్రునిబోలి స్వచ్ఛముగ కనబడు చుండి వేరొండు పాత్రమున నుంచునెడ వర్ణము మారియుండి నాలుకపై నుంచుకొనిన ఆయర్కముయొక్క ద్రవ్యమునకు స్వాభావికమగు రుచికల్గి యుండునది ప్రశస్తమైన యర్కమనియు, పైజెప్పినలక్షణములు లేకయుండు నది రసాదులకు సమమనియు నెరుంగునది.

శ్లో॥ కృత్వా సుగన్ధితం §చైనమర్కం పుష్పాదిభి స్సుధీః।
గుణాయ పశ్చాత్సేవేత త్వన్యథా న గుణోభవేత్ ॥ ౨౭॥

తా॥ దుర్గంధముతో గూడిన యర్కమును మల్లెపువ్వులు మున్నగు పుష్పములచే మంచివాసన గల్గించి పిమ్మట సేవించినచో మిక్కిలి గుణకంత మగును. అటుగానిచో నట్టియర్కమును సేవించియు గుణము గల్గదు.

—॥ దుష్టార్కమున గల్గు దోషములు. ॥—

శ్లో॥ దుర్గన్ధం భక్షయేదర్కం యదిమోహాత్కథఞ్చన।
తదాఽస్య జాయతే గ్లానిః వాన్తిరాలస్యకం తృషా॥ ౨౮॥
తద్దోషస్య వినాశాయ కుర్యాద్వాన్తి మతన్ద్రితః।
దీపోద్భవ ప్రసూనానాం పిబేదథ పలంజలమ్ ॥ ౨౯॥
చమ్పేల్యర్క పలంవాపి సితాఢ్యం మాలతీభవమ్।

తా॥ దుర్గంధమైన యర్కమును పొరబాటుచే త్రాగినయెడ బడలికయు, వమనంబును, ఆలస్యంబును (పనులయందు మందప్రవృత్తియు), దప్పియు జనించును. అట్టి యర్కమును మిక్కిలి మెలకువతో వమనము జేయించి గులాబీపువ్వుల యర్కమునైనను చమ్బేలియను నొకవిధమగు జాజి పువ్వులయొక్క యర్కమునైనను, చక్కెరతో గూడిన జాజిపువ్వుల యర్కమునైనను ఒకపలమాత్రము సేవించిన దుర్గంధమగు అర్కమును సేవించుటచే గల్గిన బాధలు నివర్తించును.

§ చైనమర్కపుష్పాది అని పా.



—॥ అర్కముల కగ్ని నిర్ణయము. ॥—

శ్లో॥ * అర్క నిష్కాసనార్థాయ క్రమాద్జ్ఞేయా షడగ్నయః।
ధూమాగ్నిశ్చైవదీపాగ్నిః మన్దాగ్నిర్మధ్యమస్తథా॥ ౩౦॥
ఖరాగ్నిశ్చ భటాగ్నిశ్చ తేషాంవక్ష్యామి లక్షణమ్।

తా॥ అర్కముల వెడలించుటకై యగ్ని ధూమాగ్నియనియు, దీపాగ్నియనియు, మందాగ్నియనియు, మధ్యమాగ్నియనియు, ఖరాగ్నియనియు, భటాగ్నియనియు నారువిధములై యుండును. వీని లక్షణము లెల్ల విశదముగ జెప్పంబడును.

—॥ ధూమాగ్ని లక్షణము. ॥—

శ్లో॥ విజ్వాలోయోధూమశిఖోధూమాగ్నిస్సఉదాహృతః॥౩౧॥

తా॥ మంటలేకయే పొగమాత్రము మిక్కుటముగ పైకెగయుచు రగులుచున్న యగ్ని ధూమాగ్ని యనంబరగు.

—॥ దీపాగ్ని. ॥—

శ్లో॥ ద్వాభ్యాం తస్య చతుర్థాంశాభ్యాభ్యాం దీపాగ్నిరుచ్యతే।

తా॥ పిడికిట నణగియుండునంత లావుకల నొక కాష్ఠమును నాల్గు చీలికలుగ చీల్చి అట్టి నాల్గవపాలుగానుండు చెక్కలరెండింటిని యగ్నియందునిచి మంటవేసిన నయ్యది దీపాగ్ని యనంబరగును.

—॥ మన్దాగ్ని. ॥—

శ్లో॥ చతురంశేన తేనైవ మన్దాగ్నిస్సం ప్రకీర్తితః॥ ౩౨॥

తా॥ అట్టి ముష్టిపరిమాణముగల కాష్ఠమును నాల్గుబద్దలుగ చీల్చి యా నాల్గుచెక్కల నగ్నినునిచి మంటబెట్టిన నయ్యది మన్దాగ్ని యనందగును.

* ఈయర్థశ్లోకము ప్రక్షిప్తమని కొందరు.

—॥ మధ్యమాగ్ని. ॥—

శ్లో॥ అర్ధీకృతాభ్యాం ద్వాభ్యాన్తు మధ్యమాగ్ని రుదాహృతః।

తా॥ ముష్టి పరిమితములగు రెండు కట్టెలను ఒక్కొకదానిని రెండేసిగ చీల్చి యానాల్గుచెక్కలనిడి మంటబెట్టిన నయ్యది మధ్యమాగ్నియని యెన్నం బడును.

—॥ ఖరాగ్ని. ॥—

శ్లో॥ అర్ధైస్తైః పఞ్చభిః ప్రోక్తః ఖరాగ్నిస్సర్వకర్మసు॥ ౨౩॥

తా॥ ముష్టిమాత్ర పరిమితిగల కట్టెలనైదిటిని ఒక్కొకదానిని రెండేసిగాచీల్చి యాపైదు కట్టెలను నిప్పునునిచి మంటజేసిన నయ్యది ఖరాగ్ని యని పేరొందగును. ఈయగ్ని సకల కర్మలయందును సాధారణముగ నుపయోగార్హమైయుండును. ఇచ్చట ముష్టిపరిమిత కాష్ఠమనుటకు ప్రమాణ వచనములు గ్రన్థాన్తరమున గానంబడియెడు. మఱియు "స్థౌల్యం దైర్ఘ్యం ప్రకోష్ఠ ప్రమితమథపరం మానతోఽరత్నిమాత్రం" అని రసభేషజకల్పమున గానంబడియెడు. ప్రకోష్ఠ పరిమాణమునకును ముష్టి పరిమితికిని భేదములేదని యెరుంగునది.

—॥ భటాగ్ని. ॥—

శ్లో॥ మస్తకాఽవధి పాత్రస్య చతుర్దిక్షు క్రమేణ చ।
ప్రసరన్తి యదా జ్వాలాః స భటాగ్నిరుదీరితః॥ ౨౪॥

తా॥ పాత్రమునకు నలుప్రక్కల మంటవ్యాపించి పాత్రముయొక్క ముఖమువరకు మంట పైకెగయుచున్న నయ్యది భటాగ్ని యనంబరగు.

—॥ అట్టి యగ్నులకు కాలనియమము. ॥—

శ్లో॥ ద్వియామంసార్ధయామం చ యామమైకంద్విముహూర్తకమ్।
ముహూర్తమాత్రమిత్యేవమర్కార్థంవహ్నయస్స్మృతాః॥



తా॥ అర్కమును వెడలించుతరి పైజెప్పిన యగ్నులలో దీపాగ్ని రెండుజాముల కాలంబును, మందాగ్ని ఒకటిన్నరజాము కాలంబును, మధ్యమాగ్ని ఒకజాముకాలంబును, ఖరాగ్ని రెండుముహూర్తముల(నాల్గుగడియల) కాలంబును, భటాగ్ని ముహూర్త (రెండుగడియల) కాలంబును వరుసగ నుండునట్టులు మంటవేయవలెను. (ఇచ్చట ధూమాగ్ని నిప్పు రగులుటకై యేర్పడినదిగాన ధూమాగ్నికి కాలనియతిలేదని దోచుచున్నయది.)

—॥ అర్కమును దీయుట కిన్ధనములు. ॥—

శ్లో॥ ససార మతిశుష్కం యత్ ముష్టిమధ్యే సమేష్యతి।
తత్కాష్ఠం గ్రాహ్య మిత్యాహుః ఖదిరాది సముద్భవమ్॥

తా॥ చేవగల్గినదియు, చక్కగద్రవములేక యెండినదియు, పిడికిటిలో నిమిడునంత లావుగల్గినదియునైన చండ్రమున్నగువాని కట్టెను అర్కముల దీయునపుడు మంటవేయుటకు గ్రహింపదగును.

—॥ అర్కము నుంచదగిన పాత్ర నిర్ణయము. ॥—

శ్లో॥ జీర్ణాస్థిపాత్రే గృహ్ణీయాత్ అర్కంవా కాచ సంభవే।
పాషాణకే ఽథవాపాత్రే అభావే మృన్మయే న్యసేత్॥

తా॥ అర్కమును పై జెప్పబడిన జీర్ణాస్థిపాత్రమునందైనను, కాచ (గ్లాసు) పాత్రమునందైనను, రాతితో చేయబడిన పాత్రమునందైననుంచవలెను. అట్టిపాత్రములు లేనివాడు మట్టికుండయందైన నుంచదగును.

—॥ అర్కమును త్రాగువిధము. ॥—

శ్లో॥ పిబేదర్క మనిర్వాపం పీత్వా తామ్బూల భక్షణమ్।
కుర్యాదలబ్ధే తామ్బూలే లవఙ్గం భక్షయేత్తుచ॥ ౨౨॥

తా॥ అర్కమునం దితరవస్తువుల జేర్పకయే సావధానముగ పానము జేసి పిదప తాంబూలమును వేసికొనవలెను. అట్టితాంబూలము దొరకనిచో లవంగములనైనను భక్షించవలెను.

—॥ అర్కములకు గుణనియమము. ॥—

శ్లో॥ యేయేద్రవ్యగుణాఃప్రోక్తాః సర్వేతేఽర్కం సమాశ్రితాః।
సేవేతార్కం శ్రియైతస్మాద్రాజా పరమధార్మికః॥ ౮౯॥

తా॥ ఏద్రవ్యములయం దెట్టిగుణములు జెప్పబడినవియో అట్టి ద్రవ్యములచేగల్గిన యర్కములయందును వాని గుణంబులన్నియు నుండును. కావున మిక్కిలి ధర్మచింతకుడగు రాజు తనకు సుఖముగల్గుటకై యర్కముల సేవింపదగును.

—॥ అర్కతైలము నుపయోగించు నియమము. ॥—

శ్లో॥ మర్దనాదిషు సర్వత్ర ద్రవ్యతైలం ప్రయోజయేత్ ।
అర్క ఏవ ప్రయోక్తవ్యో భక్షణేనతు భోజనే॥ ౯౦॥

తా॥ సకలద్రవ్యములచే సిద్ధములగు తైలములను శరీరముపై మర్దనము అభ్యంగనము మున్నగు కృత్యముల కుపయోగించవలెనుగాని త్రాగుటకై యుపయోగింపందగదు. భక్షణమునకు అర్కములే మిగుల ప్రశస్తములు.

శ్లో॥ స్వస్థేన రోగిణావాపి యాచితో ఽర్కశ్చయే నవా ।
జ్ఞాత్వా తల్లక్షణం దద్యా దన్యథా బ్రహ్మహాభవేత్ ॥౯౧॥

తా॥ రోగములులేక స్వస్థశరీరుడైనను రోగముగలవాడైనను అర్కమును కోరినచో వైద్యుడు వానిలక్షణములను, దేశకాల బలాదులను జక్కగ బరిశీలించి అందుకు దగునట్టులు వాని కర్కము నొసంగవలెను. అటు పరిశీలింపకయే అర్కముల నొసగనేని వానికి బాధలుగల్గునుగాన దానంజేసి వైద్యునకు బ్రహ్మహత్యాపాతకము సంభవించును.

—॥ ఆతురోద్ధారచక్రము. ॥—

శ్లో॥ వర్ణస్వరాణాం ప్రమితిం తదుక్తానాం హి కారయేత్ ।
ఏకయుక్తాం ద్విగుణితాం త్రిభిర్భాగం సమాహరేత్ ॥
ఏకశేషే గుణశ్శీఘ్రం ద్విశేషే వర్ధతే గదః ।
త్రిశేషే. మరణం వాచ్యం స్వార్థం యాచయతే ఽథవా॥



అర్కణం తదేతద్విజ్ఞాయ దద్యాద్యోగ్యం నచాన్యథా।
గదినా తు యదా దూతః ప్రేషితస్తద్విచారయేత్ ॥౯౪॥

తా॥ రోగి వైద్యునొద్దకువచ్చి తనవిషయమును చెప్పి ఔషధమును అడుగుసమయమున వాడుపదించు మాటలయందలి అక్షరములను అచ్చులతో గూడ లెక్కిడి యందధికముగ నొకటిని జేర్చి రెట్టించి మూటపాల్గొనిన నొకటి మిగిలెనేని శీఘ్రముగ గుణమగును. రెండు మిగులునెడ రోగ మెక్కుడుగ వృద్ధినొందును. లేక మూడు మిగిలినచో (శేషము లేకయుండిన) శీఘ్రముగ రోగి మృతిజెందును. ఒకవేళ రోగి తాను రాకయుండి తనకుగా పనివాని బంపినను పైజెప్పినరీతిగ బరిశీలించి పిమ్మట వానికిదగిన యర్కమునైనను, ఇతరములగు నౌషధములనైన నొసంగవలెను.

శ్లో॥ నపుంసకాస్త్వ్యృ ౠనాస్తు స్వరా ఏకాదశ ప్రియే।
వర్గాస్తత్సజ్ఞ్యకా లేఖ్యాః కచటాద్యాస్తు తత్స్థలే॥ ౯౫॥
ఏకాదశసు కోష్ఠేషు క్రమాదఙ్కాంశ్చ విన్యసేత్।
రసాస్త్రయో ద్వయంవేదాః పర్వతా ఋతవఃకృతాః॥
వహ్నయఃపృథివీశూన్యం చన్ద్రమాశ్చేతితత్క్రమాత్ ।
విహాయ జీవదూతస్య నామాక్షర సుయోజనమ్॥ ౯౬॥
ఏకమేవాఽఽతురేయుక్త్వా ద్వయోరష్టాఽవశేషితమ్।
కృత్వాఙ్కయోగం గదినో ఽధిక శేషే. శుభంభవేత్ ॥
సమశేషే దీర్ఘరోగః న్యూనశేషే. తదా మృతిః।
ఏతద్విచార్య దాతవ్యం అన్యదప్యౌషధం బుధైః॥ ౯౯॥
చక్రద్వయన్తుయోఽజ్ఞాత్వా దద్యాదర్కంవిమోహితః।
జాయతే తస్య హ్యపయశః తత్రచాపి మృతేసతి॥ ౧౦౦॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య కృతాఽర్కప్రకాశే
ప్రథమశతకం సమాప్తమ్.

* తా॥ వర్ణములలో కకారమున్నగు వ్యంజనములు నపుంసకములు, అట్టి హల్లులతో గలియకుండు అకారము మొదలైన పదునొకండు అచ్చుల (అ, ఇ, ఉ, ఋ, ఌ, ఏ, ఐ, ఓ, ఔ, అం, అః,) ను పదునొకండు కోష్ఠములలో వరుసగ నడ్డముగ వ్రాసి వానికిదిగువ క చ ట త ప య శ అను వర్గములను క్ష త్ర జ్ఞ అను సంయుక్తాక్షరములను అనునాసికమును వరుసగా లిఖింపవలెను. పిదప వాని క్రింద ౬, ౩, ౨, ౪, ౮, ౬, ౪, ౩, ౧, ౦, ౧, అను నీ పదునొకండు సంఖ్యల వరుసగ వ్రాయునది. ఇయ్యది ఆతురోద్ధార చక్రమనబడును. (అనగ తొలుతనడ్డముగ నెనిమిదిగీతలును నిడుపుగ పండ్రెండు గీతలును గీచిన నయ్యది యడ్డముగ పదునొకండుకోష్ఠములును నిడుపుగ నేడు కోష్ఠములునుగల చక్రమేర్పడును; అట్టి చక్రమున మొదలింటి యడ్డరేఖయందు వరుసగ నకారాది స్వరముల పదునొకండును వ్రాసి వానిలో అకారముక్రింద కవర్గాక్షరముల నైదింటిని ఇకారముక్రింద చవర్గాక్షరములను, ఉకారముక్రింద టవర్గమును, ఋకారముక్రింద తవర్గమును, ఌకారముక్రింద పవర్గమును, ఏకారముక్రింద 'య ర ల వ' అనునాల్గిటిని, ఐకారముక్రింద 'శ ష స హ' అను నాల్గక్షరములను, ఓకారముక్రింద క్షకారమును, ఔకారముక్రింద త్ర అనునక్షరమును, అనుస్వారముక్రింద జ్ఞకారమును, విసర్గక్రింద అనునాసికమును వరుసన లిఖించి దిగువ కడపటి యడ్డగీటున వరుసగ నైజెప్పిన పదునొకండు సంఖ్యలవ్రాసిన నయ్యది ఆతురోద్ధార చక్రమని భావము.) అట్టి చక్రమునందు ఔషధము నడుగవచ్చినవాని నామాక్షరము లేయేకోష్ఠములయందుండునో నాపంక్తియందుకల సంఖ్యల నన్నింటిని కూడి మొత్తముచేసి యెనిమిదిసంఖ్యచే భాగించునది. ఇత్తెరంగుననే రోగి యొక్క నామాక్షరములుండు కోష్ఠములంగల సంఖ్యల నొకటిగకూర్చి యందొకటిని అధికముగకలిపి యెనిమిదిచే పాల్గొనవలెను. అట్టియెడ రోగిసంఖ్యలోవచ్చిన శేషము దూతసంఖ్య శేషముకన్న నధికమగునేని రోగికి శుభము

* సత్సంప్రదాయజ్ఞులగు విద్వద్వైద్యులు విరళప్రచారులగుటచే నీ విషయము విచారణీయము. యిందునుగురించి పీఠికయందు వివరింపంబడినది.



గల్గును. రెండుశేషములును సమములైనచో రోగము దీర్ఘకాలము నివర్తించకుండును. రోగిసంఖ్య శేషము తక్కువగనుండునెడ రోగి మృతిజెందును. ఈ చక్రముల రెంటిని దెలియక వైద్యుడు చికిత్సజేసెనేని రోగి మృతిజెందినయెడ నపకీర్తిసంభవించునుగాన పైజెప్పబడిన చక్రమును చక్కగ పరిశీలించి యర్కములనైనను ఇతరములగు నౌషధములనైనను నుపయోగించవలెనని భావము.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీ శ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రీ చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దీవ్యన్వవాయ క్రిష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్ర తాత్పర్యము
సమాప్తము.

## ద్వితీయశతకము.

—:o:—

ప్రథమశతకమునం దర్కమును వెడలించుటకు కావలసిన ద్రవ్యభేదములు వాని గుణములు అర్కయంత్రము మున్నగు సామగ్రులను జెప్పి యీశతకమున నానాద్రవ్యములనుండి యర్కమును దీయు విధానమును సవిశేషముగ వివరించుట.

శ్లో॥ అథాతస్సమ్ప్రవక్ష్యామి నిర్గమోఽర్కస్య భామిని ।
పఞ్చప్రకార ద్రవ్యస్య కుర్యాన్నిష్కాసనం భిషక్॥ ౧॥

తా॥ ఈశతకమునం దర్కమును దీయువిధానము విశదముగ వివరింపబడును. ఈ క్రింద జెప్పబడురీతిగ నైదువిధములగు ద్రవ్యములనుండి వైద్యుడర్కమును వెడలించవలెను.

—॥ పంచవిధ ద్రవ్యభేదములు. ॥—

శ్లో॥ అత్యన్త కఠినంచాద్యం కఠినంచ ద్వితీయకమ్ ।
ఆర్ద్రం తృతీయముద్దిష్టం చతుర్థం బుల్బులం వదేత్ ॥ ౨॥
పఞ్చమఞ్చ ద్రవద్రవ్యం తేషాంవిధి రథోచ్యతే ।

తా॥ మిక్కిలి కఠినమగు ద్రవ్యమొకటియు, కఠినముగనుండునది రెండవదియు, ఆర్ద్రముగనుండునది మూడవదియు, బుడుదవలె పదనైయుండునది నాల్గవదియు, ద్రవరూపముగ (పలుచనై) నుండునది యైదవదియు, ఈయైదును జేర పంచవిధద్రవ్యములని యెరుంగునది.

—॥ అత్యంతకఠినద్రవ్యమునుండి యర్కముదీయువిధము. ॥—

శ్లో॥ బుసవ చ్చూర్ణయే ద్ద్రవ్య మత్యన్త కఠినంతునై॥ 3॥
ద్విగుణంనిక్షిపేత్తోయం ఛాయాయాంస్థాపయేత్తుతమ్।
యావచ్ఛుష్కం భవేత్తోయం ద్రవ్యంస్యాచ్ఛిథిలంతథా॥

తతః పునః క్షిపేత్తోయం పూర్వద్రవ్య సమం భిషక్।
కృత్వాఽష్ట ప్రహరైస్తప్తం సూర్యచన్ద్ర కరైరలమ్॥ ౪॥
సమ్పూజ్య గణయక్ సూర్యం భైరవం కులదేవతామ్।
నిక్షిపేదర్కయన్త్రేత త్క్షిప్త్వాస్యార్కంసమాహరేత్ ॥ ౫॥
వర్షాధికంతు యద్ద్రవ్యం అత్యన్తకఠినం చయత్ ।
చన్దనాదీని సర్వాణి హ్యత్యన్త కఠినా నివా॥ ౬॥

తా॥ మిక్కిలి కఠినముగనుండు ద్రవ్యమును పొట్టువలె చూర్ణముజేసి యందు ద్రవ్యమునకన్న రెట్టింత నీళ్లుబోసి యానీళ్లంతయు నిగిరి ద్రవ్యము నాని మెత్తనగునందాక నీడలోనునిచి మరల ద్రవ్యమునకు సమభాగముగ నీళ్లుబోసి నాల్గుజాములు ఎండలోను నాల్గుజాములు చంద్రకిరణములు సోకునట్టులునిచి పిమ్మట సూర్యుని భైరవుని కులదైవమును ధ్యానముజేయుచు నర్చించి యాద్రవ్యమును పూర్వోక్త యంత్రమున నునిచి యర్కమును దీయవలెను. ఒకసంవత్సరమునకన్న నధికకాలము గడచిన ద్రవ్యమును మిక్కిలి కఠినమగు చందనము మొదలైన ద్రవ్యములను ఈరీతిగనే సంస్కరించి వానినుండి యర్కమును వెడలింపందగును.

—॥ అర్కమున కుపయోగింపందగని ద్రవ్యము. ॥—

శ్లో॥ కీటైర్భుక్తం ఘుణైర్భుక్తం యచ్చ గన్ధవివర్జితమ్ ।
రహితం చ రసేనాపి నార్కకర్మణి యోజయేత్ ॥ ౭॥
యథార్కే సంస్థితం ద్రవ్యం కుర్యాద్భోక్తు స్తథావపుః।
అర్కే తరుణభైషజ్యం తస్మాత్సంయోజయేత్ప్రియే॥ ౮॥

తా॥ పుప్పి దగిలినదియు, చెదలు బట్టినదియు, పరిమళము లేనిదియు, సారము లేనిదియునగు ద్రవ్యమును అర్కమునకు జేర్పందగదు. అర్కమునం దెట్టిద్రవ్యము జేరునో ఆయర్కమును సేవించువారికి శరీరమునకు నట్టిగుణ

ముసే గల్గించును. కావున అర్కమున కుపయోగించు ద్రవ్యమును పైజెప్ప బడిన దోషములేక మిక్కిలి మంచివిగ నుండునట్లు పరిశీలించి యర్కమున జేర్చవలెనని భావము.

శ్లో॥ యవాన్యజాజీ త్రికటు భూనిమ్బాదిక మౌషధమ్।
జ్ఞేయం తత్కఠినంద్రవ్యం తదర్కస్య విధింశృణు॥ ౧౦॥
ద్విగుణం నిక్షిపేత్తోయం ద్రవ్యేహి కఠినేప్రియే।
అష్టప్రహారకం తంచ కుర్యాత్పర్యాయ మేకకమ్॥ ౧౧॥
రక్షేద్ద్రవ్యం ద్విగుణితం దృష్ట్వాదేశంతు కాలకమ్।
పశ్చాద్దత్వార్కయన్త్రే తదర్కంనిష్కాసయేచ్ఛనైః॥ ౧౨

తా॥ ఓమము, జీలకఱ్ఱ, త్రికటుకములు, నేలవేము, ఇవి మున్నగు ద్రవ్యములు కఠినద్రవ్యములనంబరగు. అట్టి కఠినద్రవ్యమునం దర్కము వెడలించునది యెట్లులనిన. కఠినద్రవ్యమున రెట్టింత నీళ్లుబోసి మున్నువచించిన రీతిగ నాల్గుజాములు ఎండయందును, నాల్గుజాములు వెన్నెలయందును నొక పర్యాయమునిచి పిదప అర్కయంత్రమునందిడి వానినుండి యర్కమును వెడలించవలెను. మఱియు దేశకాలముల బలాబలములబట్టి అవసరమున్నచో పైజెప్పిన ద్రవ్యమును రెండుపగళ్లు ఎండయందును రెండురాత్రులు వెన్నెలయందు నునిచి మిక్కిలి జాగ్రత్తతో కాపాడి వానినుండి యర్కమును వెడలింపదగును.

—॥ ఆర్ద్రద్రవ్యభేదములు. ॥—

శ్లో॥ ఆర్ద్రంద్రవ్యం ద్విధాప్రోక్తం సరసం నీరసం తథా।
సదుగ్ధం గుప్తరసకం ద్విధా నీరసముచ్యతే॥ ౧౩॥

తా॥ ఆర్ద్రమగుద్రవ్యము సరస (రసముతోగూడినది) మనియు, నీరస (రసములేనిది) మనియు రెండుతెరంగులు. అందు నీరసద్రవ్యము సదుగ్ధ



(పాలతోగూడినది) మనియు, గుప్తరసక (గూఢముగ లీనమైన రసముకల్గినది) మనియు రెండువిధములు.

—॥ ఆర్ద్రద్రవ్యముల నర్కము జేయువిధము. ॥—

శ్లో॥ వాస్తుకం సార్షపం శాకం నిర్గుణ్డ్యేరణ్డ మార్కవమ్।
ధత్తూరాద్యమిదం సర్వం ఆర్ద్రంసరస ముచ్యతే॥ ౧౪॥
ఏషాంపర్ణం చూర్ణయిత్వా వింశాంశం నిక్షిపేజ్జలమ్।
ముహూర్తముష్ణేసంస్థాప్య గ్రాహ్యోఽర్కోవిబుధోత్తమైః॥

తా॥ చక్రవర్తియాకు, ఆవాకు, నల్లవావిలియాకు, ఆముదపాకు, గుంటకలగర, ఉమ్మెత్త, ఇవి మున్నగాగలవి సరసమగు నార్ద్రద్రవ్యములని యెరుంగునది. వీని యాకులను మెత్తగదంచి దానికి నిరువదియవపాలు నీళ్లు బోసి ముహూర్త (రెండుగడియల) కాలము ఎండలోనునిచి పిమ్మట వానినుండి యర్కమును దీయునది.

—॥ ఆకులనుండి యర్కము దీయువిధము. ॥—

శ్లో॥ పత్రాణాన్తు శతాంశేన తుల్యతోయేన సేచయేత్।
దద్యాద్ఘటీ మర్కకరాం తతోఽర్కం కలయేచ్ఛనైః॥

తా॥ ఆకుల సామాన్యమునుండి యర్కమునుదీయునెడ నట్టియాకులకు నూరవపాలునీళ్లుబోసి యంత్రమునను నిచి వానినుండి యర్కమునుదీయవలెను.

—॥ నీరసార్ద్రద్రవ్యముల యర్కవిధానము. ॥—

శ్లో॥ వటాశ్వత్థ కరీరాద్య మార్ద్రద్రవ్యన్తు నీరసమ్।
వింశాంశంనిక్షిపేత్తోయం యామంఘర్మేచధారయేత్॥
తతో నిష్కాసయే దర్కం క్రమవృద్ధ్యగ్ని నోక్తవత్।

తా॥ మఱ్ఱి, రావి, వెదురుమొవ్వులు, ఇవి మున్నగునవి నీరసములగు నార్ద్రద్రవ్యములు; ఈద్రవ్యముల కిరువదియవపాలు నీళ్లుకలిపి యొకజాము

కాలము ఎండలోనునిచి వానిని యంత్రమునబెట్టి మొదటిశతకమున జెప్పబడిన రీతిగ నారువిధములగు నగ్నులవరుసగ వృద్ధినొందునట్టులు జ్వలింపజేసి యర్కమును వెడలించవలెను.

—౹ పాలుగల యోషధుల భేదము. ౹—

శ్లో॥ సదుగ్ధం తు ద్విధా ప్రోక్తం మృదు తీక్ష్ణమితిక్రమాత్ ॥

తా॥ పైజెప్పబడిన సదుగ్ధంబగు నీరసార్ద్రద్రవ్యము మృదువనియు, తీక్ష్ణమనియు మరల రెండువిధములగును.

—౹ తీక్ష్ణదుగ్ధములుగల యోషధుల యర్కము. ౹—

శ్లో॥ సాతలా వజ్రసేహుణ్డ శౌరిణ్యాద్యాస్తు తీక్ష్ణకాః।
ఖణ్డాని తేషాం కృత్వా ధనిక్షిపే దుష్ణకేజలే॥ ౧౯॥
దినత్రయేతు నిష్కాస్య తోయందద్యాచ్చ కుట్టయేత్।
యావన్న దృశ్యతేదుగ్ధం దద్యాత్తోయం దశాంశకమ్॥
నిష్కాసయే చ్ఛనైరర్కం సతు తీక్ష్ణార్కసంజ్ఞికః।

తా॥ పచ్చని పాలతోగూడిన జెముడు, బొంతజెముడు, ఫుల్లజెముడు, తెల్లకట్టెచెట్టుమున్నగునవి తీక్ష్ణములు. (తీక్ష్ణగుణయుక్తమగుపాలతోగూడినవి) అట్టి ద్రవ్యములను తునియలుగఖండించి యందు వేడినీళ్లుపోసి మూడుదినముల దనుక నునిచి పిమ్మట నీళ్లనుండి యాఖండములదీసి పాలులేకుండునందాక దంచి మఱియు నందుకు పదిపాళ్లు నీళ్లుబోసి యంత్రముననునిచి మెలకువతో నర్కమును దీయునది. ఇయ్యది తీక్ష్ణార్కమనంజను.

—౹ మృదుగుణముగల పాలతోగూడిన యోషధుల యర్కము. ౹—

శ్లో॥ దుగ్ధికార్క క్షీరిణ్యాద్యాః మృదుదుగ్ధాః ప్రకీర్తితాః॥ ౨౦॥
జలే చతుర్గుణే దద్యాత్తాక్ష ఘుక్త్వేవినివేశయేత్।
మావజ్జలస్యోష్ణతా స్యాత్తత్తోయన్త్రే వినిక్షిపేత్॥ ౨౧॥



ఆదావిష చ్చూర్ణయిత్వా షష్ఠాంశ జలసంయుతమ్।
ఏవం ద్రవ్యం లక్షయిత్వా స్వయుక్త్యార్కే వినిక్షిపేత్॥

తా॥ పిన్నపాల, జిల్లేడు, పెద్దపాల, ఇవి మున్నగునవి మృదుదుగ్ధములనంబరగు, వీనినెల్ల నాలుగుపాళ్లనీళ్లలోవేసి యానీళ్లు వేడియగునంతకాలము ఎండలోనునిచి పిదప వానిని జలమునుండి వేరుగదీసి కొంచెము మెదుగునట్టులు దంచి పిమ్మట మరలనారింతలు నీళ్లుబోసి యంత్రముననునిచి యర్కమును దీయవలెను. ఇత్తెరంగున నాయాద్రవ్యములను చక్కగ యుక్తియుక్తముగ పరిశీలించి మిక్కిలి మెలకువతో నర్కముల దీయవలెను.

—౹ పచ్చికాయలనుండి యర్కముదీయుట. ౹—

శ్లో॥ ఖణ్డీకృత్వా తథామానాం ఫలానాం మృదుకాయినామ్।
సరసానాఞ్చ గృహ్ణీయా దర్కంతోయేన వర్జితమ్॥ ౨౮॥
కాష్ఠోదుమ్బరికాదీనా మామానాఞ్చార్క భాగినామ్।
కృత్వాస్వల్పానిఖణ్డాని అశీత్యంశాన్ప్రదాపయేత్॥ ౨౯॥
పృథక్పృథ క్చతుర్వారం స్వర్జక్షారంచ సైన్ధవమ్।
దత్వా విమర్దయేత్సర్వం చత్వారింశాంశకం జలమ్॥ ౩౦॥
క్షిప్త్వా తత్కాలశంఘుర్త్వే యామార్ధేచోష్ణతా భవేత్।
తతోయన్త్రేఽథదత్వా తు గృహ్ణీయాదర్కముత్తమమ్॥

తా॥ రసముతోగూడినవియు, కఠినములుగాక మెత్తనివిగా నుండునవియు, చక్కగ పండనివియునగు కాయలనుండి యర్కమును దీయునెడ వానిని ఖండములుగజేసి అందు జలమును జేర్పకయే అర్కమును గ్రహించవలెను. అందు బ్రహ్మమేడి మున్నగువాని కాయలనుండి యర్కమును దీయునెడ అట్టికాయలను చిన్నచిన్నతునకలుగజేసి దానికి నెనుబదియవపాలు సర్జక్షారమునుజేర్చి మర్దనజేయవలెను. ఇత్తెరంగున సర్జక్షారమును సారెసారెకు

కలుపుచు నాల్గుమార్లుమర్దనజేసి యావిధముగనే యెనుబదియవపాలు సైంధవ లవణమునుకలుపుచు నాల్గుసార్లు మర్దనజేసి యందు నలువదియవపాలు నీళ్లు చేర్చి యొకకుండలోనునిచి నీళ్లు వెచ్చనగుదాక (అరజాముకాలము) ఎండలో బెట్టి పిమ్మట యంత్రమునవైచి యథోక్తప్రకారముగ నర్కమును వెడలించవలెను.

—॥ ఫలార్కము. ॥—

శ్లో॥ అతిపక్వ ఫలానాన్తు వీర్యతశ్చార్క మాహరేత్ ।

తా॥ మిక్కిలి ముదరపండిన రసయుక్తములగు పండ్లనుండి యర్కమును దీయునెడ వానిరసమునుండి యర్కమును దీయవలెను.

—॥ పుష్పార్కము ॥—

శ్లో॥ పుష్పార్కార్థం షోడశాంశజలం పుష్పేషు దాపయేత్ ॥

తా॥ పుష్పములనుండి యర్కమును దీయుచో వానికి పదియారవపాలు నీళ్లుకలిపి యర్కము దీయనగును.

—॥ పిచ్ఛిలద్రవ్యములనుండి యర్కమును దీయువిధము. ॥—

శ్లో॥ బహువార ఫలాదీని చిల్లికాదీని యానిచ ।
క్షేప్యాన్యష్టోదకే తాని పిచ్ఛిలత్వస్య శాన్తయే॥ ౨౯॥
తతశ్చత్వారింశదంశం జలం దత్వా సమాహరేత్ ।
తేషామర్కం ... ... ... ...

తా॥ విరిగి పండ్లమున్నగు ఫలములనుండియు, చిల్లీశాకము (ఈలకూర) మున్నగువానినుండియు నర్కమును దీయుచో వానికిగల పిచ్ఛిలత్వము (జిగట) బోవుటకై తొలుత ఎనుబదియవపాలు నీళ్లుబోసి యెండలోనునిచి పిచ్ఛిలత్వము బోయినపిదప మరల నలువదియవపాలు నీళ్లుకలిపి యర్కమును దీయవలెను.



—॥ ద్రవద్రవ్యములనుండి యర్కమును దీయువిధము. ॥—

శ్లో॥ ... అథద్రవద్రవ్యార్కోపాయ ఉచ్యతే॥ ౩౦॥
ద్రవద్రవ్యేష్వపశాన్త్యై ప్రోచ్యతే సాధకల్పనా।
పిధానాని విచిత్రాణి తేషామన్తో న విద్యతే॥ ౩౧॥

తా॥ పిమ్మట ద్రవద్రవ్యములనుండి యర్కమును వెడలించువిధంబును అర్కమును దీయునపుడు నాద్రవములకుగల్గు పొంగు నివర్తించు నుపాయంబును జెప్పంబడును. అట్టి పొంగు నిలుచుటకై వానికి మూతలిడుటకు సాధనము లనంతములుగ నున్నయవి. (అవియెల్ల నీక్రిందవివరింపబడునని భావము.)

—॥ పొంగకుండుటకు మూయునుపాయములు. ॥—

శ్లో॥ శతపత్ర ప్రసూనైర్వా జాత్యుత్థై ర్మాలతీభవైః ।
పారిజాతైః కేతకి జైర్వా పిధానం సమాచరేత్ ॥ ౩౨॥

తా॥ అర్కమును వెడలించుతరి ద్రవద్రవ్యములకు గల్గు పొంగు నివర్తింపుటకై కమలములచేనైనను, జాజిపువ్వులచేనైనను, చిన్నజాజిపువ్వులచేనైనను, పారిజాత పుష్పములచేనైనను, మొగలిపువ్వులచేనైనను మూతబెట్టవలెను.

—॥ పాలుమున్నగు ద్రవద్రవ్యములనుండి యర్కమును దీయువిధము ॥—

శ్లో॥ దుగ్ధే దధ్ని వసే తక్రే క్షౌద్రే తైలే చ సర్పిషి ।
మూత్రాదౌ దేహతోయే చ చర్మేబల్యాది పిధానకమ్॥
కాన్తమాయస సత్వస్య కృతంపాత్ర మనుత్తమమ్ ।
నిష్కాసయే దేవమర్కం ద్రవద్రవ్యస్య నాన్యథా॥ ౩౪॥

తా॥ పాలు, పెరుగు, వస (మాంసరసము), మజ్జిగ, తేనె, నూనె, నెయ్యి, గోమూత్రము మున్నగునవి, రక్తము మున్నగు దేహమునందలి ద్రవ

ద్రవ్యములు, వీనినుండి యర్కమును దీయునపుడు పొంగకుండుటకై చంబేలీ-(ఒకజాతియగు జాజి) పుష్పములచే మూయవలెను. లేక లోహసత్వముచే జేయబడిన పాత్రము మిగులరమ్యంబును ఉత్తమంబునై యుండును. కావున అట్టిపాత్రముచేనైన మూయనగును. ఇత్తెరంగున ద్రవద్రవ్యములకు మూతలనిడి యర్కమును దీయవలెగాని మూయక దీయందగదని భావము.

—॥ స్తంభక ద్రవ్యములు. ॥—

శ్లో॥ అథవా స్తమ్భకంద్రవ్యం దధ్నస్తు నవనీతకమ్ ।
దృఢబిల్వో జలస్యోక్తో మధూచ్ఛిష్టం తు సర్పిషః॥ ౩౫॥
గోకర్ణకస్తు దుగ్ధస్య తథా మద్యస్య కీచకమ్ ।
తైలస్య తస్య పిణ్యాకం సర్వంఘృత సమన్వితమ్॥ ౩౬॥
యన్త్రేదద్యాద్ద్రవద్రవ్యం యథాస్థాలీ నివేశితమ్ ।
తథాస్థలం స్థాపయిత్వా ద్రవైర్యన్త్రం ప్రపూరయేత్ ॥
ఆచ్ఛాద్య సారికైః పూర్ణాం స్థాలీంకుర్యా దధోముఖీమ్।
తథాచాకర్షితాస్సర్వే ద్రవాః ఫేనం పరిత్యజేత్॥ ౩౮॥

తా॥ పెరుగునకు వెన్నయు, ఉదకమునకు బిల్వంబును, నేతికి మైనంబును, పాలకు పల్లేరును, మద్యమునకు వెదురును, నువ్వుల నూనెకు తెలకపిండియు, స్తంభక (పైకిపొంగకుండ నిరోధించునది) మై యుండును; కావున పెరుగు మున్నగువానితో వెన్న మొదలగువానిని జేర్చి యర్కమును దీయునెడ పైకి పొంగకుండును. పిమ్మట పెరుగుమున్నగు ద్రవద్రవ్యములయందు నేతినికలిపి యొక కుండలోబోసి యాపాత్రతోకూడ ద్రవద్రవ్యమును యంత్రమున నడుమనునిచి దానిచుట్టును పైజెప్పిన స్తంభకద్రవ్యములచే యంత్రము నిండించి ద్రవద్రవ్యముచే నిండియున్న స్థాలిని తలక్రిందుగ బోగిలనునిచి యర్కయంత్రమును మూసి యర్కమును వెడలించునెడ పొంగి నురుగుకట్టక ద్రవద్రవ్య సారమంతయు వెలువడును.



—॥ అర్కములకు సుగంధమును గల్గించువిధము. ॥—

శ్లో॥ దుర్గన్ధియో భవేదర్కః తంకుర్యా ద్రుచిగన్ధకమ్ ।
సర్వేషామేవ మాంసానాం దుర్గన్ధానాం చ సర్వశః॥ ౩౯॥
ఘృతాభ్యక్తా హింగుజీర మేథికా రాజికాః కృతాః ।
నవీనాయాం హాణ్డికాయాం దద్యాద్ధూపం పునఃపునః॥
తత్రదద్యాత్తదర్కస్తు యథా దుర్గన్ధతాంవ్రజేత్ ।
తథా పునఃపునః కార్యం జాయతేగన్ధ వారణమ్॥ ౪౧॥
ఆయాతి రోచకోగన్ధః భవేత్తద్వహ్ని దీపనమ్ ।

తా॥ దుర్వాసనగల మాంసము మున్నగువానిచే సిద్ధములగుటంజేసి దుర్గంధముతోగూడిన యర్కములను మంచివాసన గల్గునట్టులు జేయుటకై ఇంగువ, జీలకఱ్ఱ, మెంతులు, ఆవాలు, ఈద్రవ్యములతో నేతిని కలిపి క్రొత్త కుండకు పలుమారు పొగబట్టి యాకుండలో నర్కమునునిచి మాటిమాటికి పై ద్రవ్యములచే పొగ వేసినచో దుర్గంధముమాని సువాసనకల్గును. అట్టియర్కము రుచికరంబును అగ్నిని దీపింప జేయునదియునై యుండును.

—॥ గంధకముచే వాసన కల్గించువిధము. ॥—

శ్లో॥ సర్వేష్వర్క ప్రయోగేషు గన్ధపాషాణ వాసనా॥ ౪౨॥
అర్కాణాన్తు ప్రయోక్తవ్యా తేభవన్త్యర్క సమ్భవాః।

తా॥ మఱియు నన్నివిధములగు నర్కముల యందును గంధకముచే వాసన గల్గించిన నవియన్నియు సూర్యునిబోలె స్వచ్ఛములై తేజస్సును గల్గించును.

—॥ వాతాది దోషానుసారముగ వాసనగల్గించు విధము. ॥—

శ్లో॥ సర్వత్ర వాతదోషేషు మహిషాక్షా దివాసనమ్॥ ౪౩॥

మహిషాక్ష స్తథారాలం నిర్యాస స్సర్జకస్యచ।
కృష్ణాగరు లవఙ్గఞ్చ మహిషాక్షాది పఞ్చకమ్॥ ౪౪॥
సర్వేషు పిత్తరోగేషు చన్దనాదిక వాసనమ్।
సర్వేషు కఫరోగేషు జటామాంస్యాది వాసనమ్॥ ౪౫॥
చన్దనఞ్చ తథోశీరం కర్పూరో గన్ధ వాకుచీ।
ఏలాకర్పూర గోహూలాః సప్తైతే చన్దనా దయః॥ ౪౬॥
జటామాంసీ నఖం పత్రీ లవఙ్గం తగరం రసః।
శిలాయా గన్ధపాషాణః సప్తమాంస్యాదికా అమీ॥ ౪౭॥

తా॥ సకల వాతరోగములయందును మహిషాక్షాది (మైసాక్షిమున్నగు) ద్రవ్యగణముచే పొగబట్టి వాసనగల్గించబడిన యర్కములను, పిత్తరోగము లన్నింటియందును చందనాది ద్రవ్యగణముచే ధూపము వేసి వాసనగల్గించబడిన యర్కములను, నానావిధ కఫరోగములయందును జటామాంసిమున్నగు గణ ద్రవ్యముల ధూపము వేసి వాసనగల్గించబడిన యర్కములను ఉపయోగింపం దగును. మయిసాక్షి, వట్టివేరు, సర్జరసము, కృష్ణాగరు, లవంగములు, ఈ యైదును జేరి మహిషాక్షాది గణద్రవ్యములు, శ్రీగంధము, వట్టివేరు, కర్పూరము, పరిమళముతోగూడిన బావంచివిత్తులు, ఏలకులు, పచ్చకప్పురము, గోహూల యను గంధద్రవ్యము, ఈయేడును చందనాదిగణద్రవ్యములు. జటామాంసి, నఖముచిప్పలు, లవంగపుచెక్క, లవంగములు, గ్రంథితగరము, శిలాజతువు, గంధకము, ఈయేడును జటామాంస్యాది గణద్రవ్యములు, (ఈమూడుగణముల ద్రవ్యములజేర్చి ధూపము వేసి సంస్కరింపబడిన యర్కములను పైజెప్పిన రీతిగ వాతపిత్త కఫరోగములయం దుపయోగింపందగునని భావము.)

—॥ దశాంగధూపము. ॥—

శ్లో॥ వాసయేద్వా దశాఙ్గేన త్రిదోషఘ్నేన చార్కకమ్।
నశ్యన్తి యస్య ధూపేన నవగ్రహ పిశాచికాః॥ ౪౮॥



తా॥ నవగ్రహములను పిశాచములనుగూడ పారందోలునదియు, త్రిదోషహరంబునునగు దశాఙ్గధూపముచేనైనను వాసనగల్గించి సంస్కరింపబడిన యర్కమునైన నుపయోగించినచో వాతాది దోషత్రయముల హరించునని భావము.

—॥ దశాంగగణద్రవ్యములు. ॥—

శ్లో॥ పఞ్చాంశో గన్ధపాషాణ స్తావాన్ మహిష గుగ్గులుః।
చతురంశం చన్దనఞ్చ జటామాంసీచ తావతీ॥ ౪౯॥
త్రిభాగ స్సర్జకస్సారః తావదేవ తు వాలకమ్।
ఉశీరం తు ద్విభాగం స్యాత్ ఘృతభృష్టం నఖంసమమ్॥
కర్పూరో మృగనాభిశ్చ ఏకభాగౌ ప్రకీర్తితౌ।
దశాఙ్గ ఏష ధూపస్తు రుద్రస్యాపి మనోహరేత్॥ ౫౦॥

తా॥ గంధకంబును మయిసాక్షిగుగ్గిలంబును ఐదేసి భాగములు, చందనంబును జటామాంసియు నాల్గేసిభాగములు, సర్జరసంబును కురువేరును మూడేసిభాగములు, వట్టివేళ్లను నేతిలో వేయించబడిన నఖముచిప్పలును రెండేసిభాగములు, పచ్చకప్పురంబును కస్తూరియు నొక్కొకభాగము, వీని నన్నింటి నొకటిగజేర్చిన వస్తుసముదాయము దశాంగ మనంబరగు. ఈ దశాంగధూపము పరమేశునకుగూడ మిక్కిలి ప్రియమైనదిగానుండును.

—॥ ఉల్లిగడ్డ మున్నగువాని దుర్గంధమును పోగొట్టువిధము. ॥—

శ్లో॥ పలాణ్డు లశునాదీనాం దుర్గన్ధహారణం శృణు।
అపనీతత్వచస్సమ్యక్ తక్రమధ్యే వినిక్షిపేత్॥ ౫౧॥
పర్యాయమేక మత్యమ్లే మధ్యేఽస్మిన్ విరసే సతి।
దద్యాన్నిష్టాస్యాన్యతక్రం కుర్యాత్తచ్చా*ష్టయామకమ్॥

* అష్టమాంశకం అని పా.

ద్రోణపుష్పీ రసస్యైవ మూర్వా*యాస్స్వరసేఽపివా।
త్రిపర్యాయోత్తరంతత్తు రసోనం క్షాళయేత్పునః॥ ౫౪॥
హరిద్రా రాజికాతోయే స్థాప్యం పర్యాయమేకకమ్।
ఉష్ణోదకేన సంక్షాళ్య పర్యాయం వాసయేత్తతః॥ ౫౫॥
సహస్రపత్రీ పుష్పైర్వా అభావే పల్లవైరపి।
ఆలోడయే ద్దశాంశేన పఞ్చాంశేన చ మస్తునా॥ ౫౬॥
యుక్తంకృత్వా యామమాత్రం స్థాపయేత్ప్రికటాతపే।
తతో నిస్సారయేదర్కం జాత్యాదికపిధానితమ్॥ ౫౭॥
అస్యార్కస్య సుగన్ధేన ఏకదా మోహితోహరః।
కోజానాతి రసోనస్య హ్యర్కోఽయమితి భూతలే॥ ౫౮॥

తా॥ నీరుల్లి వెల్లుల్లి మున్నగువానిని పాయలను వేర్వేరుగ చీల్చి వాని పొట్టొలిచి వానిని మిక్కిలి పులిసిన మజ్జిగలో నొకపర్యాయము నానబెట్టవలెను. ఆమజ్జిగచెడి రసములేకున్నచో తెల్లగడ్డల వెలికిందీసి యామజ్జిగను పారబోసి వేరుమజ్జిగనుబోసి పైజెప్పబడినరీతిగ అష్టయామ (నాల్గుజాములు సూర్యకిరణములు సోకునట్టులు ఎండయందును నాల్గుజాములు చంద్రకిరణములు సోకునట్టులు వెన్నెలయందు నుంచుట) సంస్కారముజేసి పిమ్మట ఏనుగుతుమ్మియాకుల రసమునందైనను చాగగడ్డల రసమునందైన మూమ్మారుకు తక్కువగాకుండనునిచి నీళ్లుబోసికడిగి, పసుపు ఆవాలు వీనికపాయమున నొక్కసారి నానబెట్టి వేడినీళ్లతోకడిగి పిదప తామరపువ్వులనైనను తామరఆకులనైనను నూరి కలిపి గడ్డలనుకలిపి యెనిమిదిజాముల కాలము వానికి వాసనగల్గునట్టులునిచి పిమ్మట వానికి పదియవభాగమైనను ఐదవభాగమైనను మీగడ చేర్చి కలియబెట్టి యొకజాముకాలము మిక్కిలి తీక్ష్ణమైనయెండలో నెండించి

* పత్రరసేఽపివా అని పా.



యంత్రముననునిచి జాజిపువ్వులు మున్నగాకల పుష్పములచేమూసి యర్కమునుదీసిన కొంచెమైనను దుర్గంధము కలుగదు.

మున్నొకనాడు శంకరుడు ఈ యర్కముయొక్క పరిమళముచే మోహితుడై వెల్లుల్లియర్కమని తెలియలేకుండెను. ఇంక మనుష్యమాత్రులకు దీనివాసననెరుంగుటకు శక్యముగాదనుట విశేషముగాదని భావము.

— మాంసార్కప్రాశస్త్యము —

శ్లో॥ ఏకతస్సర్వ ఏవార్కాః మాంసార్కస్తు తథైకతః।
మయాస్వర్గో గృహీతస్తు ప్రాప్తంతత్ర నచాఽమృతమ్॥
తదాప్రోక్తం శివస్యాఽగ్రే మమ ధిగ్జీవితం ప్రభో।
నీతా వా ఽథప్రభుక్తా వా సురాదేవైర్మయాతుసా॥ ౬౦॥
న దృష్టా తత్ర దేవేశ శిరశ్ఛేదం కరోమ్యహమ్।
తతః ప్రసన్నో గిరిశో వాక్యం మాం ప్రతిసోఽబ్రవీత్॥
దత్తం మయా సమస్తం తే § అవధ్యత్వం దశానన।
కిం తేకార్యం తు సుధయా సుధాతోఽధికరోచకమ్॥
సమ్ప్రవక్ష్యామి మాంసార్కం మద్యస్యార్కం తథైవచ।
ద్రవ్యాణాం విజయాదీనాం లభ్యతే యైస్సుఖంమహత్॥

తా॥ అన్నియర్కము లొకయెత్తును మాంసార్కము మాత్ర మొకయెత్తునై మిక్కిలి గుణవంతముగ నుండును—"మున్నొకకాలమున నేను కైలాసమునకేగి యచ్చట శివుని గాంచి నేను దేవతలజయించి స్వర్గమును నా వశముగ జేసికొంటినిగాని యచ్చోట నమృతము మాత్రము గానరాకున్నయది. దేవతలెచ్చోటనైన కనుబడక దాచిరా? లేక వారే నిశ్శేషముగ నుపయోగించుకొనిరా? కానరాకుండ గతంబేమి? అయ్యది కనుబడకున్న నాశిరంబునైన

§ దేవావధ్యత్వమేవచ అని పా.

ఛేదించికొనియెదననివచింప నా మహేశుండును ప్రసన్నుండై నీకోరిన వరములనెల్ల నొసంగితిని. తుదకు నవధ్యత్వము (చావకుండుట) గూడ నొసంగియుండ నమృతముచే నీకేమికలదు? అయినను అమృతమునకన్న నధికగుణంబును, రుచియుఁగల మాంసార్కమును, మద్యార్కమును, గంజాయి మున్నగు మాదక ద్రవ్యములయొక్క యర్కములను విశదముగ జెప్పెద. దానం జేసి మిక్కిలి సుఖమును పొందగలవని శివుడు జెప్పినట్టు రావణుండువచించెను.

—॥ మాంసత్రైవిధ్యము. ॥—

శ్లో॥ మాంసన్తు త్రివిధంజ్ఞేయం మృదులం కఠినంఘనమ్ ।
తేషామర్కంయథాప్రోక్తంయన్త్రాన్నిష్కాసయేచ్ఛనైః॥

తా॥ మాంసము మృదుల (మెత్తనైనది) మనియు, కఠిన (ద్రవము లేకుండునది) మనియు, ఘన (దట్టమైనది) మనియు, మూడువిధములు. వానిని యంత్రమునను నిచి యథోక్తముగ మెలకువతో నర్కమును దీయునది.

—॥ మృదుమాంసమునం దర్కమును దీయువిధము. ॥—

శ్లో॥ మృదులం యద్భవేన్మాంసం చత్వారింశాంశకం పటు ।
స్థూలఖణ్డీకృతే తస్మిన్ దత్వా తత్క్షాళయేజ్జలైః॥ ౬౫॥
షష్ఠాంశేనాష్టగన్ధేన తద్విలోడ్య చ నిక్షిపేత్ ।
రసమిక్షో రష్టమాంశం తదభావే పయః క్షిపేత్॥ ౬౬॥
జాతీపత్రం లవఙ్గఞ్చ త్వగేలా నాగకేసరమ్ ।
మరిచం మృగనాభిశ్చ విదుర్గన్ధాష్టకం త్విదమ్॥ ౬౭॥
కార్యం పుష్పపిధానాద్య మర్కం నిష్కాసయేత్తతః ।
జాయతేఽసౌమహాస్వాదుః సుధాసమరసః ప్రియే॥ ౬౮॥

తా॥ మెత్తనైయుండు మాంసమును గొప్పతునియలుగ ఖండించి యందు నలువదియవపాలు ఉప్పుకలిపి నీళ్లుబోసికడిగి దానికి నారవపాలు అష్టగంధమును చేర్చి కలియబెట్టి యందెనిమిదియవపాలు చెరకురసమునైనను లేనిచో పాలనైననుకలిపి యంత్రమునను నిచి పువ్వులచేగప్పి యర్కమును దీసినచో నయ్యది మిక్కిలి రుచిగల్గి యమృతముబోలె మధురంబైయుండును. అష్టగంధమన—జాజికాయ, జాజిపత్రి, లవంగములు, లవంగపుపట్ట, ఏలకులు, నాగకేసరములు, మిరియాలు, కస్తూరి ఈయెనిమిదియుజేరి గంధాష్టకమసంజను.

—॥ కఠిన మాంసమునుండి యర్కమును దీయువిధము. ॥—

శ్లో॥ దృఢమాంసస్య ఖణ్డాని లఘూన్యేవ ప్రకల్పయేత్ ।
దద్యాచ్చ తువరం తత్ర లవణం ప్రోక్తయాదిశా॥ ౬౯॥
క్షాళయే దారనాళేన త్రివారం కోష్ణవారిణా ।
క్షాళయేత్సప్తవారాణి హరేదర్కన్తు పూర్వవత్॥ ౭౦॥

తా॥ కఠినమగు మాంసమును చిన్నతునియలుగ ఖండించి యందు తువరిమన్నను, పైనిజెప్పినరీతిగ దానికి నలువదియవపాలు ఉప్పునుకలిపి యందు బియ్యపుకడుగునీళ్లుబోసి కలియబెట్టి మూడుసార్లుకడిగి పిమ్మట కొంచెముగ వెచ్చనగు వేడినీళ్లతో నేడుమార్లుకడిగి పైజెప్పినరీతిగ యంత్రమునను నిచి పువ్వులుమొదలగువానిచేగప్పి యర్కమును దీయునది

—॥ ఘనమాంసార్క విధానము. ॥—

శ్లో॥ ఘనమాంసస్య ఖణ్డాని కుర్యాదతి లఘూనిచ ।
ఆలోడ్య శఙ్ఖద్రావేణ క్షాళయేత్పయసా పునః॥ ౭౧॥
సప్తవారాణి లవణం క్షాళయేత్పూర్వవత్తథా ।
తద్దత్వా యన్త్రమధ్యేతు హరేత్పూర్వ వదర్కకమ్॥ ౭౨॥

తా॥ ఘనమాంసమును మిక్కిలి సన్నవిగనుండునట్లు ఖండించి యందు శంఖద్రావకమును జేర్చి కడిగి పాలతో నేడుమార్లును, ఉప్పుచే నేడుసార్లును కడిగి యంత్రమునడుమ నునిచి యర్కమును పైజెప్పినరీతిగ దీయనగును.

## —॥ శంఖద్రవవిధి. ॥—

శ్లో॥ సర్జక్షారం యవక్షారం శ్వేతక్షారంచ టఙ్కణమ్ ।
సౌభాగ్యక్షారకం సౌరం క్షారం శంఖభవం తథా॥ ౨౩॥
అర్కసేహుణ్డపాలాశ క్షారశ్చ తువరీతథా ।
అపామార్గ భవక్షారం తథాష్టౌ లవణాని చ॥ ౨౪॥
లవణాష్టక మేతచ్చ సైన్ధవంచ సువర్చలమ్ ।
బిడం సముద్రసఞ్జాత ముద్భిదం రోమకం గథమ్॥ ౨౫॥
కృత్వాసర్వాణి చైకత్ర నిమ్బునీరేణ భావయేత్ ।
ఏకవింశతి వారాణి, కాచకూప్యాం నివేశయేత్॥ ౨౬॥
నఖాంశ నిమ్బుకరసైః సర్వమార్ద్రీకృతం తు తత్ ।
అధస్సచ్ఛిద్ర పిఠరీ మధ్యేకూపీం నివేశయేత్॥ ౨౭॥
మృత్కర్పట సమాయుక్తాం సహేదగ్నిం యథావిధి ।
తస్యాగ్రే కూపికా యోజ్యా దీర్ఘకణ్ఠా మనోహరా॥ ౨౮॥
సా కూపికా జలేస్థాప్యా మేలయేచ్చ ద్వయోర్ముఖమ్ ।
జలముష్ణం యథానస్యాత్ తథాచాపర కూపికా॥ ౨౯॥
అగ్నయః క్రమతోదేయాః యామంయామఞ్చ పఞ్చచ ।
అనేనైవ ప్రకారేణ క్షారార్కాణాం సముద్భవః॥ ౩౦॥
దద్యాద్దస్థీని మాంసాని శఙ్ఖశుక్త్యాదికాన్యపి ।
సర్వాణ్యపి విలీయన్తే శఙ్ఖద్రావే న సంశయః॥ ౩౧॥

తా॥ సర్జక్షారము, యవక్షారము, శ్వేతక్షారము, టంకణక్షారము, సౌభాగ్యక్షారము (మునగాకుచేసైనక్షారము), సురాకారము, శంఖభస్మము,



అర్క (జిల్లేడు) క్షారము, సేహుండ (జెముడు) క్షారము, పలాశ (మోదుగ) క్షారము, చవుటి ఉప్పు (లేక పటికి), అపామార్గ (ఉత్తరేణి) క్షారము, సైంధవలవణము, సౌవర్చల లవణము, బిడాలవణము, సముద్రలవణము, ఉద్భిదలవణము, రోమకలవణము, గాఢలవణము, శాకంభరీలవణము, అనునీ యష్టవిధ లవణములు; వీనినన్నింటి నొకటిగఁజేర్చి నిమ్మకాయలరసమున నిరువది యొకమారు భావనజేయవలెను. దీర్ఘకంఠముగు గాజుకుప్పెకు నిప్పుసెగ కోర్చునట్లు చీరమట్టిని యేడుతడవలు యిచ్చి చక్కఁగ నెండించి పైభావితములగు లవణముల సముదాయమును మరల నొకమారు యిరువదిభాగముగల నిమ్మకాయరసమున తడిపి చీరమట్టితోఁగూడిన కుప్పెయందుంచవలెను. పొడుగైన కంఠముగల మరియొక గాజుకుప్పెనుదెచ్చి అయ్యది ఔషధముగల కుప్పెముఖమున చక్కఁగ నిమడునట్లుజేర్చి సంప్రదాయకముగ సంధిబంధన మొనర్చి నీడను చక్కఁగ నెండించవలెను. యంత్రమును అడ్డముగఁద్రిప్పి చీరమట్టితోఁగూడిన భాగమును ప్రొయ్యిమీదనునిచి రెండవభాగమును జలముగల పాత్రయందుంచవలెను. పిదప మొదటియధ్యాయమున జెప్పినచొప్పున నైదు యామములవరకు క్రమాగ్నుల నుపయోగించుచు రెండవపాత్ర కాధారమైన పాత్రయందలి జలంబును, గాజుకుప్పెయును వేడిగాకుండునట్లు నెమ్మదిగా కుప్పెపై చన్నీరు విడుచుచుండవలెను. ఇటుల లవణసముదాయమునంగల సారమగు ద్రవము వెడలువరకు జేయవలెను. ఈప్రక్రియాభాగమునకే తిర్యక్పాతనయంత్రమని వ్యవహరింతురు. గాజుకుప్పెలు దొరకనిచో మంచి రెండు కుండల దీసుకొని యొకకుండయందు నిమ్మకాయరసముతో భావితమగు క్షారలవణముల నునిచి రెండవకుండకు సరియగు సన్నని రంధ్రమును కుండ అడ్డముగ ద్రిప్పినపుడు లోనిద్రవము దిగువ బడునట్టులగు ప్రదేశమునజేసి యాకుండను రెండవకుండముఖమున జేర్చి చీరమట్టియిచ్చి యెండించవలెను. పిదప పైజెప్పినచొప్పున పొయిమీదనునిచి క్రమాగ్నుల నుపయోగించుచు రెండవకుండయొక్క రంధ్రమునకు సమముగ నడుగున నోరువెడల్పుగల గాజుపాత్రనునిచి కుండపైన యాఁవిరిబోకుండునట్లు తడిగుడ్డతో తుడుచుచుండ

వలెను. ఈప్రకారము లోపలనుండి ద్రావకము బొట్లు పడుట నిలుచువరకును క్రమాగ్నులను ప్రయోగించుచు రెండవకుండపైన తడిగుడ్డను పూయుచు నుండవలెను.

ఇత్తెరంగున నానావిధములగు భాగభేదములతో కూడిన క్షారలవణములనుండి యర్కమును దీయందగును. మఱియు నీశఖంద్రవమున అస్థులు, మాంసములు, శంఖములు, ముత్యములు, ముత్యపుచిప్పలు మున్నగువానినుంచినచో నన్నియు గరిగి ద్రవరూపము నొందును. దానంజేసియే దీనిని శంఖద్రావమని వైద్యవేత్తలు నిరూపించిరి.

ఇచ్చట శాకంభరీలవణమనునది గాఢలవణమునం దవాంతరభేదముగాన గాఢశబ్దముజేత నే రెండిటిని గ్రహించి యష్టలవణములని గ్రంథకారుడు జెప్పినట్లు తోచెడిని. లేనిచో సంఖ్యాపూర్తి కానేరదు.

—॥ మృదుమాంసములు. ॥—

శ్లో॥ పారావతాఽజచటక శశసూకర టిట్టిభాః ।
క్షుద్రమత్స్యాదికాస్సర్వే మాంసేషుమృదులాస్స్మృతాః॥

తా॥ పావురము, మేక, పిచ్చుక, కుందేలు, పంది, తీతువుపిట్ట, చిన్న చేపలు, ఇవి మున్నగు జంతువుల మాంసములు మృదువుగనుండును.

—॥ కఠినమాంసములు. ॥—

శ్లో॥ మృగరోహిత కాద్యాశ్చ మత్స్యాశ్శల్లకి శమ్బరాః ।
ఏతే కఠినమాంసాస్స్యుః పక్షిణో జలచారిణః॥ ౧౩॥

తా॥ మృగము (ముసలిలో భేదము), రోహితకము (ఎఱ్ఱమీను), శల్లకి, శంబరము, ఇవి మున్నగు మత్స్యములును, జలమునసంచరించు పక్షులును కఠిన మాంసము లనబడును.

—॥ ఘనమాంసములు. ॥—

శ్లో॥ గజకుమ్భీరఘణ్టాద్యాః సగన్ధాః కర్కరాదయః ।
గోధాగోఽశ్వలులాయాశ్చ ఘనమాంసాః ప్రకీర్తితాః॥



తా॥ ఏనుగు, కుంభీరము (ఏనుగునుపట్టునట్టి జలజంతువిశేషము), ఘంట, ఇవిమున్నగాగల మదయుక్తములగు జంతువులును, కర్కరము మున్నగు జంతువులును, ఉడుము, ఎద్దు, గుఱ్ఱము, ఎనుబోతు ఈజంతువులన్నియు ఘన (దట్టమైన) మాంసము లనబడును.

—॥ అన్నాదులచేనగు మద్యములు. ॥—

శ్లో॥ అన్నాదిసమ్భవో యోఽర్కః తన్మద్యం పరికీర్తితమ్ ।
తస్యభేదాన్ ప్రవక్ష్యామి క్వథితాత్తత్సముద్ధరేత్ ॥౧౫॥
తద్వాసనా నివృత్త్యర్థం అష్టగన్ధం ప్రయోజయేత్ ।
పూర్వోక్తైర్ధూపయేద్ద్రవ్యైః జాయతేగన్ధవర్జితమ్ ॥౧౬॥

తా॥ అన్నాదులవలన సిద్ధమైనయర్కము మద్యమనంజను. వాని భేదములు ఈ క్రింద విశదముగ వివరింపబడును. అట్టి యన్నాదిద్రవ్యములచేనైన మద్యముల వాసనబోవుటకై పైజెప్పబడిన యష్టగంధద్రవ్యములచే సంస్కరించి గ్రహించవలెను. లేక పూర్వోక్తములగు ధూపద్రవ్యములచే పొగబట్టినదైన గ్రహించినచో దుర్వాసనలేక పరిమళముతో కూడియుండును.

—॥ తుషోదకాదివిధానము. ॥—

శ్లో॥ అర్ధంతత్ర జలందేయం సిద్ధేదత్వాఽష్టగన్ధకమ్ ।
తుషోదకం యవైరామైః సతుషైశ్శకలీకృతైః॥ ౧౭॥
సౌవీరస్తు యవైరామైః నిస్తుషైశ్శకలీకృతైః।
గోధూమైరపిసౌవీరం జాయతే స్వల్పమాదకమ్॥ ౧౮॥

తా॥ పచ్చియవలను పైపొట్టుతోగూడ నలియగొట్టి యంత్రముననునిచి తీయబడిన యర్కము తుషోదకమనంజను. అట్టి యవలను పొట్టువదిలిపోవునట్లులుదంచి నూకజేసి పచ్చివిగనే యంత్రముననునిచి దీయబడిన యర్కము సౌవీరమనంబడును. గోధుములచేగూడ నిదేతీరున సౌవీరమునుదీసిన నయ్యది

కొంచెముగ మత్తునుకల్గించును. ఈ చెప్పిన యోగములన్నింటియందును సగ పాలు నీళ్లుకలిపి సిద్ధముచేసి కమ్మటి సువాసనగల్గుటకై యష్టగంధమును జేర్చునది.

—॥ ఆరనాళాదులవిధానము. ॥—

శ్లో॥ ఆరనాలన్తు గోధూమై రామైస్స్యాన్నిస్తు షీకృతైః ।
ధాన్యామ్లం శాలిచూర్ణాది కోద్రవాది కృతోభవేత్ ॥
శణ్డాకీరాజికా యుక్తైః స్స్యాస్సూల కదలద్రవైః ।
సర్షపస్య రసైర్వాపి శాలిపిష్టక సంయుతైః॥ ౧౦॥
కన్దమూల ఫలాదీంశ్చ సస్నేహ లవణానిచ ।
ఏకీకృత్వా కృతోఽర్కోయః తత్సూక్త మభిధీయతే॥

తా॥ పచ్చిగోధుమలను పొట్టొలిచి నూకజేసి నీళ్లుబోసి యంత్రమున నునిచి దీయబడిన యర్కము ఆరనాళమనదగును. మరియు బియ్యపుపిండియున్నగు వానిచేనైనను, ఆరుకలు మున్నగువానిచేనైనను సిద్ధమైనది ధాన్యామ్లమనబరగు. ముల్లంగివిత్తనములను పొడిజేసి యందు ఆవాలనుకలిపి ఉదకమును బోసి యర్కమునుదీసినను, లేక ఆవాలస్వరసమున బియ్యపుపిండిని కలిపి యర్కమునుదీసినను అయ్యది శండాకియనంబడును. దుంపలు, వేళ్లు, పండ్లు మున్నగు వానియందు నూనెమున్నగు స్నేహద్రవ్యములను సైంధలవణము మున్నగు లవణములనుజేర్చి అన్నింటిని యంత్రముననునిచి తీయబడినయర్కము సూక్తమనంబడును.

—॥ అరిష్టము. ॥—

శ్లో॥ పక్వౌషధ్యమ్బు సంసిద్ధో యోఽర్కస్సస్యా దరిష్టకమ్।
అరిష్టం లఘుపాకేన సర్వతశ్చ గుణాధికమ్॥ ౧౧॥

తా॥ కాచబడిన కషాయములనుండి దీయబడిన యర్కము అరిష్టమనబడును. అట్టి యరిష్టము లఘుపాకము కల్గినదియు అన్నిటికన్న మిగుల గుణవంతంబున్నైయుండును.



—॥ సురావారుణీలక్షణములు. ॥—

శ్లో॥ శాలిపిష్టక పిష్టాద్యది కృతోయోఽర్క స్సురాతుసా ।
పునర్నవా శివాపిష్టై ర్విహితా వారుణీస్స్మృతా॥ ౧౨॥

తా॥ బియ్యపుపిండిచేచేయబడిన పిండివంటకములచేనైనను, పిష్టిచేనైనను సిద్ధమైన యర్కము సురయనంబరగు. గలిజేరును కరకకాయలను పిండిజేసి దానిచేజేయబడిన యర్కము వారుణియనంబరగు. (ఇచ్చట పిష్టియనగా వరిధాన్యమును నీళ్లలోబోసి నానబెట్టి పొట్టుదీసిన బియ్యమును రాతిమీద నునిచి నూరబడినపిండియని యెరుంగునది.)

“శాలిస్సంస్థాపితాతోయే తతోపహృతకంచుకా । శిలాయాం సాధు సంపిష్టా పిష్టికాకథితాబుధైః” అని గ్రన్థాన్తరమునన్నుది.

—॥ శీధుకల్పనము. ॥—

శ్లో॥ ఇక్షోః పక్వరసైస్సిద్ధః శీధుః పక్వరసశ్చ సః ।
ఆమైస్తైరేవ యస్సిద్ధః సచ శీతరసస్స్మృతః॥ ౧౩॥

తా॥ చెఱకురసమును పక్వముజేసి దానివలన దీయబడిన యర్కము శీధువనియు, పక్వరసమనియు జెప్పబడును. పక్వముగాక పచ్చిదియగు చెరకురసముచే సిద్ధమైనయర్కము శీతరసమనందగును.

—॥ మద్యకల్పనము. ॥—

శ్లో॥ పర్యాయా వాగ్భవేన్మద్యం తామసం రాక్షసప్రియమ్ ।
మణ్డలావా గ్రాజసంతు తదూర్ధ్వంసాత్వికం భవేత్ ॥ ౧౪॥

తా॥ మద్యపానమును జేసినపుడు చెప్పినమాటనే పలుమారు బల్కునంతటిమదమును గల్గించు మద్యము తామసమనందగును. ఇయ్యది రాక్షసులకు ప్రియమైయుండును. పలుతెరంగులగు మాటలనేకముగబల్కు ధోరణి కలిగినచో రాజసమద్యమనందగు. అటుగాక మాటపొరబాటులేక మనస్సు నిశ్చలముగనున్నచో నయ్యది సాత్వికమద్యమనంబడును.

—౹ సాత్వికాది మద్యములకృత్యములు. ౹—

శ్లో॥ సాత్త్వికే గీతహాస్యాది రాజసే సాహసాదికమ్ ।
తామసే నిన్ద్యకర్మాణి నిద్రాంచ మదిరాచరేత్ ॥ ౯౬॥

తా॥ సాత్త్వికమద్యపానమున సంగీతముబాడుట, నవ్వుట మొదలగు చేష్టలును, రాజసమద్యపానమున సాహసము (యుక్తాయుక్తమును పరిశీలించక పనులజేయుట), మున్నగుచేష్టలును, తామసమద్యపానమున నింద్యములగు కృత్యములజేయుటయు నిద్రయుకలుగును.

—౹ వారుణీకల్పనము. ౹—

శ్లో॥ పునర్నవా శాలిపిష్టై ర్వారుణీ విహితాస్మృతా।
సంహితై స్తాలఖర్జూర రసైర్యాసాచ వారుణీ॥ ౯౭॥
సురావద్వారుణీ లఘ్వీ పీనసాధ్మాన శూలనుత్ ।
గ్రాహిణీశోధ గుల్మార్శో గ్రహణీమూత్రకృచ్ఛ్రజిత్ ॥౯౮॥

తా॥ గలిజేరును వరిపిండిని కలిపిజేయబడిన యర్కము వారుణి యనబడును. తాటికల్లును ఖర్జూరపుకల్లును కలిపి చేయబడినదికూడ వారుణియని కొందరు వచించెదరు. సురనుబోలి వారుణియు లఘువిపాకముగల్గి పీనసము, కడుపుబ్బరము, శూలము, మలబద్ధము, గ్రహణీరోగము, నంజు, గుల్మము, అర్శోరోగము, మూత్రకృచ్ఛ్రము అను నీవ్యాధుల నన్నిటిని హరించును.

—౹ బంగిమొదలగువాని యర్కములు. ౹—

శ్లో॥ భఙ్గాది మత్తద్రవ్యాణాం యవానీ పాదయోగతః ।
అర్కాన్నిష్కాసయే ద్ధీమా౯ బోధకస్స్యా న్మదస్యసః ॥

తా॥ బంగి (గంజాయి) యాకుమున్నగు మదకరంబులగు ద్రవ్యములకు నాల్గవపాలు ఓమమును జేర్చి యర్కమును వెడలించవలెను. అయ్యది మత్తతను మిక్కిలి యుద్దీపింపజేయును,



—౹ ఉమ్మెత్తగింజల యర్కము. ౹—

శ్లో॥ ధత్తూరాదికబీజానాం చార్కం పయసి నిక్షిపేత్ ।
కణ్ఠశోష విబన్ధాది నాశకోఽర్కో భవేత్సహి॥ ౧౦౦॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య కృతాఽర్కప్రకాశే
ద్వితీయశతకం సమాప్తమ్.

---

తా॥ ఉమ్మెత్తగింజలు మున్నగువానిని పాలతోకలిపి యర్కమును దీయువది, అయ్యది కణ్ఠశోషము, మలబంధము, మున్నగు వ్యాధులను పోగొట్టును.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాద బిరుదావళీ విరాజమాన
శ్రీ శ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్ర తాత్పర్యము
సమాప్తము.

# తృతీయ శతకము.

—:o:—

పై శతకమునం దర్కములజేయువిధానమును సవిస్తరముగనుడివి తృతీయశతకమునం దాయాయోషధులనుండి తీయబడిన యర్కముల గుణములను వేర్వేరుగ వివరించుట.

—॥ కరకాయల యర్కగుణము. ॥—

శ్లో॥ అధాతస్సం ప్రవక్ష్యామి కేవలార్క గుణాన్ప్రియె ।
హరీతక్యా శ్శూలకృచ్ఛ్రి కామలానాహ నాశనః॥ ౧॥

తా॥ ఇంక నర్కములయొక్క గుణములను జెప్పెద. కరకాయల యర్కము శూలమును, మూత్రకృచ్ఛ్రమును, కామలరోగమును, కడుపుబ్బరమును నివారింపజేయును.

—॥ తానికాయలయర్కగుణము. ॥—

శ్లో॥ విభీతకస్య తృట్ఛర్ది కఫకాస వినాశనః ।

తా॥ తానికాయల యర్కము దప్పి, వమనము, కఫము, దగ్గు వీని నడంచును.

—॥ ఉశిరికాయల యర్కగుణము. ॥—

శ్లో॥ ఆమలక్యా స్త్రిదోషాస్ర పిత్తమేహ వినాశకః॥ ౨॥

తా॥ ఉసిరికకాయల యర్కము త్రిదోషములను రక్తపిత్తములను ప్రమేహమును నశింపజేయును.

—॥ శుంఠ్యర్కము. ॥—

శ్లో॥ శుంఠ్యావిబం ధామవాత శూలశ్వాస బలాసహృత్ ।

తా॥ శుంఠియొక్కయర్కము మలబంధమును, ఆమవాతమును, శూల రోగమును, శ్వాసరోగమును, కఫమును బోగొట్టును.



—॥ అల్లపు అర్కము. ॥—

శ్లో॥ ఆర్ద్రికస్య జ్వరందాహం హరేద్రుచ్యగ్ని దీప్తికృత్॥ ౩॥

తా॥ అల్లమునుండి తీయబడిన యర్కము జ్వరమును తాపమును దూరముజేయును రుచిబుట్టించును. జఠరాగ్ని నుద్దీపింపంజేయును.

—॥ పిప్పళ్ల యర్కము. ॥—

శ్లో॥ పిప్పల్యా శ్శ్వాసకాసామ వాతార్శోజ్వరశూలహృత్ ।

తా॥ పిప్పళ్ళయర్కము శ్వాసకాసములను, ఆమవాతమును, అర్శో రోగమును, జ్వరమును శూలమును హరించును.

—॥ మిరియాలఅర్కము. ॥—

శ్లో॥ మరీచక శ్శ్వాసక్రిమీన్ హరేత్సర్వాన్ గదానపి॥ ౪॥

తా॥ మిరియములయర్కము శ్వాసమును క్రిములను సర్వరోగంబులనుం గూడ హరించును.

—॥ పిప్పలమోడి యర్కము. ॥—

శ్లో॥ గ్రంధికస్య ప్లీహగుల్మ కఫవాత హరఃపరః ।

తా॥ గ్రంధికము (పిప్పలమోడి) యొక్క యర్కము ప్లీహరోగమును గుల్మములను కఫమును, వాతమును నివారించును

—॥ చవ్యార్కము. ॥—

శ్లో॥ చవ్యార్కో త్యంతరుచి కృద్విశేషా ద్గుదజాపహః॥ ౫॥

తా॥ చవ్యముయొక్క అర్కము మిగులరుచికరంబును అర్శోరోగము (మూలశంఖులు) లను పోగొట్టునదియునని యెరుంగునది.

—॥ ఏనుగుపిప్పళ్ల అర్కము. ॥—

శ్లో॥ అర్కస్తు గజపిప్పల్యా వాతశ్లేష్మాగ్ని మాంద్యహృత్ ।

తా॥ గజపిప్పళ్ల యర్కము వాతమును శ్లేష్మమును,అగ్నిమాంద్యమును శమింపజేయును.

—॥ చిత్రమూలార్కము. ॥—

శ్లో॥ చిత్రకస్యాగ్నికృత్కాస గ్రహణీ కఫశోషహా॥ ౬॥

తా॥ చిత్రమూలార్కము జఠరాగ్నిని పుట్టించునదియు, దగ్గును గ్రహణిని, కఫమును, శోషమునుం బోగొట్టునదియునగును.

—॥ అడవి ఓమముయొక్క అర్కము. ॥—

శ్లో॥ యవాన్యాః పాచనోరుచ్యో దీపనః శుక్రశూలహృత్।

తా॥ అడవియోమముయొక్క యర్కము భుజించిన పదార్థముల జీర్ణింపజేయునదియు, రుచిపుట్టించునదియు, జఠరాగ్ని నుద్దీపించునదియు, శుక్రమును శూలము నడంచునదియునగును.

—॥ ఓమముయొక్క అర్కము. ॥—

శ్లో॥ అజమోదోద్భవో వాత కఫహావస్తి శోధనః॥ ౭॥

తా॥ ఓమము నుండి జనించినయర్కము వాతకఫముల నశింపజేయునదియు, వస్తిని (మూత్రకోశమును) శుభ్రము జేయునదియు నగును.

—॥ ఖరాసానియోమముయొక్క అర్కము. ॥—

శ్లో॥ పారసీక యవాన్యాస్తు గ్రాహీపాచక మాదనః।

తా॥ ఖరాసానియోమముయొక్క యర్కము మలబద్ధమును కలుగజేయునదియు, జీర్ణముజేయునదియు, మదమును పుట్టించునదియునగును,

—॥ జీలకఱ్ఱయొక్క అర్కము. ॥—

శ్లో॥ జీరకస్యతు సంగ్రాహీ గర్భాశయ విశుద్ధికృత్॥ ౮॥

తా॥ జీలకఱ్ఱయర్కము మలబద్ధము జేయునదియు, గర్భాశయమును పరిశుభ్రముగా జేయునదియునని తెలియవలయును.



—॥ నల్ల జీలకఱ్ఱ యర్కము. ॥—

శ్లో॥ కృష్ణజీరస్య చక్షుష్యో గుల్మఛర్ద్యతి సారజిత్।

తా॥ నల్లజీలకఱ్ఱయర్కము నేత్రములకు హితకరంబును, గుల్మమును, వమనమును, అతిసారమును శాంతినొందజేయునదియు నగును.

—॥ పిన్న జీలకఱ్ఱ యర్కము. ॥—

శ్లో॥ కారవ్యా బలకృచ్చార్కో జ్వరఘ్నః పాచనస్సరః॥ ౯॥

తా॥ పిన్న జీలకఱ్ఱచేసైన యర్కము బలమును వృద్ధిజేయునదియు, జ్వరమును నశింపజేయునదియు, జీర్ణకరంబును, సూక్ష్మావయవముల వ్యాపించునదియునగును.

—॥ ధనియాల యర్కము. ॥—

శ్లో॥ ధాన్యకస్య తృషాదాహ వమిశ్వాస త్రిదోషహృత్।

తా॥ ధనియాలయర్కము దప్పిని, తాపమును, వాంతిని, శ్వాసమును, త్రిదోషములను నివారించును.

—॥ సదాపయర్కము. ॥—

శ్లో॥ మిస్యాజ్వరానిలశ్లేష్మ వ్రణశూలాక్షి రోగహృత్॥ ౧౦॥

తా॥ సదాపయొక్క యర్కము జ్వరము, వాతము, శ్లేష్మము, పుండ్లు, శూలము, నేత్రరోగము వీనినెల్లపోగొట్టును.

—॥ అడవిసదాప యర్కము. ॥—

మిశ్రేయాయావహ్నిమాన్ద్యం యోనిశూలకృమీన్ హరేత్।

తా॥ అడవిసదాపచేసైన యర్కము అగ్నిమాంద్యమును, యోనిశూలమును, క్రిమిరోగమును నివారించును.

—॥ మిరపకాయల యర్కము. ॥—

శ్లో॥ జ్వాలా మరీచకస్యా పస్మారభూత త్రిదోషనుత్॥ ౧౧॥

తా॥ మిరపకాయలయర్కము అపస్మారమును, భూతోన్మాదమును త్రిదోషములను శమింపజేయును.

—॥ మెంతులయర్కము. ॥—

శ్లో॥ మేథికాయా శ్లేష్మవాత జ్వరామ కఫనాశనః।

తా॥ మెంతులచేనైన యర్కము శ్లేష్మవాతములచేగల్గిన జ్వరమును, ఆమదోషమును, కఫమును నశింపజేయును.

—॥ అడవిమెంతుల యర్కము. ॥—

శ్లో॥ వనమేధ్యాస్సర్వరోగాన్ హరేత్కుంజరవాజినామ్॥౧౨॥

తా॥ అడవిమెంతుల యర్కము యేనుగులయొక్కయు, గుఱ్ఱముల యొక్కయు సర్వరోగములను హరించును.

—॥ చంద్రసూరార్కము ॥—

శ్లో॥ చంద్రసూరస్య హిక్కాసృగ్వాతహృత్పుష్టి వర్ధనః।

తా॥ చంద్రసూరముయొక్క అర్కము ఎక్కిళ్లను, రక్తవాతములను పోగొట్టునదియు; పుష్టినభివృద్ధి జేయునదియునగును.

—॥ హింగ్వర్కము. ॥—

శ్లో॥ హింగునః పాచనోరుచ్యః క్రిమిశూలోదరాపహః॥ ౧౩॥

తా॥ ఇంగువయర్కము జీర్ణము జేయునదియు, రుచికరమును. క్రిమిరోగ శూలరోగ ఉదరరోగములను పోగొట్టునదియునగును.

—॥ వచార్కము. ॥—

శ్లో॥ వచాయా వహ్నివమికృద్విబంధాధ్మాన శూలహృత్।

తా॥ వసయొక్క యర్కము అగ్నిదీపనమును, వమనమును గలిగించును, మలబంధమును, కడుపుబ్బరమును, శూలరోగమును బోగొట్టునదియునగును.



—॥ పారసీక వచార్కము. ॥—

శ్లో॥ పారసీక వచాయాస్తు భూతోన్మాద బలంహరేత్॥ ౧౪॥

తా॥ తెల్లని వసయొక్క యర్కము భూతోన్మాదమును బలమును బోనాడును.

—॥ కులింజనార్కము. ॥—

శ్లో॥ కులింజనస్యస్వరకృద్ధృత్కంఠ ముఖశోధనః॥

తా॥ కులింజనముయొక్క యర్కము కంఠస్వరమును బాగుచేయును, హృదయమును, కంఠమును, ముఖమును శుభ్రపరచును.

—॥ స్థూలగ్రంథ్యర్కము. ॥—

శ్లో॥ స్థూలగ్రంధి భవస్యార్కో విశేషాత్కఫ కాసహృత్॥౧౫॥

తా॥ స్థూలగ్రంధి (గొప్పగణుపులుగలవస) వలన జనించిన యర్కము విశేషించి కఫమును, కాసమును పోగొట్టును.

—॥ పరంగిచెక్క యర్కము. ॥—

శ్లో॥ ద్వీపాంతర వచాయాస్తు హరేచ్ఛూలం ఫిరంగకం।

తా॥ ద్వీపాంతరమున జనించిన వసయొక్క (అనగా పరంగిచెక్క) యర్కము శూలమును పిరంగ మనియెడు (సవామేహము) రోగమును హరించును.

—॥ బోడతరముయొక్క అర్కము. ॥—

శ్లో॥ హపుషాయా హరేత్ప్లీహం విషమోహంచ దారుణమ్॥

తా॥ బోడతరముయొక్క యర్కము ప్లీహమును, విషమును, విషముచే గల్గిన మైకమును, దూరీకరించును.

—॥ పెద్దబోడతరముయొక్క అర్కము. ॥—

శ్లో॥ హపుషాయా సమీరార్శో గ్రహణిగుల్మ శూలహృత్।

తా॥ పెద్ద బోడతరముయొక్క అర్కము వాతమును, అర్శస్సును, గ్రహణిని, గుల్మమును, శూలమును నశింపజేయును.

—॥ వాయువిడంగములయర్కము. ॥—

శ్లో॥ విడఙ్గస్యా దరశ్లేష్మ క్రిమివాత విబంధనుత్॥ ౧౭॥

తా॥ వాయువిడంగముల యర్కము ఉదరరోగమును, కఫమును, క్రిమిరోగమును, వాతమును, మలబద్ధమును బారదోలును.

—॥ తుంబుర్లయర్కము. ॥—

శ్లో॥ తుమ్బురు ర్గురుతాశ్వాస ప్లీహాగుల్మ క్రిమీన్ హరేత్ ।

తా॥ తుమ్బురు (తుంబుర్ల) యొక్క యర్కము శరీరముయొక్క గురుత్వమును, శ్వాసమును, ప్లీహమును, గుల్మమును, క్రిమిరోగమును పోగొట్టును.

—॥ తవక్షీరియర్కము. ॥—

శ్లో॥ వంశలోచన జస్తృష్ణా క్షయకాస జ్వరాన్ హరేత్ ॥౧౮॥

తా॥ వంశలోచన (వెదురుయొక్క గణుపులనడుమ తెల్లగనుండు తవక్షీరి లేక వెదురుప్పు యను ద్రవ్యమునకైన) యర్కము దప్పిని, క్షయరోగమును, దగ్గును, జ్వరమును హరించును.

—॥ సముద్రఫేనార్కము. ॥—

శ్లో॥ సముద్ర ఫేనజశ్శీత రేచకః కాసహృత్పరః ।

తా॥ సముద్రపునురుగుయొక్క యర్కము శీతవీర్యంబును, విరేచనకారియునగును, దగ్గునునిలుపును.

—॥ జీవకార్కము. ॥—

శ్లో॥ జీవకోత్థః శుక్రకఫ బలకృచ్ఛీతల స్సమః॥ ౧౯॥



తా॥ జీవకమునుండి బుట్టిన యర్కము శుక్లమునభివృద్ధి జేయునదియు, కఫమును గలుగజేయునదియు, బలమునిచ్చునదియు, శీతవీర్యంబుగను త్రిదోష సామ్యమైనదిగను నుండును.

—॥ ఋషభకార్కము. ॥—

శ్లో॥ ఆర్షభః పిత్తదాహాస్ర కాసవాత క్షయాపహః ।

తా॥ ఋషభకమునుండి తీయబడిన యర్కము పిత్తముచే జనించిన తాపమును, రక్తవికారములను, దగ్గును, వాతమును, క్షయరోగమునుం బారదోలును.

—॥ మేదార్కము. ॥—

శ్లో॥ మహామేదో ద్భవార్కస్తు వృష్యస్తన్య కఫావహః॥ ౨౦॥

తా॥ మేదవలన జనించిన యర్కము పుంస్త్వమును, స్తన్యమును, కఫమును వృద్ధి జేయును.

—॥ మహామేదార్కము. ॥—

శ్లో॥ మహామేదో ద్భవశ్శీతో రక్తవాత జ్వరప్రణుత్ ।

తా॥ మహామేదచేనైన యర్కము శీతగుణంబును, రక్తవాతములను, జ్వరమును పోగొట్టునదియునగును.

—॥ కాకోల్యర్కము. ॥—

శ్లో॥ కాకోల్యా శ్శుక్రలశ్శీతః పిత్తశోష జ్వరాపహః॥ ౨౧॥

తా॥ కాకోలిచేనగు నర్కము శుక్రము నభివృద్ధి జేయునదియు, శీతవీర్యంబును, పిత్తమును, శోషమును, జ్వరమును బారదోలునదియునగును,

—॥ క్షీరకాకోల్యర్కము. ॥—

శ్లో॥ క్షీరకాకోలికాజాతో బృంహణో దాహవాతహా ।

తా॥ క్షీరకాకోలియొక్క యర్కము పుష్టికరమును, తాపమును, వాతమును పోఁగొట్టునదియునగును.

—॥ బుద్ధ్యర్కము. ॥—

శ్లో॥ బుద్ధిర్బల్య స్త్రిదోషఘ్నో రక్తపిత్త వినాశకః॥ ౨౨॥

తా॥ బుద్ధియొక్క యర్కము బలకరంబును, త్రిదోషములను పోఁగొట్టునదియు, రక్తపిత్తమును నశింపజేయునదియు నగును.

—॥ వృద్ధ్యర్కము. ॥—

శ్లో॥ వృద్ధ్యాగర్భకరశ్శీతః క్షతకాస క్షయాపహః।

తా॥ వృద్ధియొక్కయర్కము గర్భమును దాల్చునట్లు జేయునదియు, శీతగుణంబును, గాయములను, దగ్గును, క్షయరోగమును మాన్పునదియు నగును.

—॥ అతిమధురముయొక్క యర్కము. ॥—

శ్లో॥ మధుయష్ట్యాః కేశకర స్స్వర్యః పిత్తా నిలాస్రజిత్॥ ౨౩॥

తా॥ అతిమధురముయొక్క యర్కము వెండ్రుకలను పెంచునదియు, కంఠస్వరమును బాగుజేయునదియు, పిత్తమును, వాతరక్తమును హరించునదియు నగును.

—॥ నీటియతిమధురముయొక్క అర్కము. ॥—

శ్లో॥ జలయష్ట్యా విషచ్ఛర్ది తృష్ణాగ్లా నిక్షయాపహః।

తా॥ నీటబుట్టిన యతిమధురముయొక్క యర్కము విషమును, వమనమును, బడలికను, దప్పిని, క్షయరోగమును బారదోలును.

—॥ కంపిల్లార్కము. ॥—

శ్లో॥ కంపిల్లస్య విరేకీస్యా న్మేహానస్య వికారనుత్॥ ౨౪॥



తా॥ కంపిల్లమను వృక్షవిశేషముయొక్క యర్కము విరేచనకరంబును, లింగరోగముల మాన్పునదియునగును.

—॥ రేలయర్కము. ॥—

శ్లో॥ ఆరగ్వధస్య పిత్తాస్ర వాతోదా వర్తశూలనుత్।
కండూమేహ శ్వాసకాస క్రిమికుష్ఠ జ్వరాపహః॥ ౨౫॥

తా॥ రేలచెట్టుయొక్క యర్కము పిత్తరక్తములను, వాతమును, ఉదావర్తరోగమును, శూలరోగమును, దురదను, మేహమును, శ్వాసకాసములను, క్రిమిరోగములను, కుష్ఠురోగమును, జ్వరమును, నివర్తింపజేయును.

—॥ నేలవేముయొక్కయర్కము. ॥—

శ్లో॥ భూనింబస్య తృషాకుష్ఠ జ్వరవ్రణ క్రిమివ్రణనుత్।

తా॥ నేలవేముయొక్కయర్కము దప్పిని, కుష్ఠురోగమును, జ్వరమును, పుండును, క్రిమిరోగములను నశింపజేయును.

—॥ తుంగగడ్డలయర్కము. ॥—

శ్లో॥ భద్రజార్కస్తు పిత్తాస్ర క్రిమివీసర్పకుష్ఠనుత్॥ ౨౬॥

తా॥ తుంగగడ్డల యర్కము పిత్తరక్తములను, క్రిమిరోగమును, విసర్పమును, కుష్ఠమును, దూరముజేయును.

—॥ మదనార్కము. ॥—

శ్లో॥ మదనోత్థః ఛర్దినేత్ర చాతుర్థిక జ్వరాదిహృత్।

తా॥ మంగకాయనుండి తీయంబడిన యర్కము వమనమును, నేత్రరోగములను చాతుర్థిక (నాల్గుదినములకొకసారివచ్చు) జ్వరమును, నిర్మూలముజేయును. వమనకారియగు మంగకాయయందుగల ప్రభావముచే వమనంబునుగూడ నశింపజేయునని దెలియవలయు.

—॥ సన్నరాష్ట్రిముచేనైనయర్కము. ॥—

శ్లో॥ రాస్నోద్భవ స్సమీరాస్ర వాతశూలోదరాపహః॥ ౨౭॥

తా॥ సన్నరాష్ట్రికమున జనించిన యర్కము వాతరక్తమును, వాతశూలమును, ఉదరరోగమును హరించును.

—॥ నాగభిన్నా (ఈశ్వరిచెట్టు) ర్కము. ॥—

శ్లో॥ నాగభిన్నోద్భవోభోగి లూతాద్యాఖు వికారహృత్ ।

తా॥ నాగదమనము (ఈశ్వరిచెట్టు) యొక్క యర్కము పాములు సాలెపురుగులు, ఎలుకలు మొదలగువాని విషముల హరించును.

—॥ మాచికాయలయర్కము. ॥—

శ్లో॥ మాచికాజస్తు పిత్తాస్ర పక్వాతీసార హా లఘుః॥ ౨౮॥

తా॥ మాచికాయలయర్కము పిత్తరక్తములను, పక్వాతిసారమును, బోగొట్టునదియు తేలికయైనదియునై యుండును.

—॥ తేజస్విన్యర్కము. ॥—

శ్లో॥ తేజస్విన్యా శ్శ్వాసకాస కఫహృద్వహ్ని దీపనః ।

తా॥ తేజస్వినియొక్క యర్కము శ్వాసకాసకఫములను, హరించునదియు, జఠరాగ్ని నుద్దీపించునదియునగును.

—॥ జ్యోతిష్మత్యర్కము. ॥—

శ్లో॥ జ్యోతిష్మత్యా వాంతికరో వహ్నిబుద్ధి స్మృతిప్రదః॥ ౨౯॥

తా॥ జ్యోతిష్మతి (మాల్ఖంగిని) యొక్క యర్కము వాంతిబుట్టించునదియు, జఠరాగ్ని నుద్దీపించునదియు, బుద్ధిని జ్ఞాపకశక్తిని కల్గించునదియునై యుండును.



—॥ చెంగల్వకోష్ఠుయొక్క అర్కము. ॥—

శ్లో॥ కుష్ఠస్య హంతివాతాస్ర కాసకుష్ఠ మరుత్కఫాన్ ।

తా॥ చెంగల్వకోష్టువలన జనించినయర్కము వాతరక్తమును, దగ్గును, కుష్ఠమును, వాతకఫములను నిర్మూలము జేయును.

—॥ పుష్కరమూలార్కము. ॥—

శ్లో॥ పౌష్కరస్యా రుచిశ్వాసౌ విశేషా త్పార్శ్వశూలనుత్॥

తా॥ పుష్కరమూలముయొక్క యర్కము అరుచిని, శ్వాసమును, విశేషించి పార్శ్వశూలమును, శాంతినొందించును.

—॥ స్వర్ణక్షీరి యర్కము. ॥—

శ్లో॥ హేమాహ్వాయా రేకవాంతి కరః కండూ వినాశనః ।

తా॥ స్వర్ణక్షీరియర్కము విరేచనమును, వమనమును జేయునదియు, దురదను పోగొట్టునదియు నగును.

—॥ కర్కాటకశృంగ్యర్కము. ॥—

శ్లో॥ శృంగ్యాహారేదూర్ధ్వవాత హిక్కాతృష్ణాక్షయజ్వరాన్॥

తా॥ కర్కాటకశృంగిచేనైన యర్కము ఊర్ధ్వవాతమును, ఎక్కిళ్లను, దప్పికను, క్షయరోగమును, జ్వరమును మాన్పును.

—॥ కాయఫలార్కము. ॥—

శ్లో॥ కట్ఫలోత్థః శ్వాసకాస ప్రమేహార్శో రుచీహరేత్ ।

తా॥ కాయఫలమునుండి తీసినయర్కము శ్వాసమును, దగ్గును, ప్రమేహమును, అర్శోరోగమును, అరుచిని నివర్తింపజేయును.

—॥ భారంగియర్కము. ॥—

శ్లో॥ భార్గ్యాహారే త్కఫశ్వాస పీనసజ్వర మారుతాన్॥ ౩౦॥

తా॥ భారంగిచేసైన యర్కము కఫమును, శ్వాసమును, పీనసను, జ్వరమును, వాతమును హరించును.

—॥ కొండపిండియర్కము. ॥—

శ్లో॥ పాషాణ భేదజో యోని రోగకృచ్ఛ్రాశ్మ గుల్మహా।

తా॥ కొండపిండి చెట్టునుండి తీసినయర్కము యోని రోగమును, మూత్రకృచ్ఛ్రమును, మూత్రపుతిత్తియందలి రాళ్లను, గుల్మమును నిర్మూలము జేయును.

—॥ ఆరెపువ్వుల యర్కము. ॥—

శ్లో॥ ధాతకీజ స్తృషా సార విష కీట విసర్పజిత్॥ ౩౩॥

తా॥ ఆరెపువ్వులయర్కము దప్పి, అతిసారము, విషము, క్రిమిరోగము, విసర్పము వీనిని నిరసించును.

—॥ మంజిష్ఠార్కము. ॥—

శ్లో॥ మంజిష్ఠాజో విషశ్లేష్మ రక్తాతీసార కుష్ఠహా।

తా॥ మంజిష్ఠార్కము విషమును, కఫమును, రక్తాతిసారమును, కుష్ఠమును బారదోలును.

—॥ కుసుంబార్కము. ॥—

శ్లో॥ కౌసుంభజో వర్ణకరో రక్తపిత్త కఫాపహః॥ ౩౪॥

తా॥ కుసుంబచెట్టువల్లతీయబడిన యర్కము శరీరమునకు సుందరమైన రంగు నిచ్చునదియు, రక్తపిత్తమును, కఫమును బోనాడునదియు నగును.

—॥ లాక్షార్కము. ॥—

శ్లో॥ లాక్షాజః క్రిమి వీసర్ప వ్రణోరఃక్షత కుష్ఠహా।

తా॥ లక్కవల్లనైన యర్కము క్రిమివ్యాధిని, విసర్పమును, వ్రణములను, ఉరఃక్షతమును, కుష్ఠమును హరించును.



—॥ హరిద్రార్కము. ॥—

శ్లో॥ హారిద్రాయామేహశోథ త్వగ్దోషవ్రణపాండునుత్॥ ౩౫॥

తా॥ పసుపుయొక్క యర్కము ప్రమేహమును, నంజును, చర్మమున గల్గువ్యాధులను, వ్రణములను, పాండురోగమును బోగొట్టును.

—॥ అడవిపసుపుయొక్క అర్కము. ॥—

శ్లో॥ ఆరణ్యక హారిద్రాయాః కుష్ఠవాతాస్ర నాశనః।

తా॥ అడవిపసుపుయొక్క యర్కము కుష్ఠమును, వాతరక్తమును నశింపజేయును.

—॥ కర్పూరక హరిద్రార్కము. ॥—

శ్లో॥ కర్పూరక హారిద్రాయా స్సర్వకండూ వినాశనః॥ ౩౬॥

తా॥ కర్పూరపు లేక కస్తూరిపసుపుయొక్క యర్కము సర్వవిధములైన దురదలను రూపుమాపును.

—॥ మ్రానిపసుపు అర్కము. ॥—

శ్లో॥ దార్వ్యా విశేషతో లేపా న్నేత్రకర్ణస్య రోగనుత్।

తా॥ మ్రానిపసుపుయొక్క యర్కమును విశేషించి పూయుటవలన నేత్రముల జనించురోగములును, చెవిలోబుట్టువ్యాధులును నిశ్శేషములగును.

—॥ రసాంజనార్కము. ॥—

శ్లో॥ రసాఞ్జనో ద్భవో నేత్ర వికారవ్రణ దోషనుత్॥ ౩౭॥

తా॥ రసాంజనార్కము నేత్రరోగములను, వ్రణరోగములను నివారణ జేయును.

—॥ బావంచివిత్తుల యర్కము. ॥—

శ్లో॥ వాకుచ్యాః క్రిమి విష్టంభ పాండుశోథ కఫాపహః।

తా॥ బావంచివిత్తనముల యర్కము క్రిమివ్యాధిని, విష్టంభ, (మలబంధ) మును, పాండురోగమును, శోథము (వాపు) ను కఫమును హరించును.

—॥ తగిరిసవిత్తుల యర్కము. ॥—

శ్లో॥ ప్రపున్నాటస్య హంత్యేవ కండూదద్రూ విషానిలాన్ ॥

తా॥ తగిరిసవిత్తులయర్కము దురదను, దేహమునగల్గు పొడలను, విషమును, వాతమును పోనడంచును.

—॥ అతివిషార్కము. ॥—

శ్లో॥ విషాజోద్దీప్తి కృత్త్వర్కః కఫపిత్తాతిసారహా ।

తా॥ అతివసచేనగు యర్కము జఠరాగ్ని నభివృద్ధినొందించునదియు, కఫమును, పిత్తమును, అతిసారమును హరించునదియు నగును,

—॥ లోధ్రార్కము. ॥—

శ్లో॥ లోధ్రజ శ్శీతలో గ్రాహీ చక్షుష్యః కఫపిత్తనుత్ ॥ ౩౯॥

తా॥ లొద్దుగయర్కము శీతగుణముకలదియు, మలమును నిరోధించునదియు, నేత్రములకు హితమునిచ్చునదియు, కఫమును పిత్తమును నాశముజేయునదియు నగును.

—॥ తెల్లలొద్దుగయర్కము. ॥—

శ్లో॥ బృహత్పత్త్రో ద్భవో నేత్రో దరాతీసార శోథహృత్

తా॥ బృహత్పత్ర (తెల్లలొద్దుగుచెట్టు)నుండి యుత్పన్నమగు నర్కము నేత్రరోగములను, ఉదరరోగమును, అతిసారమును, శోథమును హరించును.

—॥ భల్లాతకార్కము. ॥—

శ్లో॥ భల్లాతకో ద్భవో హన్యా జ్జ్వరోదర క్రిమివ్రణాన్ ॥ ౪౦॥

తా॥ జీడిగింజలయర్కము జ్వరమును, ఉదరరోగమును, క్రిమిరోగమును, వ్రణములను పోగొట్టును.



—॥ తిప్పతీగె యర్కము. ॥—

శ్లో॥ గుడూచ్యా దీపనశ్శ్వాస కాసపాండు జ్వరాపహః ।

తా॥ తిప్పతీగెయర్కము అగ్నినిదీపింపజేయును. శ్వాసకాస, పాండుజ్వరములను హరించునదియునగును.

—॥ తాంబూల్యర్కము. ॥—

శ్లో॥ తాంబూల్యాముఖదౌర్గంధ్య మలవాతశ్రమాపహః॥ ౪౧॥

తా॥ తమలపాకులయర్కము ముఖమునందలి దుర్గంధమును, మలములను, వాతమును, శ్రమమును పోగొట్టును.

—॥ బిల్వార్కము. ॥—

శ్లో॥ బైల్వశ్శ్లేష్మ హరో బల్యో లఘురూక్షశ్చ పాచనః ।

తా॥ మారేడుకాయ యర్కము కఫమును నశింపజేయునదియు, బలమునిచ్చునదియు, లఘుపాకంబును, రూక్షగుణముగలదియు, జీర్ణకారియు నగును.

—॥ గుమ్మడియర్కము. ॥—

శ్లో॥ గంభారిజశ్శూలతృష్ణా భ్రమార్శోవిషదాహనుత్ ॥ ౪౨॥

తా॥ గుమ్మడిచేనైనయర్కము శూలరోగమును, భ్రమమును, దప్పిని, అర్శోరోగమును, విషమును, తాపమును నివారించును.

—॥ పాదిరియర్కము. ॥—

శ్లో॥ పాటల్యాశ్ఛర్ది శోథాస్ర తృష్ణాదాహా రుచీర్హరేత్ ।

తా॥ పాదిరిపువ్వులయర్కము వమనమును, శోథమును, రక్తవికారమును, దప్పిని, అరుచిని పోగొట్టును.

—॥ అగ్నిమంథార్కము. ॥—

శ్లో॥ అగ్నిమంథో ద్భవశ్శోథ క్రిమిపాండు బలాసనుత్ ॥ ౪౩॥

తా॥ తక్కిలి చెట్టుచేనైన యర్కము శోథమును, క్రిమివ్యాధిని, పాండువును, కఫమును హరించును.

—॥ దుండిగపు అర్కము. ॥—

శ్లో॥ స్యోనాకజస్తు గుల్మార్శసః క్రిమిహృద్రుచి దీప్తికృత్ ।

తా॥ దుండిగపు అర్కము గుల్మమును, అర్శస్సులను, క్రిమిరోగములను హరించునదియు, రుచిని అగ్నిదీపనమును గల్గించునదియునగును.

—॥ కోలపొన్న యొక్క అర్కము. ॥—

శ్లో॥ శాలిపర్ణ్యాః క్షతక్రిమి జ్వరచ్ఛర్ద్యతిసారహా॥ ౪౪॥

తా॥ శాలిపర్ణి (కోలపొన్న చేనైన) యర్కము ఉరఃక్షతమును, క్రిమిరోగమును, జ్వరమును, వమనమును, అతిసారమును హరించును,

—॥ ముయ్యాకుపొన్న యర్కము. ॥—

శ్లో॥ పృశ్నిపర్ణ్యా జ్వరశ్వాస రక్తాతీసార దాహహృత్ ।

తా॥ పృశ్నిపర్ణి (ముయ్యాకుపొన్న) యొక్క యర్కము జ్వరమును, శ్వాసమును, రక్తాతిసారమును, తాపమును శాంతినొందించును.

—॥ వార్తాక్యర్కము. ॥—

శ్లో॥ వార్తాక్యా జ్వరవైరస్య మలారోచక శూలహా॥ ౪౫॥

తా॥ ములకచేనైన యర్కము జ్వరమును, నోటికి మధురాదిరసములు మారియుండుటను, నోటవెడలు జొల్లు మున్నగువానిని, అరోచకమును, శూలరోగమును నశింపజేయును.

—॥ కంటకార్యర్కము. ॥—

శ్లో॥ కంటకార్యా గర్భకరః పాచనః కఫకాసహా ।

తా॥ రామములకవలన జనించినయర్కము గర్భమును ధరింపజేయునదియు, జీర్ణకారియు, కఫమును, దగ్గును పోనడంచునదియునని తెలియందగును.



—॥ గోక్షురార్కము. ॥—

శ్లో॥ గోక్షురస్యాశ్మరీమేహ కృచ్ఛ్రహృద్రోగవాతహా॥ ౪౬॥

తా॥ పల్లేరుయొక్కయర్కము అశ్మరీ (మూత్రాశయమున రాయిజనించువ్యాధి) ప్రమేహము, (అతిమూత్రము) మూత్రకృచ్ఛ్రము (మూత్రము మిగుల కష్టముచే వెడలుట) హృదయరోగము వాతరోగములు వీనినెల్ల నిర్మూలముగావించును.

—॥ జీవన్త్యర్కము. ॥—

శ్లో॥ జీవంత్యాస్సారహృన్నేత్ర దోషత్రితయ నాశనః ।

తా॥ పాలకూరచే జనించినయర్కము అతిసారమును, నేత్రరోగములను, త్రిదోషములను నాశముజేయును.

—॥ కారుపెసలయర్కము. ॥—

శ్లో॥ ముద్గపర్ణ్యా శ్శోథదాహ గ్రహణ్యర్శోతి సారజిత్॥ ౪౭॥

తా॥ కారుపెసరయొక్క యర్కము శోథమును, తాపమును, గ్రహణిని, అర్శస్సును, అతిసారమును, నిగ్రహించును.

—॥ కారుమినపయర్కము. ॥—

శ్లో॥ మాషపర్ణ్యా శ్శుక్రకరో వాతపిత్త జ్వరాస్రజిత్ ।

తా॥ కారుమినపయర్కము శుక్రమును వృద్ధిజేయునదియు, వాతపిత్త జ్వరములను, రక్తజనితరోగములను నివారించునదియునగును.

—॥ ఆముదపుగింజల యర్కము. ॥—

శ్లో॥ పంచాఙ్గులోద్భవశ్శూల శిరఃపీడోదరాపహః॥ ౪౮॥

తా॥ ఆముదపుగింజలనుండి తీయబడినయర్కము శూలరోగమును, తలనొప్పిని, ఉదరరోగమును పోగొట్టును.

—॥ హబకోష్ఠార్కము. ॥—

శ్లో॥ హబకోష్ఠోద్భవశ్శ్వాస కాసకుష్ఠామ మారుతాన్ ।

తా॥ హబకోష్ఠార్కము శ్వాసమును, దగ్గును, కుష్ఠరోగమును, ఆమ వాతమును హరించును.

—॥ తెల్లజిల్లెడుయొక్క యర్కము. ॥—

శ్లో॥ మందారజో వాతకుష్ఠ కండూవ్రణ విషాపహః॥ ౭౯॥

తా॥ తెల్లజిల్లెడుయొక్క యర్కము వాతమును, కుష్ఠమును, దురదను, వ్రణములను, విషమును బారదోలును.

—॥ జిల్లేడుయొక్క యర్కము. ॥—

శ్లో॥ అర్కార్కః ప్లీహగుల్మార్శ శ్లేష్మోదర కృమీన్ హరేత్ ।

తా॥ జిల్లేడునుండి తీయబడినయర్కము ప్లీహమును, గుల్మమును, అర్శస్సును, శ్లేష్మమును, ఉదరరోగమును, క్రిమిరోగమును నిరసించును.

—॥ జెముడుయొక్క యర్కము. ॥—

శ్లో॥ వజ్రీజో లేపతోహన్యా ద్వ్రణశోథో దరజ్వరాన్॥ ౮౦॥

తా॥ పుల్లజెముడుయొక్క అర్కముపూయుటవలన వ్రణము, శోథము, ఉదరరోగము, జ్వరము వీనినిమాన్పును.

—॥ సంబరేణుయొక్క యర్కము. ॥—

శ్లో॥ సాతలోత్థః కఫానాహ పిత్తోదావర్త శోథహః ।

తా॥ సంబరేణువలననైన యర్కము కఫమును, కడుపుబ్బరమును, పిత్తమును, ఉదావర్తమును, శోథమును నాశము జేయును.

—॥ పొత్తిగడ్డయర్కము. ॥—

శ్లో॥ లాంగల్యా లేపతోహన్యా చ్ఛోఫార్శో వ్రణరోగహృత్



తా॥ పొత్తిగడ్డచే సిద్ధమైన యర్కమును పూయుటవలన శోఫము, అర్శస్సు, వ్రణరోగము ఇవి నశించును.

—॥ గన్నేరుయొక్క యర్కము. ॥—

శ్లో॥ కరవీరోద్భవో నేత్ర శోఫకుష్ఠ వ్రణాపహః ।

తా॥ గన్నేరునుండి దీయబడిన యర్కము నేత్రశోఫము, కుష్ఠము, వ్రణము వీనిని నివర్తించును.

—॥ ఎఱ్ఱగన్నేరర్కము. ॥—

శ్లో॥ చండాలోత్థస్తు విషహృత్ భక్షణే లేపనే సుహృత్॥ ౮౨॥

తా॥ ఎఱ్ఱగన్నేరుచే సిద్ధమైన యర్కమును భక్షించుటవలన విషము శమించును. పూయుటవలనగూడ నట్టివిషముల హరించును.

—॥ ఉమ్మెత్తయర్కము. ॥—

శ్లో॥ ధత్తూరజో హరేల్లేపా ద్వ్యాకాక్రిమి విషాదికమ్ ।

తా॥ ఉమ్మెత్తచేనైన యర్కమును పూయుటవలన పేలు, పురుగులు, విషాదులును మాయమగును.

—॥ అడ్డసరముచేనైన యర్కము. ॥—

శ్లో॥ వాశోద్భవో జ్వరచ్ఛర్ది మేహకుష్ఠ క్షయాపహః॥ ౮౩॥

తా॥ అడ్డసరమునుండి తీయంబడిన యర్కమువలన జ్వరము, వమనము, ప్రమేహము, కుష్ఠరోగము, క్షయరోగము ఇవియెల్ల నివర్తించును.

—॥ పర్పాటకార్కము. ॥—

శ్లో॥ పర్పటోహంతి పిత్తాస్ర భ్రమితృష్ణా కఫజ్వరాన్ ।

తా॥ పర్పాటకముచే సిద్ధమైనయర్కము పిత్తరక్తము, భ్రమము, దప్పి, కఫము, జ్వరము వీనిని పోగొట్టును.

— వేపయొక్క అర్కము. —

శ్లో॥ నింబజశ్శ్రమ తృట్కాస జ్వరారుచి వమిప్రణుత్ ॥ ౭౪॥

తా॥ వేపనుండి తీయబడినయర్కము శ్రమమును, దప్పిని, దగ్గును, జ్వరమును, అరుచిని, వమనమును నివారణ జేయును.

— మహానింబార్కము. —

శ్లో॥ మహానింబోద్భవోగుల్మ మూషికావిష నాశనః।

తా॥ తురకవేపనుండి తీయబడినయర్కము గుల్మమును, ఎలుకల విషమును హరించును.

— కొండవేముచేనైనయర్కము. —

శ్లో॥ పారిభద్రో నిలశ్లేష్మ శోథమేదః క్రిమిప్రణుత్ ॥ ౭౫॥

తా॥ కొండవేమునుండి తీయబడినయర్కము వాతమును, కఫమును, శోథమును, మేదోరోగమును, క్రిమిరోగమును పోగొట్టును.

— కాంచనారార్కము. —

శ్లో॥ కాంచనారో గండమాలా గుదభ్రంశ వ్రణాపహః।

తా॥ ఎఱ్ఱకాంచనముచే సిద్ధమైనయర్కము గండమాలను, గుదభ్రంశమును, వ్రణములను నివారణజేయును.

— కోవిదారార్కము. —

శ్లో॥ కోవిదారస్తు పిత్తాస్ర ప్రదరక్షయకాసహా॥ ౭౬॥

తా॥ దేవకాంచనముచేనైన యర్కము పిత్తరక్తములను, ప్రదరమును, క్షయమును, దగ్గును పరిహరించును.

— నల్లమునగయర్కము. —

శ్లో॥ శోభాంజనార్కో రుచికృచ్ఛుక్రలోగ్రాహీ దీపనః।



తా॥ నల్లని మునగచేనగు నర్కము రుచికరంబును, శుక్రాభివర్ధకంబును, మలనిరోధకంబును, అగ్నిదీపకంబునగునని యెరుంగునది.

— తియ్యమునగయర్కము. —

శ్లో॥ మధుశిగ్రూద్భవోహన్యా ద్విద్రధిశ్వయథు క్రిమీన్ ॥౭౭॥

తా॥ ఎఱ్ఱమునగచేనగు నర్కమును సేవించుటవలన విద్రధిరోగంబును శ్వయథు (నంజు) రోగంబును క్రిమిరోగంబును నశించును.

— తెల్లమునగయర్కము. —

శ్లో॥ శిగ్రుజోవిష హృన్నేత్ర్యో నస్యేనస్యా చ్ఛిరోర్తిహృత్।

తా॥ తెల్లమునగయర్కము విషమును నివారించునదియు, నేత్రములకు హితమును గలుగజేయునదియు, నస్యముగా వేయుటచే శిరోభారమును మాన్పునదియు నగును.

— దింటెనయర్కము. —

శ్లో॥ గిరికర్ణ్యాః కుష్ఠశూల శోథవ్రణ విషాపహా॥ ౭౮॥

తా॥ దింటెనయొక్క యర్కము కుష్ఠమును, శూలమును, శోథమును, వ్రణమును, విషమును హరించును.

— వావిలి యర్కము. —

శ్లో॥ సింధువారోద్భవోహంతి శూలశోథామ మారుతాన్ ।

తా॥ వావిలిచేనైన యర్కము శూలమును, శోథమును, ఆమవాతమును నాశముజేయును.

— నల్లవావిలియర్కము. —

శ్లో॥ నిర్గుండ్యర్కో హరేజ్జంతు వ్రణకుష్ఠా రుచీర్లఘుః॥ ౭౯॥

తా॥ నల్లవావిలిచే జనించిన యర్కము క్రిమివ్యాధిని, వ్రణమును, కుష్ఠమును, అరుచిని హరించును తేలికయైనది.

—॥ కొడిసెపాలయర్కము. ॥—

శ్లో॥ కౌటజో దీపనశ్శీత కఫతృష్ణా మకుష్ఠజిత్ ।

తా॥ కొడిసెపాలచే సిద్ధమైనయర్కము జఠరాగ్ని నుద్దీపించునదియు, శీతమును, కఫమును, దప్పిని, ఆమమును, కుష్ఠమును నాశము జేయునదియు నగును.

—॥ కానుగయర్కము. ॥—

శ్లో॥ కారంజః కఫగుల్మార్శో వ్రణక్రిమి రుజాపహః॥ ౬౦॥

తా॥ కానుగయొక్క యర్కము కఫమును, గుల్మమును, అర్శస్సును, వ్రణమును, క్రిమిరోగమును పోగొట్టును.

—॥ ఘృతకరంజార్కము. ॥—

శ్లో॥ ఘృతకరంజక స్యార్కో భేదీవాతార్శ కుష్ఠజిత్ ।

తా॥ నేతికానుగయర్కము మలముల భేదించును; వాతమును, అర్శో రోగమును, కుష్ఠమును జయించును.

—॥ పూతికరంజార్కము. ॥—

శ్లో॥ కారంజోవ మివాతార్శః క్రిమికుష్ఠ ప్రమేహజిత్॥ ౬౧॥

తా॥ పూతికరంజపుటర్కము వమనమును, వాతమును, అర్శోరోగమును, క్రిమిరోగమును, కుష్ఠరోగమును, ప్రమేహమును నివారించును.

(ఇచ్చట జెప్పబడిన ఘృతకరంజ, అనునదియు తక్కిన రెండు కరంజములును కానుగలో భేదములని యెరుంగునది.)

—॥ ఉచ్చటార్కము, ॥—

శ్లో॥ ఉచ్చటార్కః కేశకరో వాతపిత్త జ్వరాపహః ।

తా॥ ఉచ్చట (వట్రువగానుండు తుంగగడ్డల) యర్కము వెంట్రుకలను పెంచునదియు, వాతపిత్త జ్వరములను హరించునదియునగును.



—॥ గురిగింజయర్కము. ॥—

శ్లో॥ గుంజాయాశ్చ హరేచ్ఛ్వాస ముఖశోష భ్రమజ్వరాన్॥

తా॥ గురిగింజలయర్కము శ్వాసమును, ముఖశోషము (నోరెండుట)ను భ్రమను, జ్వరమును నిర్మూలము జేయును.

—॥ దూలగొండియర్కము. ॥—

శ్లో॥ కపికచ్ఛ్వా ద్భవోవృష్యో బృంహణో వాజికర్మకృత్ ।

తా॥ దురదగొండియర్కము వీర్యవృద్ధి జేయునదియును, శరీరమునకు పుష్టినిచ్చునదియు, వాజీకరణంబు నగును.

—॥ మాంసరోహిణ్యర్కము. ॥—

శ్లో॥ మాంసరోహిణ్యుద్భవస్తు వృష్యోదోష త్రయాపహః॥

తా॥ మాంసరోహిణి (స్వనామఖ్యాతమగు గ్రంధి ద్రవ్యవిశేషము) యొక్క యర్కము వృష్యంబును త్రిదోషనాశకంబునగును.

—॥ చిప్లికార్కము. ॥—

శ్లో॥ చిప్లీకుర్యా ద్ధాతుపుష్టిం తత్ఫలం మారయేజ్జనాన్ ।

తా॥ చిప్లి (స్వనామఖ్యాత వృక్షవిశేషము) యొక్క అర్కము రసాది ధాతువులకు పుష్టినిచ్చును. దానిపండు జనులను జంపును.

—॥ కంటకార్యర్కము. ॥—

శ్లో॥ కంటకార్యా దీపనశ్చ శ్లేష్మశోథ హరోఽరుచిః॥ ౬౪॥

తా॥ వాకుడుయొక్కయర్కము జఠరాగ్నిని దీపింపజేయునదియు, కఫము, శోథము, అరుచి వీనిని నశింపజేయునదియునగును.

—॥ ప్రబ్బలియర్కము. ॥—

శ్లో॥ వైతసోహరతే దాహం శోథార్శో యోనిరుగ్వ్రణాన్।

తా॥ ప్రబ్బలియర్కము తాపమును, శోథమును, అర్శోరోగమును, యోనిశూలమును, వ్రణమును నిర్మూలము జేయును.

—॥ నీరుప్రబ్బలియర్కము, ॥—

శ్లో॥ జలవేత సజోగ్రాహీ శీతోవాత ప్రకోపనః॥ ౬౫॥

తా॥ నీటిప్రబ్బలియర్కము మలబంధము జేయునదియు, శీతవీర్యంబును, వాతములను ప్రకోపింపజేయునదియు నగును.

—॥ పెద్దగన్నేరుయొక్క అర్కము. ॥—

శ్లో॥ హిజ్జలార్కస్తు హరతే చరాచర విషంస్ఫుటం।

తా॥ పెద్ద గన్నేరుయొక్క యర్కము జంగమ (పాములు తేళ్లు మొదలగువాని) విషములను, స్థావరరూపమగు విషమును హరించును.

—॥ అంకోలార్కము. ॥—

శ్లో॥ అంకోలకస్య శూలామ శోథగ్రహ విషాపహః॥ ౬౬॥

తా॥ ఊడుగయర్కము శూలమును, ఆమ (అపక్వమగు) శోఫమును, అవయవబంధమును, విషమును బారదోలును.

—॥ బలార్కము. ॥—

శ్లో॥ బలార్కో గ్రాహీవాతాస్ర పిత్తాస్రక్షత నాశనః।

తా॥ చిట్టాముట్టియొక్కఅర్కము మలబద్ధకమగును. వాతరక్తమును, రక్తపిత్తమును, క్షతము (గాయముల) ను నశింపజేయును.

—॥ అతిబలార్కము. ॥—

శ్లో॥ అతిపూర్వ బలార్కస్తు మూర్ఛామోహ హరఃపరః॥౬౭॥

తా॥ పేరాముట్టియొక్క యర్కము మూర్ఛను మోహమును పోగొట్టును.



—॥ మహాబలార్కము. ॥—

శ్లో॥ మహాబలార్కో హరతే కృచ్ఛ్రం వాతానులోమనః।

తా॥ సహదేవా(బలాభేదము)ర్కము మూత్రకృచ్ఛ్రమును హరించును. ప్రతిలోమముగనుండు వాతమును అనులోమముగ సంచరింపజేయును.

—॥ నాగబలార్కము. ॥—

శ్లో॥ నాగపూర్వ బలార్కశ్చ మూర్ఛామోహ హరఃపరః॥౬౮॥

తా॥ జిబిలికె (బలాభేదము) యొక్క అర్కము మూర్ఛామోహముల నడంచును.

—॥ లక్ష్మణార్కము, ॥—

శ్లో॥ లక్ష్మణార్కస్తు మాసేవే ద్వంధ్యాపి లభతేసుతం।

తా॥ లక్ష్మణాకందముయొక్క యర్కమును సేవించినచో గొడ్రాలైనను బిడ్డలంగనజాలును.

లక్ష్మణాలక్షణము, "పుత్రకారకరక్తాల్ప బిన్దుభిర్లాంఛితాసదా। లక్ష్మణాపుత్రజననీ బస్తగన్ధాకృతిర్భవేత్" అనియున్నది. పుత్రోత్పత్తిసూచకములగు నెత్తుని సూక్ష్మబిందువులుకల్గి వాయింటకుసమమగు నాకృతిగలది లక్ష్మణయనియు, ఇయ్యది వంధ్యాదోషమును నివర్తింపజేసి పుత్రోత్పత్తి శక్తిని గల్గించుననియు భావము.

—॥ స్వర్ణవల్ల్యర్కము. ॥—

శ్లో॥ స్వర్ణవల్ల్యా శ్శిరఃపీడాం త్రిదోషాన్ హంతిదుగ్ధదః॥ ౬౯॥

తా॥ స్వర్ణవల్లి (ఎక్కుడుతీగె) యర్కమును సేవించినయెడల తలనొప్పియు, త్రిదోషములును హరించును పాలు వృద్ధియగును.

—॥ కార్పాసార్కము. ॥—

శ్లో॥ కార్పాస్యర్కః కర్ణసంస్థః కర్ణరోగాన్వినాశయేత్।

తా॥ ప్రత్తిచెట్టుయొక్క అర్కమును చెవిలో వేసినయెడల చెవి యందుబుట్టు రోగములన్నియు నివారణమగును.

—॥ వంశార్కము. ॥—

శ్లో॥ వంశజః కఫపిత్తఘ్నః కుష్ఠాస్రవ్రణ శోఫజిత్ ॥ ౭౦॥

తా॥ వెదురువలన జనించిన యర్కము కఫమును, పిత్తమును, కుష్ఠమును, రక్తపిత్తమును, వ్రణమును, శోఫమును నాశమొనర్చును.

—॥ నలార్కము. ॥—

శ్లో॥ నలార్కో వస్తియోన్యర్తి దాహపిత్త విసర్పహృత్ ।

తా॥ కిక్కిసగడ్డియొక్క యర్కము వస్తియందలి నొప్పిని, యోని శూలమును, తాపమును, పిత్తమును, విసర్పమును హరించును.

—॥ అతిమధురయర్కము. ॥—

శ్లో॥ యష్ట్యాజయె జ్వరచ్ఛర్ది కుష్ఠాతీసార హృద్రుజః॥ ౭౧॥

తా॥ అతిమధురముయొక్క యర్కము జ్వరము, వమనము, కుష్ఠము, అతిసారము, హృదయరోగము వీనినికుదుర్చును.

—॥ తెల్ల తెగడయర్కము. ॥—

శ్లో॥ శ్వేతత్రివృ ద్భవోప్యర్కో పిత్తశోథో దరాపహః ।

తా॥ తెల్ల తెగడయర్కము పిత్తమును, శోథమును, ఉదరరోగమును నశింపజేయును.

—॥ ములువెంపలియర్కము. ॥—

శ్లో॥ శరపుంఖో ద్భవః ప్లీహా గుల్మవ్రణ విషాపహః॥ ౭౨॥

తా॥ ములువెంపలి యర్కము ప్లీహ, గుల్మ, వ్రణ, విషములకు నివారకమై యుండును.



—॥ యవాసార్కము. ॥—

శ్లో॥ యవాసజో మదభ్రాంతి కుష్ఠపిత్తాస్ర కాసహృత్ ।

తా॥ చిన్నదూలగోవెలయర్కము మదమును, భ్రాంతిని, రక్తపిత్తమును, కుష్ఠమును, దగ్గునుహరించును.

—॥ చిట్టికూరయర్కము. ॥—

శ్లో॥ ముండీజోత్యంతబలకృ త్ప్లీహమోహా నిలార్తిజిత్ ॥ ౭౩॥

తా॥ ముండి(చిట్టికూర)యర్కము మిక్కిలి బలమునిచ్చునదియు, ప్లీహ, రోగము, మోహము, వాతముచేగల్గునొప్పి వీనినిహరించునదియునగును.

—॥ ఉత్తరేణియర్కము. ॥—

శ్లో॥ అపామార్గ భవశ్ఛర్ది కఫమేదో నిలాపహః।

తా॥ ఉత్తరేణినుండి తీయంబడిన యర్కము వమనమును, కఫమును, మేదోరోగమును, వాతరోగమును హరించును.

—॥ ఎఱ్ఱ ఉత్తరేణి యర్కము. ॥—

శ్లో॥ ఆరక్తాపామార్గభవో ధాతుస్తంభన కారకః॥ ౭౪॥

తా॥ ఎఱ్ఱనియుత్తరేణి యర్కము ధాతుస్తంభనము జేయును.

—॥ నీరుగొబ్బియర్కము. ॥—

శ్లో॥ కోకిలాక్షభవశ్శీఘ్రం సేకాచ్ఛోథా న్నివారయేత్ ।

తా॥ నీరుగొబ్బినుండి దీయబడిన యర్కముచే దడుపుటవలన శోథములు (నంజులు) శీఘ్రముగా నశించును.

—॥ అస్థిసంహారికార్కము. ॥—

శ్లో॥ అస్థిసంహారికాయాస్తు భగ్నసంధానకృ చ్ఛివః॥ ౭౫॥

తా॥ అస్థిసంహారికయను వృక్షముయొక్క అర్కము విరిగినయెముకల నతుకుకొనునట్లు జేయును.

—॥ కలబందయర్కము. ॥—

శ్లో॥ కుమారికాయా గ్రంథ్యగ్నిదగ్ధవిస్ఫోటకాన్ జయేత్ ।

తా॥ కలబందయర్కము గ్రంథులను, కాలుటవలనగల్గిన బొబ్బలను మాన్పును.

—॥ తెల్లగలిజేరుయొక్క అర్కము. ॥—

శ్లో॥ పునర్నవాయాశ్శ్వేతాయాస్సర్వనేత్రభయాపహః॥ ౭౬॥

తా॥ తెల్లగలిజేరుయొక్క యర్కమువలన కంటిరోగములన్నియు మానును.

—॥ ఎఱ్ఱగలిజేరుయొక్క అర్కము. ॥—

శ్లో॥ పునర్నవాయా రక్తాయా గ్రాహీ పిత్తాస్రనాశనః ।

తా॥ ఎఱ్ఱగలిజేరుయొక్కయర్కము మలబద్ధము జేయునదియు, రక్తపిత్తమును నశింపజేయునదియు నగును.

—॥ గొంతమగోరర్కము. ॥—

శ్లో॥ ప్రసారిణ్యా వాతహరో వృష్యస్సంధానకృత్సరః॥ ౭౭॥

తా॥ గొంతెమగోరుయొక్క యర్కము వాతనాశకమును, వీర్యవృద్ధికరమును, విరుగులనతుకునదియు శరీరమున శీఘ్రముగ వ్యాపించునదియునగును.

—॥ సుగంధిపాలయర్కము. ॥—

శ్లో॥ సారిబాయా వహ్నిమాంద్యకాసామవిషనాశనః।

తా॥ సుగంధపాలయర్కము అగ్నిమాంద్యమును, దగ్గును, అజీర్ణమును, విషమును బోగొట్టును.

—॥ గుంటకలగరయర్కము. ॥—

శ్లో॥ భృంగరాజస్య జాతోఽర్కః కేశ్యో రుచ్యశ్శిరోర్తిహృత్॥



తా॥ గుంటకలగర యర్కము కేశములకు హితకరంబును రుచికరంబును తలనొప్పిని తొలగించునదియునగును.

—॥ జనుముయొక్క యర్కము. ॥—

శ్లో॥ శణపుష్పీభవోయస్తు అర్కః పిత్తకఫాపహః ।

తా॥ పెద్దజనుముయొక్క యర్కము పిత్తమును కఫమునుహరించును.

—॥ కలుగానుగు యర్కము. ॥—

శ్లో॥ త్రాయంత్యర్కశ్శూలవిషవిలేపిజ్వరనాశనః॥ ౭౯॥

తా॥ కలుగానుగుయర్కము శూలమును విషమును విలేపియను జ్వరమును నాశముజేయును.

—॥ మూర్వార్కము. ॥—

శ్లో॥ మూర్వాయా మేహరోగఘ్నః కండూకుష్ఠజ్వరాపహః॥

తా॥ చాగయొక్కయర్కము ప్రమేహమును, హృదయరోగమును, దురదను, కుష్ఠమును, జ్వరమును హరించును.

—॥ కాకమాచ్యర్కము. ॥—

శ్లో॥ కాకమాచ్యా నేత్రహితశ్ఛర్దిహృద్రోగనాశనః॥ ౮౦॥

తా॥ కాచిచెట్టుయొక్క యర్కము నేత్రములకు హితముజేయునదియు, వమనమును హృదయరోగమును నాశముజేయునదియు నగును.

—॥ కాకిదొండయర్కము. ॥—

శ్లో॥ కాకనాసాభవో వాగ్మీ శోథార్శశ్శ్వేత్రకుష్ఠనుత్ ।

తా॥ కాకిదొండయొక్క యర్కము మంచివక్తృత్వము నొసగును, శోథమును, అర్శస్సును, శ్వేతకుష్ఠమును బోనడంచును.

—॥ కాకజంఘార్కము. ॥—

శ్లో॥ కాకజంఘోద్భవో హన్యాజ్జ్వరకండూవిషక్రిమీన్॥

తా॥ కాకజంఘయొక్క యర్కము జ్వరమును, దురదను, విషమును, క్రిమిరోగమును నాశము జేయును.

—॥ నాగపుష్పార్కము. ॥—

శ్లో॥ నాగిన్యాస్తు హరేచ్ఛూల యోనిదోష వమిక్రిమీన్ ।

తా॥ నాగపుష్పియొక్క యర్కము శూలరోగమును, యోనిరోగమును, వమనమును, క్రిమిరోగమును మాన్పును.

—॥ మేషశృంగ్యర్కము. ॥—

శ్లో॥ మేషశృంగ్యా శ్శ్వాసకాస వ్రణశ్లేష్మాక్షిశూలహా॥ ౮౨॥

తా॥ మేషశృంగియొక్క యర్కము శ్వాసమును, దగ్గును, వ్రణమును, కఫమును, కన్నులపోటును బోగొట్టును.

—॥ హంసపాదియర్కము. ॥—

శ్లో॥ హంసపద్యా హంతిలూతాం భూతరక్తవిషవ్రణాన్ ।

తా॥ హంసపాదియొక్కయర్కము సాలెపురుగులవిషమును, భూతోన్మాదమును, రక్తరోగములను, విషములను, వ్రణములను హరించును.

—॥ సోమలతార్కము. ॥—

శ్లో॥ సోమవల్ల్యా స్త్రిదోషఘ్నః క్షీరకృచ్చ రసాయనః॥ ౮౩॥

తా॥ సోమలత యొక్క యర్కము త్రిదోషములను హరించును, పాలనభివృద్ధి జేయును. వ్యాధులను హరించి ముదిమిని బోనడంచియాయువును వృద్ధినొందించునది యగును.

—॥ ఆకాశవల్ల్యర్కము. ॥—

శ్లో॥ ఆకాశవల్ల్యా శ్శీతోర్కః పిత్తశ్లేష్మామ నాశనః ।

తా॥ ఆకాశవల్లి (ఇయ్యది స్వనామప్రసిద్ధ లతావిశేషము) యొక్క యర్కము శీతవీర్యంబును, పిత్తమును, కఫమును ఆమరోగమును హరించునదియునగును.



—॥ దూసరితీగెయర్కము. ॥—

శ్లో॥ పాతాళ గరుడీజార్కో వృష్యః పవన నాశనః॥ ౮౪॥

తా॥ పాతాళగరుడి (దూసరితీగె) యొక్క యర్కమువలన వీర్యవృద్ధియు, వాతరోగశాంతియునగును.

—॥ బదరికయర్కము. ॥—

శ్లో॥ వృందావృక్షోద్భవోర్కస్తు విష రక్షో వ్రణాపహః ।

తా॥ బదనికయొక్క యర్కము విషమును, రాక్షసబాధను, వ్రణములను తొలగించును.

—॥ వటపత్రియర్కము. ॥—

శ్లో॥ వటపత్రీ భవశ్చోష్ణో యోనిమూత్రగదాపహః॥ ౮౫॥

తా॥ వటపత్రి (పిండిదొండచెట్టు జాతిలో నొకవిధమైనది) యొక్క యర్కము ఉష్ణగుణయుక్తమై యోనిరోగములను మూత్రరోగములను నివారించును.

—॥ హింగుపత్రియర్కము. ॥—

శ్లో॥ హింగుపత్ర్యా విబంధాస్ర శ్లేష్మగుల్మానిలాపహః ।

తా॥ హింగుపత్రి (తృణవిశేషము) యొక్క యర్కము మలబంధమును, శ్లేష్మమును, గుల్మమును, వాతమును పోగొట్టును.

—॥ వంశపత్త్ర్యర్కము. ॥—

శ్లో॥ వంశపత్ర్యాః పాచనోష్ణో హృద్వస్తిగదసంఘహృత్॥ ౮౬॥

తా॥ కాకివెదురుయొక్క యర్కము ఉష్ణగుణము గలదియు, జీర్ణకారియు, హృదయరోగ వస్తిరోగములను నివారించునదియునగును.

—॥ పొన్నగంటియర్కము. ॥—

శ్లో॥ మత్స్యాక్ష్యర్కో గ్రాహీశీతః కుష్ఠపిత్తకఫాస్రజిత్ ।

తా॥ పొన్నగంటికూరయర్కము శీతగుణముగలదియు, మలబంధము జేయునదియు, కుష్ఠమును, పిత్తమును, కఫమును, దుష్టరక్తమును హరించునదియునగును.

—॥ సర్పాక్షీయర్కము. ॥—

శ్లో॥ సర్పాక్ష్యా రోపణ స్సర్పవృశ్చికాది విషాపహః॥ ౮౭॥

తా॥ సర్పాక్షియొక్కయర్కము వ్రణముల మాన్పునదియు, పాములు తేళ్లు మొదలగువాని విషమును హరించునదియునగును.

—॥ గంటెనయర్కము. ॥—

శ్లో॥ శంఖపుష్ప్యా విషహరః కాంతిస్మృతిబలాగ్నిదః।

తా॥ గంటెనచెట్టుయొక్క యర్కము విషమును హరించునదియు, కాంతిని, జ్ఞాపకశక్తిని, బలమును, జీర్ణశక్తిని కల్గించునదియునగును.

—॥ అర్కపుష్ప్యర్కము ॥—

శ్లో॥ అర్కపుష్ప్యాః క్రిమిశ్లేష్మ మేహపిత్త వికారహా॥ ౮౮॥

తా॥ అర్కపుష్పి (జిల్లేడుపువ్వులవంటి పుష్పములుగల్గిన లతావిశేషము) యొక్క యర్కము క్రిమిరోగమును, శ్లేష్మమును, ప్రమేహమును, పిత్తరోగములను హరించును.

—॥ లజ్జాలు అర్కము. ॥—

శ్లో॥ లజ్జాలుకాయా భగరుక్ రక్తపిత్తాతిసారహృత్।

తా॥ లజ్జాలుయొక్క (ఇయ్యదిక్షుపవిశేషము దానియాకులను చేతనంటినచో ముడుచుకొనును దీనికే అత్తపత్తియని వాడుక) అర్కము యోనిరోగములను, రక్తపిత్తమును, అతిసారమును హరించును.

—॥ అలంబుసయర్కము. ॥—

శ్లో॥ అలంబుషా సంభవోర్కః క్రిమిపిత్త కఫాపహః॥ ౮౯॥



తా॥ లజ్జాలుజాతిలోచేరిన యలంబుసయను నోషధియొక్కయర్కము క్రిమిరోగమును పిత్తకఫములను బోగొట్టును.

—॥ చిన్నపాలయర్కము. ॥—

శ్లో॥ దుగ్ధికాయాః కఫకరో వృష్యస్తంభీ క్రిమిప్రణుత్।

తా॥ దుగ్ధిక (చిన్నపాల) యొక్క యర్కము కఫమును వృద్ధినొందించునదియు, వీర్యవృద్ధినొసగునదియు, మలమును బంధించునదియు, క్రిమిరోగమును బారదోలునదియునగును.

—॥ నేలవుసిరికెయర్కము. ॥—

శ్లో॥ భూమ్యామలక్యాః కాసతృష్ణా కఫపాండు క్షతాపహః॥ ౯౦॥

తా॥ నేలవుసిరికెయొక్క యర్కము దగ్గును, దప్పిని, కఫమును, పాండురోగమును, గాయములను హరించును.

—॥ బ్రాహ్మ్యర్కము. ॥—

శ్లో॥ బ్రాహ్మ్యా బుద్ధిప్రదశ్చార్కః షణ్మాసాభ్యాసతః కవిః।

తా॥ సరస్వతి యాకుయొక్క యర్కము బుద్ధిని వృద్ధినొందించును, దీనిని యారుమాసములు సేవించినయెడల కవిత్వము జెప్పు శక్తిగలుగును.

—॥ మండూకబ్రహ్మియర్కము. ॥—

శ్లో॥ బ్రహ్మమండూకిజః పాండు విషశోషజ్వరాన్ హరేత్॥ ౯౧॥

తా॥ మండూక బ్రహ్మియొక్క యర్కమువలన పాండురోగములు, విషము, శోషము, జ్వరము ఇవియన్నియు శాంతినొందును.

—॥ ద్రోణపుష్ప్యర్కము. ॥—

శ్లో॥ ద్రోణపుష్ప్యా జ్వరశ్వాస కామలాశోథ జంతుజిత్।

ఏనుగతుమ్మియొక్కయర్కము జ్వరమును, శ్వాసమును, కామలరోగమును (పశిరికలను), శోథమును, క్రిమిరోగమును నివారణ జేయును.

—॥ సూర్యముఖియర్కము. ॥—

శ్లో॥ సూర్యముఖ్యుద్భవస్స్ఫోట యోనిరుక్క్రిమి పాండుహా॥

తా॥ సూర్యముఖి (పువ్వువృక్షవిశేషము) యొక్క యర్కమువలన కురుపులు, యోనిరోగములు, క్రిమిరోగములు పాండురోగములు నివర్తించును.

—॥ అడవిదోసయర్కము. ॥—

శ్లో॥ వంధ్యా కర్కోటకీజాత స్సర్పదంశ వ్రణాపహః।

తా॥ అడవిదోసయొక్క యర్కము పాముకాటుచేగల్గిన వ్రణములను బోనాడును.

—॥ ములుదోసయర్కము. ॥—

శ్లో॥ మార్కండికాయా దుర్గంధ విషగుల్మోదరాపహః॥ ౯౩॥

తా॥ (ములుదోస) యొక్క యర్కము దుర్గంధమును, విషమును, గుల్మమును, ఉదరరోగమును నిర్మూలము జేయును.

—॥ దేవదార్వర్కము. ॥—

శ్లో॥ దేవదార్వ్యా శ్శూలగుల్మ శ్లేష్మార్శో వాతజిత్పరః।

తా॥ దేవదారుయొక్క యర్కము శూలమును, గుల్మమును, శ్లేష్మమును, అర్శోరోగమును, వాతరోగమును శాంతినొందించును. శీఘ్రముగా శరీరమున వ్యాపించును.

—॥ తెల్ల ఉమ్మెత్తయర్కము ॥—

శ్లో॥ ధత్తూరజో గ్రాహీంహిమో వహ్నికృద్వ్రిణదాహహా॥౯౪॥

తా॥ తెల్లఉమ్మెత్తనుండి తీయబడినయర్కము శీతగుణము గలదియు, మలమునుబంధించునదియు, జఠరాగ్నిని తీక్ష్ణముగ జేయునదియు, వ్రణములను తాపమును పోగొట్టునదియునగును.



—॥ బెండచెట్టుయొక్క యర్కము. ॥—

శ్లో॥ గోజిహ్వాయా మేహ కాస వ్రణ సార జ్వరాపహః।

తా॥ బెండచెట్టుయొక్క యర్కము ప్రమేహమును, దగ్గును, వ్రణమును, అతిసారమును, జ్వరమును నశింపజేయును.

—॥ నాగపుష్ప్యర్కము. ॥—

శ్లో॥ నాగపుష్ప్యా స్సర్వవిష సర్వగ్రహ నివారణః॥ ౯౫॥

తా॥ నాగకేసరములయర్కము నానావిధములగు విషములను, సర్వవిధములగు గ్రహబాధలను తొలగించును.

—॥ వెల్లంతర్య అర్కము. ॥—

శ్లో॥ వెల్లంతరోర్మూత్రఘాతా శ్మరీ యోన్య నిలార్తిజిత్।

తా॥ వెల్లంతర్య అర్కము మూత్రఘాతమును, అశ్మరీరోగమును, యోనియందలి రోగములను, వాతనొప్పులను నివర్తిజేయును.

—॥ ఛిక్కనియర్కము. ॥—

శ్లో॥ ఛిక్కన్యా వహ్నిరుచికృ దర్శఃకుష్ఠకృమివ్రణుత్॥ ౯౬॥

తా॥ ఛిక్కని (నఖచికిని) యర్కము జఠరాగ్నిని, రుచిని పుట్టించునదియు, అర్శోరోగ కుష్ఠరోగ క్రిమిరోగములను నివారించునదియునగును.

—॥ కుకుందరార్కము. ॥—

శ్లో॥ కౌకుందరో జ్వరంరక్తం ముఖశోష కఫంహరేత్।

తా॥ కుకుందరముయొక్క యర్కము జ్వరమును, దుష్టరక్తమును, ముఖమునగల్గు శోషమును కఫమును, బోగొట్టును.

—॥ సుదర్శనార్కము. ॥—

శ్లో॥ సుదర్శనార్క శ్చోత్యుష్ణః కఫ వాతాస్ర రోగజిత్॥౯౭॥

తా॥ సుదర్శనార్కము మిక్కిలి వేడిమైనది. కఫమును, రక్తవాతమును నిరసించును.

—॥ తరుణ్యర్కము. ॥—

శ్లో॥ తరుణ్యర్క స్సరశ్శీత స్తువరశ్శ్రమ దాహహా।
వాంతితృట్ పిత్తరోగఘ్నో ముఖరోగ వినాశనః॥ ౯౨॥

తా॥ పెద్దనల్లజీలకఱ్ఱచేనైన యర్కము శరీరమున శీఘ్రముగ వ్యాపించునదియు, శీతవీర్యంబును, కషాయరసంబును, శ్రమమును, తాపమును, వమనమును, దప్పిని,పిత్తరోగములను, ముఖరోగమును, నివారణజేయునదియునగును.

—॥ ఏలకులయర్కము. ॥—

శ్లో॥ ఏలార్కః కటుకఃపాకె రసేతిక్తాగ్ని కృల్లఘుః।

తా॥ పెద్దయేలకులయర్కము పాకమున కటువుగను, రసమున తిక్తంబును, జఠరాగ్ని నుద్దీపించునదియు, లఘుగుణంబునై యుండును.

—॥ చిన్న యేలకులయర్కము. ॥—

శ్లో॥ సూక్ష్మైలార్కః పిత్తకఫ విశేషాన్మూత్ర కృచ్ఛ్రనుత్॥

తా॥ చిన్నయేలకులయర్కము పిత్తకఫరోగములను, మూత్రకృచ్ఛ్రమును నివారించును.

—॥ కంటకార్యర్కము. ॥—

శ్లో॥ § కంటకార్యా గర్భకరః పాచనఃకఫ కాసహృత్।

తా॥ తెల్లములకయర్కము గర్భధారణజేయునదియు, జీర్ణకారియు, కఫమును దగ్గును శాంతినొందించునదియు నగును.

---

§ ఇది అధికపాఠము గ్రంథాన్తరమునలేదు.



—॥ మొగలియర్కము. ॥—

శ్లో॥ కేతక్యాఃపిత్తదాహఘ్న శ్చక్షుష్యోన్మాదహృత్సరః॥ ౧౦౦॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య కృతాఽర్కప్రకాశే
తృతీయశతకం సమాప్తమ్.

---

తా॥ మొగలియర్కము పిత్తమును, తాపమును, హరించునదియు; కన్నుల బాగుజేయునదియు, ఉన్మాదమును నివారించునదియు, శరీరమున చక్కగ వ్యాపించునదియు నగును.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్ర తాత్పర్యము
సమాప్తము.

# చతుర్థశతకము.

—:o:—

## —॥ షడ్రసార్కము. ॥—

శ్లో॥ సితా చిఞ్చోషణ పటు విభీతక కటిల్లకాః ।
ఏతేచషడ్రసాః ప్రోక్తాః విపరీత బలాధికాః॥ ౧॥
ఏషామర్కం ప్రత్యహఞ్చ పిబేత్పలయుగం ప్రియే ।
అరుచించైవ మన్దాగ్నిం స్వప్నేఽపినన పశ్యతి॥ ౨॥

తా॥ పంచదార, చింతపండు, మిరియాలు, ఉప్పు, తానికాయ, కాకర ఇవియారును వరుసగ తీపి, పులుపు, కారము, ఉప్పు, వగరు, చేదు అను నారురసములను గల్గియుండును. ఇవి విలోమక్రమంబున నొకదానికన్న నొకటి బలిష్ఠంబనియు చెప్పంబడును. వీని యర్కమును ప్రతిదినంబును రెండుపలములవంతున సేవించినచో అరుచియు మందాగ్నియు కలనందైన కానంబడదు.

## —॥ ఉన్మత్తపంచకార్కము. ॥—

శ్లో॥ ఉన్మత్త సోమ విజయా జాతీపత్రీచ ఖస్ఖసమ్ ।
ఉన్మత్తపఞ్చకఞ్చైత ద్యవానీ పఞ్చభిస్సమా॥ ౩॥
దుగ్ధనిర్వాపితా దస్మా దర్కంగ్రాహ్యా యథోక్తతః।
ఖాదేత్పిశాచవ న్మర్త్యో రమేచ్చ రమణీశతమ్॥ ౪॥

తా॥ ఉమ్మెత్త, సోమలత, గంజాయి, జాపత్రి, గసగసాలు ఈయైదును ఉన్మత్తపంచక మనంజను, ఈయైదిటికి సమముగ ఓమమునుకలిపి పాలతోతడిపియునిచి విధిప్రకారము అర్కమునుదీసి పానము జేసినయెడ పిశాచమునుబోలిమత్తిల్లి నూర్గురుస్త్రీలతోగూడ రమించుశక్తి గల్గియుండును.



## —॥ త్రిసుగంధార్కము. ॥—

శ్లో॥ త్వగేలా పత్రకై స్తుల్యై స్త్రిసుగన్ధ మితి స్మృతమ్ ।
తదర్కో ముఖదుర్గన్ధ చ్ఛేదనో మలభేదనః॥ ౫॥

తా॥ లవంగపుచెక్క, ఏలకులు, లవంగపుపత్రి, ఈ మూడును సమభాగములుగగూడిన త్రిసుగంధమని చెప్పంబడును. దానియర్కము ముఖమునందలి దుర్గంధమును పోగొట్టునదియు, మలమును భేదించునదియునగును.

## —॥ చాతుర్జాతార్కము. ॥—

శ్లో॥ నాగకేసర మేలాచ పత్రకంచ వరాఙ్గకమ్ ।
చాతుర్జాత మిదంజ్ఞేయం వహ్నికృచ్చ విషాపహమ్॥ ౬॥

తా॥ నాగకేసరములు, ఏలకులు, లవంగపుపత్రి, లవంగపుపట్ట, ఈ నాల్గునుజేరి చాతుర్జాతమనదగును, దీనియర్కము జఠరాగ్నిని వృద్ధినొందించునదియు, విషహరంబునగును.

## —॥ త్రిఫలార్కము. ॥—

శ్లో॥ పథ్యా విభీతకో ధాత్రీ త్రిఫలేయం ప్రకీర్తితా ।
ఏతదర్కో మేహాకుష్ఠ విషమజ్వర పిత్తనుత్॥ ౭॥

తా॥ కరకకాయలు, తానికాయలు, ఉసిరికెకాయలును జేరి త్రిఫలమనంజను. వీనియర్కము ప్రమేహములను, కుష్ఠములను, విషమజ్వరములను పిత్తవ్యాధులను నశింపజేయును.

## —॥ త్రికటుకార్కము. ॥—

శ్లో॥ విశ్వోపకుల్యా మరిచ మేతత్త్రికుట ముచ్యతే ।
హారే ద్గుల్మకఫస్థౌల్యమేదశ్శ్లీపదపీనసాన్॥ ౮॥

తా॥ శుంఠి, పిప్పళ్లు, మిరియాలు ఈ మూడును జేరి త్రికటుకమని చెప్పదగును. దీనియర్కము గుల్మమును, కఫమును, స్థౌల్యమును, మేదోరోగమును, శ్లీపదమును, పీనసమును హరించును.

—॥ చతురూషణార్కము. ॥—

శ్లో॥ పిప్పలీ పిప్పలీమూలం మరిచం విశ్వభేషజమ్ ।
చతురూషణ మిత్యుక్త మేతదర్కో ఽగ్నిదీపనః॥ ౯॥

తా॥ పిప్పళ్లు, పిప్పలిమోడి, మిరియాలు, శుంఠి ఈనాల్గును జేరి చతురూషణమనంజను. దీనియర్కము జఠరాగ్నిని మిక్కిలి వృద్ధినొందించును.

—॥ పంచకోలార్కము. ॥—

శ్లో॥ పిప్పలీ పిప్పలీమూలం చవ్య చిత్రక నాగరమ్ ।
పఞ్చకోల మిదం గుల్మప్లీహానాహోదరాపహః॥ ౧౦॥

తా॥ పిప్పళ్లు, పిప్పలిమోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి ఈయైదును జేరి పంచకోలమనంజను. దీనియర్కము గుల్మమును, ప్లీహమును, కడుపుబ్బరమును, ఉదరరోగమును పోగొట్టును.

—॥ షడూషణార్కము. ॥—

శ్లో॥ కణామూలోషణ కణా చవ్యచిత్రక నాగరైః ।
ఏతత్ షడూషణ ముష్ణం దీప్తికారి విషాపహమ్॥ ౧౧॥

తా॥ పిప్పలిదుంప, మిరియాలు, పిప్పళ్లు, చవ్యము, చిత్రమూలము, శుంఠి, ఈయారును జేరి షడూషణమనంబరగు. దీనియర్కము ఉష్ణగుణంబునై అగ్నినిదీపింపజేయునదియు, విషహరంబునైయుండును.

—॥ చతుర్బీజార్కము. ॥—

శ్లో॥ మేథికా చన్ద్రసూరశ్చ కాలాజాజీ యవానికా ।
చతుర్బీజ మిదం ప్రోక్తం శూలాఽఽధ్మాన సమీరజిత్॥



తా॥ మెంతులు, అడవిమెంతులు, నల్లజీలకఱ్ఱ, ఓమము, ఈనాల్గును జేరి చతుర్బీజమనబడును. దీనిచేనైనయర్కము శూలమును, కడుపుబ్బరమును, వాతమును హరించును.

—॥ అష్టవర్గార్కము. ॥—

శ్లో॥ జీవకర్షభకౌ మేదే కాకోల్యౌ ఋద్ధివృద్ధికే ।
అష్టవర్గో ఽయమర్కస్తు భగ్నసన్ధాన కృత్పరః॥ ౧౩॥

తా॥ జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోలి, క్షీరకాకోలి, ఋద్ధి, వృద్ధి, ఈయెనిమిదియు జేరి యష్టవర్గమనందగును. దీనియర్కము విరిగినయెముకల నతుక జేయుటకు మిక్కిలి ప్రశస్తమైనది.

—॥ మహాపంచమూలార్కము. ॥—

శ్లో॥ బిల్వో ఽగ్నిమన్థ శ్శ్యోనాకః పాటలా గణికారికా ।
పంచమూలం బృహత్ప్రోక్తం తదర్కో ఽగ్ని ప్రదీపనః॥

తా॥ మారేడు, కూరనెల్లి, దుండిగము, కలిగొట్టు, తక్కెల ఈయైదును జేరి మహాపంచమూల మనంబడును. దీని యర్కము అగ్నిని మిక్కిలి దీపింపజేయును.

—॥ లఘుపంచమూలార్కము. ॥—

శ్లో॥ శాలిపర్ణీ పృశ్నిపర్ణీ వార్తాకీ కణ్టకారికా ।
గోక్షురః పఞ్చమూలస్స్యాత్ తదర్కశ్చాశ్మరీప్రణుత్॥

తా॥ ముయ్యాకుపొన్న, కోలపొన్న, వాకుడు, పెద్దములక పల్లేరు ఈయైదును జేరి లఘుపంచమూలమనంజను. దీనియర్కము అశ్మరీరోగమును హరించును,

—॥ దశమూలార్కము. ॥—

శ్లో॥ ఉభాభ్యాంపఞ్చమూలాభ్యాం దశమూలముదాహృతమ్।
తదర్క స్సూతికారోగ త్రిదోషజ్వర శోఫహః॥ ౧౬॥

తా॥ పైజెప్పబడిన పంచమూలములు రెండునుగలిసి దశమూలములని చెప్పనందగును. వానియర్కము సూతికావాతమును, త్రిదోషములచే జనించిన జ్వరమును, శోఫమును హరించును.

—॥ జీవనీయగణార్కము. ॥—

శ్లో॥ జీవ న్తీ మధుకంముద్గా శాలిపర్ణ్యష్టవర్గకః।
జీవనీయగణోస్యార్కః సర్వరోగ వినాశనః॥ ౧౭॥

తా॥ పాలకూర, అతిమధురము, అడవిపెసర, ముయ్యాకుపొన్న పైజెప్పబడిన అష్టగణద్రవ్యములు, ఇవియన్నియుగలిసి జీవనీయగణమనంబడును. దీనియర్కము సకలరోగములను నివర్తింపజేయును.

—॥ సుగంధార్కము. ॥—

శ్లో॥ కర్పూరో మృగనాభిశ్చ కస్తూరీలతికా తథా।
గన్ధమార్జార చౌర్యేచ శ్రీఖణ్డం పీతచన్దనమ్॥ ౧౮॥
శిలాజిద్రక్త కాంగశ్చ పతఙ్గమ గురుద్వయమ్।
దేవదారుశ్చ సరళః తగరంపద్మకం పురః॥ ౧౯॥
సరనిర్యాసకో రాలః కున్దురుశ్చ శిలారసః।
సిహ్లకశ్చ లవఙ్గశ్చ జాతీపత్రీ ఫలంతథా॥ ౨౦॥
ఏలాద్వయం దారుచినీ త్వక్పత్రం నాగకేసరమ్।
వాలకం వీరణం మాంసీ కుఙ్కుమం రోచనం నఖః॥ ౨౧॥
సుగన్ధవీరణం వాలం జటామాంసీ మురాఘనః।
సటీకర్పూర ఏకాఙ్గీ సుగన్ధోఽయం గణోమతః॥ ౨౨॥
విధినిష్కాసితో ఽర్కస్తు రుచ్యః పాచన దీపనః।
ముఖదౌర్గన్ధ్య హృన్నేత్ర్యో లేపాన్మేద శ్శ్రమాపహః॥



తా॥ భీమసేన కర్పూరము, కస్తూరి, కస్తూరీలత, జవ్వాది, అడవికచ్చోరములు, చందనము, పచ్చనిచందనము, శిలాజతువు, రక్తచందనము, పతంగమను చందనము, అగరు, కాలాగరు, దేవదారువు, సరళవృక్షము, గ్రంథితగరము, పద్మకము, గుగ్గిలము, దేవదారుబంక, సర్జరసము, కుందురు (సుగంధతృణవిశేషము), శిలారసము (ఖనిజగంధద్రవ్యవిశేషము), సిహ్లకము (తురుష్కదేశమున అందుకు బంకతో జేయబడిన గంధద్రవ్యము), లవంగము, జాపత్రి, జాజికాయ, పిన్నయేలకులు, పెద్దయేలకులు, దాల్చిన్ని, లవంగపుపత్రి, నాగకేసరములు, కురువేరు, వీరణము (ఆవురుగడ్డి), మాంసి (సుగంధిలతావిశేషము) కుంకుమపువ్వు, గోరోచనము, నఖముచిప్పలు, సుగంధవీరణము (సుగంధితృణభేదము), వట్టివేరు, జటామాంసి, మరువము, తుంగగడ్డలు, కచోరములు, పచ్చకప్పురము, ఏకాంగి (చందనవిశేషము), ఇవియన్నియు జేరి సుగంధగణమనంజను. వీనినుండి విధ్యుక్తప్రకారముగ దీయబడినయర్కము రుచికరంబును, ఆహారముల పచనజేయునదియు, అగ్నిని దీపింపజేయునదియు, నోటికంపును పోగొట్టునదియు, కన్నులకు హితకరంబును, శరీరమున పూసికొనిన మేదోరోగమును, దేహశ్రమమును పోగొట్టునదియు నగును.

—॥ వీరణార్కము. ॥—

శ్లో॥ కుశఃకాశశ్చ దర్భశ్చ కత్తృణం భూస్తృణంతథా।
శ్వేతదూర్వా నీలదూర్వా గణ్డదూర్వాచ వీరణం॥ ౨౩॥
వీరణార్కో హరేచ్ఛూలం సన్ధుక్షయతి చానలమ్।
క్షతసన్ధానకృ ద్వ్రణ్యో బలంకుర్యా దనేకథా॥ ౨౪॥

తా॥ కుశదర్భ, రెల్లుదర్భ, దర్భలు, చిప్పకసవు, కామంచికసవు, తెల్లగరిక, నల్లగరిక, గండదూర్వ, (నీటిపైనల్లియుండు గరికె), ఆవురుగడ్డి వీనిచేసిద్ధమైన యర్కము వీరణార్కమనందగు. ఇయ్యది శూలరోగమును హరించునదియు, అగ్నిని జ్వలింపజేయునదియు, గాయముల మాన్పునదియు,

వీర్యమునకు బలమును గల్గించునదియు, శరీరమునకు మిక్కిలిబలమును కల్గించునదియు నగును.

—॥ దుగ్ధకందగణార్కము. ॥—

శ్లో॥ అశ్వగన్ధాచ ముసలీ విదారీచ శతావరీ ।
క్షీరవారాహికా చేతి దుగ్ధకన్దగణ స్త్వయమ్॥ ౨౬॥
బాలస్య వర్ధతేవీర్యం రిరంసో ర్బాలయాసహ ।
ఏతదర్కస్య పానేన కుర్యాత్షోడశ వార్షికీమ్॥ ౨౭॥

తా॥ పెన్నేరుగడ్డ, నేలతాటిగడ్డ, నేలగుమ్మడిగడ్డ, పిల్లపీచరగడ్డ, తెల్లనినేలతాటిగడ్డ, ఇవియన్నియుజేరి దుగ్ధకంద (పాలతోగూడిన దుంపలు) ములని చెప్పబడును. వీనియర్కము తగు వీర్యవృద్ధి నిచ్చును. మరియు దీనిని స్త్రీ సేవించినచో తారుణ్యమును గల్గియుండును.

—॥ దంత్యర్కము. ॥—

శ్లో॥ లఘుదన్తీ బృహద్దన్తీ ఇన్ద్రవారుణి నీలికే ।
వాసయేచ్ఛ సుగన్ధేన రాజయోగ్యం విరేచనమ్॥ ౨౮॥

తా॥ చిన్న నేపాళము, పెద్ద నేపాళము, ఏటిపుచ్చకాయ, నీలి వీనినన్నిటినిజేర్చి యర్కముదీసి సుగంధద్రవ్యములచే పరిమళింపజేసి సేవించిన మిక్కిలి సుఖముగ విరేచనములగును. ఇయ్యది రాజులకును దగినవిరేచనమని యెరుంగునది.

—॥ మజ్జికాయలయర్కము. ॥—

శ్లో॥ దుగ్ధస్విన్నై ర్వటఫలైః కమలానాం పిధానతః ।
జాతోఽర్కః శీతలో గ్రాహీ వర్ణ్యోభగ సుగన్ధకృత్॥ ౨౯॥

తా॥ మజ్జికాయలను పాలతో నుడికించి కమలములచే పైనగప్పి తీయబడిన యర్కము శీతవీర్యంబును, మలమును బంధించునదియు, శరీర



కాంతిని గల్గించునదియు, మర్మప్రదేశముల దుర్గంధమును పోగొట్టునదియు నగును.

—॥ రావికాయలయర్కము. ॥—

శ్లో॥ మూల నాళ దళోత్ఫుల్ల ఫలైర్యుక్తా హి పద్మినీ ।
తత్పిధానం పిప్పలస్య ఫలానాం యోనిదోషనుత్॥ ౩౦॥

తా॥ రావికాయలను యంత్రముననునిచి తామరదుంపలు, కాడలు, ఆకులు, పువ్వులు, కాయలు వీనిచే మూసి యర్కమునుదీసి యాయర్కము నుపయోగించినచో యోనిరోగములన్నియు మానును.

—॥ మామిడిగింజలయర్కము. ॥—

శ్లో॥ చూతక మణ్డలబీజం స్థలపద్మినీపత్ర పిహితఞ్చ ।
ఉద్ధృత్య సమ్యగర్కం మణ్డలమేకం సమశ్నీయాత్॥ ౩౧॥
ఋతుదినతో యా లలనా పిబతికుచ స్తమ్భసం కుర్యాత్ ।
గర్భస్యభీతిరహితా రమయతిపునఃపునః ప్రసూతాపి॥ ౩౨॥

తా॥ మామిడిపప్పును యంత్రములోనునిచి మెట్టతామరాకులను పైని గప్పి యందుండి యర్కమునుదీసి ఋతుదినము మొదలు ఒకమండల దినములవరకు స్త్రీలు సేవించుదగు. అట్లు సేవించిన పలుప్రసవములచే గలుగు దౌర్బల్యములేక సౌఖ్యవతులుగనుందురు.

—॥ తుమ్మిపండ్లయర్కము ॥—

శ్లో॥ ఫలై రర్కో భవే త్తిన్దోః పిహితః కుముదై స్సచ ।
ఉపోదకీ తదర్కస్య పానాత్స్నాతే వివేదనమ్॥ ౩౩॥

తా॥ తుమ్మిపండ్లను కలువలను మూతగానిడి యందుండి దీయబడిన యర్కంబును, దుంపబచ్చలినుండి తీయబడిన యర్కంబును పానముజేసిన

గర్భవతియగు స్త్రీ ప్రసవకాలమున నించుకేనియు బాధలేక సుఖముగ ప్రసవించును.

—॥ క్షీరిపంచకార్కము. ॥—

శ్లో॥ న్యగ్రోధో దుమ్బరాశ్వత్థ పారీసప్లక్ష పాదపాః ।
పఞ్చైతే క్షీరిణోవృక్షాః తేషామర్కో వ్రణప్రణుత్ ॥ ౩౪॥
మేదోఘ్నః స్నానతోలేపా ద్విసర్పామయ నాశనః।
శోథఘ్నస్తస్య సేకేన భగ్నసన్ధానకో భవేత్ ॥ ౩౫॥

తా॥ మఱ్ఱి, అత్తి, రావి, కలజువ్వి, జువ్వి, ఈ యైదును క్షీరి (పాలు కల్గిన) వృక్షములనబడును. వీనియర్కమును సేవించినచో వ్రణములుమానును; శరీరమునబూసి స్నానము జేసినచో మేదోరోగములును, శరీరమునబూసినచో విసర్పరోగంబును, దానిచేతడిపినయెడ వాపులును హరించును. విరిగిన యెముకలను మరల నదుకుకొనజేయును.

—॥ పుష్పార్కము. ॥—

శ్లో॥ సేవన్తీ శతపత్రీచ వాసన్తీ గులదావరీ ।
చమ్బేలీ యూథికాచమ్పా వకుళశ్చ కదమ్బకః॥ ౩౬॥
ఛాదయే త్కేతకీపత్రైః గ్రాహ్యోఽర్కో గురుమార్గతః।
పుష్పార్క ఇతివిఖ్యాతో మరిచైస్సహితం పిబేత్॥ ౩౭॥
మణ్డలైక ప్రయోగేణ క్లీబోఽపి పురుషోభవేత్ ।
వర్షాధికంతు యత్నేనం హన్యాచ్ఛ్రేష్టో మృగాఙ్కతః॥

తా॥ చేమంతి, తామర, కురువిందము, గులదావరి, చంబేలి, మొల్లలు సంపంగి, పొగడ, కడిమి, అను వీనిపువ్వులను యంత్రమునకునిచి మొగలిరేకులచేగప్పి గురూపదేశమునను సరించి సంప్రదాయసిద్ధమగు మంచియనుభవజన్యజ్ఞానమున యర్కమునుదీసిన నయ్యది పుష్పార్కమనంబరగు. దీనియందు మిరియాలపొడిని కూడకలిపి యొకమండలము సేవించిన నపుంసకుడైనను పుంస్త్వముగలవాడగును. ఒకసంవత్సర కాలమునకన్న నధికముగ సేవించినచో రాజయక్ష్మకూడ నివర్తించును. ఇయ్యది క్షయరోగనాశకముగ ప్రసిద్ధిం గాంచిన మృగాంకరసమునకన్న మిక్కిలి శ్రేష్టమైయుండును.



—॥ విషములయర్కము. ॥—

శ్లో॥ వత్సనాభశ్చ హారిద్ర స్సౌతికశ్చ ప్రదీపనః ।
సౌరాష్ట్రిక శ్శృఙ్ఖకశ్చ కాలకూటో హాలాహాలః॥ ౩౮॥
బ్రహ్మపుత్ర స్త్వమీఽఖ్యాతాః విషభేదా స్తదర్కతః ।
లేపేన గణ్డమాలాద్యాః వాతరోగాః ప్రయాన్త్యమీ॥

తా॥ వత్సనాభము, హారిద్రము, సౌతికము, ప్రదీపనము, సౌరాష్ట్రికము, శంఖకము, కాలకూటము, హాలాహాలము, బ్రహ్మపుత్రము, అను నీతొమ్మిదియు విషభేదములు. ఈవిషములవలన జనించిన అర్కమును లేపనము జేసిన గండమాలమున్నగు వ్రణంబులును, వాతరోగములును శమించును.

(వత్సనాభమనునది వావిలిఅకులవంటియాకులుగల వృక్షములయందు జనించును. దీనిగాలిసోకినమాత్రముననే జ్వరముకల్గును. సౌతికమనునది దరదదేశమునపుట్టును. ఇయ్యది దారదమనికూడ చెప్పబడును. హారిద్రమనునది పసుపుకొమ్మువలె నుండువేరు. ప్రదీపనమనునది అంజనాద్రియందుజనించును. ఇయ్యది నిప్పువలె నెఱ్ఱనిప్రకాశముగల్గి దర్శనమాత్రముచేతనే దహించుస్వభావముగల్గియుండును. సౌరాష్ట్రికమనునది సురాష్ట్రదేశమునపుట్టును. శంఖకమనునది శుక్లదేశమునబుట్టి శంఖమువంటి కాంతికల్గియుండును. ఇదియే శౌక్తికమనియు చెప్పంబడును. కాలకూటమనునది మలయ కొంకణపర్వతములయందును శృంగిబేరమున్నగు పట్టణములయందును జనించును. హాలాహాలమనునది తాటి

చెట్టువలె నున్నతమై నల్లనగు ద్రాక్షపండ్ల గుత్తులవంటి గుత్తులతోఁగూడిన వృక్షమునజనించును. దీనికినలుదెసల చెంతనుండు వృక్షములెల్ల దహింపబడు. (బ్రహ్మపుత్రమనునది కపిలవర్ణముతోఁగూడి మలయపర్వతమునజనించును. ఇత్తెరంగున విషభేదముల నెఱుంగునది.)

—॥ శాలిధాన్యార్కము. ॥—

శ్లో॥ రక్తశాలి స్సకలమః పాణ్డుక శ్శకునాహృతః।
సుగన్ధకః కర్దమకో మహాశాలి రదూషకః॥ ౪౧॥
పుష్పాణ్డకః పుణ్డరీకః తథామాహిష మస్తకః।
దీర్ఘశూకః కాఞ్చనకో హాయనోలోధ్రపుష్పకః॥ ౪౨॥
ఇత్యాద్యా శ్శాలయస్సన్తి బహవో బహుదేశజాః।
తాసాంపిష్టం యథాలాభం క్షిపేదష్ట గుణేజలే॥ ౪౩॥
యావజ్జీవ సముత్పత్తిం జీవానాం విలయ స్తథా।
తతోదత్వా ఽర్కయన్త్రే తన్మద్యంనిష్కాసయేత్సుధీః॥
స్వాద్వీమృద్వీ గ్రాహిణీచ బలదా జ్వరహారిణీ।
నానాదుఃఖ హరాస్నిగ్ధా చాత్యున్మాద త్రిదోషజిత్॥ ౪౫॥

తా॥ రక్తశాలి (ఎఱ్ఱవరివడ్లు), కలమములు (కాశ్మీరదేశమున మహాతండులములని ప్రసిద్ధిజెందిన రాజనములు), పాండుకములు (తెల్లనివరిధాన్యములు), శకునాహృతములు, సుగంధకములు (జాలంధర మగధదేశములయందు దేవశాలి గంధశాలియని ప్రసిద్ధిజెందిన సువాసనతోఁగూడిన వరిధాన్యము), కర్దమకములు, మహాశాలి (పెద్దసంబావులు), అదూషకములు, పుష్పాండకములు, పుండరీకములు, మాహిషమస్తకములు, దీర్ఘశూకములు (నిడుదలగు ముండ్లతోఁగూడిన నెమలివరి సంబావులు), కాంచనకములు (బంగరువలెపచ్చనైన మొలకలుకలుగు వరిధాన్యములు), హాయనములు (ఒకసంవత్సరకాలమునకు ఫలించు వరిధాన్యములు), లోధ్రపుష్పకములు (లొద్దుగుపువ్వుల బోలినవరిధాన్యములు), ఇవిమొదలగు నామభేదములుఁగల శాలిధాన్యములు నానాదేశముల జనించినవికలవు. వానిలోఁ దొరికిన ధాన్యములను పిండిజేసి యెనిమిదిభాగము లధికముగ నీళ్లుబోసి యందు కీటకములు జనించి నశించునందాక పదిలముగనునిచి పిదప యంత్రముననునిచి యందుండి మద్యమునుఁదీసిన నయ్యది మధురరసంబును లఘుగుణంబును, మలాదులనిరోధించునదియు, బలకరంబును, జ్వరహరంబును, మనస్సునగల్గిన ఖేదముల బోనడంచునదియు, స్నిగ్ధంబును, ఉన్మాదమును త్రిదోషములను హరించునదియునగును.



—॥ శింబీధాన్యార్కము. ॥—

శ్లో॥ ముద్గమాషౌ రాజమాషో నిష్పావశ్శ్యామ కుష్ఠకాః।
చణకాఽఽఢకి మాజల్యా స్త్రిపుటాచ కలాయకః॥ ౪౬॥
ద్విదలీకృత్య వితుషా త్తతశ్చూర్ణీ కృతాత్పునః।
పూర్వవత్సా ధయేన్మద్యం శ్వేతధ్ధాన్య సముద్భవమ్॥
మాసార్వాక్కురుతేదోషా న్నియమేత్సద్గుణాంశ్చతాన్।
భూమిష్ఠ మయనాదూర్ధ్వం తనుతేగుణ సన్తతిమ్॥ ౪౮॥
విణ్మూత్రరోధ మాధ్మానం త్రిదోషోన్మత్తతాం రుజమ్।
శిరోజఠర జఙ్ఘాసు వ్రణానపి వినాశయేత్॥ ౪౯॥
ఈషన్మదకరం స్నిగ్ధం నాశేత్పూర్వో దితాన్గదాన్।
సమ్బాధయే త్పఞ్చబాణ ముద్దీపయతి చానలమ్॥ ౫౦॥

తా॥ పెసలు, మినుములు, అలచందులు, అనుములు, చామలు, కుష్ఠములను ధాన్యవిశేషములు, సెనగలు, కందులు, చిరుసెనగలు, నల్లసెనగలు, బటానులు, ఇవి శింబీధాన్యములు. వీనిని బద్దలుగజేసి పొట్టును వేరుపరచి

పప్పును మాత్రము పిండిగావిసరి యందుండి మున్నువచించిన ప్రకారము యంత్రముననునిచి మద్యమునుదీయనగును. ఆమద్యమును సిద్ధముచేసిన యొక మాసమునకులోపల సేవించినచో నంతకుమున్ను శరీరముననుండు సద్గుణముల గూడజెరచి దుష్టములుగజేయును. ఆరుమాసములదనుక భూమియందు స్థాపన జేసి పిమ్మట సేవించినచో శరీరమున మిక్కిలి సుగుణముల వృద్ధినొందించును. మఱియు నీమద్యమును సేవించుటచే మలమూత్రములు వెడలక బంధించియుండుట, కడుపుబ్బరము, దోషత్రయముచే జనించిన యున్మత్తము, శిరస్సునంతునొప్పి, కడుపునొప్పి, కాలిపిక్కలయందలినొప్పి, నానావిధములగు వ్రణములు ఇవియన్నియు నశించును.

మఱియు నియ్యది కొంచెముగ మత్తునుగల్గించునదియు, స్నిగ్ధంబునై పైజెప్పినవ్యాధుల హరించుటయేగాక మిక్కిలి వృష్యముగను జఠరాగ్నిని జ్వలింపజేయునదిగను నుండును.

—౹ తైలధాన్యార్కము. ౹—

శ్లో॥ తిలాఽతస్యా ధకీచైవ త్రివిధశ్చాపి సర్షపః ।
ద్విధారాజీ ఖసంచైవ బీజంకౌసుమ్భ సమ్భవమ్॥ ౹౧॥
ఏతాని తైలధాన్యాని శటితానిచ పూర్వవత్ ।
తతోనిష్కాసయే దర్కం గన్ధపాషాణ వాసితమ్॥ ౹౨॥
మృదుర్విలేపతో రోగా న్నరకుఞ్జ రవాజినామ్ ।
హరత్యేవ ససన్దేహః స్వర్జక్షార సమన్వితమ్॥ ౹౩॥
సర్వేషు కర్ణరోగేషు బాధిర్యే కర్ణపూరణమ్ ।
అనేన ఘర్షయేచ్ఛుక్తిం నయనాఞ్జన మాచరేత్॥ ౹౪॥
కణ్డూంపుష్పం జలస్రావం పక్ష్మరోగాన్ వ్యపోహతి ।
అభ్యఙ్గాద్ద్రదు కణ్డూశ్చ హరేత్త్వచ్యంచ కేశకృత్॥



తా॥ నువ్వులు, అగసివిత్తులు, కందులు, పెద్దావాలు, తెల్లావాలు, ఎఱ్ఱావాలు అను మూడువిధములగు ఆవాలును, నలుపు ఎఱుపు భేదములచే రెండువిధములగు సన్నావాలు, గసగసాలు, కుసుమవిత్తులు, ఇవితైల (నూనె కలిగిన) ధాన్యములు, వీనినెల్లనూరి పులియబెట్టి యందుండి యర్కమునుదీసి గంధకముచే వాసనగల్గించి ఈయర్కము శరీరమున బూసినచో మనుష్యులకును ఏనుగులకును గుఱ్ఱములకునుగల నానావిధ వ్యాధులును శమించును. మఱియు నీయర్కమును సర్జక్షారమునుకలిపి చెవిలోబోసినయెడ నానావిధములగు కర్ణరోగంబులును చెవుడును నివర్తించును. ఈయర్కమున శంఖమును చాది కన్నుల కంజనంబిడిన కన్నులయందు జనించుజిల, కంటిపువ్వులు, కన్నీరుగారుట, కనురెప్పలబొడమువ్యాధులు ఇవియన్నియు నశించును. ఈయర్కముచే శరీరమునను శిరస్సునను అభ్యంజన మాచరించినచో తీటయు శరీరమున దురదయుమాని చర్మము గట్టిపడి తలవెంద్రుకలు విశేషముగ వృద్ధిజెందును.

—౹ మధు (తేనె) భేదము. ౹—

శ్లో॥ మాక్షికం భ్రామరం క్షౌద్రం పైత్తికం ఛత్రమిత్యపి ।
ఆర్ఘ్యమౌద్దాలకం దాల మిత్యష్టౌ మధుజాతయః॥ ౹౬॥

తా॥ మాక్షికము (పుష్పరసములగ్రోలు కపిలవర్ణముగల్గిన మక్షికములనబడు అడవియీగలచే జేర్పబడిన తైలవర్ణముగల తేనె), భ్రామరము (తుమ్మెదలచే గూర్పబడినతేనె), క్షౌద్రము (పింగళవర్ణముగల్గి క్షుద్రములనంబడు చిన్న తేనెటీగలచే గూర్పబడు కపిలవర్ణముగలతేనె), పౌత్రికము (పచ్చని రంగుగల్గి పుత్రికలనంబడు కొండయీగలచే జేర్చబడినతేనె), ఛత్రము (పీత వర్ణంబును పింగళవర్ణంబునుగల తేనెటీగలచే కట్టబడిన గొడుగువలెనుండు తేనెతెట్టెయందు జనించినతేనె), ఆర్ఘ్యము (పచ్చనై గఱుకుగల ముక్కులుగలిగి తుమ్మెదలవలెనుండు ఈగలకు ఆర్ఘ్యములనిపేరు. వానిచే గూర్పంబడిన తేనె ఆర్ఘ్యమని జెప్పంబడును.) ఔద్దాలకము (భూమినిభేదించి పుట్టలబెట్టు స్వభావముగల్గి కపిలవర్ణముతోగూడిన కీటములు ఔద్దాలకములనంబరగు; అట్టికీట

ములచే పుట్టలయందు జేర్చబడిన బంగరురంగుకలతేనె), దాలము (ఇంద్ర నీలఖండములవలె నల్లనై సూక్ష్మాకారములగు తేనెటీగలచే ప్రాచీనితొఱటల యందు గూర్చబడి కొంచెముగ పచ్చనైయుండుతేనె) అనునీ యెనిమిదియు తేనెలో భేదములని యెఱుంగునది.

—॥ ఇక్షు (చెఱకు) భేదములు. ॥—

శ్లో॥ పౌణ్డ్రికో భీరుకశ్చాపి వంశకశ్శత పౌరకః ।
కాన్తార స్తాపసేక్షుశ్చ కాష్ఠేక్షు శ్శతపత్రకః॥ ౫౭॥
నైపాలో దీర్ఘపత్రశ్చ నీలకశ్చైవ కోశకృత్ ।
ఏతాస్తు ద్వాదశ ఖ్యాతా ఇక్షూణాంజాతయస్స్మృతాః॥
మత్స్యణ్డీ ఫాణితంచైవ గుడః ఖణ్డక మేవచ ।
సితా సితోపలాచేతి షడ్భేదా ఇక్షుజా మతాః॥ ౫౯॥

తా॥ పౌండ్రకము, భీరుకము, వంశకము, శతపోరకము, కాంతారము, తాపసము, కాష్ఠేక్షువు, శతపత్రకము, నైపాలము (నేపాలదేశమున బుట్టినది), దీర్ఘపత్రము (నిడుదలైన యాకులుగలది), నీలకము, కోశకృత్తు, అనునీ పండ్రెండును చెఱకులో భేదములు. మఱియు నీచెఱకుయొక్క రసమునుండి పాకభేదముచే మత్స్యండి, (అర్ధపాకముగ కాచుటచే నించుకద్రవరూపమైనది), ఫాణితము (ముద్దయగునట్లుగ కాచబడినది), గుడము (బెల్లము), ఖండకము (కలకండ), సిత (చక్కెర), సితోపలము (చీనాకలకండ), అనునీయాఱువిధములగు ద్రవ్యములు జనించును.

—॥ ఆమ్లవర్గము. ॥—

శ్లో॥ ఆమ్ర ఆమ్రాతకోధాత్రీ లకుచంచ కపిత్థకమ్ ।
నారఙ్గం ద్వివిధాజమ్బూ కరమర్దం పియారకీ॥ ౬౦॥
దాడిమం పర్వతద్రాక్షా ద్విధాబదర తూదకమ్ ।



బీజపూరంచ జమ్బీరం నిమ్బామ్లికా మ్లవేతసమ్॥ ౬౧॥
వృక్షామ్లం హరిమన్థంచ చాఙ్గేరీ త్యమ్లవర్గకః ।

తా॥ మామిడి, కొండమామిడి, ఉసిరికె, కమ్మరేగు, వెలగ, నారింజ, నేరేడు, అల్లనేరేడు, కలివి, పియారకము (అమ్లవృక్షభేదము), దానిమ్మ, కొండద్రాక్ష, పెద్దరేగు, పిన్నరేగు, తూదకము, మాదీఫలము, నిమ్మ, గజనిమ్మ, అమ్లిక, పుల్లప్రబ్బలి, చింతచెట్టు, హరిమంథము, పులిచింత, ఇవియన్నియు జేరి యమ్లవర్గమనంజను, (ఇచ్చట తూదకమనునది ఫలవృక్షము. దీని కాయలు అమ్లరసంబులును ఉష్ణవీర్యంబులునైయు పండ్లు మధురరసంబులును శీతవీర్యంబులునైయు నుండునని యెఱుంగునది.)

—॥ రాజవారుణీప్రకారము. ॥—

శ్లో॥ శుణ్ఠీ కణా కణామూలం యవానీ మరిచానిచ॥ ౬౨॥
తుల్యాన్యేతాని సర్వాణి ద్విగుణోస్యా ఉమ్లజోరసః ।
ప్రోక్తాఽన్తర్గత దిక్కాన్తాం స్వాదుసఙ్ఖ్య సయోన్వితా॥
సర్వేభ్యో ద్విగుణాకార్యా స్థాపయేన్మాస మాత్రకమ్ ।
కుర్యాదష్ట ప్రహరికం ప్రత్యహంచ తతఃపునః॥ ౬౪॥
తతోనిష్కాసయే దర్కం సురేయం రాజవారుణీ ।
మాసంభూమౌనిఖాతవ్యా తతఉద్ధృత్యభక్షయేత్॥ ౬౫॥
మయా మహేశ్వరముఖాత్ శ్రుత్వాతస్మై నివేదితా ।
తేనదత్తా భైరవేభ్యో లోలజిహ్వాః పిబన్తితే॥ ౬౬॥
ఇయంశీతా లఘుస్స్వాద్వీ స్నిగ్ధాగ్రాహీ విలేఖనీ ।
చక్షుష్యా దీపనీ స్వర్యా వ్రణశోధన రోపణీ॥ ౬౭॥

సౌకుమార్యకరా సూక్ష్మా పరంస్రోతోవిశోధనీ ।
కషాయాతు రసాహ్లాద ప్రసాద జనకాపరా॥ ౬౮॥
వర్ణమేధా కరావృష్యా వీర్యదాఽరోచకం హరేత్ ।
కుష్ఠార్శః కాసపిత్తాసృక్కఫమేదః క్లమకృమీన్॥ ౬౯॥
మేదస్తృష్ణావమిశ్వాసహిక్కాతీసారవిడ్గ్రహాన్ ।
దాహక్షతక్షయాంశ్చైవ యోగవాహ్యాల్పవాతలా॥ ౭౦॥

తా॥ శుంఠి, పిప్పళ్లు, పిప్పలిమోడి, ఓమము, మిరియాలు. వీనిని సమభాగములుగ జేర్చి అందు పైజెప్పబడిన అమ్లవర్గరసమును వానికన్నింటికిని ద్విగుణముగ కలిపి అందు మున్ను వచించినరీతిగ నెనిమిది తెరంగులగు తేనెయు, పండ్రెండువిధములగు నిక్షువులరసంబులును గలిపి యిరువది మధురద్రవంబులను పైజెప్పినవానికన్నింటిని ద్విగుణముగ చేర్చి యొకకుండలోనునిచి యొక్కచోట పదిలముగనునిచి యొకమాసముదనుక ప్రతిదినంబును అష్టప్రహరిక సంస్కారము (పవలునాల్గుజాములు ఎండలోను రాత్రినాల్గుజాములు వెన్నెలయందునునుంచుట) ను చేయుచు మిక్కిలి మెలకువతో చెడకుండ కాపాడి పిదప యంత్రముననునిచి యందుండియర్కమునుదీసిన నయ్యది రాజవారుణి యన నతికెక్కిన సురయగు. క్రొత్తగదీయబడిన నీయర్కము నొకమాసమువరకు భూమియందు పాతియుంచి తరువాత నెత్తి సేవింపదగును. దీనిని మహేశ్వరుడు పార్వతికిని భైరవులకు నొసగ వారు మిక్కిలి యాసతో సేవించిరి.

మరియు నియ్యది శీతవీర్యంబును, లఘుగుణంబును, మధురరసంబును, స్నిగ్ధంబును, గ్రాహి (అగ్నినిదీపింపజేసి యాహారపదార్థముల పచింపజేసి ద్రవమును శోషింపజేయునదియు,) విలేఖనంబును (దోషముల శోషింపజేసి నశింపజేయునదియు), నేత్రములకు హితకరంబును, అగ్నిదీపనంబును, కంఠస్వరమునకు హితకరంబును, వ్రణములను చీము మొదలగునవి లేకుండ శుభ్రపరచిమాన్పునదియు, శరీరమున సౌకుమార్యమును గల్గించునదియు, సూక్ష్మగుణము



గల్గినదియు, నాశికాది స్రోతోరంధ్రముల శుభ్రములుగ జేయునదియు, కషాయరసముకల్గినదియు, ఆహ్లాదమును ప్రసన్నతను గల్గించునదియు, శరీరమునకు కాంతిని బుద్ధికౌశలమును కలుగజేయునదియు, వృష్యంబును, వీర్యవర్ధకంబునై యుండును.

మఱియు, అరోచకము, కుష్ఠము, మూలవ్యాధి, దగ్గు, రక్తపిత్తము, కఫరోగము, మేదోరోగముచేనైన బడలిక, క్రిమిరోగము, మేదోరోగము, దప్పి, వాంతి, శ్వాసము, ఎక్కిళ్లు, అతిసారము, మలబంధము, తాపము, ఉరఃక్షతము, క్షయము అనునీవ్యాధుల నన్నింటిని హరించును.

ఇయ్యది యోగవాహి ఇతరద్రవ్యములతో గూడినపుడు అట్టి ద్రవ్యములు జేయుపనిని జేయును. కొంచెముగ నమ్లరసములుగల్గి వాతమును వృద్ధినొందించును.

## —॥ సర్వధాన్యార్కము (క్షుద్రవారుణి). ॥—

శ్లో॥ కంగుశ్చణః కోద్రవశ్చ శ్యామాకో వనకోద్రవః ।
శణబీజం వంశబీజం గవేధుశ్చ ప్రసాధికా॥ ౭౧॥
యావంత్యేతాని చోక్తాని తుషధాన్యాని చైకశః ।
సర్వాణికుట్ట యంత్రేణ వితుషీకృత్య యత్నతః॥ ౭౨॥
తక్రేవాక్వచిదమ్లేవా ఆకీటంతద్వినిక్షిపేత్ ।
తతోనిష్కాసయే న్మద్యం భవేత్సా క్షుద్రవారుణీ॥ ౭౩॥
మండలార్ధంతు భోక్తవ్యా బహుక్లేశకరైర్నరైః ।
క్షుధాతృషాచ చింతాచ పర్వతారోహణాదికం ॥ ౭౪॥
ఏతత్సంసేవినో నాస్తి మహాభార వహోపివా ।
నూతాసముపవిష్టాచే జ్జయేత్ప్రసవ వేదనాం॥ ౭౫॥

తా॥ కొఱ్ఱలు, సెనగలు, ఆరికలు, చామలు, అడవియారికలు, జనపవిత్తులు, వెదురుబియ్యము, అడవిగోధుమలు, ప్రసాధికములను ధాన్యము ఇవియన్నియు తుషధాన్యములు (పొట్టుతోకూడినవి). వీనినన్నింటిని ఆయాధాన్యమునకు తగిన రోలు తిరుగలి మున్నగు యంత్రములవలన మర్దనాదులచే పొట్టులేకుండజేసి మజ్జిగయందైనను నిమ్మకాయలు మొదలగు నమ్లద్రవ్యముల రసమునందైనను బోసి పురుగులుబట్టకుండ మెలకువతో నునిచి పిదప యంత్రమున నునిచి అందుండి యర్కమును దీయనగును. ఇయ్యది క్షుద్రవారుణియన దగును. ఈయర్కమును మిక్కిలి కష్టములగుపనుల జేయువారు ఇరువది దినములు సేవించవలెను. దీనివలన కొండలనెక్కువారికిని ఆకలిదప్పులును చింతయులేకుండును. మిక్కిలి భారము మోచువారికి శ్రమ తెలియకుండును. ప్రసవించిన స్త్రీ దీనిని సేవించినచో ప్రసవించుటచేగల్గిన బాధ దెలియకుండును.

—॥ మాంసార్కము. ॥—

శ్లో॥ హరిణైణకురంగర్ష్యపృషతన్యంకుశంబరాః ।
రాజీవ్రోపిచ ముండీచే త్యాద్యాఃపంపాలపంచకాః ॥ ౭౬ ॥
ఏషాంమాంసంతు కణశః కృత్వాపూర్వే ద్రవేక్షిపేత్ ।
సంస్థాప్య మండలంపశ్చా దర్కం నిష్కాసయేత్తతః॥ ౭౭॥
ఏవంసర్వత్ర మాంసస్య వారుణీ కరణక్రియా ।
పిత్తశ్లేష్మహరాకించి ద్వాతలా బలవర్ధినీ॥ ౭౮ ॥

తా॥ ఇఱ్ఱి, నల్లనిజింక, లేడి, మనుబోతు, పొడలయిఱ్ఱి, జింకపోతు, తెల్లనియిఱ్ఱి, రాజీవము, కస్తూరీమృగము ఇవిమున్నగు మృగములు పంపాలపంచకము లనంజను. వీనిమాంసములను చిన్నతునియలుగ ఖండించి పైజెప్పిన రీతిగ మజ్జిగయందైనను అమ్లరసమునందైన నునిచి నలువదిదినములవరకు నానబెట్టి పిమ్మట యంత్రముననునిచి యర్కమునుదీయునది, ఇయ్యది పిత్తశ్లేష్మముల హరించునదియు, వాతమును కొంచెముగ వృద్ధిజేయునదియు, బలమును వృద్ధినొందించునదియునగును.



ఇత్తెరంగుననే తక్కినజంతువుల మాంసములనుండియు నర్కముల వెడలించురీతి నెరుంగునది.

—॥ బిలేశయమాంసార్కము. ॥—

శ్లో॥ గోధా శశ భుజఙ్గా ఖు శల్ల కాద్యా బిలేశయాః ।
ఏతత్సురా వాతహరా బృంహణా బద్ధమూత్రవిట్ ॥ ౭౯ ॥

తా॥ ఉడుము, చెవులపిల్లి, పాము, ఎలుక, ముండ్లపంది, ఇవిమున్నగునవి బిలేశయములు (కలుగులయందు నివసించునవి), వీనిమాంసమునుండి తీయబడినయర్కము వాతమునుహరించును. శరీరమునకు పుష్టినికల్గించును. మలమూత్రములను బంధించును.

—॥ గుహాశయమాంసార్కము. ॥—

శ్లో॥ సింహవ్యాఘ్రవృకా ఋక్షరూక్షుద్వీపినఖాస్తథా ।
బభ్రుజమ్బుకమార్జారా ఇత్యాద్యాస్స్యుర్గుహాశయాః ॥
స్నిగ్ధోబల్యో హితోనిత్యం నేత్రగుహ్య వికారిణామ్ ।

తా॥ సిహ్మము, పులి, తోడేలు, వెలుగుబంటి, రూక్షము (మృగవిశేషము), చిరుతపులి, ముంగిస, నక్క, పిల్లి, ఇవిమున్నగుజంతువులు గుహాశయములు (గుహలయందుండునవి), వీనిమాంసముచే సిద్ధమైనయర్కము స్నిగ్ధంబును, బలకరంబును, నేత్ర రోగములయందును గుహ్య రోగములయందును హితకరంబునగును.

—॥ పర్ణమృగమాంసార్కము. ॥—

శ్లో॥ వానరా వృక్షమార్జార వృక్షమర్కట కాదయః॥ ౮౧॥
ఏతేపర్ణ మృగాశ్చార్కో వృష్యోనేత్రశ్చ శోషిణామ్ ।
శ్వాసార్శఃకాసశమనో త్సృష్టమూత్రపురీషకః॥ ౮౨॥

తా॥ వానరములు, ప్రానిపిల్లులు, కొండముచ్చులు మున్నగు జంతువులు పర్ణమృగములనబరంగు. వీని మాంసమునకైన యర్కము వృష్యంబును, కన్నులకు హితకరంబును, శోషమును, శ్వాసమును, అర్శస్సును, కాసమును బోగొట్టునదియు, మలమూత్రముల వెడలించునదియునగును.

—॥ విష్కిరమాంసార్కము. ॥—

శ్లో॥ వర్తికా లావగిరికే కపిఞ్జలక తిత్తిరాః ।
కులిఙ్గ కుక్కుటాద్యాశ్చ విష్కిరా స్సముదాహృతాః॥
బల్యోవృష్య స్త్రిదోషఘ్నః ఏతదర్కస్తు పథ్యదః । ౮౪॥

తా॥ వెలిచెపిట్ట, లావుకపిట్ట, గిరికయనుపిట్ట, కపింజలము (రెక్కలయందు చిత్రవర్ణముగల బట్టవన్నెపిట్ట), తీతువుపిట్ట, పిచ్చుక, కోడిమున్నగు పక్షులు విష్కిరములనబడును. (గోళ్లుమున్నగువానిచే భూమినిగీచి కీటాదుల దినునవి విష్కిరములు). వీనిమాంసముచేనైన యర్కము బలకరంబును, శుక్రమును వృద్ధినొందించునదియు, త్రిదోషహరంబును, పథ్యంబునైయుండును.

—॥ ప్రతుదమాంసార్కము. ॥—

శ్లో॥ హారీతోధవలః పాణ్డుః చిత్రపుచ్ఛో బృహచ్ఛుకః॥ ౮౪॥
పారావతః ఖఞ్జరీటః పికాద్యాః ప్రతుదాస్స్మృతాః ।
కఫపిత్త హరో గ్రాహీ బద్ధవిణ్మూత్రకో భవేత్ ॥ ౮౫॥

తా॥ పచ్చనిరంగుగలపిట్ట, ధవళము (తెల్లనిపిట్ట), పాండువు (పాండువర్ణముగలపిట్ట), చిత్రపుచ్ఛము (చిత్రవర్ణమైన తోకగలపక్షి), బృహచ్ఛుకము (పెద్దచిలుక), పావురము, కాటుకపిట్ట, కోయిల, ఇవిమున్నగు పక్షులు ప్రతుదములు (ముక్కుచే మాంసాదులబొడిచితినునవి). వీని మాంసమునుండి తీయబడినయర్కము కఫపిత్తముల హరించును. గ్రాహి (అగ్నిని దీపింపజేసి ద్రవమును శోషింపజేయునది). మలమూత్రముల బంధించునదియునగును,



—॥ ప్రసహమాంసార్కము. ॥—

శ్లో॥ కాకోగృధ్ర ఉలూకశ్చ చిత్తలశ్శశఘాతుకః ।
చాషోభాసశ్చ కుకురః ఇత్యాద్యాః ప్రసహాస్స్మృతాః ॥
ఏతత్సురా భస్మకరా తస్మాన్మేదస్వినోహితా ।

తా॥ కాకి, గ్రద్ద, గుడ్లగూబ, చిత్తలమనుపక్షి, శశఘాతుకము (కుందేటిని చంపు స్వభావముగల—డేగ), పాలపిట్ట, భాసము (గంపపులుగు అను పక్షి), కుకురము (కోడిజాతిలో నొకవిధమగు పక్షి) ఇవి మొదలగు పక్షులు ప్రసహములు (బలవంతముగ నాహారపదార్థముల దీసి తినునవి). వీనిమాంసమునుండి తీయబడిన యర్కము భస్మకరము (భుజింపబడిన యాహారపదార్థముల జీర్ణింపజేసి రక్తమాంసాది ధాతువులగూడ జీర్ణింపజేయునట్టుల జఠరాగ్నిని వృద్ధినొందించునది) కావున మేదోవృద్ధిచే శరీరము మిక్కిలి స్థూలముగనున్న వారికి హితకరమై యుండును.

—॥ గ్రామ్యజంతు మాంసార్కము. ॥—

శ్లో॥ కాలేయచ్ఛాగగోమేషా హయాద్యాః గ్రామ్యసంజ్ఞికాః॥
దీపనోవాతహృన్నేత్ర్యో బృంహణోబలవర్ధనః ।

తా॥ కుక్క, మేక, ఆవు, పొట్టేలు, గుఱ్ఱము ఇవి మున్నగు మృగములు గ్రామ్యములు (గ్రామములయందు సంచరించునవి). వీని మాంసముచేనైన యర్కము జఠరాగ్నిని దీపింపజేయునదియు, వాతహరంబును, కన్నులకు హితకరంబును, బలకరంబును, శరీరమున బలమును వృద్ధినొందించునదియునగును.

—॥ కూలచరమృగ మాంసార్కము. ॥—

శ్లో॥ లులాయగణ్డవారాహచమరీవారణాదయః ॥ ౮౮॥
కూలేచరా ఏతదర్కో వృష్యశ్శ్లేష్మవివర్ధనః ।

తా॥ ఎనుబోతు, ఖడ్గమృగము, పంది, చమరీమృగము, ఏనుగు, ఇవిలోనగు జంతువులు కూలచరములు (నీటియొడ్డున సంచరించునవి), వీని మాంసముచేనైన యర్కము వృష్యంబును, కఫమును వృద్ధినొందించునదియు నగును.

—॥ ప్లవమాంసార్కము. ॥—

శ్లో॥ హంససారసకాకాక్షచక్రక్రౌఞ్చశరారికాః ।
నన్దీముఖస్సకాదమ్బః బలాకాద్యాః ప్లవాస్స్మృతాః।
ఏతన్మద్యం శుక్రకరం బల్యం స్నిగ్ధం త్రిదోషనుత్ ॥ ౮౯॥ ౯౦॥

తా॥ హంస, బెగ్గురుపక్షి, కాకాక్షము (కాకికన్నులవంటి కన్నులు గల పక్షివిశేషము), చక్రవాకము, కొంగ, ఆడేలు, నందీముఖమను పక్షి విశేషము, కాదంబము (ధూమ్రవర్ణముగల ముక్కును, కాళ్లును, రెక్కలును గలహంస), తెల్ల కొక్కెర, ఇవి మున్నగు పక్షులు ప్లవములు (నీటిపై తేలియాడునవి), వీనిమాంసముచే సిద్ధముచేయబడిన మద్యము శుక్రమును కల్గించునదియు, బలకరంబును, స్నిగ్ధంబును, త్రిదోషహారంబు నగును.

—॥ కోశస్థజంతు మాంసార్కము. ॥—

శ్లో॥ శఙ్ఖశఙ్ఖనఖాశ్చాపి శుక్తిశమ్బూకకర్కటాః ।
ఏతేకోశస్థితాశ్చార్కో బృంహణో బలవర్ధనః ॥ ౯౧॥

తా॥ శంఖము, గుల్లలు, ముత్యపుచిప్పలు, కప్పచిప్పలు, కర్కాటములు ఈజంతువులు కోశస్థితములు(కోశముల లోపలనుండునవి). వీనిమాంసముచేసైనయర్కము శరీరపుష్టికరంబును, బలమును వృద్ధినొందించునదియునగును.

—॥ పాదిజంతు మాంసార్కము. ॥—

శ్లో॥ కుమ్భీరకూర్మనక్రాశ్చ గోధామకరశఙ్కవః ।
ఘణ్టికాశిశుమారశ్చ ఇత్యాద్యాః పాదినస్స్మృతాః॥
ఏతజ్జాతా సురా వాతహన్త్రీ స్నిగ్ధా విశేషతః ।

తా॥ కుంభీరము (కారుమొసలి), తాబేలు, మొసలి, నీటియుడుము, మకరము (చొరమీను), శంకు (నీటిపంది), ఘంటికయను జలజంతువు, శిశుమారము (తనపిల్లలను హింసించు స్వభావముగల మొసలి) ఇవి మొదలగు జలజంతువులు పాదులనబడును (కాళ్లుగలిగిన జలజంతువులు). వీని మాంసముచే సైన యర్కము (సుర) వాతహారంబును, స్నిగ్ధంబునగును.



—॥ మత్స్యార్కము. ॥—

శ్లో॥ మత్స్యో మీనో విసారశ్చ ఝషో వైసారిణోఽణ్డజః ॥
శకలీ పృథురోమాచ రోహితశ్చ సుదర్శనః ।
ఏతే మత్స్యా ఏతదర్కో రోచకో బలవర్ధనః ॥ ౯౪॥

తా॥ మత్స్యము (మాంసమును బొందుటకు మిగుల నుత్సహించునది), మీనము (జలమునుజల్లునట్టి కొరమీను), విసారము (జలమునందు శీఘ్రముగ సంచరించునది), ఝషము (చిన్న చేపలహింసించు మత్స్యవిశేషము), వైసారిణము (పలుదెరంగుల సంచరించునది), అండజము (గ్రుడ్డులోపుట్టునది), శకలి (కవచమునుబోలిన చర్మముచేగప్పబడియుండునది), పృథురోమము (ముఖమున నిడుదలైన రోమములుగల్గినది), రోహితము (ఎఱ్ఱనిరంగుగలచేప), సుదర్శనము అనునవి మత్స్యభేదములు. వీనిమాంసముచే సిద్ధమైన యర్కము రుచికరంబును, బలమును వృద్ధినొందించునదియునగును.

—॥ పురుషజాతి మత్స్యార్కగుణము. ॥—

శ్లో॥ నృమత్స్యార్కన్తు నిష్కాస్య నానాపుష్పైస్సువాసితైః ।
యస్సేవయే న్మాసమేకం వలీపలిత నాశనః॥ ౯౫॥

తా॥ పై జెప్పబడిన మత్స్యములలో పురుషజాతి మత్స్యములనుండి యర్కమును వెడలించి కమలములు మున్నగు పుష్పములచే జక్కగ పరిమళింపజేసి యొకమాసమువరకు సేవించినచో వలీపలితములు (శరీరము ముడిమిచే ముడతలువడుట, వెండ్రుకలు నెరయుట) కలుగక కల్గియున్నను నశించి మిక్కిలి బలముకల్గియుండును.

—॥ మనుష్యమాంసార్కము. ॥—

శ్లో॥ మనుష్యమాంస జార్కన్తు మాసషట్కంతు సేవయేత్ ।
నక్రామతే శరీరస్య సర్పాదికవిషం క్వచిత్ ॥ ౯౬॥

తా॥ మనుష్యమాంసమునుండి సిద్ధమైన యర్కమును ఆరుమాసముల దనుక సేవించినచో వానిశరీరమున నొకప్పుడును సర్పాదులచేనగు విషము సంక్రమించకుండును.

—⟅ అండార్కము. ⟆—

శ్లో॥ త్వచైలా మరిచంచన్ద్రో లవఙ్గం జాతిపత్రకమ్ ।
దత్వాఽణ్డానా ముపరితో ఘృతంవింశతి భాగికమ్॥ ౯౭॥
అణ్డార్కోఽయంస్వగుణకృ ద్వృష్యోవాతఘ్నశుక్రలః ।

తా॥ పక్షులుమొదలగువాని గ్రుడ్డుల నొకపాత్రలోనునిచి దానిమీద లవంగపుపట్ట, ఏలకులు, మిరియాలు, పచ్చకప్పురము, లవంగములు, జాజిపత్రి, వీనిచూర్ణమునునిచి ఇరువదియవపాలు నేతినిబోసి యర్కమును దీయనగును. అట్టియర్కము ఏగ్రుడ్లనుండి తీయబడినదియో వానివానికి జెప్పియుండు గుణములు గల్గియుండును. మఱియు నీయర్కమును సేవించుటవలన వీర్య పటుత్వంబును, శుక్రవృద్ధియుగల్గును. వాతరోగములన్నియు నశించును.

—⟅ ఆయా ఋతువులయందు సేవించదగు అర్కములు. ⟆—

శ్లో॥ నిమ్బామ్రమాఽఙ్కురసమ్భూతో వసన్తేగ్రీష్మకేపునః॥ ౯౮॥
సేవన్తి శతపత్రీజో వర్షాయాం త్రిఫలాభవః ।
పారిజాతక కాశ్మర్య జాతోఽర్కః శరదిస్మృతః॥ ౯౯॥
యవానీ గుల దావర్యో హేమన్తే శిశిరేపునః ।
యవానీచైవ సేవేత తస్యరోగ భయంకుతః॥ ౧౦౦॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య విరచితార్కప్రకాశే
చతుర్థశతకం సమ్పూర్ణమ్.

---



తా॥ వసంత ఋతువునందు వేపచిగుళ్లచేతను మామిడిచిగుళ్లచేతను చేయబడిన యర్కంబును, గ్రీష్మఋతువునందు చేమంతిచేతను తామరపువ్వుల చేతను సిద్ధముచేయబడిన యర్కంబును, వర్షర్తువునందు త్రిఫలార్కంబును, శరదృతువునందు పారిజాతముచేతను, నేలగుమ్మడిచేతను సిద్ధముచేయబడిన యర్కంబును, హేమంతఋతువున ఓమముచేతను, గులదావరియను నోషధి చేతను సిద్ధమైన యర్కంబును, శిశిరఋతువునందు ఓమముయొక్క అర్కమును సేవించినచో నెవ్విధమైన రోగంబును వానిని బాధించనేరదు. గాన పైజెప్పినరీతిగ నాయాఋతువులయందు ఆయాయర్కముల సేవించుట ముఖ్య కర్తవ్యంబని భావము.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీ శ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రీ చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్ర తాత్పర్యము
సమాప్తము.

## పంచమశతకమ్.

——:o:——

ఆయాద్రవ్యముల యర్కములయొక్క గుణముల వివరించిన వెనుక ఆయారోగముల ననుసరించి రోగముల నివారించు యర్కముల నీశతకమున జెప్పుచున్నాడు.

### —॥ జ్వరస్తంభనార్కము. ॥—

శ్లో॥ జ్వరాగమన వేళాయాం ఘృతార్కం మరిచాన్వితమ్।
పలద్వయం పిబేద్యస్తు తజ్జ్వరస్తమ్భనం భవేత్॥ ౧॥

తా॥ జ్వరము సంప్రాప్తించుటకు మున్ను ఘృతార్కమున మిరియాల పొడినిజేర్చి సేవించినచో జ్వరమురాకుండ కట్టుబడినిలుచును.

### —॥ శీతజ్వరమున కర్కయోగము. ॥—

శ్లో॥ ఏకవింశతి వారంహి కదళ్యర్కేణ భావితమ్ ।
చూర్ణంతాలం గుఞ్జమితి దానాచ్ఛీత జ్వరంహరేత్ ॥ ౨॥

తా॥ సున్నమును,శుద్ధిజేసిన తాళకమును అరటిచేనైన యర్కమునందు ఇరువదియొకమారు భావనజేసి యాచూర్ణమును గుంజాప్రమాణము సేవించినచో శీతజ్వరము (చలిజ్వరము) నివర్తించును.

### —॥ క్షయమునకు మెంతుల యర్కము. ॥—

శ్లో॥ మేథీభవ్రోఽర్కస్తులసీ కాలపాక లవఙ్గకైః।
భూనిమ్బేనాఽర్క ఉత్పన్నో నిర్వాపో మార్తికఃక్షయే॥

తా॥ మెంతులచేనైన యర్కమునందైనను నేలవేమువలన జనించిన యర్కమునందైనను తులసి, మానిపసుపు, లవంగములు ఈమూటిని చూర్ణముజేసి కలిపి సేవించినచో క్షయరోగము నివర్తించును,



### —॥ జ్వరమునకు ప్రవాళార్కము. ॥—

శ్లో॥ మారితస్య ప్రవాళస్య హ్యర్కోఽతి జ్వరనాశనః ।

తా॥ పవడపుభస్మముచేనైన యర్కము సేవించినయెడ ప్రబలమైన జ్వరమునుగూడ హరించును.

### —॥ విషమజ్వరములకు సుర. ॥—

శ్లో॥ సురా జీర్ణగుడాఽజాజ్యం నిహన్తి విషమజ్వరాన్॥ ౪॥

తా॥ మద్యమునందు ప్రాతబెల్లమును ప్రాతమేకనేతినికలిపి సేవించినయెడల చాతుర్థికమమున్నగు విషమజ్వరముల హరించును.

### —॥ సన్నిపాతజ్వరమునకు దశమూలార్కము. ॥—

శ్లో॥ అర్కస్తు దశమూలానాం లవఙ్గ మరిచాన్వితః।
సన్నిపాతం హరేచ్ఛీఘ్రం చపలాయాశ్చ సేవనాత్॥ ౫॥

తా॥ దశమూలార్కమునందు లవంగములను, మిరియాలను చూర్ణముజేసి కలిపి సేవించినను, పిప్పళ్లచేనైన యర్కమును సేవించినను సన్నిపాత జ్వరము హరించును.

### —॥ ఆమాతిసారమునకు శృంగబేరాద్యర్కము. ॥—

శ్లో॥ శృఙ్గబేరం నాగరంచ మాసమేరణ్డజేద్రవే ।
తేభ్యోఽయం నిర్గతార్కస్తు హరేదామాతిసారకమ్ ॥

తా॥ అల్లమును శొంఠిని సమభాగములుగ జేర్చి ఆముదపాకురసమున కొంతకాలమునానబెట్టి యందుండి తీయబడిన యర్కము ఆమాతిసారమును హరించును.

### —॥ పక్వాతిసారములకు ధాతక్యాద్యర్కము. ॥—

శ్లో॥ ధాతక్యామ్రాస్థి బిల్వాని లోధ్రేన్ద్రియవతోయదాన్ ।
విహాయ మాహిషే తక్రే తదర్కః పక్వసారహా ॥ ౭॥

తా॥ ఆరెపువ్వులు, మామిడిముట్టెలోని పప్పు, మారేడుకాయలు, లొద్దుగు, కొడిసెపాలవిత్తులు, తుంగగడ్డలు వీని నన్నింటిని ఎనపమజ్జిగలో కొన్ని దినములు నానబెట్టి యందుండి యర్కమునుదీసి సేవించిన పక్వాతి సారములు హరించును.

—॥ రక్తాతిసారములకు వత్సకాద్యర్కము. ॥—

శ్లో॥ వత్సత్వగ్దాడిమత్వగ్భ్యాం సాధితో మధునాన్వితః ।
దధిభక్తాశనం కార్యం రక్తాతీసారనాశనః ॥ ౮॥

తా॥ కొడిసెపాలపట్ట, దానిమ్మబెరడు ఈ రెంటినుండి తీయబడిన యర్కమున తేనెకలిపి సేవించి పెరుగన్నము భుజించిన రక్తాతిసారములు నివర్తించును.

—॥ ప్రవాహికకు ధాతక్యాద్యర్కము. ॥—

శ్లో॥ ధాతకీ బదరీపత్ర కపిత్థరస మాక్షికమ్ ।
లోధ్రిం దధిప్లుతంచార్కః ప్రవాహీ నాశనః పరః ॥ ౯॥

తా॥ ఆరెపువ్వు, రేగాకు, వెలగబంక, తేనె, లొద్దుగు వీని నన్నిటిని పెరుగులోకలిపి తీయబడిన యర్కము ప్రవాహికయను వ్యాధిని హరించును.

—॥ సంగ్రహణికి ముద్గార్కము. ॥—

శ్లో॥ తక్రనిర్వాపితా ముద్గాః తదర్కో ధాన్యజీరకైః ।
సైన్ధవేన సమాయుక్తో హన్యాత్సఙ్గ్రిహణీగదమ్ ॥ ౧౦॥

తా॥ పెసలను మజ్జిగలో భావనజేసి యర్కమునుదీసి అందు ధనియాలు, జీలకర్ర, సైంధవలవణము వీనిని చూర్ణముజేసి కలిపి సేవించిన సంగ్రహణియను రోగము నివర్తించును.

—॥ అర్శోవ్యాధికి యర్కము. ॥—

శ్లో॥ ఏకవింశతివారాణి గేరుచూర్ణం విభావితమ్ ।
ఛిక్కన్యర్కేణ తద్ధన్యాదర్శాంసి తత్ప్రిపాయినః॥ ౧౧॥



తా॥ గైరికమును చూర్ణముజేసి నఖఛిక్కన్యర్కమునందు ఇరువది యొకమారు భావనజేసి యాయర్కమును సేవించినచో నర్శోవ్యాధులు నివర్తించును.

—॥ చర్మకీలములకు బంధనవిశేషము. ॥—

శ్లో॥ తీక్ష్ణదుగ్ధార్కేణ భావ్యం శఙ్ఖద్రావేణ సర్వశః ।
సూత్రం తేన దృఢంబద్ధాః చర్మకీలాః పతన్తితే॥ ౧౨॥

తా॥ తీక్ష్ణదుగ్ధము(కొంకణదేశమున యావనాలమని ప్రసిద్ధమగు వృక్ష విశేషము) యొక్క అర్కమునను శంఖద్రావకమునందును పలుమారు దారమును భావనజేసి యాదారముచేత చర్మకీలములను (గుదాంకురములను) గట్టిగ కట్టినచో నవియూడిపోవును.

—॥ సర్వగ్రహవిమోచన ధూపము. ॥—

శ్లో॥ పూతీ దశాఙ్గీ సిద్ధార్థ వచా భల్లాత దీప్యకైః।
సకుష్ఠైః స్సఘృతైర్ధూపః సర్వగ్రహ విమోక్షణః॥ ౧౩॥

తా॥ గుగ్గిలము, దశాంగధూపద్రవ్యములు, తెల్లావాలు, వస, జీడిగింజలు, ఓమము, చెంగల్వకోష్టు వీనినన్నింటిని చూర్ణముజేసి నేతితోకలిపి ధూపమువేసిన సకలగ్రహంబులును నివర్తించును.

—॥ సర్వగ్రహవిమోచనకు మరియొక ధూపము. ॥—

శ్లో॥ గ్రహభూతపిశాచాద్యాః పూతనా మాతృకా దయః ।
ధూపేనానేన సర్వేఽపి నస్పృశన్తిహ బాలకమ్॥ ౧౪॥
కజ్కరః కోణకశ్చైవ సకోణ కఠినస్తథా ।
ఏతేషాంనో భయంభూయాత్ యదిధూపః ప్రధూపితః॥
ఫేణీయేణీచ సంయుక్తా కుక్కురా రక్తసారికా।
ప్రభూతా స్వరితారాత్రీ నస్పృశన్తి ఇమాశ్శిశుమ్॥౧౫॥

జీవన్తితే వర్షశతం ధూపస్యాస్య ప్రభావతః ।
ఇమాంవిద్యాం నయచ్ఛన్తి తేనరా బ్రహ్మఘాతినః॥౧౭॥

తా॥ పైజెప్పిన ధూపముచేత గ్రహములు, భూతములు, పిశాచములు, మున్నగునవియు; పూతన, మాతృక మున్నగు గ్రహంబులును బాలుల బాధింపకుండును.

మఱియు కంకరము, కోణకము, సకోణము, కఠినము అను నీ గ్రహములుగూడ నీధూపము నుపయోగించుటచే నివర్తించును. వేణి, యేణి, సంయుక్త, శుష్కార, రక్తసారిక, ప్రభూత, స్వరిత, రాత్రి అను నీ బాలగ్రహములుగూడ నీధూపముచేత బాలుర బాధించకుండు. బాలులు ఈధూపము యొక్క ప్రభావముచేత నూరుసంవత్సరములు సుఖముగ జీవించియుందురు. ఈ యోగమును బాధనొందువారి కొసంగకుండు మనుజుడు బ్రహ్మఘాతుకుడగును. కావున నెల్లవారికి నీధూపము నుపయోగించువిధము నెరిగింపందగును.

—॥ అగ్నిమాంద్యమునకు శుంఠ్యాదివారుణి. ॥—

శ్లో॥ శుణ్ఠీ పథ్యా దాడిమత్వక్ సగుడా వారుణీకృతా।
శోషణీ సా ద్విపలికా ప్రోక్తా మన్దాగ్నినాశనీ॥ ౧౮॥

తా॥ శుంఠి, కరకకాయలు, దానిమ్మబరడు వీనిని బెల్లముతో గలిపి వారుణియను మద్యమును జేసి రెండుపలములు సేవించిన అగ్నిమాంద్యము నశించును. ఇయ్యది రసాది ధాతువులను శోషింపజేయును.

—॥ విసూచికి పంచకోలాద్యర్కము. ॥—

శ్లో॥ పఞ్చకోలం శివా జాతీ మరిచంచామ్ల భావితమ్
తదర్కో హరతిక్షిప్రం దుర్నివారాం విసూచికామ్॥౧౯॥

తా॥ పంచకోలము, పిప్పళ్లు, పిప్పలిదుంప, చవ్యము, చిత్రమూలము, శుంఠి, కరకకాయలు, జాజికాయ, మిరియాలు వీనిని అమ్లవర్గమునజెప్పిన



ద్రవ్యముల రసమునందు భావనజేసి యర్కముదీసి సేవించిన అసాధ్యమైన విసూచిక (కలరా)యు నతిశీఘ్రముగ నివర్తించును.

—॥ అజీర్ణమునకు యవాన్యర్కము. ॥—

శ్లో॥ యవాన్యర్కో ఽమ్లయుక్తస్తు యదమ్లాభ్యాంవిలోడితః ।
గన్ధపాషాణ ధూపేన వాసితో ఽజీర్ణనాశనః॥ ౨౦॥

తా॥ ఓమమును అమ్లరసమునజేర్చి యర్కమునుదీసి గంధక ధూపముచే వాసనగల్గించి ఆయర్కమును పెరుగుపై తేటనీటినైనను నిమ్మకాయల రసమునైనను కలిపి సేవించిన నజీర్ణవ్యాధులు నశించును.

—॥ విషమాగ్నికి శుంఠ్యాద్యర్కము. ॥—

శ్లో॥ శుణ్ఠీకులిఞ్జనం చామ్ల భావితం తస్యచార్కతః ।
పటుయుక్తా ద్ధరేచ్ఛీఘ్రం విషమాగ్నిం నసంశయః॥ ౨౧॥

తా॥ శుంఠి, కులింజనముద్రవ్యవిశేషము, ఈరెండిటిని అమ్లరసమున భావనజేసి యర్కమునుదీసి యందు లవణమును జేర్చి సేవించిన విషమాగ్నిని శీఘ్రముగ హరించును.

—॥ భస్మకాగ్నికి అర్కప్రయోగము. ॥—

శ్లో॥ దుగ్ధందధి ఘృతంమూత్రం పలలంమహిషోద్భవమ్ ।
భుక్తేతదర్కం భుఞ్జీత గుర్వన్నే భస్మకాగ్నిహృత్॥ ౨౨॥

తా॥ గేదెలయొక్క పాలు, పెరుగు, నెయ్యి, మూత్రము, మాంసము వీనివేనైన యర్కమును గురుపదార్థములతో గూడిన యన్నమును భుజించిన పిదప సేవించినచో భస్మకాగ్ని శమించును.

—॥ జంతువులు నశించుటకు యవాన్యాద్యర్కము. ॥—

శ్లో॥ ఖురాసానీ యవానీచ కుబేరాక్షో విడఙ్గకమ్ ।
వ్యోషశ్చైభిఃకృతోహ్యర్కో వాగ్నిమన్థస్యజన్తుహృత్॥

తా॥ ఖురాసానియోమము, ఓమము, కలిగొట్టువిత్తనములు, వాయువిడంగములు, త్రికటుకములు వీనియర్కముసైనను, కూరనెల్లి యర్కముసైనను సేవించినచో కడుపులో బుట్టిన జంతువులు నశించును.

—॥ పేలకు అర్కము. ॥—

శ్లో॥ రసేన్ద్రేణ సమాయుక్త శ్చార్కో దత్తూరపత్రజః ।
నాగవల్లీ భవ్రోవాపి యూకాలిక్షావినాశనః॥ ౨౪॥

తా॥ ఉమ్మెత్తాకులచేసైన యర్కమునందైనను, తమలపాకులచేసైన యర్కమునందైనను పాదరసమును చేరునట్లు కలిపి వెండ్రుకలకు బూసినచో ఈళ్లును పేలును నశించును.

—॥ నల్లులు మొదలగువానిని నశింపజేయుట కర్కము. ॥—

శ్లో॥ ఖట్వాయాంచ గృహేవాపి హరితాళార్క లేపనాత్ ।
మత్కుణా దంశకాస్సర్పాః మశకాయాన్తి తత్క్షణాత్॥

తా॥ హరిదళమునుండి యర్కముదీసి మంచమునందును, ఇంటియందును పూసినయెడ నల్లులును, అడవియీగలును, సర్పములును, దోమలును నశించును.

—॥ క్రిములకు పలాశబీజార్కము. ॥—

శ్లో॥ తక్రేదత్వా పలాశస్య బీజాన్యర్కం సమాదిశేత్ ।
తదర్కపానా త్కఫహృత్ క్రిమీణాం నాశనంభవేత్॥

తా॥ మోదుగగింజలను మజ్జిగలోనానబెట్టి యందుండి యర్కమును దీసి సేవించిన కఫము హరించును. క్రిములునశించును.

—॥ రక్తమందలి క్రిములకు గంధకార్కము. ॥—

శ్లో॥ రుధిరస్థేషు క్రిమిషు గన్ధకార్కం పిబేత్తుయః ।
రాత్రౌచ జాగరంకుర్యా ద్రక్తక్రిమి నివృత్తయే॥ ౨౭॥



తా॥ గంధకార్కమును పానముజేసి రాత్రియందు నిదురబోక జాగరముజేసిన రక్తమునజనించిన క్రిములు నశించును.

—॥ పాండురోగములకు లోహచూర్ణార్కము. ॥—

శ్లో॥ లోహచూర్ణం చాథ లోహకిట్టచూర్ణం పృథక్పృథక్ ।
ఫలత్రికార్క వ్యోషార్క భావితం పాణ్డునాశకమ్॥ ౨౮॥

తా॥ లోహచూర్ణము (ఇనుపరాపొడి) ను, ఇనుపచిట్టెముయొక్క చూర్ణమును త్రిఫలార్కమునందును త్రికటుకార్కమునందును వేర్వేరుగ భావనజేసి సేవించిన పాండురోగములు నశించును.

—॥ కామలారోగమునకు త్రిఫలాద్యర్కములు. ॥—

శ్లో॥ త్రిఫలార్కోగుడూచ్యర్కో దార్వ్యర్కోవాసమాక్షికః।
అద్యాత్ప్రాతః కామలార్తో ద్రోణపుష్పీ రసాఞ్జనాత్॥

తా॥ త్రిఫలార్కమునైనను, తిప్పతీగవలనజనించిన యర్కమునైనను, మ్రానిపసుపుచేసైన యర్కమునైనను తేనెతోకలిపి ప్రాతఃకాలమున సేవించి పెద్దతుమ్మిపువ్వుల యర్కమును కన్నులకంజనంబిడిన కామలారోగములు హరించును.

—॥ మృద్భక్షణముచేజనించిన పాండువునకు హరీతక్యాద్యర్కము. ॥—

శ్లో॥ హరీతకీ గుడూచీచ పర్యాయాత్తక్ర భావితౌ ।
తదర్కో నాశయత్యేవ పాణ్డుం మృద్భక్షణోద్భవమ్॥ ౩౦॥

తా॥ కరకకాయలను తిప్పతీగను మజ్జిగయందు పలుమారు భావనజేసి యర్కమునుదీసి సేవించినయెడ మన్నుదినుటచేగల్గిన పాండువునశించును.

—॥ కుంభకామలారోగమునకు శిలాజత్వర్కము. ॥—

శ్లో॥ గోమూత్రే భావయేద్ధీమాన్ పర్యాయేణ శిలాజతు ।
నిష్కాసిత స్తదర్కస్తు కుమ్భ కామలికాపహః॥ ౩౧॥

తా॥ శిలాజతువును గోమూత్రమునం దనేకపర్యాయములు భావనజేసి యందుండి యర్కమును వెడలించి సేవించిన కంభకామలారోగము హరించును.

—॥ హలీమకకు లోహచూర్ణాద్యర్కము. ॥—

శ్లో॥ లోహచూర్ణం ఘనార్కేణ భావయే చ్ఛతవారకమ్ ।
తత్పిబే త్తదిరార్కేణ హలీమక నికృన్తనమ్॥ ౩౨॥

తా॥ ఇనుపరాపొడిని తుంగగడ్డలచే సిద్ధమైన యర్కమున నూరు పర్యాయములు భావనజేసి చంద్రచేసైన యర్కమునకలిపి సేవించిన హలీమకమను వ్యాధి నివర్తించును.

—॥ రక్తపిత్తములకు ఆటరూషాద్యర్కము ॥—

శ్లో॥ ఆటరూషక మృద్వీకా పథ్యార్కశ్చ సశర్కరః ।
వృషార్కోవా సమధుకో రక్తపిత్త నివారణః॥ ౩౩॥

తా॥ అడ్డసరము, ద్రాక్షపండు, కరకకాయలు వీనినుండి యర్కముసుదీసి యందు చక్కెరనుకలిపియైనను, అడ్డసరముమాత్రమునుండి దీయబడిన యర్కమున తేనెకలిపియైనను సేవించిన రక్తపిత్తము నివర్తించును,

—॥ రక్తపిత్తములకు లోధ్రాద్యర్కము. ॥—

శ్లో॥ లోధ్రప్రియఙ్గు మృద్వీకా చన్దనార్కో రసాన్వితః ।
వాసాయాః క్షౌద్రసంయుక్తో హ్యర్కోవై రక్తపిత్తహృత్॥

తా॥ లొద్దుగ, ప్రేంకణము, ద్రాక్షపండు, చందనము వీనియర్కమున మాంసరసమునుకలిపి సేవించినను, అడ్డసరముయొక్క అర్కమున తేనె కలిపి సేవించినను రక్తపిత్తము నివర్తించును.

—॥ నాసారోగమునకు అర్కయోగములు. ॥—

శ్లో॥ అరోకదాడిమ పుష్పోద్ధః మృద్వీకా సమ్భవోఽపివా



పానాన్న స్యాద్ధ రేన్నాసా రక్తమాత్రమాస్థితోఽథవా॥ ౩౫॥

తా॥ దానిమ్మపువ్వుల యర్కముసైనను, ద్రాక్షవలనసైన యర్కముసైనను, మామిడిముట్టెనుండి దీయబడిన యర్కముసైనను పానముజేసినను, నస్యముజేసినను ముక్కునుండి రక్తముకారుట నివర్తించును,

—॥ అమ్లపిత్తమున కమృతాద్యర్కము. ॥—

శ్లో॥ ఛిన్నోద్భవా నిమ్బపత్ర పటోలదళ సమ్భవః ।
అర్కః క్షౌద్రాన్వితో హన్యాత్ అమ్లపిత్తం సుదారుణం॥

తా॥ తిప్పతీగె, వేపాకు, చేదుపొట్లాకు వీనినుండి జనించిన యర్కమున తేనెకలిపి సేవించిన మిగులక్రూరమైన యమ్లపిత్తమును నివర్తించును.

—॥ కంఠదాహమునకు ద్రాక్షాద్యర్కము. ॥—

శ్లో॥ ద్రాక్షాయాః పిప్పలీనాఞ్చ అర్కశ్చ సితయా యుతః ।
మధునా కణ్ఠదాహఘ్నః పిత్తశ్లేష్మ హరఃపరః॥ ౩౭॥

తా॥ ద్రాక్షపండును పిప్పళ్లను జేర్చి యర్కమునుదీసి యందుచక్కెరసైనను తేనెసైననుకలిపి సేవించినచో కంఠదాహము (కుత్తుకయందు కల్గుమంట) ను హరించును. ఇయ్యది పిత్తకఫములను విశేషముగ హరించును.

—॥ క్షయనాశక సితోపలాద్యర్కము. ॥—

శ్లో॥ ఊర్ధ్వమూర్ధ్వం ద్విగుణితా స్త్వగేలా పిప్పలీ తుగాః ।
సితోపలార్కః సక్షౌద్రః సఘృతో రాజయక్ష్మనుత్॥

తా॥ దాల్చిన్ని, ఏలకులు, పిప్పళ్లు, తవాక్షీరి, కల్కండ, ఈయైదింటిని ఒకదానికన్నొకటి ద్విగుణముగ (అనగా—ఒకభాగము దాల్చిన్ని, రెండు భాగములు ఏలకులు, నాల్గుభాగములు పిప్పళ్లు, ఎనిమిదిభాగములు తవాక్షీరి, పదునారుభాగములు కల్కండ) జేర్చి యర్కమునుదీసి యందు తేనెయు నెయ్యియు కలిపి సేవించిన రాజయక్ష్మ నివర్తించును.

—॥ క్షయనాశక అజమాంసాద్యర్కము. ॥—

శ్లో॥ అజస్య హృదయార్కస్తు తన్మాతు ర్దుగ్ధసాధితః ।
జీవనీయ కషాయన్తు పిబేచ్ఛోష క్షయప్రణుత్॥ ౩౯॥

తా॥ మేకయొక్క హృదయమాంసమును మేకపాలతోఁగూర్చి యర్కమునుదీసి సేవించినను, జీవనీయగణ ద్రవ్యముల కషాయమును సేవించినను క్షయరోగము నివర్తించును.

—॥ అధ్వశోషనాశక చందనాద్యర్కము. ॥—

శ్లో॥ చన్దనో శీరసేవన్తీ శతపత్ర్యబ్జసమ్భవః ।
అర్కోహారే దధ్వశోషం దివాసుప్తస్య వేగతః॥ ౪౦॥

తా॥ చందనము, వట్టివేళ్లు, చేమంతిపువ్వులు, గులాబిపువ్వులు, తుంగగడ్డలు వీనివలన జనించినయర్కమును పానముజేసిన వేగముగ త్రోవనడచుటచే జనించిన క్షయంబును, పగటియందు నిదురించుటచే గల్గిన రోగంబును నివర్తించును.

—॥ వ్రణశోషలకు కటుత్రయార్కము. ॥—

శ్లో॥ దుగ్ధసంస్థాపితకటుత్రయా దర్కం సమాహరేత్ ।
ససితం వ్రణశోషఘ్నం యూష మాంసరసాశినః॥ ౪౧॥

తా॥ కటుత్రయమును పాలలోనానబెట్టి యర్కమునుదీసి యందు చక్కెరకలిపి సేవించుచు పెసలుమున్నగువాని కట్టునైనను మాంసరసమునైన నాహారముగజేసిన వ్రణములచే జనించిన వాపులు నివర్తించును.

—॥ ఉరఃక్షతమునకు బలాద్యర్కము. ॥—

శ్లో॥ బలా శ్వగన్ధా గమ్భారీ బహుపత్రీ పునర్నవా ।
దుగ్ధనిర్వాపితశ్చార్క ఉరఃక్షత నివారణః॥ ౪౨॥



తా॥ చిట్టాముట్టి, పెన్నేరుగడ్డ, నేలగుమ్మడి, సదాప, గలిజేరు వీనిని పాలలో నూరబెట్టి యర్కమును దీసి సేవించిన ఉరఃక్షత రోగము నివర్తించును.

—॥ క్రూరకఫనాశక ధూర్తబీజాద్యర్కము. ॥—

శ్లో॥ ధూర్తబీజ త్రికటుక యవాన్యర్క విభావితమ్ ।
లవణం శతవారం తత్కఫం హన్యాత్సుదారుణమ్॥ ౪౩॥

తా॥ ఉమ్మెత్తగింజలు, త్రికటుకములు, ఓమము వీనినుండి యర్కమునుదీసి ఆయర్కమునందు సైంధవలవణమును నూరుమార్లు భావనజేసి సేవించినచో మిగుల క్రూరమగు కఫమును హరించును.

—॥ కాసక్షయాదులకు కంటకార్యాద్యర్కము. ॥—

శ్లో॥ కణ్టకారీజటార్కస్తు సవృషస్య స్సర్వకాసహా ।
కకుభస్యత్వచ శ్చూర్ణం వాసార్కేణ విభావితమ్॥ ౪౪॥
సితోపలాఘృతమధుసంయుక్తం క్షయకాసహృత్ ।

తా॥ వాకుడువేళ్లనుండి తీయబడిన యర్కమును సేవించిన నానావిధములగు కాసములను హరించును. మద్దిచెట్టు పైపట్టను చూర్ణముజేసి అడ్డసరముయొక్క అర్కమున భావనజేసి అందు కల్కండపొడిని నేతిని తేనెను కలిపి సేవించినచో క్షయము కాసము నివర్తించును.

—॥ శుష్కకాసమునకు కంటకార్యాద్యర్కము. ॥—

శ్లో॥ కణ్టకారీయుగం ద్రాక్షా వాసాకచ్చూర నాగరైః॥ ౪౫॥
పిప్పలీఖస్ఖసోరర్క శ్శర్కరా మధుసంయుతః ।
శుష్కకాస హరశ్చైష మహాదేవేన భాషితః॥ ౪౬॥

తా॥ వాకుడు, ములక, ద్రాక్షపండు, అడ్డసరము, గంట్లకచోరము, శొంఠి, పిప్పళ్లు, గసగసాలు వీనియర్కమున చక్కెరను తేనెనుకలిపి సేవించిన శుష్కకాసము హరించును.

—॥ శ్వాసకు కూష్మాండకార్కము. ॥—

శ్లో॥ కూశ్మాణ్డకశిఫార్కస్తు కోష్ణశ్శ్వాసం క్షణాద్ధరేత్ ।

తా॥ పెద్దగుమ్మడివేరునుండి తీయబడిన యర్కమును కొంచెము వెచ్చగనున్నపుడు సేవించినచో శ్వాసరోగమును క్షణకాలములోనివర్తించును.

—॥ శ్వాసరోగమున కార్ద్రికార్కము. ॥—

శ్లో॥ ఆర్ద్రికార్కో మాక్షికేణ యుక్తశ్శ్వాస నివారణః॥ ౪౭॥

తా॥ అల్లముయొక్క అర్కమున తేనెకలిపి సేవించిన శ్వాసము నివర్తించును.

—॥ హిక్క (వెక్కిళ్ళ) కు శుంఠ్యర్కము. ॥—

శ్లో॥ క్లిన్నాదుగ్ధేన యాశుంఠీ తదర్కస్తు క్షణాద్ధరేత్ ।
గుడద్రవేణవా సిద్ధో హన్త్యాధిక్కాం న సంశయః॥ ౪౮॥

తా॥ శొంఠిని పాలలోనైనను బెల్లపు పానకములోనైనను నానబెట్టి యర్కముదీసి సేవించినచో వెక్కిళ్లు శీఘ్రముగ హరించును.

—॥ స్వరభేదమునకు పంచకోలార్కము. ॥—

శ్లో॥ అర్కోవా పఞ్చకోలానాం శృఙ్గబేర సమన్వితః ।
గోఘృతక్షౌద్రసంయుక్తః స్వరభేద వినాశకః॥ ౪౯॥

తా॥ పంచకోలములచేనైన యర్కమున అల్లపురసమును ఆవునేతిని తేనెనుకలిపి సేవించిన స్వరభేదమును హరించును.

—॥ స్వరభేదమునకు కులింజనార్కము. ॥—

శ్లో॥ నిమ్బూరసేన మధునా మరిచైరవధూలితమ్ ।
కులిఞ్జనార్కం పిబతి రాక్షసః కిన్నరాయతే॥ ౫౦॥



తా॥ కులింజనార్కమున గజనిమ్మపండ్లరసమును తేనెను కలిపి మిరియములచూర్ణమును జేర్చి సేవించినచో రాక్షసుడైనను కిన్నరునిబోలె శ్రావ్యమైన కంఠస్వరము కలవాడగును,

—॥ వాంతులకు అశ్వత్థాద్యర్కములు. ॥—

శ్లో॥ అశ్వత్థత్వగ్భవోవాపి కమలాక్షోద్భవస్తథా ।
మాక్షికావిట్సముత్థోవా దూర్వాజోవాహరేద్వమిమ్॥

తా॥ రావిపట్టచేనైన యర్కమునైనను, తామరపూసలచేనైన యర్కమునైనను, మైనమువలన జనించిన యర్కమునైనను, గరికవలన సిద్ధమైన యర్కమునైనను సేవించినచో వాంతులు శమించును.

—॥ అరోచకమునకు పిప్పలిమూలాద్యర్కము. ॥—

శ్లో॥ మూలం పత్రం యవానీచ తిన్త్రిడీరస సంయుతాః ।
సటినోహన్తి గణ్డూషా దర్కస్సర్వ మరోచకమ్॥ ౫౨॥

తా॥ పిప్పలిమూలము, ఆకుపత్రి, వాము వీనిని చింతపండు రసమున నూరనిచ్చిదీసిన యర్కముగాని అడవిమల్లపు అర్కముగాని గండూషము జేసిన అరోచకమును హరించును.

—॥ దప్పికి ముస్తాద్యర్కము. ॥—

శ్లో॥ ముస్తపర్పటకోదీచ్యధాన్యచన్దనవాలకైః ।
ఏతదర్కో హరేదాశు సర్వతృష్ణాం నసంశయః॥ ౫౩॥

తా॥ తుంగగడ్డలు, పర్పాటకము, ఓమము, ధనియాలు, చందనము, వట్టివేరు వీనినన్నింటి నొకటిగజేర్చి యర్కమునుదీసి సేవించినచో నానావిధములగు దప్పులను శమించును.

—॥ ముఖశోషమునకు ఆమలకాద్యర్కము. ॥—

శ్లో॥ ఆమలం కమలంకుష్ఠం లాజాశ్చ వటరోహకమ్ ।
అర్కీకృత్య మధుయుతం ముఖశోష నివారణమ్॥ ౫౪॥

తా॥ ఉసిరికకాయలు, తామరపూవులు, చెంగల్వకోష్టు, వరిపేలాలు, మజ్జిచిగుళ్లు వీనినన్నిటిని జేర్చి యర్కమునుదీసి తేనెకలిపి సేవించినచో ముఖశోషము (నోరెండుట) మానును.

—॥ క్షయలకు మధ్వాద్యర్కములు. ॥—

శ్లో॥ మధ్వర్కో౽థదుగ్ధార్కో౽ హింసేత్క్షయం క్షయోద్భవం ।
తృష్ణాంహరేచ్చ రక్తార్కః స్తూరఃక్షత సముద్భవామ్॥

తా॥ తేనెచేసైన యర్కంబును, పాలచేసిద్ధమైన యర్కంబును క్షయమును శమింపజేయును. రక్తముచేసైనయర్కము ఉరఃక్షతముచే జనించిన దప్పిని పోగొట్టును.

—॥ ఆమజాదితృష్ణలకు షడూషణాద్యర్కములు. ॥—

శ్లో॥ షడూషణవచాబిల్వజాతో౽ర్కస్త్వామ సమ్భవామ్ ।
మదనార్కస్సమాహన్యాత్ తృష్ణాంగుర్వన్న జాంవమేః॥

తా॥ షడూషణములు (పిప్పళ్లు, పిప్పలిమోడి, మిరియాలు, చవ్యము, చిత్రమూలము, శొంఠి), వస, మారేడు వీనినుండి తీయబడిన యర్కమును సేవించిన అజీర్ణముచేజనించిన దప్పి నివర్తించును. తుంగకాయలచే సిద్ధమైన యర్కమును సేవించినచో గురుపదార్థములను భుజించుటవలనను వమనమువలనను జనించిన దప్పిహరించును.

—॥ బలహీనతవలన గలుగుదప్పికి దుగ్ధార్కము. ॥—

శ్లో॥ దుగ్ధస్యార్కస్సితాయుక్తశ్శతపత్రీ సువాసితః ।
అతిరుగ్ణదుర్బలానాం దేయస్తృష్ణా నివృత్తయే॥ ౫౭॥

తా॥ బహుదినములనుండియు బలహీనులగు రోగులకు దప్పిజనించినచో పాలచేసిద్ధమైన యర్కమున చక్కెరకలిపి, తామరపువ్వులచే సువాసనగల్గించి సేవించినయెడల నట్టిదప్పి నిశ్శేషముగ నివర్తింమును.



—॥ మూర్ఛలకు కోలమజ్జాద్యర్కము. ॥—

శ్లో॥ కోలమజ్జోషణోశీరకేసరైః పుష్పవాసితైః ।
నిష్కాసితో౽ర్కస్ససితో మూర్ఛాంజయతిదుస్తరామ్॥

తా॥ రేగువిత్తనములపప్పు, పిప్పళ్లు, వట్టివేళ్లు ఈ ద్రవ్యములజేర్చి యర్కమునుదీసి పుష్పములచే పరిమళింపజేసి యందు చక్కెరకలిపి సేవించినచో కష్టసాధ్యమగు మూర్ఛనుగూడ హరించును.

—॥ ప్రజ్ఞగలుగుటకు మధూకసారాద్యర్కము. ॥—

శ్లో॥ మధూకసారసిన్ధూత్థవచోషణకణాస్సమాః ।
ఆసామర్కస్య నస్యంస్యాత్ శీఘ్రం సంజ్ఞాప్రబోధకృత్॥

తా॥ ఇప్పగింజలలోని పప్పును, సైంధలవణమును, వసను, మిరియములను, పిప్పళ్లను సమభాగములుగ జేర్చి యర్కమునుదీసి నస్యముజేసిన మూర్ఛావ్యాధియందు శీఘ్రముగ తెలివికలుగును.

—॥ విషమువలనగలుగు మూర్ఛలకు నిర్విష్యర్కము. ॥—

శ్లో॥ నిర్విష్యర్కో౽మత్స్యపిత్తాయుక్తో విషభవాం జయేత్ ।
ఆనందదం పిబేన్మద్యం సుగన్ధద్రవ్య వాసితమ్॥ ౬౦॥

తా॥ నిర్విషముయొక్క అర్కమున కటుకరోహిణిపొడిచేర్చి సేవించిన విషముచేకల్గిన మూర్ఛ నివర్తించును. మఱియు సుగంధద్రవ్యములచే పరిమళించు మద్యమును పానముజేసినచో మిక్కిలి సుఖముగనుండును.

—॥ ఆమ్లపిత్తమునకు దూలగొండి అర్కము. ॥—

శ్లో॥ పిబేద్దురాలభాజార్కం సఘృతంచామ్లశాన్తయే ।

తా॥ దూలగొండియొక్క అర్కమున నేతినికలిపి సేవించిన అమ్లపిత్తమునశించును.

—॥ తంద్రకు మిరియములయర్కము. ॥—

ఉష్ణాలార్కో౽గస్తిరసైః కృతోనశ్యేచ్చతన్ద్రికామ్॥ ౬౧॥

మిరియాల అర్కమునం దగసియాకు రసమునుకలిపి సేవించిన తంద్ర (కునికిపాటు) నివర్తించును.

—॥ నిద్రానివారణకు సైంధవాద్యర్కము. ॥—

శ్లో॥ సైన్ధవం శ్వేతమరిచం సర్షపః కుష్ఠమేవచ ।
వత్సమూత్రేణ జాతార్క స్స్యాన్నిద్రా నివారణః॥ ౬౨॥

తా॥ సైంధవలవణము, తెల్లమిరియాలు, ఆవాలు, చెంగల్వకోష్టు వీనిని ఆవుదూడల మూత్రమున జేర్చి యర్కమునుదీసి సేవించిన అకాలమునందుకల్గు నిద్ర నివర్తించును.

—॥ మద్యముచేకలుగు మత్తులకు ఖర్జూరాదిమద్యము. ॥—

శ్లో॥ మద్యం ఖర్జూరమృద్వీకా పరూషకరసైః కృతమ్ ।
సదాడిమరసైఃపీతం సర్వంమద్యాత్యయం జయేత్॥ ౬౩॥

తా॥ ఖర్జూరపుపండ్లు, ద్రాక్షపండ్లు, ఈతపండ్లు ఈమూటిరసముచే సిద్ధమైన మద్యమున దానిమ్మపండ్ల రసమునుకలిపి పానముజేసిన నానావిధములగు మదాత్యయములు నివర్తించును.

—॥ ఆరుకలమదమునకు కూష్మాండార్కము. ॥—

శ్లో॥ కూశ్మాణ్డార్కో గుడయుతః కోద్రవోత్థ మదాత్యయే ।

తా॥ పెద్దగుమ్మడికాయల యర్కమున బెల్లమునుకలిపి సేవించినచో ఆరుకలచేనైన మదాత్యయము నివర్తించును.

—॥ ఉమ్మెత్తగింజలచే కలుగు మదమునకు దుగ్ధార్కము. ॥—

దుగ్ధార్క స్సితయాయుక్తో ధూర్తజేతు మదాత్యయే॥



పాలచేనైన యర్కమును చక్కెరతో కలిపి సేవించినచో నుమ్మెత్తగింజలచేనైన మదాత్యయము నివర్తించును.

—॥ మూర్ఛాతిసారజన్య మదములకు జలార్కము ॥—

శ్లో॥ జలార్కః శ్శీతలోహన్తి చ్ఛర్దిమూర్ఛాతిసారజమ్ ।

తా॥ నీళ్లచేనైన యర్కము చల్లగజేసి సేవించిన వమనము వలనను మూర్ఛచేతను అతిసారముచేతను జనించిన మదాత్యయము నివర్తించును.

—॥ తాంబూలాదులచే గలుగు మదములకు చూర్ణాద్యర్కములు. ॥—

తామ్బూలోత్థంచచూర్ణార్క శ్శర్కరార్కస్తుపూగజమ్॥

తమలపాకులచేనైన మదాత్యయమును సున్నముచేగల్గిన యర్కంబును పోకలచేగల్గిన మదాత్యయమును చక్కెరచేనైన యర్కంబును హరించును.

—॥ జాతీఫలాదులచేగలుగు మదములకు శర్కరాద్యర్కములు. ॥—

శ్లో॥ జాతీఫలోత్థం పథ్యార్కో ఽమ్లజోభఙ్గా సముద్భవమ్ ।
శీతతోయా వగాహోత్థం శర్కరా దధిజార్కకః॥ ౬౬॥

తా॥ కరకకాయలయర్కము జాజికాయవలనగల్గిన మదాత్యయమును, చింతపండుమున్నగు నమ్లద్రవ్యములయర్కము బంగియాకుచేనైన మదాత్యయమును, చక్కెరవలనను పెరుగువలనను జనించిన యర్కము చల్లనినీళ్లయందు మునుగుటచేగల్గిన మదాత్యయమును హరించును.

—॥ తానికాయమొదలగువాని మదములకు శర్కరాద్యర్కములు. ॥—

శ్లో॥ అయమేవ విభీతోత్థం ఖస్ఖసోత్థం తదుద్భవః ।
నిమ్బార్క శ్చాహిఫేనోత్థం హరేత్పానాత్యయంప్రియే॥

తా॥ మఱియు పైజెప్పిన శర్కరార్కము తానికాయలచేనైన మదాత్యయమును హరించును. తానికాయలయర్కము గసగసాలచేనైన మదాత్యయమును, వేముచేనైనయర్కము అభినివలన జనించిన మదాత్యయమును, నివ

ర్తింపజేయును. ఇత్తెరంగున మదాత్యయములయం దర్కప్రయోగముల నెరుంగునది.

—॥ సర్వదాహములకు కోలామలకార్కము. ॥—

శ్లో॥ కోలామలకసంయుక్తం ధాన్యామ్లం సర్వదాహనుత్ ।
ఛాదయేత్తస్య సర్వాఙ్గం తదర్కార్ద్రేణ వాససా॥ ౬౮॥

తా॥ రేగుకాయలను ఉసిరికకాయలను కలిపి యర్కమును దీసి యందు పులిగంజిని కలిపి సేవించి యట్టియర్కమున గుడ్డనుతడిపి ఒడలిపై గప్పిన ఒడలియందుకల్గిన మంట నివర్తించును.

—॥ అర్ధాంగస్వేదమునకు వార్తాకార్కము. ॥—

శ్లో॥ సర్వాఙ్గార్ధాఙ్గకంస్వేదం వృన్తాక్యర్క ప్రలేపనాత్ ।
హస్తపాద భవంస్వేదం మర్దనాద్గచ్ఛతే భృశమ్॥ ౬౯॥

తా॥ వాకుడుచేసైన యర్కమును బూసినచో సర్వాంగమునందును అర్ధశరీరమునందును జనించినచెమట నివర్తించును. హస్తములయందును పాదములయందును చెమటకల్గినచో నచ్చోట పైజెప్పిన యర్కమును బూసి మర్దనముజేసిన నివర్తించును.

—॥ ఉన్మాదములకు శంఖపుష్ప్యాద్యర్కములు. ॥—

శ్లో॥ శఙ్ఖపుష్పీభవోవాపి కూశ్మాణ్డఫలసమ్భవః ।
మధుకుష్ఠాన్వితశ్చార్క స్సర్వోన్మాద వినాశనః॥ ౭౦॥

తా॥ శంఖపుష్పి (కడిలచెట్టు) యర్కమునైనను పెద్దగుమ్మడికాయల యర్కమునైనను తేనెను చంగల్వకోష్టును కలిపి సేవించినచో నానావిధములగు నున్మాదములు నివర్తించును.

—॥ భూతోన్మాదమునకు మిరపకాయల యర్కము. ॥—

శ్లో॥ జ్వాలామరీచికార్కస్తు పానా న్నస్యా ద్విలేపనాత్ ।
అఞ్జనా త్సభయంయా న్తి భూతోన్మాద క్షయాఃక్షణాత్॥



తా॥ మిరపకాయలచేసైన యర్కమును పానమునకును, నస్యమునకును, పట్టు వేయుటకును, కన్నులయం దంజనమిడుటకును ఉపయోగించినచో భూతోన్మాదంబును, క్షయంబులును క్షణమాత్రములో నశించును.

—॥ అపస్మారమునకు చిల్లగింజలయర్కము. ॥—

శ్లో॥ కతకస్య ఫలార్కస్య నస్యా త్కర్ణప్రపూరణాత్ ।
పానా దఞ్జనతో హన్యా దపస్మారం నసంశయః॥ ౭౧॥

తా॥ చిల్లగింజలచేసైన యర్కమును నస్యమునకును, కర్ణపూరణమున (చెవిలోనింపుట) కును, పానమున (త్రాగుట) కును, అంజనమున (కన్నులయందుబూయుట) కును ఉపయోగించినచో నపస్మారమును నిస్సంశయముగ నివర్తింపజేయును.

—॥ చెముడునకు వచాద్యర్కము. ॥—

శ్లో॥ వచా త్వ క్పిప్పలీ శుంఠీ హరిద్రా యష్టి సైన్ధవమ్ ।
అజమోదా౽ జాజికో౽ర్కః కుర్యాచ్ఛ్రుతి ధరంనరమ్॥

తా॥ వస, లవంగములు, పిప్పళ్లు, శొంఠి, పసుపు, అతిమధురము, సైంధవలవణము, ఓమము, జీలకఱ్ఱ వీనివలన జనించిన యర్కము సేవించిన యెడ చెవుడు నివర్తించి చెవులుచక్కగ వినబడును.

—॥ బాహుశోషమునకు చిట్టాముట్టివేళ్లయర్కము. ॥—

శ్లో॥ బాహుశోషే బలామూలకృతార్కస్సైన్ధవాన్వితః ।

తా॥ చిట్టాముట్టివేళ్లచేసైన యర్కమున సైంధవలవణమును జేర్చి సేవించినచో బాహుశోషమనువ్యాధి నివర్తించును.

(ఇచ్చట బాహుశోషమనగ హస్తముల కీళ్లయందు వాతముజేరి ధాతువుల శోషింపజేసి బాధగల్గించువాతవ్యాధియని దెలియునది.)

—॥ కడుపుబ్బరమునకు త్రివృదాద్యర్కము. ॥—

శ్లో॥ ఆధ్మానేక్షౌద్ర ఖణ్డాద్యైః త్రివృతా పిప్పలీభవః॥ ౭౪॥

తా॥ తెగడ, పిప్పళ్లు ఈ రెంటియర్కమున తేనె, కల్కండ మున్నగు మధురద్రవ్యముల జేర్చి సేవించినచో ఆధ్మానము (కడుపుబ్బరము) నివర్తించును.

— గృధ్రసీవాతమునకు ఏరండబీజార్కము. —

శ్లో॥ అతిస్విన్నంతు గోమూత్రే బీజ మేరణ్డజంతతః ।
కృతార్కః పలమాత్రస్తు పేయో గృధ్రసినాశనః॥ ౭౫॥

తా॥ ఆముదపుగింజలను గోమూత్రమున నునిచి చక్కగ నుడికించి యర్కమునుదీసి యొకపలప్రమాణము సేవించిన గృధ్రసీవాతము నివర్తించును.

— క్రోష్టుశీర్ష వాతమునకు గుగ్గుల్వర్కము. —

శ్లో॥ గుడూచీ త్రిఫలామ్భోభిః భావితో గుగ్గులోబహు ।
క్షీరేణైరణ్డతైలేన తదర్కః క్రోష్టుశీర్షహః॥ ౭౬॥

తా॥ గుగ్గిలమును తిప్పతీగ కషాయమునందును త్రిఫలా కషాయమునందును పలుమారు భావనజేసి యర్కమునుదీసి అందు పాలనైనను ఆముదమునైనను కలిపి సేవించినచో క్రోష్టుశీర్షకమను వాతవ్యాధి నివర్తించును.

— వాతవ్యాధులకు శేఫాల్యాద్యర్కము. —

శ్లో॥ శేఫాల్యేరణ్డ స్నేహుణ్డ ధత్తూరార్కా ఽశ్వమోదకైః ।
అర్కోకృత శ్శివా మాంసీ విషై రర్క స్సమీరహా॥ ౭౭॥

తా॥ వావిలి, ఆముదపువిత్తులు, జెముడు, ఉమ్మెత్త, జిల్లేడు, గన్నేరు వీనిచేసిద్ధమైన యర్కంబును; కరకకాయలు, జటామాంసి, విషముష్టి వీనిచే సిద్ధమైన యర్కంబును నానావిధములగు వాతవ్యాధులను హరించును.

— వాతరక్తమునకు గుడూచ్యాద్యర్కములు. —

శ్లో॥ గుడూచ్యర్క శ్శుణ్ఠియుక్తః వాతరక్త హరఃపరః ।
వత్సాదన్యుద్భవార్కోవా పీతోగుగ్గులు సంయుతః॥ ౭౮॥



తా॥ తిప్పతీగెయర్కమున శొంఠినిజేర్చి సేవించినను; గజపిప్పలియర్కమున గుగ్గిలమునుజేర్చి సేవించినను వాతరక్తవ్యాధి నివర్తించును.

— ఊరుస్తంభమునకు త్రిఫలాద్యర్కము. —

శ్లో॥ త్రిఫలా గ్రన్థిక వ్యోషభవశ్చార్క స్సమాక్షికః ।
ఊరుస్తమ్భ వినాశాయ సమూత్రోవా తదర్కకః॥ ౭౯॥

తా॥ త్రిఫలములు, గ్రంథికము, త్రికటుకములు వీనియర్కమును తేనెతోనైనను, గోమూత్రముతోనైనను కలిపి సేవించినచో నూరుస్తంభవాతము నివర్తించును.

— ఆమవాతమునకు సట్యాద్యర్కము. —

శ్లో॥ సటీ శుంఠీ శివాసోగ్రా దేవాహ్వా ఽతివిషాన్వితా ।
ఏషామర్కం పిబే దామవాతేరూక్షేచ భక్షయేత్॥ ౮౦॥

తా॥ కచోరములు, శొంఠి, కరకకాయలు, ఓమము, దేవదారువు, అతివస వీనియర్కమును పానముజేసినచో నామవాతము హరించును. శరీరము మిక్కిలి రూక్షముగ నుండుతరిగూడ దీనిని సేవింపదగును.

— పిత్తరోగములకు శతపత్ర్యాద్యర్కములు. —

శ్లో॥ అర్కస్తు శతపత్ర్యావా సేవన్త్యా ద్రాక్షజోఽపివా ।
చన్దనో శీరజోవాఽపి హన్యాత్పిత్త భవాన్గదాన్॥ ౮౧॥

తా॥ తామరపువ్వులచేనైన యర్కమునైనను, చేమంతిపువ్వుల యర్కమునైనను, ద్రాక్షపండ్లయర్కమునైనను, చన్దనముచేతగాని వట్టివేళ్లచేతగాని సిద్ధమైన యర్కమునైనను సేవించినచో పిత్తముచేగల్గిన వ్యాధులన్నియు నివర్తించును.

— వాంతిహార విరేచనకరార్కములు. —

శ్లో॥ వచార్కో వమనంహన్తి త్రివృదర్కో విరేచనమ్ ।

తా॥ వసచేనైనయర్కము వమనమును బోనడచును. తెగడచేనైన యర్కము విరేచనమును గల్గించును.

—॥ కఫరోగములకు తుంబురార్కము. ॥—

శ్లో॥ తుమ్బురార్కః పాచనేన కఫరోగా న్నసంశయః॥ ౮౨॥

తా॥ తుంబువు (స్వనామఖ్యాత ఫలవృక్షవిశేషము)యొక్క అర్కమును పానముజేసినచో కఫరోగములనుహరించును.

—॥ సాధ్యాఽసాధ్యశూలలకు అశ్వవిష్ఠార్కము. ॥—

శ్లో॥ అశ్వవిష్ఠాభవశ్చార్కో భృష్టహిఙ్గు సమన్వితః।
తత్కాలం హరతేశూలం సాధ్యాసాధ్యం నసంశయః॥

తా॥ గుఱ్ఱపు లద్దివలననైన యర్కమునందు వేయించిన యింగువ పొడిజేసికలిపి సేవించిన శూలవ్యాధి సాధ్యమైనను అసాధ్యమైనను తత్కాలముననే శమించును.

—॥ పక్తిశూలమునకు త్రివృదాద్యర్కములు. ॥—

శ్లో॥ త్రివృదేరణ్డ దన్తీనాం అర్కేణైవ విరేచనే।
నిమ్బార్కః కటుతుమ్బ్యర్కః పక్తిశూల హరాస్త్రయః॥

తా॥ తెగడ, ఆముదపుగింజలు, నేపాళము ఈ మూడింటి యర్కముచే విరేచనముజేయించినను; వేపచేనైన యర్కమునుగాని, చేదుసొరయర్కమునుగాని సేవించినను పరిణామశూల నివర్తించును.

—॥ ఉదావర్తమునకు వ్యోషాద్యర్కము. ॥—

శ్లో॥ సవ్యోషం పిప్పలీమూలం త్రివృద్దన్తీచ చిత్రకమ్।
ఏతదర్కం గుప్తగుడ ముదావర్త వినాశనమ్॥ ౮౫॥

తా॥ త్రికటుకములు, పిప్పలిమోడి, తెగడ, నేపాళము, చిత్రమూలము వీనియర్కమున బెల్లమునుకలిపి సేవించినచో నుదావర్తవాతము నివర్తించును.



—॥ ఆధ్మానమునకు త్రివృదాద్యర్కము. ॥—

శ్లో॥ త్రివృత్కృష్ణా హరీతక్యో ద్విచతుః పఞ్చభాగికాః।
గుడయుక్తశ్చైతదర్కో హన్త్యాధ్మానం నసంశయః॥ ౮౬॥

తా॥ తెగడ మూడుభాగములును, పిప్పళ్లు నాల్గుభాగములును, కరకకాయలు ఐదుభాగములునుజేర్చి యర్కమునుదీసి యందు బెల్లమునుకలిపి సేవించినచో కడుపుబ్బరము నిస్సంశయముగ నివర్తించును.

—॥ హృద్రోగమునకు హరీతక్యాద్యర్కములు. ॥—

శ్లో॥ హరీతకీ వచా శస్తా పిప్పలీ నాగరోద్భవః।
సఠీపుష్కరమూలోత్థ శ్చార్కో హృద్రోగనాశనః॥ ౮౭॥

తా॥ కరకకాయలు, వస, పిప్పళ్లు, శొంఠి వీనియర్కంబును; కచోరములు, పుష్కరమూలము వీనియర్కంబును హృద్రోగమును హరించును.

—॥ గుల్మములకు కుమారికార్కాదులు ॥—

శ్లో॥ కుమారికార్కః సగుడః సర్వగుల్మ వినాశనః।
దగ్ధశుక్తిభవార్కంవా భక్షయేద్వైగుడాన్వితమ్॥ ౮౮॥

తా॥ కలబందయొక్క అర్కమున బెల్లమునుజేర్చి సేవించినచో సకలగుల్మంబులును నశించును. కాల్చబడిన ముత్యపుచిప్పలచే సిద్ధమైన యర్కమును బెల్లముజేర్చి సేవించిన గుల్మములు నశించును.

—॥ రక్తగుల్మమునకు క్షారార్కము. ॥—

శ్లో॥ పలాశ వజ్ర శిఖరీ చిఞ్చార్క తిలనాలజాః।
యవజః స్వర్జికాచేతి క్షారార్కో రక్తగుల్మనుత్॥ ౮౯॥

తా॥ మోదుగ, జెముడు, ఉత్తరేణి, చింత, జిల్లేడు, నువ్వుచెట్టుకాడలు, యవలు, సజ్జము (మద్ది) వీనిక్షారములచే సిద్ధములగు నర్కములు రక్తగుల్మమును హరించును.

—॥ ప్లీహారోగమునకు సముద్రశుక్త్యర్కాదులు ॥—

శ్లో॥ సముద్రశుక్తిజార్కో వా పిప్పల్యర్క స్సదుగ్ధకః ।
అర్కార్కో వా సలవణః ప్లీహారోగవినాశనః॥ ౯౦॥

తా॥ సముద్రపునురుగుచేనైన యర్కమునైనను, పాలతోగూడిన పిప్పళ్ళఅర్కమునైనను, ఉప్పుతోజేరిన జిల్లేడుచేసిద్ధమైన యర్కమునైనను సేవించినచో ప్లీహారోగము నివర్తించును.

—॥ యకృచ్ఛూలమునకు కృష్ణాద్యర్కములు. ॥—

శ్లో॥ కృష్ణాబిడ సముద్భూత శ్చార్కఃక్షీరా న్వితోఽపివా।
పూతీకరఞ్జజోఽర్కో వా యకృచ్ఛూలవినాశనః॥ ౯౧॥

తా॥ పిప్పళ్లు, బిడాలవణము, ఈ రెంటియర్కమున పాలనుకలిపి సేవించినను; పూతికరంజము (దుర్గంధముతోగూడిన కానుగ) చేనైన యర్కమును సేవించినను యకృత్తున జనించిన శూలవ్యాధి నివర్తించును.

—॥ శోథములకు పునర్నవాద్యర్కము, ॥—

శ్లో॥ పునర్నవా సాతలాచ హరిద్రాచ కుమారికా ।
ఏషామర్కేణ కోష్ణేన స్వేదః పానశ్చ శోథహృత్ ॥౯౨॥

తా॥ గలిజేరు, కానుగ, పసుపు, కలబంద వీనియర్కమును కొంచెముగ వెచ్చజేసి దానిచే స్వేదనము (చెమటబుట్టించుట)నుజేసి ఆయర్కము సేపానముజేసిన వాపులునశించును.

—॥ మూత్రకృచ్ఛ్రమునకు ఆరగ్వధాద్యర్కము. ॥—

శ్లో॥ ఆరగ్వధో దర్భ కాశ పథ్యా ధాత్రీ త్రికణ్టకః ।
యవాస గిరిభేదార్క స్సక్షౌద్రో మూత్రకృచ్ఛ్రహా॥

తా॥ రేల, దర్భలు, రెల్లు, కరకకాయలు, ఉసిరికకాయలు, త్రికంటకము (ఏనుగుపల్లేరు), దూలగొండి, పాషాణభేధి వీనియర్కమున తేనెకలిపి సేవించిన మూత్రకృచ్ఛ్రములు హరించును.



—॥ మూత్రాఘాతమునకు కుశాద్యర్కము. ॥—

శ్లో॥ కుశకాశబలామూలనలేక్ష్వర్క స్సితాయుతః ।
ధాన్య గోక్షురజోఽర్కో వా ససితో మూత్రఘాతహా॥

తా॥ కుశదర్భవేళ్లు, రెల్లుదర్భవేళ్లు, చిట్టాముట్టివేళ్లు, వట్టివేళ్లు, చెఱకు వీనియర్కమున చక్కెరకలిపి సేవించినను; ధనియాలు, ఏనుగుపల్లేరు వీనియర్కమున చక్కెరకలిపి సేవించినను మూత్రఘాతవ్యాధి నివర్తించును.

—॥ అశ్మరీరోగమునకు కూశ్మాండార్కము. ॥—

శ్లో॥ కూశ్మాణ్డార్కో యవక్షార హిఙ్గుయుక్తో ఽశ్మరీప్రణుత్ ।

తా॥ గుమ్మడికాయలయర్కమున యవక్షారమును ఇంగువనుకలిపి సేవించినచో నశ్మరీరోగము నివర్తించును.

—॥ శర్కరామేహమునకు శరపుంఖ్యర్కము. ॥—

శ్లో॥ శరపుఙ్ఖీక్షార మూత్ర భవోఽర్క శ్శర్కరాంహరేత్ ॥

తా॥ తెల్లవెంపలిక్షారమును గోమూత్రమునుకలిపి దీయబడిన యర్కమును సేవించిన శర్కరాశ్మరి హరించును.

—॥ ప్రమేహమునకు గుడూచ్యాద్యర్కములు, ॥—

శ్లో॥ గుడూచ్యర్క స్సితాయుక్తో గోక్షురార్కోఽథవాహరేత్ ।
స్తమ్భిన్యర్కో ఽథవామేహం మణ్డలాద్దుగ్ధసేవినామ్॥ ౯౬॥

తా॥ తిప్పతీగెయొక్క అర్కమున చక్కెరకలిపి సేవించినను, ఏనుగుపల్లేరుచేనైన యర్కమునైనను, స్తంభినియను నోషధియొక్క అర్కమునైన నొకమండలకాలము సేవించుచు పాలుద్రాగుచున్నయెడ ప్రమేహము నివర్తించును.

—॥ మహామేహములకు పిప్పల్యర్కము. ॥—

శ్లో॥ పిప్పల్యర్కో మధుయుతో మహామేహ వినాశనః ।

తా॥ పిప్పళ్ళచేనైన యర్కమున తేనెకలిపిసేవించినచో మహామేహములు నివర్తించును.

—॥ దేహదుర్గంధమునకు బిల్వపత్రార్కము ॥—

శ్లో॥ బిల్వపత్రభవార్కశ్చ దేహదౌర్గన్ధ్యనాశనః॥ ౯౭॥

తా॥ మారేడాకువలననైన యర్కము శరీరమునందలి దుర్గంధమును పోగొట్టును.

—॥ స్థౌల్యమునకు అశ్వగంధాద్యర్కము. ॥—

శ్లో॥ హయగన్ధా గోక్షురకై స్సత్వచా వటకాణ్డకైః।
నిష్కాసితో వా తన్మాంసై రర్కస్స్థౌల్యకరఃపరః॥ ౯౮॥

తా॥ పెన్నేరుగడ్డ, ఏనుగుపల్లేరు, లవంగములు, మఱ్ఱియూడలు వీని నుండి దీయబడిన యర్కమునైనను; మాంసములచేనైన యర్కమునయినను సేవించినచో శరీరము మిక్కిలి బలిసియుండును.

—॥ కుష్ఠములకు మంజిష్ఠాద్యర్కము. ॥—

శ్లో॥ మఞ్జిష్ఠా త్రిఫలా తిక్తా వచా దారునిశా ఉమృతా।
నిమ్బశ్చాభిః కృతార్కస్తు పానాత్కుష్ఠం వినాశయేత్॥

తా॥ మంజిష్ఠి, త్రిఫలములు, కటుకరోహిణి, వస, మ్రానిపసుపు, తిప్పతీగ, వేము, వీనినిజేర్చి తీయబడిన యర్కమును పానముజేసినచో కుష్ఠములు హరించును.

—॥ సిధ్మరోగమునకు సర్షపాద్యర్కము. ॥—

శ్లో॥ సర్షపా రజనీ కుష్ఠం మూలబీజం ప్రియఙ్గవః।
కాశ్మరీచై తదర్కస్తు పరిసిధ్మం వినాశయేత్॥ ౧౦౦॥

తా॥ ఆవాలు, పసుపు, చెంగల్వకోష్టు, ముల్లంగివిత్తులు, అడవిగోధుమలు, నేలగుమ్మడి వీనియర్కము సిధ్మ (సిబ్బెము) రోగమును హరించును.



—॥ తీటలకు మంజిష్ఠాద్యర్కము. ॥—

శ్లో॥ మఞ్జిష్ఠా త్రిఫలా లాక్షా లాఙ్గలీ రాత్రి గన్ధకాః।
సమైస్తిలైశ్చ గోధూమై ర్ద్రావేత్పామాం మహాద్రుజమ్॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య విరచితార్కప్రకాశే
పంచమశతకం సమ్పూర్ణమ్.

---

తా॥ మంజిష్ఠి, త్రిఫలములు, లక్క, పొత్తిగడ్డ, పసుపు, గంధకము వీనికన్నింటికిని నువ్వులను గోధుమలను సమముగజేర్చి యర్కమునుదీసి సేవించినచో మిక్కిలిబాధించు తీట శమించును.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీ శ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్ర తాత్పర్యము
సమాప్తము.

## షష్ఠశతకమ్.

—:o:—

పూర్వశతకమున జ్వరముమున్నగువ్యాధులకు దగిన యర్కములచే చికిత్సలజెప్పి యీ శతకమున గలగండము, గండమాల మొదలగు వ్రణముల చికిత్స, శోఫచికిత్స మున్నగునవి వివరించుట.

### —॥ గలగండములకు విష్ణుక్రాంతయర్కము. ॥—

శ్లో॥ శ్వేతా పరాజితామూల జాతోఽర్క స్సర్పిషాసహ ।
గలగణ్డం హరేదేవ మణ్డలాత్పథ్యభోజినః॥ ౧॥

తా॥ తెల్లని విష్ణుక్రాన్తవేరుచేనైన యర్కమును నేతితోఁగలిపి యొక మండలమువరకు సేవించి పథ్యములగు నాహారముల నుపయోగించినచో గలగండరోగముహరించును,

### —॥ దద్రుకుష్ఠమునకు కుష్ఠాద్యర్కము. ॥—

శ్లో॥ కుష్ఠం క్రిమిఘ్నం దద్రుఘ్నం నిశా సైన్ధవ సర్షపాః ।
ఆమ్రాస్థిచైత దర్కస్య లేపాద్దద్రువినాశనః॥ ౨॥

తా॥ చెంగల్వకోష్టు, వాయువిడంగములు, తగిరిశగింజలు, పసుపు, ఆవాలు, మామిడివిత్తులోనిపప్పు వీనియర్కమును బూసినయెడ దద్రుకుష్ఠము నివర్తించును.

### —॥ గండమాలకు కాంచనారార్కము. ॥—

శ్లో॥ కాఞ్చనా రత్వచోఽర్కస్తు శుణ్ఠీచూర్ణేన సంయుతః।
మాక్షికాఢ్యో గణ్డమాలాం బహుకాలోద్భవామపి॥ ౩॥

తా॥ రక్తకాంచనపు పట్టయొక్క అర్కమున శొంఠిపొడిని తేనెను కలిపి సేవించినచో చిరకాలమునుండి యనుసరించియుండు గండమాలనైనను హరించును.

### —॥ గ్రన్థులకు సర్జక్షారాద్యర్కము. ॥—

శ్లో॥ స్వర్జికా మూలకక్షార జాతోఽర్కశ్శఙ్ఖ చూర్ణయుక్ ।
కృతస్తేన ప్రలేపశ్చ గ్రన్థింహన్తి నసంశయః॥ ౪॥



తా॥ సర్జక్షారము, ముల్లంగిక్షారము, ఈరెండిటిచేగల్గిన యర్కమున శంఖచూర్ణమునుకలిపి పట్టువేసిన గ్రన్థులన్నియు నిస్సంశయముగ నివర్తించును.

### —॥ మేదోర్బుదములకు హరిద్రాద్యర్కము. ॥—

శ్లో॥ హరిద్రా లోధ్రపత్తంగ గృహధూమ మనశ్శిలాః ।
మధుప్రగాఢ శ్చార్కస్తు మేదోఽర్బుద హరఃపరః॥ ౫॥

తా॥ పసపు, లొద్దుగ, రక్తచందనము, కరుధూపము, మణిశిల వీని యర్కమున తేనెవిశేషముగకలిపి సేవించిన మేదోర్బుదమునుమాన్పును.

### —॥ అధ్యర్బుదమునకు కుష్ఠాద్యర్కము. ॥—

శ్లో॥ వటదుగ్ధ ప్రగాఢశ్చ సప్తాహం కుష్ఠరోమకే।
తదర్కస్య ప్రలేపేన హరేదధ్యర్బుదం క్షణాత్॥ ౬॥

తా॥ చంగల్వకోష్టును, రోమకలవణమును ఏడుదినములవరకు మఱ్ఱిపాలలోనూరబెట్టి యర్కమునుదీసి ఆయర్కమును బూసినచో నధ్యర్బుదము మానును. (అధ్యర్బుదమనగ అర్బుదవ్రణము జనించినచోట వేరొండు అర్బుదము జనించుట.)

### —॥ శ్లీపదమునకు ధత్తూరాద్యర్కము. ॥—

శ్లో॥ ధత్తూరైరణ్డ నిర్గుణ్డీ వర్షాభూ శిగ్రుమూలజైః ।
అర్కైఃపిష్టా స్సర్షపాస్తు ప్రలేపాచ్ఛ్లీపదాపహాః॥ ౭॥

తా॥ ఉమ్మెత్త, ఆముదపు గింజలు, వావిలి, తెల్లగలిజేరు, మునగవేరు వీనిచేసిద్ధమైన యర్కమునుబోసి ఆవాలనునూరి పట్టువేసిన శ్లీపదము (బోదకాలు) నివర్తించును.

### —॥ విద్రధులకు విషముష్ట్యర్కము. ॥—

శ్లో॥ యవగోధూమ ముద్గానాం పిష్టంసమ్యగ్విలోడితమ్ ।
విషముష్టి భవార్కేణ విలేపాద్విద్రధిం హరేత్॥ ౮॥

తా॥ యవలు, గోధుమలు, పెసలు ఈమూడింటిని పిండివిసరి విషముష్టి యర్కమునకలిపి పట్టుబెట్టిన విద్రధివ్రణము మానును.

—౹ పక్వవిద్రధికి క్షౌద్రార్కము. ౹—

శ్లో॥ క్షౌద్రజాతేన మద్యేన నాశయేత్పక్వ విద్రధిమ్ ।
అహిఫేనాక్షుఫేనాభ్యాం పూరణాద్విద్రధిం హరేత్ ॥౯॥

తా॥ తేనెచేజనించిన మద్యమును పానముజేసినచో పక్వమైనవిద్రధి మానును. మఱియు అభిని(నల్లమందు)చేనైనను అక్షుఫేనముచేనైనను వ్రణమున పూరించినను పక్వవిద్రధిమానును.

—౹ వాతశోఫహరార్కములు. ౹—

శ్లో॥ వాతఘ్నౌషధిజాతార్కైః తన్మాంసార్కైస్తథాఘృతైః ।
ఉష్ణైస్సంసేచయేచ్ఛోఫం కాఞ్జికార్కేణవాతజమ్॥ ౧౦॥

తా॥ చిట్టాముట్టి, పేరాముట్టి, వావిలిమొదలైన యోషధులయొక్కయు ; వాతహరములగు మాంసములయొక్కయు అర్కములనైనను, వాతహరౌషధములచే సిద్ధములగుఘృతములనైనను, కాంజికార్కమునైనను కొంచెముగవెచ్చజేసి తడిపినచో వాతముచే జనించినవాపులుశమించును.

—౹ పిత్తాదిక శోఫమునకు క్షీరాద్యర్కము. ౹—

శ్లో॥ పిత్తరక్తాభిఘాతోత్థం శోఫం సిఞ్చేచ్చ శీతలైః ।
క్షీరాజ్యమధుఖణ్డేక్షుజాతార్కైర్మాలతీభవైః॥ ౧౧॥

తా॥ పిత్తరక్తములచేనైనను అభిఘాతముచేనైనను జనించిన వాపు పాలు, నెయ్యి, తేనె, కల్కండ, చెఱకు, జాజి వీనిచేసిద్ధములగు అర్కములను చల్లగజేసి వానిచేదడిపిన శీఘ్రముగమానును.

—౹ శ్లేష్మశోఫమునకు తైలాద్యర్కములు. ౹—

శ్లో॥ కఫఘ్నౌషధ సఞ్జాతై రర్కైరుష్ణైశ్చ సేచయేత్ ।
తైలదుగ్ధామ్బుమూత్రైర్వా శోఫం శ్లేష్మ సముద్భవమ్॥



తా॥ కఫహరంబులగు నౌషధములచే సిద్ధములైన యర్కములచే దడిపినను, నూనె, పాలు, నీళ్లు, గోమూత్రము వీనిచేసిద్ధములగు అర్కములచే దడిపినను శ్లేష్మముచేజనించిన వాపు హరించును.

—౹ వ్రణశోఫములకు విషార్కము. ౹—

శ్లో॥ విషోపవిషసఞ్జాతై రర్కైః కోష్ణైస్తు సేచయేత్ ।
వారుణ్యావాఖససాహ్వైర్వ్రణశోఫః క్షయం వ్రజేత్ ॥౧౩॥

తా॥ శృంగి, కాలకూటము, ముస్తకము, వసనాభి, సక్తుకము, అనునీ మహావిషముల యర్కములనైనను ; జిల్లేడుపాలు, జెముడుపాలు, పొత్తిగడ్డ, గన్నేరు, గురిగింజ, నల్లమందు, ఉమ్మెత్త అనునీ యుపవిషముల అర్కమునైనను ; గసగసాలమద్యమునైనను కొంచెముగ వెచ్చజేసి పూసినచో వ్రణశోఫములు హరించును.

—౹ కఠినశోఫములను పరిపక్వము జేయు విధానము. ౹—

శ్లో॥ నప్రశామ్యతి యశ్శోథః ప్రలేపాది విధానతః ।
ద్రవ్యాణి పాచనీయాని దద్యాత్తత్రోపనాహకే॥ ౧౪॥

తా॥ లేపనక్రియ మున్నగు చికిత్సలచే వాపులు శమించకుండునెడ శోఫముల పక్వముగజేయు ద్రవ్యములచే కట్టుగట్టవలయును.

—౹ శోఫముల పచింపజేయుద్రవ్యములు. ౹—

శ్లో॥ శణమూలక శిగ్రూణాం మూలాని తిలసర్షపాః ।
అతసీసక్తవః కిణ్వ దన్యద్దేయంచ పాచనమ్॥ ౧౫॥

తా॥ జనుము, ముల్లంగి, మునగ, వీనివేళ్లును ; నువ్వులు, ఆవాలు, అగసిపిండి ఇవి మున్నగు ద్రవ్యములును శోఫముల పక్వములుగ జేయును. గాన అట్టిద్రవ్యములజేర్చి కట్టుగట్టినచో వాపులు పక్వములగునని భావము.

—॥ వ్రణభేదనము. ॥—

శ్లో॥ అన్తఃపూయేషు వక్త్రేషు తథైవోత్సఙ్గవత్స్వపి।
గతిమత్స్వపి రోగేషు భేదనం సమ్ప్రయుజ్యతే॥ ౧౬॥

తా॥ లోపల చీముజేరియుండు వ్రణములను, ముఖములు పైకి నుబికియుండు వ్రణములను, లోపలనే యితరస్థలములకుబోవు స్వభావముగల వ్రణములను శస్త్రములచే భేదించ (పగులదీయ) వలయును.

—॥ కఠినవ్రణములకు సాధనము. ॥—

శ్లో॥ బద్ధమూలాతిపక్వేన తువరీచ్ఛిద్రకాననైః।
వ్రణసంయోగినీశఙ్ఖ ద్రావైఃపూర్యాతుయామకమ్॥ ౧౭॥
తువరీసదృశచ్ఛిద్రం యామేనైకేన జాయతే।
వినాశస్త్రం శస్త్రకర్మ కరమేతదపీడనమ్॥ ౧౮॥

తా॥ వ్రణ మతికఠినమై పగులక బాధను కలుగజేయుచుండిన బద్ధమూల (పాలచాగ) చెట్టుయొక్కపట్టును అరగదీసి ఆకల్కమును వ్రణముపై మిగులదట్టముగ పట్టించి ఆపట్టునందు వ్రణముఖమునకు సరిగ కందిగింజంత పరిమాణముగల రంధ్రముజేసి అందు కందిగింజంతపరిమాణము కలిగియుండు వ్రణసంయోగినీ యంత్రము (నాడీయంత్రభేదము) నునిచి అందు శంఖద్రావకమును పూరించి యొకయామముంచిన కందిగింజంత పరిమాణముగల రంధ్రమా వ్రణమునకు కలుగును. ఇయ్యది శస్త్రముయొక్క యావశ్యకత లేకయే శస్త్రకర్మమును జేయుటయగును. బాధయేమియు కలుగక సులభముగ వ్రణభేదనము కలుగును.

—॥ అశుద్ధవ్రణముల కర్కము. ॥—

శ్లో॥ అశుద్ధ వ్రణవత్సుస్యా దర్కః శుచికరఃపరః।
పటోలనిమ్బపత్రోత్థః సర్వత్రైవ ప్రయుజ్యతే॥ ౧౯॥



తా॥ వ్రణములు పూయాదులువెడలి పరిశుభ్రములుగాకయుండుచోట చేదుపొట్లను వేపాకును జేర్చి యర్కముదీసి యుపయోగింపందగును.

—॥ వ్రణముమానుటకు అశ్వగన్ధాద్యర్కము. ॥—

శ్లో॥ అశ్వగన్ధా జహాలోధ్రకట్ఫలం మధుయష్టికా।
సమఙ్గా ధాతకీపుష్పజాతోఽర్కో వ్రణరోపణః॥ ౨౦॥

తా॥ పెన్నేరుగడ్డ, దురదగొండి, లొద్దుగ, కాయఫలము, అతిమధురము, మంజిష్ఠి, ఆరెపువ్వులు ఈ యోషధుల యర్కము వ్రణములను శీఘ్రముగ మాన్పును.

—॥ కత్తిమొదలగువానిచే కలిగిన గాయములకు నాగబలార్కము. ॥—

శ్లో॥ ఖడ్గాదిచ్ఛిన్నగాత్రస్య మద్యేనాపూరితో వ్రణః।
తథానాగబలార్కేణ హరేత్తీవ్రాంచ వేదనామ్॥ ౨౧॥

తా॥ ఖడ్గము మున్నగు నాయుధములచే దెబ్బతగిలి వ్రణమైనచో మద్యముచేనైనను, జిబిలికెయొక్క అర్కముచేనైనను వ్రణమును నిండించిన మిగుల తీవ్రమగు బాధగూడ నివర్తించును.

—॥ సకలవ్రణములకును జాత్యాద్యర్కము. ॥—

శ్లో॥ జాతీపటోలనిమ్బానాం నక్తమాలస్య పల్లవాః।
సిక్థఞ్చ మధుకం కుష్ఠం ద్వేనిశే కటురోహిణీ॥ ౨౨॥
మఞ్జిష్ఠా పద్మకం పథ్యా లోధ్రకం నీలముత్పలమ్।
నక్తమాలాఫలం తుత్థ మహిఫేనంచ సారిబా॥ ౨౩॥
ఏతాని సమభాగాని కల్కీకృత్య ప్రయత్నతః।
గోమూత్రేణ తదర్కస్తు దశాఙ్గాదిక వాసితమ్॥ ౨౪॥
విలేపాత్తత్క్షణాదేవ హరేత్సర్వ వ్రణానయమ్।
విషవ్రణఞ్చ విస్ఫోటం విసర్పం కీటదంశితమ్॥ ౨౫॥

దద్రూంశస్త్రప్రహారఇ్చ దగ్ధం విద్ధం వ్రణంతథా ।
నఖదన్తక్షతేహన్తి దుష్టమాంసఇ్చ కర్షయేత్ ॥ ౨౬॥

తా॥ జాజి, చేదుపొట్ల, వేప, కానుగ, వీనియాకులును ; మైనము, అతిమధురము, చెంగల్వకోష్టు, పసుపు, మ్రానిపసుపు, కటుకరోహిణి, మంజిష్టి, పద్మకము, కరకకాయలు, లొద్దుగ, నల్లకలువలు, కానుగకాయలు, మైలతుత్తము, అభిని,(నల్లమందు)సుగంధపాలవీనినన్నింటిని సమభాగములుగ జేర్చి గోమూత్రముబోసి కల్కముగ జేసి యర్కమునుదీసి దశాంగధూపము మున్నగు వాసనగల ద్రవ్యములచే పరిమళింపజేసి వ్రణములపైబూసిన విషముచేగల్గిన వ్రణములు, స్ఫోటకములు, విసర్పములు, తేళ్లుమున్నగు కీటకములకాట్లు, దద్రుకుష్ఠము, కత్తిమొదలగు నాయుధములచేనైనగాయములు, నిప్పుచే కాలిన వ్రణములు, ముండ్లుమొదలగునవి గుచ్చుకొనుటచేగల్గిన వ్రణములు, గోళ్లును దంతములును గుచ్చుకొనుటచేగల్గిన వ్రణములు ఇవిమున్నగు వ్రణములన్నియు క్షణకాలముననేమానును. మఱియు వ్రణములయందు దుర్మాంసము పెరిగియున్నచో వానిని కరగించి శుభ్రముగ జేయును.

—॥ కాలినవ్రణములకు కాండవల్ల్యాద్యర్కము. ॥—

శ్లో॥ కాణ్డవల్ల్యాః కుమార్యావా కోష్ణేనార్కేణ సేచయేత్ ।
అగ్నిదగ్ధవ్రణాస్తస్మాత్సర్వచర్మప్రరోహణమ్॥ ౨౭॥

తా॥ నల్లేరుచేనైన యర్కమునైనను కలబందచేనైన యర్కమునైనను కొంచెముగ వెచ్చజేసి నిప్పునకాలిన వ్రణములనైనునిచి తడిపినచో వ్రణములు శీఘ్రముగమాని చర్మము బాగుగ మునుపటివలె నుండును.

—॥ విరిగినయెముకలతుకుటకు అర్కము. ॥—

శ్లో॥ అస్థిసంహారకం లాక్షా గోధూమార్జున సాధితమ్ ।
పిబేదర్కం సన్ధిభగ్నే సఘృతఇ్చ యథోచితమ్॥ ౨౮॥



తా॥ అస్థిసంహారకము (ఇయ్యది విరిగినయెముకల నతుకజేయు శక్తికల్గినది. అస్థిసంధానకమను నామాంతరముచే కూడ వ్యవహరింపబడు వృక్షవిశేషము), లక్క, గోధుమలు, మద్ది, వీనియర్కమును నేతితో జేర్చి సేవించిన కీళ్ళయందు విరిగినయవి మరల నొండొంటనతుకును.

—॥ చెడినరక్తమునకు హరిద్రాద్యర్కము. ॥—

శ్లో॥ హరిద్రా తువరీ క్షౌద్ర రక్తచన్దన దార్వికాః।
గుడేన సాధితం మద్యం మృతరక్తం వ్యపోహతి॥ ౨౯॥

తా॥ పసుపు, నీరుడుగింజలు, తేనె, రక్తచందనము, మ్రానిపసుపు, ఈద్రవ్యములయందు బెల్లమునుకలిపి మద్యమునుదీసి సేవించినచో చెడిన రక్తము మరల జక్కబడును.

—॥ కోష్ఠరోగములకు కృష్ణకుక్కుటార్కము. ॥—

శ్లో॥ కుక్కుటం కృష్ణవర్ణన్తు జలేఽష్ట గుణేతే పచేత్।
సరసం తం విపక్వఇ్చ దద్యాత్కోష్ఠ ప్రశాన్తయే॥ 30॥

తా॥ నల్లనికోడిని యెనిమిదింతల నీళ్ళలోనునిచి యుడకబెట్టి యర్కమునుదీసి సేవించినచో కోష్ఠగతరోగములు శమించును.

—॥ నాడీవ్రణములకు వర్తి. ॥—

శ్లో॥ స్నుహ్యర్క దుగ్ధదార్వీభిర్మద్యంక్షౌద్రేణ సాధయేత్ ।
వారంవారం భావితాచ వర్తిర్నాడీవ్రణాన్తకృత్ ॥ 3౧॥

తా॥ జెముడుపాలు, జిల్లేడుపాలు, మ్రానిపసుపు, వీనియందు తేనెకలిపి మద్యమునుదీసి అందు వత్తిని పలుమారుభావవజేసి వ్రణమున నెక్కించినచో నాడీవ్రణములు (నారికురుపులు) శీఘ్రముగమానును.

—॥ భగన్దరములకు శుంఠ్యాద్యర్కము. ॥—

శ్లో॥ శుణ్ఠీచ వటపత్రాణి జాతీపత్రిమ్మృతా తథా ।
సైన్ధవం తక్రనిక్షిప్తం తదర్కస్తు భగన్దరే॥ 3౨॥

తా॥ శుంఠి, మట్టియాకులు, జాపత్రి, తిప్పతీగె, సైంధవలవణము, వీనిని మజ్జిగలోనానబెట్టి యర్కమునుదీసిన నయ్యది భగందరరోగమును హరించును.

## —॥ ఉపదంశములకు లోధ్రాద్యర్కము. ॥—

శ్లో॥ లోధ్రజమ్బ్వావటశివా ఽర్జునరాత్రిసముద్భవః ।
అర్కోఽయంపానతోహన్యా దుపదంశంనరస్త్రియోః॥

తా॥ లొద్దుగు, నేరేడు, మట్టి, కరకకాయలు, మద్ది, పసుపు వీనినుండి తీయబడిన యర్కమును పానముజేసినచో నుపదంశ (కొరుకువ్యాధి) మను రోగము స్త్రీపురుషులలో నేరికున్నను నివర్తించును.

## —॥ శూకదోషమున కశ్వగంధాద్యర్కము. ॥—

శ్లో॥ అశ్వగన్ధా వరీకుష్ఠ మిసిసిహ్మా బలాన్వితమ్ ।
సంశోధ్య దుగ్ధేతజ్జాత శ్చార్కఃశూక గదాపహః॥ ౩౪॥

తా॥ పెన్నేరుగడ్డ, పిల్లిపీచరగడ్డ, చెంగల్వకోష్టు, సదాపవిత్తులు, ఎఱ్ఱముసగ, చిట్టాముట్టి వీనినన్నింటిని జేర్చి పాలతోశుద్ధిచేసి యర్కముదీసి యుపయోగించినచో శూకదోషరోగము నివర్తించును.

## —॥ విసర్పమునకు యష్ట్యాద్యర్కము. ॥—

శ్లో॥ యష్టీ శిరీషతగరం మాంస్యేలా చన్దనం నిశా ।
ఆజ్యఞ్చ వాలకంకుష్ఠం అర్కస్సేకా ద్విసర్పజిత్॥ ౩౫॥

తా॥ అతిమధురము, దిరిసనము, గ్రన్థితగరము, జటామాంసి, ఏలకులు, చందనము, పసుపు, నెయ్యి, కురువేరు, చెంగల్వకోష్టు, ఈ యోషధుల యర్కమునుబూసిన విసర్పరోగము హరించును.

## —॥ స్నాయురోగమునకు నిర్గుణ్డ్యాద్యర్కము. ॥—

శ్లో॥ నిర్గుణ్ద్యర్కో గవ్యహవ్య యుక్తోవా సుషవీభవః ।
శీతలార్కో హరేచ్ఛీఘ్రం స్నాయురోగం నసంశయః॥



తా॥ నల్లవావిలి యర్కమునైనను, కాకరచేనైన యర్కమునైనను, శీతలా (నల్లగరికె) యొక్క యర్కమునైనను ఆవునేతితోజేర్చి పానముజేసినచో స్నాయురోగములు నశించును.

## —॥ విస్ఫోటకములకు ఇంద్రయవార్కము. ॥—

శ్లో॥ సద్యస్సద్య స్తణ్డులామ్బు క్లిన్నాన్ద్రేన్ద్రయవాస్తతః ।
విస్ఫోటకాన్నిహన్త్యేవ తదర్కో లేపసేవితః॥ ౩౬॥

తా॥ కొడిసెపాలవిత్తులను బియ్యపుకుడితియందు పలుమారు భావనజేసి దానినుండి యర్కమునుదీసి పూసినను పానముజేసినను విస్ఫోటకములు నశించును.

## —॥ విస్ఫోటములకు ఉత్పలాద్యర్కము. ॥—

శ్లో॥ ఉత్పలం చన్దనం లోధ్ర ముశీరం సారిబాద్వయమ్ ।
ఏతదర్క స్సాధితశ్చ స్ఫోటదాహార్తినాశనః॥ ౩౭॥

తా॥ నల్లకలువలు, చందనము, లొద్దుగు, వట్టివేళ్లు, సుగంధపాల, గూడపాల, ఈయోషధులయర్కము సేవించినచో స్ఫోటకములచేనైన మంట నివర్తించును.

## —॥ ఫిరంగరోగమునకు చికిత్స. ॥—

శ్లో॥ శఙ్ఖద్రావార్కకేక్షిప్తః పారదోభస్మతాం వ్రజేత్ ।
వల్లంగుడగతం ఖాదేత్ ఫిరఙ్గ వినివృత్తయే॥ ౩౮॥

తా॥ పాదరసమును శంఖద్రావకముచేనైన యర్కమున నునిచినచో భస్మమగును. దానిని వల్ల (మూడుగురిగింజల) మాత్రము బెల్లమునకలిపి సేవించినచో ఫిరంగమను రోగము నివర్తించును.

—॥ ఫిరంగిరోగమునకు ద్రోణపుష్పార్క లేపము. ॥—

శ్లో॥ అపక్వం పారదంభుక్త్వా ద్రోణపుష్పార్క మేలనాత్ ।
లేపనాత్స ప్రయాత్యేవ ఫిరఙ్గోనాత్ర సంశయః॥ ౪౦॥

తా॥ పక్వము గాకుండు పాదరసమును ఏనుగుతుమ్మి యర్కమునకలిపి పూసినచో ఫిరంగరోగము నిస్సందేహముగ నివర్తించును.

—॥ ఫిరంగరోగమునకు పలాశపత్రాద్యర్కము. ॥—

శ్లో॥ పలాశపత్ర వృన్తానాం సప్తాహం తస్య సేవనాత్ ।
ఫిరఙ్గోయాతి త్వరితం సాధ్యోఽసాధ్యో న సంశయః॥ ౪౧॥

తా॥ మోదుగాకులను, తొడిమలను జేర్చి యర్కమునుదీసి ఆయర్కమును ఏడుదినములు సేవించినచో సాధ్యంబైనను అసాధ్యంబైనను ఫిరంగ రోగమును అతిశీఘ్రముగ హరించును.

—॥ మసూరికకు స్నుహ్యర్కము. ॥—

శ్లో॥ స్నుహీజహిలమోచికార్కో మసూరికాదాచయేనసమిశ్రితః।
సకలంమసూరికాభ్యోజాతందోషంవినాశయేయత్త్రిప్రమ్॥

తా॥ జెముడుచేసిద్ధమైన యర్కమునైనను, చిలుకకూరచేసిద్ధమైన యర్కమునైనను సేవించినచో నానావిధములగు మసూరికలవలన జనించిన దోషమెల్ల నివర్తించును.

—॥ మసూరికకు నిమ్బపర్పటాద్యర్కము. ॥—

శ్లో॥ నిమ్బపర్పటకః పాఠా పటోలం కటురోహిణీ ।
చన్దనేద్వే ఉశీరఞ్చ ధాత్రీ వాసా దురాలభా॥ ౪౩॥
ఏతదర్క స్సితాయుక్తో మసూరీ మాత్రనాశనః ।
ముఖేకణ్ఠే వ్రణేజాతే గణ్డూషార్థం ప్రయుజ్యతే॥ ౪౪॥



తా॥ వేప, పర్పాటకము, చిరుబొద్ది, చేదుపొట్ల, కటుకరోహిణి, శ్వేతచందనము, రక్తచందనము, వట్టివేరు, ఉసిరికెలు, అడ్డసరము, దురదగొండి, వీనియర్కమున చక్కెరగలిపి సేవించినచో మసూరికలు నశించును. నోటియందైనను గొంతులోనైనను పుండుకల్గినచో గండూషముచేసిన మానును.

—॥ మసూరికకు గోమయార్కము. ॥—

శ్లో॥ గోమయార్కస్యలేపేన పానేనవిలయంవ్రజేత్ ।
గోక్షురం నాథతత్పూర్వం జ్వరాద్యే దధిఘృతేయుతే॥

తా॥ ఆవుపేడచేనైన యర్కమును బూసినను పానముజేసినను మసూరిక నివర్తించును. లేక పల్లేరుచేనైనయర్కమున పెరుగును నేతినికలిపి మసూరిక జనించుటకుమున్న జ్వరముకల్గినప్పుడు సేవించినచో మసూరిక మరల జనింపకుండును.

—॥ కాలపురుషోత్పత్తి. ॥—

శ్లో॥ ఆద్యాకృతయుగే బ్రహ్మా మహేశం వాక్యమబ్రవీత్ ।
తవాజ్ఞయా మయాదేవ సృష్టానానావిధాః ప్రజాః॥ ౪౬॥
సమస్తా మత్స్యైర్వ్యాప్తా భవంత్యన్యేఽపి తద్విధాః ।
కామేనయాంతి భార్యాసు పునఃసృష్టిః ప్రవర్తతే॥ ౪౭॥
గజైరశ్వైర్మనుష్యాద్యై ర్వ్యాప్తేయంతు ధరాఖిలా।
శీఘ్రంయాస్యతిపాతాళే తత్రయత్నోవిధీయతామ్॥ ౪౮॥
ఏవంబ్రహ్మా వచశ్శ్రుత్వా శూలమైత్క్షన్మహేశ్వరః ।
తతోజజ్ఞే పుమానేకో భీమోఘోర పరాక్రమః॥ ౪౯॥
రక్తాంత లోచనఃక్రోధీ బడబాగ్ని యుతోనరః ।
ఊర్ధ్వకేశో లలజ్జిహ్వః కృతక్రోశో జితేంద్రియః ౫౦॥

తా॥ మున్ను సత్యయుగంబున చతుర్ముఖుండు మహాదేవునితో నిట్లనియె. దేవా? మీయాజ్ఞానుసారంబున నెన్నియోసారులు నానాప్రకారంబులగు ప్రజలను సృజించితిని. ఈ భూమండలంబంతయు నాచేసృజింపంబడిన గజాశ్వ మనుష్యాది జీవజాలముచే నిండియుండ నాజీవకోటులును కామోద్రేకవశంబున స్త్రీలోలురై ప్రవర్తించుచున్నవారు. దానంజేసి క్రమక్రమంబుగ సృష్టియంతయు తనంతదా నతిశయిల్లుచున్నది. ఈభారంబును సైపనోపక యిప్పుడో యింకనో ధాత్రీతలంబు పాతాళంబువరకు కుంగిపోవునని తోచుచున్నది. కావున నెద్దియేని యుపాయము చింతించుట యవశ్యకర్తవ్యంబు. అనవిని యమ్మహాదేవుండు త్రిశూలముందిలకింప నా శూలాయుధమునుండి భయంకరాకారుండును ఘోరపరాక్రముండునగు నొక్క పురుషుండావిర్భవించెను. కాలమృత్యువుంబోలె ఝళిపించుచు నిప్పులకుప్పయోయన మిగుల రక్తవర్ణంబులగు నేత్రంబులతో మహారౌద్రమూర్తియై బడబానలంబును వెంటగొనియెనో యన తుదనుండి మొదలువరకు నొక్కతీరున నెట్టబారిన తలవెండ్రుకలు చిందరవందరలై చిందులాడుచు వ్రేలాడ నాలుకను చప్పరించుచు, సాచుచు, పటపటయని పండ్లుగొరుకుచు నెడతెరంగక మత్తిల్లి యొక్క బొబ్బరింత వెట్టి నిలువంబడియె.

## —॥ భవితవ్యతాజననము. ॥—

శ్లో॥ తందృష్ట్వాతు మహాదేవః పార్వతీంవాక్య మబ్రవీత్ ।
జాతఏవ మహాక్రూర స్సర్వసంహార కారకః॥ ౫౧॥
ఏతస్య మోహనార్థాయ దేహిభార్యాం యథోచితామ్ ।
ఏవంశివవచ శ్శ్రుత్వా స్వాకంపృష్ఠం దదర్శహ॥ ౫౨॥
తతోదేవీ సముత్పన్నా యోచ్యతే భవితవ్యతా ।
రూపలావణ్య సంపన్నా పీనోన్నతపయోధరా॥ ౫౩॥



మారణాస్త్రం మోహనాస్త్రం కరాభ్యాం దధతీశుభా ।
శ్వేతవస్త్రపరీధానా లజ్జాప్రావృత లోచనా॥ ౫౪॥
సాప్రణమ్య తదాదేవీ శివయో రగ్రతస్థితా ।
శక్తిభారభరాక్రాన్తా కాలచిత్త విమోహినీ॥ ౫౫॥
దృష్ట్వాతాం పార్వతీప్రాహ మమాజ్ఞా క్రియతామితి ।
కాలస్య భవపత్నిత్వ మతశ్చిత్తం విమోహయ॥ ౫౬॥
యాచయస్వ వరంశ్రేష్ఠం కురుకార్యం ప్రజాపతేః ।
తతఃప్రీతా తుసాప్రాహ దేవ్యగ్రే ప్రణతాస్థితా॥ ౫౭॥
మమాధీన మిదంసర్వం బ్రహ్మవిష్ణు శివాత్మకమ్ ।
కాలశ్చాయం మమాధీనః కోపిమాం నచ వేత్స్యతి॥ ౫౮॥
ఆబ్రహ్మస్తంబపర్యంతం విష్ణోర్దేవ్యాంచ శూలిని ।
దృష్టిర్మమ సమైనాస్తి మత్స్వరూపా ఉవిద స్త్వమే॥ ౫౯॥
ఏవముక్త్వా భవాన్యాసా పాణిగ్రహ మచీకరత్ ।
కృతకృత్యో భవత్కాల ఉద్వాహ్యా భవితవ్యతామ్॥ ౬౦॥

తా॥ వీడు మహాక్రూరుండని చింతించి యామహాదేవుడు పార్వతి వంకదిరిగి వీనిని మోహింపజేయజాలు నొక్కయువతిను సృజించి భార్యగా నీయవలయునని యాజ్ఞనొసంగ నాపార్వతియు దనవీపువైపునకు దిరిగిచూడ నామె వెనుకవైపునుండి రూపలావణ్య సంపదలతోగూడి వట్రువయు నించుకయెత్తును గలిగి మనోహరంబులగు కుచంబులు వలపుగులుక తెల్లని వలువదాల్చి మారణాస్త్రంబును మోహనాస్త్రంబును కరంబులబూని లజ్జావశంబున నర్ధనిమీలితంబులగు నేత్రంబులతో సొంపునింపుచు భవితవ్యతయను నొక్క దివ్యాంగన మందగమనములతోడ నప్పార్వతీపరమేశ్వరుల యగ్రభాగంబు

నకువచ్చి వారలకు నమస్కరించి శస్త్రభారవహనాది క్రియానిరతుండగు కాలుని చిత్తమును సైతము మోహసాగరంబున ముంప నుద్యమించుచు నిలువంబడియె.

నీవు నాయానతిచొప్పున నీ కాలపురుషుని బెండ్లియాడి యాతని మోహింపజేయుచు బ్రజాపతియొక్క కార్యంబు నిర్వహించునట్లొనర్పుమని పార్వతివచించు వాక్యములను శిరంబునవహించి నమస్కరించి సంతుష్టాంతరంగయై యిట్లనియె.

బ్రహ్మ, విష్ణు, శివాత్మకంబగు నీజగమంతయు మదధీనంబు. కాలుడును నాకువశుడు. ఒక్కండును నన్నెఱుంగజాలడు. బ్రహ్మమొదలు స్తంబమువరకుగల విశ్వమంతయు సమదృష్టితోడన జూచుచుండెదను. నాస్వరూపము దెలియువార లొక్కరునుగారు. (ఈ జగత్తంతయు నాస్వరూపమై యున్నది.)

పిమ్మట భవితవ్యతకును కాలునకును పాణిగ్రహణంబయ్యె. కాలుండును దనలోదాను ధన్యునిగాదలంచి కృతకత్యతం జెందెను.

—౹ కాలుడు జ్వరమున్నగు భృత్యగణము సృజించుట. ౹—

శ్లో॥ కృతోద్వాహం తుతంజ్ఞాత్వా విధాతావాక్య మబ్రవీత్ ।
శీఘ్రమాగమ్యతాం స్వామిన్ సృష్టిస్సంహార్య తామితి॥
తతస్తుభృత్యాః కాలేన రచితా స్స్వస్య తేజసా ।
భవితవ్యతయాసార్థం తతస్స్వస్వామి తేజసా॥ ౬౨॥
శోషోజ్వరః పాండుకాస శ్వాసపానా త్యయాదికాః ।
అభ్యన్తరా గిరిచరా శ్చతశస్తేన నిర్మితాః॥ ౬౩॥
సర్పావ్యాఘ్ర వృకాస్సింహా వృశ్చికా రాక్షసాగజాః ।
భూతప్రేత పిశాచాశ్చ బాహ్యస్థాః పరిచారికాః॥ ౬౪॥



తస్యాభ్యంతర శక్త్యాచ కామినీమోహినీ తృషా ।
లజ్జాహంకృతి బుద్ధ్యాధి నిద్రాద్వేష భయాదికాః॥ ౬౫॥
గ్రహణీ కామలాసూచీ చ్ఛర్దిర్మూర్ఛా శ్మరీతృషా ।
శాకినీడాకినీ ఘోరా ఇత్యాద్యా బాహ్యహేతుకాః॥ ౬౬॥
ఏవంపరివృతం దృష్ట్వా మనస్యేవం వ్యచారయత్ ।
మత్తఃకో స్త్యధికోలోకే సజానే భవితవ్యతామ్॥ ౬౭॥
బ్రహ్మవిష్ణు మహేశాద్యా హనసీయాః ప్రమాదతః ।
ఏవంవిచార్య మనసి మహేశం హంతుముద్యతః॥ ౬౮॥

తా॥ అంత బ్రహ్మదేవుడును వివాహితుడైన కాలునుద్దేశించి యోస్వామీ? శీఘ్రముగదయచేయుము సృష్టిని సంహరింపుము. అని వేడుకొనియెను,

అంత నక్కాలుండును భవితవ్యతా సహాయంబునను తన ప్రభావాతిశయంబునను క్షయము, జ్వరము, పాండువు, కాసము, శ్వాసము, పానాత్యయము మొదలగు రోగరూపములైన ఆంతరంగిక భృత్యులను; పాములు, పెద్దపులులు, తోడేళ్లు, సింహములు, తేళ్లు, రాక్షసులు, ఏనుగులు, భూతములు, ప్రేతములు, పిశాచములు లోనగు బాహ్యపరిచారకులను;

అభ్యంతరశక్తివలన మోహినియను శక్తిని, తృష (ఆశ), లజ్జ, అహంకారము, బుద్ధి, ఆధి (మనోరోగము), నిద్ర, ద్వేషము, భయము మొదలగు భృత్యగణములను;

బాహ్యశక్తివలన గ్రహణి, కామల, విషూచిక, వమనము, మూర్ఛ, అశ్మరి, తృష (దప్పి), శాకిని, డాకిని, మొదలగు భృత్యవర్గమును భూభారమును హరింపజేయుటకై సృజించెను. ఇట్లు సంపూర్ణసైన్యంబు నాయత్తపరచుకొని ఇంక లోకంబున నాకన్న నధికుండెవడు? భవితవ్యత యెట్లు నడపించునో దెలియనేరనని దలంచుచు మున్ముందు బ్రహ్మవిష్ణు మహేశ్వరాదుల సంహరింపవలయునని యిచ్చగించి మహాదేవునిదరిజేరి చంపుటకు సన్నద్ధుడయ్యెను.

—॥ శీతలాజననము. ॥—

శ్లో॥తందృష్ట్వాతు మహేశేన శక్తిరేకా ప్రదర్శితా ।
అతిఘోర విరూపాక్షీ సంకీర్ణజఘనోదరీ॥ ౬౯॥
దందహ్యమానకోపేన జ్వాలయంతీ దిశోదశ ।
తస్యాస్తు దృష్టిపాతేన కాలస్సర్వాఙ్గ పీడితః॥ ౭౦॥
నానాస్ఫోటైః పరివృతో దహ్యమానో రుషాగ్నినా ।
తస్యేదృశీ మవస్థాంతు దృష్ట్వా దాహాదరోగదాః॥ ౭౧॥
తథైవా వివిశుస్సర్వే కః ప్రభుః కశ్చసేవకః ।
బలినస్సర్వ ఏవస్యు స్సేవకా నిర్బలస్యన॥ ౭౨॥
భగ్నాహంకారకం దృష్ట్వా తంకాలం భవితవ్యతా ।
ఈషద్విహాస్య తం ప్రాహ నతేసాధు రహంకృతిః॥ ౭౩॥
మదధీనం జగత్సర్వం మదాజ్ఞా క్రియతాం త్వయా ।
త్వయా స్వతన్త్రితారంభః కృతస్తేనే దృశీ గతిః॥ ౭౪॥
ఏషా మదంశసంభూతా శీతలా తాం ప్రసాదయ ।
అవశ్యం తవసాహాయ్యం కరిష్యతి త్వయాదృతా॥ ౭౫॥

తా॥ మహాదేవుఁడును వానిభీకరకృత్యంబును విలోకించి జఘనమువరకును వ్రేలాడు దీర్ఘోదరంబుతో ఘోరరూపిణియు రోషాగ్నివలన ప్రజ్వలించుచున్న నయనంబులుగలదియునగు నొక్క మహాశక్తిని గనుపరచెను. పదిదిక్కుల నొక్కసారిగ మంటబెట్టునట్లున్న యామహాశక్తి దృష్టిప్రసారంబు సోకినమాత్రముననే క్రూరుండగు నక్కాలుని యొడలంతయు నానావిధంబులగు స్ఫోటంబులతో నిండిభగభగయనిమండుచుండెను.

ఇట్టి దురవస్థను గనిపెట్టి దాహాది రోగంబులు నావహింపదొడంగె. లోకమున బలవంతున కందరును సేవకులుగాని దుర్బలులకొక్కఁడును సహాయుఁడు గాఁడుగదా!



ఇట్లహంకారంబు దొరంగి యభిమానంబు చచ్చిపడియున్న యక్కాలుని వీక్షించి చిఱునగవునగి భవితవ్యత యిట్లనియె. నీకు దురహంకారంబుతగదు. నీవు స్వతంత్రించుటంబట్టియే యిట్టిముప్పు వాటిల్లె. జగత్త్రయము నావశంబైయున్నది. గాన నాయాజ్ఞాప్రకారంబు వర్తింతువేని యెల్ల శుభంబులుంగలుగును. ఇమ్మహాశక్తియు మదంశసంభూతురాలగు శీతలయనంబరగు. ఈమె నారాధించితివేని యేలోపంబును లేకుండగాపాడును.

—॥ కాలుడుశీతలను స్తుతించుట. ॥—

శ్లో॥వందేహం శీతలాందేవీం రాసభస్థాం దిగంబరామ్ ।
మార్జనీ కలశోపేతాం శూర్పాలంకృత మస్తకామ్॥ ౭౬॥
వందేహం శీతలాందేవీం సర్వరోగ భయాపహామ్ ।
యామాసాద్య నివర్తంతే విస్ఫోటక భయంమహత్॥ ౭౭॥
శీతలేశీతలేచేతి యోబ్రూయా ద్దాహపీడితః ।
విస్ఫోటక భయంఘోరం గృహేతస్య నజాయతే॥ ౭౮॥
శీతలే జ్వరదగ్ధస్య పూతిగన్ధ గతస్యచ ।
ప్రణష్ట చక్షుషఃపుంస స్త్వామాహు ర్జీవనౌషధమ్॥ ౭౯॥
శీతలే తనుజాన్రోగా న్నృణాం హరసిదుస్తరాన్ ।
విస్ఫోటక విశీర్ణానాం త్వమేకామృత వర్షిణీ॥ ౮౦॥
గలగణ్డ గ్రహారోగా యేచాన్యే దారుణా నృణామ్ ।
త్వదనుధ్యానమాత్రేణ శీతలే యాన్తి సంక్షయమ్॥ ౮౧॥
నమన్త్రిం నౌషధం తస్త్రిం పాపరోగస్య విద్యతే ।
త్వమేకా శీతలే ధాత్రీ నాన్యాం పశ్యామి దేవతామ్॥ ౮౨॥
మృణాళతన్తు సదృశీం నాభిహృన్మధ్యసంస్థితామ్ ।
యస్త్వాం సంచిన్తయేద్దేవి తస్యమృత్యు ర్నజాయతే॥ ౮౩॥

తా॥ కరంబుల కలశంబును, చీపురుకట్టయును, శిరంబున చేటయు నుంచుకొని దిసమొలతో గాడిదెపై నెక్కి యొప్పుచున్న శీతలామహాదేవిని మ్రొక్కుచున్నాను.

ఏమహాదేవి నాశ్రయించిన ఘోరమగు విస్ఫోటక భయము నివారణమగునో యట్టి రోగభయసంహారిణియగు శీతలాదేవి కంజలియొనర్తు.

విస్ఫోటకరోగంబున దాహపీడితుండైన యెవ్వడు "శీతలా శీతలా" యని యుచ్చరించునో వానియింట విస్ఫోటకభయము గలుగదు.

ఓ శీతలామహాదేవీ? జ్వరతాపముచే మంటలెత్తినవానికిని దుర్గంధముతోఁగూడినవానికిని కన్నులు పోయినవానికిని జీవనాధారభూతంబగు నౌషధంబువంటిదానవు నీవేయని పెద్దలందురు.

మనుష్యుల శరీరములయందు బుట్టిన దుష్టంబులగు రోగంబులనెల్ల దూరముగా బారదోలుదువు. స్ఫోటకమువలన శిథిలమైన శరీరముగలవారికి అమృతవర్షమును గురిపించి యానందమును గలుగజేయుదువు.

గలగండముగల గ్రహములు మొదలగునవియు ఇతరములగు దారుణ రోగములును నీస్మరణమాత్రమున నశించిపోవును.

పాపరూపంబగు నీమహా కఠిన రోగంబునకు మంత్రములుగాని యౌషధములుగానిలేవు. దీనికి నీవొక్కతెవుమాత్రమే రక్షింపగలదానవు. మరి యేదేవతయు గనుంగొనరాదు.

నాభికిని హృదయమునకును మధ్యభాగమున తామరతూటితోనుండు దారమువలె ప్రకాశించుచున్న నీస్వరూపమును ధ్యానించువారలకు మృత్యువుసయితమురాదు.

—౹ శీతలాదేవి కాలునకు వరములొసగుట ౹—

శ్లో॥ ఏవం స్తుతా తదా దేవీ శీతలా ప్రీత మానసా ।
ఉవాచ వాక్యం కాలాయ వరం వరయ సత్వరమ్॥ ౮౪॥



అహోహాద్భుతమాహాత్మ్యం తవదృష్టంమయాధునా ।
పీడామమతు మాక్షిప్రం ప్రహర్షం కురు తేసదా॥ ౮౫॥

—౹ శీతలోవాచ. ౹—

ఏషాతవ జగత్కర్త్రీ భార్యేయం భవిత్యతా ।
అస్యా ఆజ్ఞాం ప్రవర్తన్తే బ్రహ్మావిష్ణు మహేశ్వరాః॥ ౮౬॥
అహంత్వంచ మహేశాద్యా మమాధీనాస్తు తన్మతాః ।
బుద్ధ్యధీనాశ్చ జాయన్తే యాదృశీ భవితవ్యతా॥ ౮౭॥
సాహాయ్యం తే కరిష్యామి హరిష్యామి ఇమాః ప్రజాః ।
ఉపోదకీతుయాఖాదే దాదావుష్ణం తతఃపరమ్॥ ౮౮॥
తంగర్భం భక్షయిష్యామి సాపిచేద్దుష్టభాగ్భవేత్ ।
సన్తుష్టా శీతలేనాహం సదా తత్సేవకస్యచ॥ ౮౯॥

తా॥ పైజెప్పినవిధముగ సంనుతింప నద్దేవియు ప్రసన్నురాలయి నీకు వలయువరంబు వేడుమన నమ్ముడై యాతడిట్లనియె.

అమ్మా అద్భుతమగు నీమాహాత్మ్యము గనుగొంటిని. నీయనుగ్రహమున నాపీడనంతయు నివర్తింపజేసి పరమానందంబు నొందింపుము.

అని వేడ నద్దేవియు నీభార్యయగు భవితవ్యతననుసరించియే జగత్తయు నుద్భవించుచున్నది. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నీమెయాజ్ఞననుసరించి ప్రవర్తించుచుందురు.

నీవును నేనును మహేశ్వరాదులుంగూడ భవితవ్యతయెట్లుండునో అట్టి బుద్ధికధీనుల మగుచుందుము. ప్రజలను సంహరించుచు నీకు సర్వవిధముల సహాయపడుచుండెదను.

ప్రథమ రజస్వలయగుచిన్నది ఆదియం దుష్ణపదార్థములను భక్షించి యనంతరమున దుష్టభోజనముచేయునది యయ్యోనేని యామెకు సంప్రాప్తమగు గర్భమును భంగపరతును.

శీతలపదార్థములును, వానిని భుజించువారును నాకు సంతోషహేతువులని యెఱుంగుము.

శ్లో॥ ప్రత్యహంయా సమశ్నాతి మాలత్యర్క ముపోదకీ।
తస్యా గర్భం నస్పృశామి యావజ్జీవం నసంశయః॥ ౯౦॥
మమకోపేన సంయాతం దాహోయస్తు నరోత్తమః।
దధిభక్తం బ్రాహ్మణేభ్యో జలమేభ్యః ప్రదాయచ॥ ౯౧॥
స్వయమశ్నాతి సప్తాహం తస్యపీడాం హరామ్యహమ్।
అష్టకంచ మమైతద్ధి యఃపఠేన్మానవ స్సదా॥ ౯౨॥
విస్ఫోటక భయంఘోరం కులేతస్య నజాయతే।
శ్రోతవ్యం పఠితవ్యంచ నరైర్భక్తి సమన్వితైః॥ ౯౩॥
ఉపసర్గ వినాశాయ పరంస్వస్త్యయనం మహత్।
శీతలాష్టకమేతద్ధి నదేయం యస్యకస్యచిత్॥ ౯౪॥
దాతవ్యం సర్వదా తస్మై భక్తిశ్రద్ధాన్వితోహియః।
ఏవముక్త్వా స్తతస్సర్వే యథైవ భవితవ్యతా॥ ౯౫॥
తథా లోకాఞ్జిఘాంసన్తి కాలస్య వశమాగతాః।
అథవక్ష్యే శీతలాది చికిత్సార్కం ప్రభావతః॥ ౯౬॥

తా॥ ప్రతిదినమును జాజిపూవుల యర్కమును సేవించు గర్భవతికి జీవితకాలములో నెన్నడును గర్భబాధలను గలిగింపనని నిశ్చయముగా తెలియుము. నాకోపమున జనించిన దాహమువలన పీడితుండగువాడు దధ్యోదనమునుచల్లని జలమును బ్రాహ్మణులకొసంగి తానును నేడుదినంబులుభుజించిన యాబాధలను దొలగింతును.

పైనుదహరించిన నాయష్టకమును యెప్పుడును పఠించుచుండు వాని కులమున స్ఫోటకభయమురాదు.



మఱియు భక్తియుక్తులై యెల్లమానవులు నుపద్రవములు రోగములును గలుగకుండ సర్వశుభంబులు చేకూరుటకుగాను నాయష్టకమును చదువుచు వినుచు నుండవలయును.

ఈశీతలాష్టకమును భక్తి శ్రద్ధలతో గూడినవానికి తప్ప యితరుల కొసంగంజనదు.

అనియిట్లు శీతల యానతిచ్చిన యనంతరంబ యెల్ల సైన్యంబులునుభవితవ్యతానుకూలంబుగ కాలునకు వశవర్తులై సృష్టిసంహారంబునకు సమకట్టెను.

—॥ శీతలాహరంబులైన యర్కములు. ॥—

శ్లో॥ జాత్యర్కం వాకదళ్యర్కం శతపత్రార్కమేవవా।
రేణుభుంజ్యా ద్దధిభక్తాభ్యాం శీతలాతం నమారయేత్॥
చన్దనం వాసకోముస్తం గుడూచీం ద్రాక్షయాసహ।
ఏషామర్క శ్శీతలశ్చ శీతలా జ్వరనాశనః॥ ౯౭॥

తా॥ జాజిపూవులయర్కము, అరటిపండ్లయర్కము, తామరపూవుల యర్కము వీనిని సేవించి పెరుగన్నమును భుజించినవారిని శీతలహింసింపదు. చందనము, అడ్డసరము, తుంగగడ్డలు, తిప్పతీగ, ద్రాక్ష ఈ యోషధుల యర్కము శీతలమైనదియు శీతలాజ్వరమును హరించునదియునగును.

—॥ శీతలామంత్రము. ॥—

శ్లో॥ తారోమాయా శీతలేతి చతుర్థ్యన్తం హృదన్తకమ్।
మన్త్రముచ్చార్య యోదద్యా ద్దధీని శతసంఖ్యయా॥ ౯౯॥
సచన్దనేన శీతేన శతపత్రార్కకేణచ।
అవశ్యమేవ సప్తాహ ప్రయోగా ద్వ్రణనాశనః॥ ౧౦౦॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య విరచితార్కప్రకాశే
షష్ఠశతకం సమ్పూర్ణమ్.

---

తా॥ "ఓం హ్రీం శీతలాయైస్వాహా" అను మంత్రమున నూరుసార్లు మంత్రించి చందనార్క శతపత్రార్కములతోఁగూడిన పెరుగును యేడుదినములు ప్రయోగించిన వ్రణములు నివారణమగును.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాండ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషజ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్రీ తాత్పర్యము
సమాప్తము.

---

# సప్తమ శతకమ్.

—:0:—

షష్ఠశతకమున వ్రణచికిత్స మున్నగుదానినిజెప్పి యీశతకమున వెంట్రుకలు నెఱియుట, ఇంద్రలుప్తము (వెంట్రుకలూడి బట్టకట్టుట), దారుణకము మున్నగు క్షుద్రరోగముల చికిత్స ప్రధానముగాకల చికిత్సలజెప్పుట.

—॥ నెఱసిన వెంట్రుకలు నల్లబడుటకు త్రిఫలాద్యర్కము. ॥—

శ్లో॥ త్రిఫలా నీలికాపత్రం భృఙ్గరాజ అయోమలమ్ ।
అవిమూత్రార్కసంపిష్టం లేపాత్కృష్ణీకరం పరమ్ ॥ ౧॥

తా॥ త్రిఫలములు, నీలియాకు, గుంటగలిజేరు, ఇనపచిట్టము ఈ వస్తువులను గొఱ్ఱెల మూత్రమున జనించిన యర్కమునుకలిపినూరి వెంట్రుకలకు బూసిన నెఱిసినవి నల్లనై యుండును.

—॥ ఇంద్రలుప్త చికిత్స. ॥—

శ్లో॥ మసీతు గజదన్తస్య ఛాగక్షీరం రసాఞ్జనమ్ ।
వటప్రరోహకంపిష్ట మిన్ద్రలుప్తఘ్న మౌషధమ్॥ ౨॥

తా॥ ఏనుగు దంతములనుకాల్చి మసిజేసి దానితో మేకపాలను, రసాంజనమును, మఱ్ఱిచిగుళ్లను జేర్చినూరి తలకుబూసిన ఇన్ద్రలుప్త (బట్టతల) రోగము నివర్తించి వెంట్రుకలు చక్కగ మొలచును.

—॥ దారుణకరోగమునకు ఆమ్రబీజాద్యర్కము. ॥—

శ్లో॥ ఆమ్రబీజంచ పథ్యాచ దుగ్ధనిర్వాపితం త్ర్యహమ్ ।
తదర్కోహన్తి లేపేన త్ర్యహాద్దారుణ దారుణమ్॥ 3॥

తా॥ మామిడివిత్తనములు, కరకకాయలు వీనిని మూడుదినములు ఆవుపాలలో నానబెట్టి యర్కమునుదీసి మూడుదినములు పూసినచో మిక్కిలి క్రూరమగు దారుణకమను రోగము నివర్తించును.

(ఇచ్చట దారుణకమనునది కఫవాతముల ప్రకోపముచే శిరస్సునందలి వెంట్రుకల మొదళ్లయందు చర్మము కఠినమై దురదకలిగి పగులునట్టి క్షుద్ర రోగవిశేషమని యెఱుంగునది.)

—॥ అరూంషికకు నీలోత్పలాద్యర్కము. ॥—

శ్లో॥ నీలోత్పలస్య కిఞ్జల్కమామలం మధుయష్టికా।
ఛిన్నం గోమూత్రకే చైవ తదర్కోఽరూంషి నాశయేత్॥

తా॥ నల్లకలువపూవులయందలి కేసరములు, ఉసిరికెకాయలు, అతిమధురము వీనిని గోమూత్రమునజేర్చి యర్కమునుదీసి పూసినయెడ అరూంషికలు (శిరమునజనించు నొకవిధములైన కురుపులు) మానును.

—॥ మటిమలకు శాల్మల్యాద్యర్కము. ॥—

శ్లో॥ కేవలం పయసా లిప్త్వా తీక్ష్ణాః శాల్మలికణ్టకాః।
తదర్కస్య త్ర్యహం లేపాన్ముఖదూషీ వినశ్యతి॥ ౫॥

తా॥ మిక్కిలి తీక్ష్ణములగు బూరుగముండ్లను నీళ్లుబోసినూరి యందుండి యర్కమునుదీసి పూసినచో ముఖమున కాంతినిచెరచునట్టి మటిమలు నశించును.

—॥ వ్యంగమునకు వటాఙ్కురాద్యర్కము. ॥—

శ్లో॥ వటాఙ్కురం మసూరాశ్చ మఞ్జిష్ఠా క్షౌద్రమేవచ।
జలచ్ఛిన్నం తదర్కస్తు ముఖవ్యఙ్గవినాశనః॥ ౬॥

తా॥ మఱ్ఱిచిగుళ్లు, చిరుశెనగలు, మంజిష్టి, తేనె ఈవస్తువులయందు నీళ్లుకలిపి యర్కమునుదీసి పూసినచో ముఖమున జనించు వ్యంగము (మంగు) నశించును.

—॥ గోరుచుట్టుకు కాశ్మర్యాద్యర్కము. ॥—

శ్లో॥ కాశ్మర్యార్కేణ కోష్ణేన సిఞ్చేదఙ్గుళివేష్టకమ్।
కోమలైస్సప్తభిస్తస్య పత్రైర్బద్ధం హరేద్గదమ్॥ ౭॥



తా॥ పెద్దగుమ్మడిచేసైన యర్కమును కొంచెముగ వెచ్చజేసి వ్రేలికి బూసి పెద్దగుమ్మడి చిగురుటాకుల నేడింటిని వ్రేలిపైనునిచి కట్టుగట్టినయెడ అంగుళివేష్టనము (వ్రేలియందుజనించిన గోరుచుట్టు) మానును.

—॥ రొంటియందుకల్గిన దురదకు సర్జకాద్యర్కము. ॥—

శ్లో॥ సర్జసైన్ధవసిద్ధార్థసితాకుష్ఠాఽర్కధావనాత్।
కటికచ్ఛ్వాశ్శమంగచ్ఛేత్ లిఙ్గోత్థో నాత్ర సంశయః॥ ౮॥

తా॥ గుగ్గిలము, సైంధవలవణము, తెల్లావాలు, చక్కెర, చెంగల్వకోష్టు వీనినన్నిటినిజేర్చి యర్కమునుదీసి యాయర్కముచే కడిగినయెడ కటిస్థలమునందును(రొంటియందు), గుహ్యమునందును గల్గినదురదనివర్తించును.

—॥ బాలులకు గుదస్థానమునగల్గు దురదకు శఙ్ఖకాద్యర్కము. ॥—

శ్లో॥ శఙ్ఖసౌవీరయష్ట్యర్కైః ప్రత్యహం క్షాళయేద్గుదమ్।
గుదకణ్డూం బాలకస్య యోగోహన్తి నసంశయః॥ ౯॥

తా॥ శంఖము, సౌవీరము, అతిమధురము, వీనినిజేర్చి యర్కముదీసి ఆయర్కముచే గుదస్థానమును ప్రతిదినంబును కడుగుచున్నయెడ బాలులకు గుదస్థానమున బొడమిన దురద నిస్సందేహముగ నివర్తించును.

—॥ గుదభ్రంశమునకు పద్మిన్యాద్యర్కము. ॥—

శ్లో॥ పద్మినీమృదుపత్రాణామర్కం యస్సితయాసహ।
గుదనిస్సరణం తస్య నశ్యేన్మాసాన్నసంశయః॥ ౧౦॥

తా॥ లేతతామరాకులనుండి యర్కమునుదీసి యందుచక్కెరను కలిపి యొకమాసమువరకు సేవించినచో గుదనిస్సరణమను రోగము నివర్తించును. (గుదనిస్సరణమనునది గుదభ్రంశమని నిదానగ్రంథమునందు కనబడుచున్నది అతిసారము ప్రబలమై దానంజేసి గుదము స్వస్థానమునుండి వెలుపలికి వెడలిన నయ్యది గుదభ్రంశమని చెప్పబడును.)

—॥ సూర్యావర్తమునకు భృంగరాజార్కము. ॥—

శ్లో॥ భృఙ్గరాజరసార్కోయః క్షీరతుల్యో ఽర్కతాపితః ।
సూర్యాఽవర్తంనిహన్త్యాశు నస్యేనైవ ప్రయోగరాట్॥

తా॥ గుంటకలగరాకు రసమునుండి యర్కమునుదీసి దానికిసమభాగముగ పాలుగలిపి యెండలోనునిచి నస్యముచేసినచో (ముక్కునపీల్చినయెడ) సూర్యావర్తము (ఒంటిచెంపనొప్పి) అతిశీఘ్రముగ నివర్తించును.

—॥ అర్ధావభేదమునకు విడంగాద్యర్కము. ॥—

శ్లో॥ విడఙ్గతిలకృష్ణాంశ్చ సమంపిష్ట్వా ప్రలేపయేత్ ।
ఏతదర్కస్య నస్యేన చ్ఛాఽర్ధభేదం వ్యపోహతి॥ ౧౨॥

తా॥ వాయువిడంగములు, నల్లనినువ్వులు ఈరెంటిని సమభాగముగ కలిపి నూరి పట్టువేసినను; వీనినుండి తీయబడిన యర్కమును నస్యము జేసినను అర్ధావభేదకమను శిరోరోగము నివర్తించును.

—॥ శిరోరోగములకు పథ్యాద్యర్కము. ॥—

శ్లో॥ పథ్యాఽక్షధాత్రీరజనీగుడభూనిమ్బనిమ్బకైః ।
గుడూచ్యర్కో హరేత్పీడాం సర్వామపి శిరోద్భవామ్॥

తా॥ కరకకాయలు, తానికాయలు, ఉసిరికెకాయలు, పసుపు, బెల్లము, నేలవేము, వేము, తిప్పతీగె వీనినన్నిటినిజేర్చి యర్కముదీసి యుపయోగించినచో నానావిధములగు శిరోరోగములన్నియు నివర్తించును.

—॥ శంఖకశిరోరోగమునకు దార్వ్యాద్యర్కము. ॥—

శ్లో॥ దార్వీ హరిద్రా మఞ్జిష్ఠా భూనిమ్బో శీరపద్మకైః ।
మదనశ్చ తదర్కస్తు శఙ్ఖపీడా ప్రశామ్యతి॥ ౧౪॥

తా॥ మ్రానిపసుపు, పసుపు, మంజిష్ఠి, నేలవేము, వట్టివేళ్లు, పద్మకము, మంగకాయ, అనునీద్రవ్యములనుండి యర్కమునుదీసి యుపయోగిం



—॥ అలసకమున (అడుసుపుండ్లకు) ఆరనాళాద్యర్కము. ॥—

శ్లో॥ ఆరనాళార్కేణ పాదౌ లిప్త్వా లేపోఽలసేహితః ।
పటోలకునటీనిమ్బ రోచనాఽమలకై స్తిలైః॥ ౧౫॥

తా॥ గంజినుండి యర్కమునుదీసి అందు చేదుపొట్ల, మణిశిల, వేప, గోరోచనము, ఉసిరికెకాయలు, నువ్వులు వీనినినూరికలిపి పాదములకు బూసినచో అలసకము (పాదములయందుకలుగు అడుసుపుండ్లు) నివర్తించును.

—॥ అలసకమునకు భృంగరాజాద్యర్కము. ॥—

శ్లో॥ కేవలం భృఙ్గరాజార్క ఉష్ణో దార్వీసుపేషితా ।
పాదే బద్ధ్వాఽనయోః కల్కం దినైకేన సుయోభవేత్॥

తా॥ గుంటకలగరాకు అర్కమున పసుపునూరి కల్కముజేసి పాదములయందునిచి కట్టుగట్టినయెడ నొక్కదినమునకే పాదములయందు జనించిన అడుసుపుండ్లుమానును.

—॥ చర్మకీలాదిరోగములకు చికిత్స. ॥—

శ్లో॥ చర్మకీలం జతుమణి ర్మషక స్తిలకాలకః ।
ఉత్కృత్య శఙ్ఖద్రావేణ దగ్ధోనోత్పద్యతే పునః॥ ౧౭॥

తా॥ చర్మకీలము(పులిపులికాయ), జతుమణి (నల్లనిరంగుకలిగి నునుపుగల్గి శరీరమున సున్నతముగనుండు పుట్టుమచ్చ), మషకము (మినపగింజవలె నల్లనైనపుట్టుమచ్చ), తిలకాలకము (నువ్వుగింజవంటి యాకారముగల్గిన పుట్టుమచ్చ) అనునీ క్షుద్రవ్యాధులయందు వానిని కొంచెముగ చీల్చి శంఖద్రావకముచే దహించిన నవి మరలజనించక మానును.

—॥ నేత్రాభిష్యందమునకు అహిఫేనాద్యర్కము. ॥—

శ్లో॥ అహిఫేనార్కమధ్యే హి త్రిఫలాచూర్ణ పోటలీ ।
ప్రతిసారే హితా నేత్రే సర్వాఽభిష్యన్దశాన్తయే॥ ౧౮॥

తా॥ త్రిఫలములను చూర్ణము జేసి గుడ్డలోపొట్లముగట్టి నల్లమందుచేనైన యర్కమున భావనజేసి కన్నులయందు ప్రతిసారము (ఔషధమునునిచి మెల్లగ రుద్దుట) జేసినచో నభిష్యంద (కండ్లకలక) రోగము లన్నియు నివర్తించును.

—﴾ నేత్రరోగములయందు తర్పణవిధి. ﴿—

శ్లో॥ వాతాతపరజోహీనవేశ్మన్యుత్తానశాయినః ।
ఆధారౌ మాషచూర్ణేన క్లిన్నేన పరిమణ్డలే॥ ౧౯॥
సమం దృష్ట్వా సమం బద్ధ్వా కర్తవ్యౌ నేత్రకోశయోః।
పూరయేన్నయనే తేన తత ఉన్మీలయేచ్ఛనైః॥ ౨౦॥
భిషగ్వరైస్తు కథితః పురాణై స్తర్పణోవిధిః ।
యద్రూక్షం పరిశుష్కఞ్చ నేత్రం కుటిలమావిలమ్॥ ౨౧॥
శీర్ణపక్ష్మ సిరోత్పాత కృచ్ఛ్రోన్మీలన సంయుతమ్।
తిమిరార్జున శుక్లాద్యై రభిష్యన్దాఽధి మన్థకైః॥ ౨౨॥
శుష్కాఽక్షిపాక శోథాభ్యాం యుక్తంవాతవిపర్యయైః।
తన్నేత్రతర్పణే యోజ్యం నేత్రకర్మవిశారదైః॥ ౨౩॥

తా॥ మరియు నభిష్యన్దరోగముకల మనుజుని ఎండయు, గాలియు, దుమ్మును లేనియింట వెల్లకిలబరుండబెట్టి నేత్రముల కాధారములగు కనురెప్పలను సమముగదెరిచి పైజెప్పినప్రకారము అభినిచేనైన యర్కమునందు భావనజేసియుంచిన త్రిఫలాచూర్ణమునందు మాషపరిమితమును కన్నులదృష్టిస్థానమున రెండుకన్నులయందును సమకాలముననే నిండించి కొంతకాలమునిచి పిమ్మట మెల మెల్లగ దెరవవలెను. (ఇటుజేసినచో నభిష్యంద రోగముల న్నియు నివర్తించునని భావము). ఇయ్యది ప్రాచీనవైద్యులచే జెప్పబడిన సంతర్పణవిధియని యెరుంగునది. మఱియు కన్నులురూక్షమై చెమ్మలేకున్నను, వక్రమై కలకబారియున్నను, ఱెప్పవెండ్రుకలు రాలుచున్నను, సిరోత్పాత



మను రోగముచే బాధింపబడియున్నను, తెరచుటకు కష్టముగనున్నను, తిమిరము, అర్జునము, శుక్లము, అభిష్యన్దము, అధిమన్థము, శుష్కము (కన్నులు చెమ్మలేకుండుట), అక్షిపాకము (కనురెప్పలుపుండైయుండుట), కనురెప్పలు వాచియుండుట, ఇవిమున్నగు రోగములు కల్గియున్నను, వాతపర్యయమను రోగము జనించినను అట్టి నేత్రములయందు సంతర్పణమునకై పైజెప్పిన చూర్ణము నుపయోగింపందగునని నేత్రచికిత్సకులు వచించెదరు.

—﴾ ఆయా నేత్రరోగముల ననుసరించి తర్పణవిధికి కాలనియమము. ﴿—

శ్లో॥ ధారయేద్వర్త్మరోగేషు వాఙ్మాత్రాణాం శతంబుధః ।
స్వస్థే కఫే సన్ధిరోగే వాచ్యం పఞ్చశతాని చ॥ ౨౪॥
కఫే షట్కశతం కృష్ణరోగే సప్తశతం మతమ్ ।
దృష్టిరోగే శతాన్యష్టౌ అధిమన్థే సహస్రకమ్॥ ౨౫॥
సహస్రం వాతరోగేషు ధార్యమేవం హి తర్పణమ్ ।

తా॥ పైజెప్పిన సన్తర్పణ చూర్ణమును కన్నులయందునిచి వర్త్మ (కనురెప్పల) రోగములయందు నూరక్షరముల నుచ్చరించునంత కాలంబును, కఫము స్వస్థానముననుండుతరి కనురెప్పలకును గ్రుడ్డునకును సంధిస్థలముల జనించు రోగములయందు ఏనూరక్షరముల నుచ్చరించునంత కాలంబును, కఫ ప్రకోపముచేజనించిన రోగములయందు ఆరునూరు అక్షరముల నుచ్చరించునంతకాలంబును, నల్లగ్రుడ్డునజనించిన రోగములయందు ఏడునూర్ల అక్షరములను బల్కునంతకాలంబును, దృష్టిగత (కన్పాపలయందు జనించిన) రోగములయందు ఎనిమిదినూర్ల అక్షరములను వచించునంతకాలంబును, అధిమన్థరోగమునందును, వాతముచేజనించు నేత్రరోగములయందును వేయి యక్షరములను బల్కునంతకాలంబును ఉండనిచ్చి పిమ్మట కన్నులదెరవవలెనని భావము.

—॥ నేత్రరోగముల కన్నింటికిని పునర్నవాద్యర్కము. ॥—

శ్లో॥ పునర్నవాచ తువరీ కుమారీ త్రిఫలా నిశా॥ ౨౬॥
యష్టీ గైరికసిన్ధూత్థదార్వ్యఞ్జనయుగైః కృతః।
అర్కస్తత్పూరణేనాశు నేత్రరోగా శ్శమంయయుః॥ ౨౭॥

తా॥ గలిజేరు, నీరుకుగింజలు, కలబంద, త్రిఫలములు, పసుపు, అతిమధురము, గైరికము, సైంధవలవణము, మ్రానిపసుపు, అంజనద్వయము (రసాంజనము, నీలాంజనము), వీనినన్నింటిని జేర్చి చేయబడిన యర్కమును కన్నులయందునిచినచో నేత్రరోగములన్నియు నివర్తించును.

—॥ రేజీకటికి రసాఞ్జనాద్యర్కము. ॥—

శ్లో॥ రసాఞ్జనం హరిద్రే ద్వే మాలతీనవపల్లవః।
గోమయార్కస్తు రాత్ర్యన్ధం పూరణాద్ధన్త్యసంశయః॥

తా॥ రసాంజనము, పసుపు, మ్రానిపసుపు, జాజిచిగుళ్లు, గోమయము (ఆవుపేడ) వీనియర్కమును కన్నులయందునిచిన రేజీకటిమానును.

—॥ కాచాది నేత్రరోగములకు శఙ్ఖనాభ్యాద్యర్కము. ॥—

శ్లో॥ శఙ్ఖనాభి ర్విభీతస్య మజ్జా పథ్యా మనశ్శిలా।
పిప్పలీ మరిచం కుష్ఠం వచాఽజా దుగ్ధపేషితమ్॥ ౨౯॥
తదర్క పూరణాద్ధన్యా త్కాచం పటలమర్బుదమ్।
తిమిరం మాంసవృద్ధిఞ్చ వార్షికం పుష్పమేవచ॥ ౩౦॥

తా॥ శఙ్ఖనాభియను సుగన్ధద్రవ్యము, తానికాయలోనిపప్పు, కరకకాయ, మణిశిల, పిప్పళ్లు, మిరియాలు, చెంగల్వకోష్టు, వస వీనినన్నింటిని మేకపాలతోనూరి యర్కమునుదీసి కన్నులయందునిచిన కాచరోగము, పటలములు, నేత్రార్బుదము, తిమిరరోగము, కన్నులపై దుర్మాంసము వృద్ధినొందుట, సంవత్సరకాలమునకు లోపుగజనించిన కంటిపువ్వులు ఇవియన్నియు నివర్తించును.



—॥ కర్ణరోగములకు శృంగబేరాద్యర్కము. ॥—

శ్లో॥ శృఙ్గబేర క్షౌద్రసిన్ధు స్తైలార్కేణ చ పూరణమ్।
కర్ణశూలే కర్ణనాదే బాధిర్యేక్ష్వేడ ఏవచ॥ ౩౧॥

తా॥ అల్లము, తేనె, సైంధవలవణము, నూనె వీని సముదాయము నుండి యర్కముదీసి చెవిలోనుంచినయెడ చెవిపోటు, చెవిలోనొకవిధమగు ధ్వనివినబడుట, చెవుడు, కర్ణక్ష్వేడము (చెవులకు వేణునాదమువంటి ధ్వని వినబడుట), ఈకర్ణరోగములన్నియు నివర్తించునని భావము.

—॥ కర్ణరోగములకు ఛాగమూత్రార్కము. ॥—

శ్లో॥ తీవ్రశూల యుతేకర్ణే సశబ్దక్లేదవాహిని।
దేయశ్ఛాగల మూత్రార్కః కోష్ణస్సైన్ధవసంయుతః॥

తా॥ చెవియందు మిక్కుటమగు పోటుగల్గి యొకవిధమగు ధ్వనివినబడుచు చీముకారుచుండినయెడల మేకలమూత్రమునుండి సిద్ధమైన యర్కమును వెచ్చజేసి యందు సైంధవలవణమును కలిపి చెవిలోనింపినచో నట్టిబాధలు నివర్తించును.

—॥ చెవిలోచీముగారుటకు ఆమ్రాద్యర్కము. ॥—

శ్లో॥ ఆమ్రజమ్బూప్రవాళాని మధుకస్య వటస్యచ।
ఏతదర్కః పూరణేన పూయకర్ణగదం హరేత్॥ ౩౩॥

తా॥ మామిడిచిగురు, నేరేడుచిగురు, ఇప్పచిగురు, మఱ్ఱిచిగురు, వీనినన్నింటినిచేర్చి యర్కముదీసి చెవిలోనింపినచో చెవిలో చీముగారుట నిలుచును.

—॥ కంటిలోపువ్వులకు వర్తిప్రయోగము. ॥—

శ్లో॥ గోమూత్రే హరితాలంచ తథామాహిషగుగ్గులుమ్।
సప్తాహం శోధయేన్నిత్యం శతశః పరిభావితమ్॥ ౩౪॥

కరఞ్జబీజ వర్త్యా తద్దృష్టేః పుష్పం వినాశయేత్।

తా॥ హరిదళమును, మైసాక్షిగుగ్గిలమును గోమూత్రమునందు ఏడు దినములు నూరుమార్లు భావనజేసి శుద్ధియైనపిదప కానుగకాయను కూడచేర్చి పొడిజేసి దానిచే వత్తినిసిద్ధపరచి యుపయోగించినచో కన్నులయందు జనించిన పువ్వులు నివర్తించును.

—॥ క్లిన్నవర్త్మమను నేత్రరోగమునకు రసాఞ్జనాద్యర్కము. ॥—

శ్లో॥ రసాఞ్జనం సర్జరసః జాతీపుష్పం మనశ్శిలా॥ ౩౫॥
సముద్రఫేనం లవణం గైరికం మరిచం తథా।
మధుచ్ఛిన్నైశ్చ తదర్కస్య పూరణాత్క్లిన్నవర్త్మని॥ ౩౬॥
పక్ష్మాణి రోహేత్కణ్డూంశ్చ హన్యాదర్కస్య పూరణాత్।

తా॥ శుద్ధిజేసిన రసాఞ్జనము, సర్జరసము, జాజిపువ్వులు, శుద్ధిజేసిన మణిశిల, సముద్రపునురుగు, సైంధవలవణము, గైరికము, మిరియాలు, వీనినన్నిటిని తేనెలోకలిపి యర్కమునుదీసి చెవిలోనింపిన క్లిన్నవర్త్మమను నేత్ర రోగమును శమింపజేసి కనురెప్పలయందు వెండ్రుకలమొలవజేయును. రెప్పలయందలి దురదను పోగొట్టును.

—॥ నేత్రస్రావమునకు బబ్బూలార్కము. ॥—

శ్లో॥ బబ్బూలార్కః క్షౌద్రయుక్తో నేత్రస్రావం హరేత్క్షణాత్॥

తా॥ నల్లతుమ్మచెక్కచేనైన యర్కమును తేనెతోకలిపి కన్నులయందునిచిన కన్నులనీరుగారుట శీఘ్రముగ నివర్తించును.

—॥ నేత్రరోగములకు పునర్నవార్కము. ॥—

శ్లో॥ పునర్నవాయాశ్శ్వేతాయాః అర్కో హన్యాద్దృగామయాన్।
దుగ్ధేన కణ్డూం క్షౌద్రేణ నేత్రస్రావంచ సర్పిషా॥ ౩౮॥
పుష్పం తైలేన తిమిరం కాఞ్జికేన నిశాన్ధతామ్।



తా॥ తెల్లగలిజేరు వేరునుండి తీయబడినయర్కమును ప్రయోగించిన నేత్రరోగములన్నియు నివర్తించును. మఱియు నీయర్కమును పాలతో జేర్చి యుపయోగించినయెడ కంటినవయు, తేనెతోకలిపి యుపయోగించినచో కన్నీరుగారుటయు, నేతితోకలిపి యుపయోగించునెడ కంటియందలి పువ్వును, నూనెతో జేర్చి ప్రయోగించునెడ తిమిరరోగంబును, కాంజికమును కలిపి ప్రయోగించినయెడ రేజీకటియు నివర్తించును.

—॥ పీనసాదిరోగములకు కట్ఫలాద్యర్కము. ॥—

శ్లో॥ కట్ఫలం పౌష్కరం శృఙ్గీ రోవ్యోషం యాసశ్చకారవీ॥
ఏతదర్కశ్శృఙ్గబేరరసయుక్తో గదాన్ హరేత్।
పీనసం స్వరభేదఞ్చ తమకం సహలీమకమ్॥ ౪౦॥
సన్నిపాతం కఫం వాతం శ్వాసంకాసంచ నాశయేత్।

తా॥ కాయఫలము, పుష్కరమూలము, కర్కాటకశృంగి త్రికటుకములు, దూలగొండి, నల్లజీలకఱ్ఱ, వీనినన్నిటిని జేర్చి యర్కమునుదీసి యల్లపు రసముతోగలిపి సేవించినయెడ పీనసము, స్వరభేదము, తమకశ్వాసము, హలీమకము (కామలాభేదము), సన్నిపాతము, కఫరోగములు, వాతరోగములు, శ్వాసకాసములు, ఈరోగములన్నియు నివర్తించును.

—॥ నాసికారోగమునకు వ్యాఘ్ర్యాద్యర్కము. ॥—

శ్లో॥ వ్యాఘ్రీదన్తీ వచాసిన్ధు స్సురసా వ్యోష సైన్ధవమ్॥ ౪౧॥
సిహ్మోర్కో నాసికాక్షిప్తః పూతినాసాగదాపహః।

తా॥ వాకుడు, నేపాళము, వస, సైన్ధవలవణము, తులసి, త్రికటుకములు, సైన్ధవలవణము, మునగవిత్తులు, వీనిని జేర్చి యర్కమునుదీసి ముక్కున నునిచిన పూతినాసయను నాసికారోగము నివర్తించును.

—॥ శిరోరోగమునకు శుంఠ్యాద్యర్కము. ॥—

శ్లో॥ శుణ్ఠీకుష్ఠకణాబిల్వద్రాక్షార్కః క్షుతఘ్నం హరేత్ ॥ ౪౨॥
మర్దయేత్కట్ఫలార్కస్తు శ్లేష్మనాశాయ మస్తకే ।

తా॥ శుంఠి, చెంగల్వకోష్టు, పిప్పళ్లు, మారేడు, ద్రాక్షపండు వీని యర్కము తుమ్ములను హరించును. కాయఫలముయొక్క అర్కమును శిరస్సున నానిచి మర్దనము జేసినచో శ్లేష్మరోగములు నశించును.

—॥ నాసార్శోరోగమునకు గృహధూమాద్యర్కము. ॥—

శ్లో॥ గృహధూమ కణాదారు నక్తాహ్వా సైన్ధవైస్సమైః॥ ౪౩॥
అపామార్గేణ జాతోఽర్కో నాసార్శోఘ్నో దినత్రయమ్।

తా॥ కరిదూపము, పిప్పళ్లు, మానిపసుపు, సైంధవలవణము, ఉత్తరేణి వీనివన్నిటిని సమభాగముగ జేర్చి యర్కమునుదీసి నస్యమునకుపయోగించినచో నాసికయందు జనించిన యర్శోరోగము నివర్తించును.

—॥ అతినిద్రకు అంజనము. ॥—

శ్లో॥ క్షౌద్రాఽశ్వలాలాసంయుక్త మరిచార్కస్యచాఞ్జనాత్ ॥
అతినిద్రా శమంయాతి తమస్సూర్యోదయే యథా ।

తా॥ తేనె, గుఱ్ఱపునోటవెడలు చొంగ, మిరియాలు, ఈ మూటినుండి యర్కమునుదీసి కన్నులకంజనంబిడిన సూర్యునితేజస్సుచే జీకటినశించుభంగి అధికమైన నిద్ర శమించును.

—॥ నేత్రరోగములకు రసకాద్యంజనము. ॥—

శ్లో॥ శిలాయాం రసకంపిష్ట్వా సమ్యగాప్లావ్య వారిణా॥ ౪౫॥
గృహ్ణీయాచ్చ రసంసర్వం త్యజేచ్చూర్ణ మధోగతమ్ ।
శుష్కంచ తజ్జలం సర్వం పర్పటీసన్నిభం భవేత్ ॥ ౪౬॥



విచూర్ణ్య భావయేత్సమ్యక్ త్రిఫలార్కే పునఃపునః ।
కర్పూరస్య రజస్తత్ర దశమాంశేన నిక్షిపేత్ ॥ ౪౭॥
అఞ్జయే న్నయనం తేన నేత్రాఖిలగదచ్ఛిదమ్ ।

తా॥ శుద్ధిజేసిన పాలతుత్తమును రాతిమీద మెత్తగనూరి నీళ్ళలో కలిపి తేరినపిదప నడుగునలిచిన చూర్ణమును దూరంబుచ్చి పైతేటనీళ్ళను గ్రహించి యెండలోనునిచినయెడ నీరంతయుయుండి సౌరాష్ట్రిమృత్తికవలె నగును. దానిని చూర్ణముజేసి త్రిఫలములచేనైన యర్కమున పలుమారు భావనజేసి యందుపదియవపాలు పచ్చకర్పూరపు పొడిని కలిపి కన్నుల కంజనమిడినచో నేత్రవ్యాధులన్నియు నిశ్శేషముగ నివర్తించును.

—॥ క్రిమిదంతములకు నీల్యాద్యర్కగండూషము. ॥—

శ్లో॥ నీల్యర్కో వాథతుమ్బ్యర్కః కాకజఙ్ఘా భవోఽథవా॥
గణ్డూషకరణైర్హన్యా ద్దన్తానాం క్రిమిజాలకమ్ ।

తా॥ నీలిచేనైన యర్కమునైనను, చేదుసొరయర్కమునైనను, కాకిదొండ యర్కమునైనను గండూషము (నోటనునిచికొని పుక్కిలించుట) జేసిన దంతములయందలి క్రిములు నశించును.

—॥ దంతరోగములకు త్రిఫలాదిలేపము. ॥—

శ్లో॥ త్రిఫలా స్వర్ణమాక్షీకం తారమాక్షీక సైన్ధవమ్॥ ౪౯॥
ఖదిరోదగ్ధపూగశ్చ లోహచూర్ణం సమాంశకమ్ ।
వజ్రదన్తీభవార్కేణ భావయేద్దివసత్రయమ్॥ ౫౦॥
లేప్యాస్స్యాయన్తనే దన్తాః సప్తాహాద్దృఢతాం వ్రజేత్।

తా॥ త్రిఫలములు, శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము, శుద్ధిజేసిన తారమాక్షికము, సైంధవలవణము, చంద్రచెక్క, కాల్చినపోకలు, ఇనుపరాపొడి వీనినన్నిటిని సమభాగముగజేర్చి అస్థిసంహారకమను నోషధిచేనైన యర్క

మున మూఁడుదినములు భావనజేసి యేఁడుదినములు సాయంకాలమున దంతములకు బూసినచో దంతములు మిక్కిలి దృఢములై యుండును.

—॥ ఉపజిహ్వికారోగమునకు వ్యోషాదిచూర్ణలేపము. ॥—

శ్లో॥ వ్యోషక్షారాఽభయావహ్నిచూర్ణంమూర్వార్కభావితమ్॥
ఉపజిహ్వా ప్రశాన్త్యర్థం పీడయేదుప జిహ్వికామ్ ।

తా॥ త్రికటుకములు, యవక్షారము, కరకకాయ, చిత్రమూలము, వీనిని చూర్ణముజేసి చాగగడ్డచేనైన యర్కమున భావనజేసి యుపజిహ్విక యను రోగమునందు నాలుకకుబూసి మర్దనముజేసినచో నుపజిహ్వికయను రోగము నివర్తించును.

—॥ జిహ్వాగతరోగములకు కటుత్రయాదివటి. ॥—

శ్లో॥ కటుత్రయం శివాధాత్రీ యవానీ జీరకద్వయమ్॥ ౧౨॥
చవ్యమాషధవత్తుల్యం భాగయుగ్మంచ సైన్ధవమ్ ।
సప్తవారా నమ్లవర్గే ద్విగుణై శ్చిత్రకార్కకైః॥ ౧౩॥
భావయిత్వా వటీకార్యా జిహ్వాయాం తద్రుజాపహామ్।

తా॥ త్రికటుకములు, కరకకాయలు, ఉసిరికెకాయలు, ఓమము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, చవ్యము, వీనినన్నిటిని సమభాగముగను, రెండుభాగములు సైన్ధవలవణమును కలిపి యేడుసార్లు అమ్లవర్గమునను, పదునాల్గుసార్లు చిత్రమూలార్కమునను భావనజేసి మాత్రలుగజేసి యామాత్రలను నోట నుంచుకొనిన జిహ్వారోగములన్నియు నివర్తించును.

—॥ తాలురోగములకు వచాదికవలగ్రహము. ॥—

శ్లో॥ వచాచాతి విషాపాఠా రాస్నా కటుకరోహిణీ॥ ౧౪॥
పిచుమన్దా ఽర్కకవలా త్తాలురోగ వినాశనమ్ ।



తా॥ వస, అతివస, చిరుబొద్ది, సన్నరాష్ట్రము, కటుకరోహిణి, వీని చూర్ణమున వేముచేనైనయర్కమును కలిపిముద్దజేసి నోటనుంచుకొనిన తాలువునజనించిన రోగములు నివర్తించును.

—॥ కంఠరోగములకు గోమూత్రాద్యర్కము. ॥—

శ్లో॥ గోమూత్రాఽతివిషాదారు పాఠావిష కలిఙ్గకాః ॥ ౧౫॥
కటుకార్కస్య పానేన కణ్ఠరోగ వినాశనమ్ ।

తా॥ గోమూత్రము, అతివస, మ్రానిపసుపు, చిరుబొద్ది, వసనాభి, చేదుపుచ్చ. కటుకరోహిణి, వీనినుండి యర్కముదీసి పానముజేసినయెడ కంఠరోగములన్నియు నివర్తించును.

—॥ నోటిపుండుకు జాతీపత్రాద్యర్కగణ్డూషము. ॥—

శ్లో॥ జాతీపత్రా మృతాద్రాక్షా పాఠాదార్వీ ఫలత్రికమ్॥౧౬॥
అర్కశ్శీతః క్షౌద్రయుక్తో గణ్డూషాన్ముఖపాకనుత్ ।

తా॥ జాపత్రి, తిప్పతీగె, అడ్డసరము, మ్రానిపసుపు, త్రిఫలములు, వీని యర్కమును చల్లనార్చి తేనెతోగూర్చి గణ్డూషముజేసిన ముఖపాకము (నోటిపుండు) మానును.

—॥ ముఖదుర్గంధమునకు కృష్ణజీరకాద్యర్కము. ॥—

శ్లో॥ కృష్ణజీరక కుష్ఠేన్ద్ర యవజార్కస్య సేవనాత్॥ ౧౭॥
త్రిదినేన వ్రణచ్ఛేద దౌర్గన్ధ్య ముపశామ్యతి ।

తా॥ నల్లజీలకఱ్ఱ, చెంగల్వకోష్టు, కొడిశెపాలవిత్తనములు, వీనినుండి తీయబడినయర్కమును మూఁడుదినములు సేవించినచో నోటియందలి వ్రణంబులును దుర్గంధంబును నివర్తించును.

—॥ జొల్లుకారుటకు మధుకాద్యర్కము. ॥—

శ్లో॥ నీలోత్పల దళాచ్ఛిన్నం త్రిదినం మధుకం తతః॥ ౧౮॥
అర్కో గణ్డూషతో హన్తి లాలాస్రావం నసంశయః ।

తా॥ అతిమధురమును నల్లకలువరేకుల రసమున మూడుదినములు భావనజేసి యుంచుండి యర్కముగదీసి గండూషముజేసినచో నోటిజొల్లుగారుట నిలచును.

—॥ విషములకు మదనాద్యర్కములు. ॥—

శ్లో॥ స్థావరేణ విషేణార్తం మదనార్కేణ వామయేత్ ॥ ౫౯॥
శతపత్ర్యాదికార్కైస్తు రేచకఞ్చ సమాచరేత్ ।
హేమార్క సాధితైరర్కైర్వామయేచ్చ విరేచయేత్॥
దద్యాచ్చ మధుసర్పిర్భ్యాం మరిచార్కేతు సామ్లకమ్ ।

తా॥ వేళ్లు, ఆకులుమున్నగువాని నాశ్రయించియుండు స్థావరవిషంబులచే బీడింపబడినవానికి మదనార్కము(మ్రంగకాయలచే సిద్ధమైనయర్కము)చే వమనంబును, రోజాపువ్వులు మొదలగువానిచే విరేచనంబును జేయించవలెను. లేక ఉమ్మెత్తయొక్కయు జిల్లేడుయొక్కయు అర్కములచే వమనవిరేచనముల జేయించనగును. మఱియు మిరియాలచే సిద్ధమైనయర్కమున తేనెయు నెయ్యియు, ఆమ్లరసంబునుంగలిపి సేవింపందగును.

—॥ దూషీవిషచికిత్స. ॥—

శ్లో॥ ఆదౌ సంస్నేహనం కృత్వా తతోలేపం సమాచరేత్ ॥
గోమూత్రపిష్టైః పఞ్చాఙ్గైః శిరీషస్య పునఃపునః ।
దూషీ విషక్రమశ్చాయ మర్కందద్యా ద్ద్వయోరపి॥

తా॥ దూషీవిషము (విషహరంబులగు నౌషధములు మున్నగువానిచే నల్ప వీర్యమగువిషము) చే బీడింపబడినవానికి దొలుత స్నేహనమొనర్చి పిదప దిరిసనపుచెట్టుయొక్క వేరును, ఆకులను, పట్టను, పూవులను, కాయలను ఒకటిగజేర్చి గోమూత్రముననూరి శరీరమున పలుమారు పట్టుబెట్టవలెను. పిమ్మట వమన విరేచనములకు పైజెప్పబడిన యర్కము నుపయోగించిన దూషీవిషము హరించును.



—॥ సర్వవిషములకు పిప్పల్యాదిగుటిక. ॥—

శ్లో॥ పిప్పల్యో ధాన్యకంమాంసీ లోధ్రిమేలా సువర్చలీ ।
స్థూలైలా మరిచంవాలం నిర్విషీ స్వర్ణగైరికమ్॥ ౬౩॥
మాలత్యర్కేణ గుటికాం కర్షమాత్రంతు భక్షయేత్ ।
గరుడ్యర్కస్య పానన్తు సర్వాణాం విషనాశనమ్॥ ౬౪॥

తా॥ పిప్పళ్లు, ధనియాలు, జటామాంసి, లొద్దుగు, ఏలకులు, సౌవర్చలవణము, పెద్దయేలకులు, మిరియాలు, వట్టివేరు, అతివస, స్వర్ణగైరికము, (కావిరాయి), వీనినన్నిటిని చూర్ణముజేసి జాజియర్కముతోనూరి కర్షప్రమాణముగ మాత్రలజేసి సేవించి తిప్పతీగచేసైన యర్కమును అనుపానముగ ద్రావినచో సర్వముల విషములన్నియు నివర్తించును.

—॥ తేలువిషమునకు సూర్యావర్తార్కము. ॥—

శ్లో॥ సూర్యావర్తార్క గన్ధస్తు వృశ్చికస్య విషంహరేత్ ।

తా॥ ప్రొద్దుతిరుగుడు పువ్వులయర్కము నాఘ్రాణించిన తేలు విషము హరించును.

—॥ కుక్కవిషమునకు అపామార్గాద్యర్కము. ॥—

శ్లో॥ అపామార్గ జటార్కోవా ధత్తూరార్క స్సదుగ్ధకః॥ ౬౫॥
అఙ్కోలాకోశాఉద్భవంశాకరాః శ్వవిషఘ్నఃపృథక్పృథక్ ।

తా॥ ఉత్తరేణివేరుచేసైన యర్కమునైనను, పాలతోగూడిన ఉమ్మెత్తయర్కమునైనను, ఊడుగవిత్తుల యర్కమునైనను, వెదురాకుల యర్కమునైనను సేవించినచో కుక్కకరచుటచేనైన విషము హరించును.

—॥ లూతావిషమునకు రజన్యాదిలేపము. ॥—

శ్లో॥ రజనీ యుగ్మపత్రఙ్గ మఞ్జిష్ఠా నాగకేసరమ్॥ ౬౬॥
గైరికార్కేణ శీతేన లేపోలూతా వినాశనః ।

తా॥ పసుపు, మ్రానిపసుపు, రక్తచందనము, మంజిష్ఠ, నాగకేసరములు వీనిని చల్లనైయుండు కావిరాయియర్కమున నూరి పూసినచో సాలెపురుగులవిషము నశించును.

—॥ మూషికాది విషములకు చికిత్స. ॥—

శ్లో॥ బిడాలమాంసార్కలేపో మూషికాణాం విషాపహః॥
తిక్తా జాతీ నాగరాయా అర్కేణ సహపేషితమ్ ।
శతపద్యాది విషహృత్ విషముష్టి ర్భవేదియమ్॥ ౧౮॥

తా॥ పిల్లిమాంసముచేనైన యర్కమును బూసినచో నెలుకకఱచిన విషము నివర్తించును. కటుకరోహిణి, జాజి, శుంఠి, వీనియర్కమున విషముష్టిగింజలనూరబెట్టి నూరిపూసినచో జెఱ్ఱిమొదలగువానివిషములు హరించును.

—॥ చీమకాటుకు శుంఠ్యర్కలేపము. ॥—

శ్లో॥ పిపీలికా విషంహన్యా చ్ఛుణ్ఠ్యర్క స్తత్రమర్దితః ।

తా॥ చీమలుకుట్టినచోట శుంఠ్యర్కమును బూసి మర్దనముజేసినచో హరించును.

—॥ రక్తప్రదరమునకు మాషార్కయోగము. ॥—

శ్లో॥ సితాదుగ్ధేన సంయుక్త మాషార్కస్య పలద్వయమ్॥ ౧౯॥
ఘృతదుగ్ధా శినీనారీ ప్రదరాత్పరి ముచ్యతే ।

తా॥ మినుములయర్కమును రెండుపలములుదీసి యందు చక్కెరయు పాలునుకలిపి సేవించుచు నెయ్యిపాలుగలిసిన యన్నమును భుజించిన స్త్రీకి రక్తప్రదరము నివర్తించును.

—॥ రక్తప్రదరమునకు అశోకార్కము. ॥—

శ్లో॥ అశోక వల్కలార్కఞ్చ ఘృతదుగ్ధఞ్చ శీతలమ్॥ ౨౦॥
యథావత్ప్రిపిబేత్ప్రాతః రక్తప్రదర శాన్తయే ।



తా॥ అశోకపుపట్టవల్లనైన యర్కమున నేతిని పాలను గలిపి చల్లార్చి ఉదయకాలమున ప్రతిదినమును సేవించినచో స్త్రీలకుజనించు రక్తప్రదరము నివర్తించును.

—॥ ప్రదరమునకు దార్వ్యాద్యర్కము. ॥—

శ్లో॥ దార్వీరసాఞ్జనం వాసా కిరాతశ్చార్క పుష్పకమ్॥ ౨౧॥
రక్తచన్దన బిల్వార్కః సక్షౌద్రః ప్రదరాపహః ।

తా॥ మ్రానిపసుపు, రసాంజనము, అడ్డసరము, నేలవేము, ప్రొద్దుతిరుగుడుపువ్వు, రక్తచందనము, మారేడు వీనినన్నిటినిజేర్చి యర్కమునుదీసి యందు తేనెగలిపి సేవించినయెడ రక్తప్రదరము హరించును.

—॥ సోమరోగమునకు కదళీఫలాదియోగము. ॥—

శ్లో॥ కదళీనాం ఫలంపక్వం ధాత్రీఫల రసంమధు॥ ౨౨॥
శర్కరాభిః కృతంమద్యం సోమరోగ నివారణమ్ ।

తా॥ చక్కగమాగిన యరటిపండ్లు, ఉసిరికకాయల రసము, తేనె, చక్కెర వీనినన్నిటినిజేర్చి మద్యముజేసి సేవించినచో సోమరోగము నిశ్శేషముగ మానును.

—॥ అతిమూత్రమునకు చక్రమర్దకాద్యర్కము. ॥—

శ్లో॥ చక్రమర్దక మూలన్తు సమ్పిష్టం తణ్డులామ్బునా॥ ౨౩॥
ప్రభాత సమయేపీత స్తదర్కో బహుమూత్రహృత్ ।

తా॥ తగిరిసచెట్టువేరును బియ్యపుకడుగునీళ్లతో నూరి యర్కముదీసి ఉదయకాలమున త్రాగినచో నతిమూత్రరోగము నివర్తించును.

—॥ ఆర్తవోత్పత్తికి జ్యోతిష్మత్యాద్యర్కము. ॥—

శ్లో॥ జ్యోతిష్మతీ పత్రరాజీ వచాఽసన భవ్యోఽర్కజః॥ ౨౪॥
శీతలః పయసాపీతో నారీణాం పుష్పకారకః ।

తా॥ మాల్కాంగినియాకు, సన్నావాలు, వస, వేగిసచెట్టువేరు వీని సన్నిటిని జేర్చి యర్కమునుదీసి చల్లనార్చి పాలతోఁగలిపి ఋతుమతిగాకుండు స్త్రీ సేవించినచోఁ శీఘ్రముగ ఋతుమతియగును.

—॥ గర్భధారణకు అశ్వగంధార్కము. ॥—

శ్లో॥ అశ్వగన్ధా భవార్కేణ సిద్ధందుగ్ధం ఘృతాన్వితమ్॥ ౭౭॥
ఋతుస్నాతా ఽఙ్గనా ప్రాతః పీత్వా గర్భం దధాతిహి ।

తా॥ పెన్నేరుగడ్డచేసైన యర్కమున పాలను నేతినికలిపి ఋతుస్నానము జేసినస్త్రీ ప్రాతఃకాలమున సేవించినచోఁ గర్భమును ధరించును.

—॥ వంధ్యాత్వమునకు జపాకుసుమాదియోగము. ॥—

శ్లో॥ ఆరనాళపదిపేషితంత్ర్యహంయాజపాకుసుమమత్తిపుష్పిణీ॥
తత్పురాణ గుడమిష్టసేవినీ సాదధాతినహిఁగర్భ మఙ్గనా.

తా॥ ఎఱ్ఱదాసానిపువ్వులను కడుగునీటియందు కలిపి నూరి యర్కమును దీసి యందు పాతబెల్లమునుకలిపి పుష్పవతియైన స్త్రీ మూడుదినములు సేవించినయెడ నావనిత యెల్లప్పటికిని వంధ్యగానుండును.

—॥ యోనివ్యాపత్తుల కుపచారము. ॥—

శ్లో॥ నవవార్తాకినీ కుష్ఠ సైన్ధవాఽమర దారుభిః॥ ౭౮॥
సాధితార్కపిచుంయోనౌ విలుప్తాయాం తు ధారయేత్ ।

తా॥ వాకుడుకాయలు, చెంగల్వకోష్టు, సైంధవలవణము, దేవదారువు, వీనినిజేర్చి చేయబడిన యర్కమున వత్తినిడిపి సంకోచమునొందిన మర్మప్రదేశమునందుంచినయెడ పెద్దదియగును.

శ్లో॥ వాతలాం కర్కశాం తప్తాం మృదుస్పర్శాం తథైవచ॥
కుమ్భీస్వేదై రుపచరే దన్తశ్శ్లేష్మని సంవృతే ।



తా॥ వాతల, కర్కశ, (వాతముచేగల్గిన యోనివ్యాపత్తులు), తప్త (పిత్తముచేనైనయోనివ్యాపత్తు), మృదుస్పర్శ (కఫముచేనైన యోనివ్యాపత్తు), ఈనాల్గు స్త్రీరోగములయందును స్త్రీలను గృహములో నునిచి కుంభీస్వేదముచే నుపచరింపదగును.

—॥ స్కందాపస్మారమునకు బిల్వాద్యర్కము. ॥—

శ్లో॥ బిల్వం శిరీష స్తులసీయుగ్మం పాఠాచ రాజికా॥ ౭౯॥
శ్వేతదూర్వా మరువకో భార్గీ కల్హార భూస్తృణమ్ ।
శ్వేతబర్బరికా కృష్ణబర్బరీ కాసమర్దకః॥ ౮౦॥
మహానిమ్బః కట్ఫలంచ నిర్గుణ్డీ చాపిసల్లకీ ।
ఉదుమ్బరం భారవాహీ విడఙ్గం కాకమాచికా॥ ౮౧॥
బలా చైలాచ మాంసీచ దద్యాన్మూత్రాష్టకం త్ర్యహం।
గోఽజాఽవిమహిషోష్ట్రాణాంఖరాశ్వకరిణాంతథా॥
నిష్కాసయే త్తతశ్చార్కం శామ్భవం కవచంజపేత్ ।
పరివేషః ప్రయోక్తవ్యః స్కన్దాఽపస్మార శాన్తయే॥ ౮౩॥
జాతమాత్రస్య బాలస్య వల్లమర్కం ప్రదాపయేత్ ।
తజ్జనన్యాః పలందేయం అజాదే ర్ద్విగుణాదికమ్॥ ౮౪॥

తా॥ మారేడు, దిరిసనము, తులసి, నల్లతులసి, చిరిబొద్ది, ఎఱ్ఱావాలు, తెల్లగరికె, మరువము, భారంగి, ఎఱ్ఱతామర, కిక్కిసగడ్డి, తెల్లవాయింట, నల్లవాయింట, కసివెంద, పెద్దవేము, కాయఫలము, నల్లవావిలి, అందుగు, అత్తి, నీలి, వాయువిడంగములు, కాచి, చిట్టాముట్టి, ఏలకులు, జటామాంసి వీనినన్నిటిని సమముగజేర్చి వానిని ఆవులు, మేకలు, గొఱ్ఱెలు, ఎనుములు, ఒంటెలు, గాడిదెలు, గుఱ్ఱములు,ఏనుగులు అనునీ యెనిమిదిజంతువుల మూత్రములయందు మూడుదినములు నానబెట్టి పిదప వానినుండి యర్క

మునుదీసి శివకవచమును జపించి సేవించినచో స్కందాపస్మారమను వ్యాధి శమించును. పసిబాలునకు వల్ల (మూడుగురిగింజల) పరిమితమగు నర్కము నీయుందగును. తల్లి సేవించవలెనేని యొకపలమును సేవించవలెను. మేకలు మున్నగు జంతువులకీయర్కము నుపయోగించునెడ ఆయాజంతువుల బలాను సారముగ ద్విగుణత్రిగుణాది పరిమాణమును గల్పించి యుపయోగింపందగును.

—౹ శిశువుల జ్వరాదులకు ఘనకృష్ణాద్యర్కము. ౹—

శ్లో॥ ఘనకృష్ణా రుణాశృఙ్గీ జాతోఽర్కః క్షౌద్రసంయుతః ।
శిశోర్జ్వరాతి సారఘ్నః కాసశ్వాస వమీర్హరేత్ ॥ ౮౫॥

తా॥ తుంగగడ్డలు, పిప్పళ్లు, మంజిష్ఠి, కర్కాటకశృంగి, వీనినుండి యర్కమునుదీసి యందు తేనెగలిపి శిశువులకిచ్చినచో జ్వరము, అతిసారము, దగ్గు, ఉబ్బసము, ఇవియన్నియు హరించును.

—౹ శిశువుల యామాతిసారమునకు విడంగాద్యర్కము. ౹—

శ్లో॥ విడఙ్గా న్యజమోదాచ పిప్పలీతణ్డులానిచ ।
ఏషామర్క స్సుఖోష్ణస్తు బాలస్యామాతిసారజిత్ ॥ ౮౬॥

తా॥ వాయు విడంగములు, ఓమము, పిప్పలిగింజలు, వీనినుండి యర్కమును దీసి సుఖోష్ణముగజేసి బాలుల కిచ్చినచో నామాతిసారము నివర్తించును.

—౹ బాలుల గ్రహణ్యాదిరోగములకు రజన్యాద్యర్కము. ౹—

శ్లో॥ రజనీ సరళోదారుః బృహతీ గజపిప్పలీ ।
పృశ్నిపర్ణీ శతాహ్వాచ జాతోఽర్కో మధుసర్పిషా॥ ౮౭॥
దీపనో గ్రహణీంహన్తి మహదార్తిం సకామలామ్।
జ్వరాతిసారపాణ్డుఘ్నో బాలానాంసర్వరోగనుత్ ॥ ౮౮॥



తా॥ పసుపు, సరళదేవదారువు, ములక, ఏనుగపిప్పళ్లు, కోలపొన్న, పిల్లిపీచర, వీనియర్కమున తేనెను నేతిని కలిపి బాలులకు సేవింపజేసినవారి జఠరాగ్ని నుద్దీపింపజేసి మిక్కిలి బాధతోగూడిన గ్రహణిరోగమును, కామలారోగమును, జ్వరమును, అతిసారమును, పాండువులను హరించును.

—౹ శిశువుల మూత్రబంధమునకు పిప్పల్యాద్యర్కము. ౹—

శ్లో॥ కణోషణ సితాక్షౌద్ర సూక్ష్మైలా సైన్ధవైః కృతః।
మూత్రగ్రహే ప్రయోక్తవ్యః శిశూనామర్క ఉత్తమః॥

తా॥ పిప్పళ్లు, చవ్యము, చక్కెర, తేనె, పిన్నయేలకులు, సైంధవ లవణము వీనినన్నిటినిజేర్చి యర్కమునుదీసి శిశువుల కుపయోగించినయెడ మూత్రబంధమువదలి చక్కగ మూత్రము వెడలును.

—౹ వాజీకరణయోగములు. ౹—

శ్లో॥ స్వర్ణమాక్షిక లోహఞ్చ పారదఞ్చ శిలాజతు ।
పథ్యావిడఙ్గ ధత్తూర విజయా జాతిపత్రికా॥ ౯౦॥
అశ్వగన్ధా గోక్షురాణా మర్కైర్భావ్యం పృథక్పృథక్ ।
సప్తఘస్రస్తు వల్లైకం మధ్వాజ్యాభ్యాం లిహేత్తతః॥ ౯౧॥
గవాం విరూఢవత్సానాం సిద్ధం పయసి పాయసమ్ ।
గోధూమ చూర్ణన్తుతథా సితామధు ఘృతాన్వితమ్॥ ౯౨॥
... ... ... ... ...।
బ్రహ్మచర్యం ప్రకర్తవ్యం ఏకవింశ ద్దినావధి॥ ౯౩॥

తా॥ శుద్ధస్వర్ణమాక్షికభస్మము, శుద్ధలోహభస్మము, శుద్ధపాదరసము, శుద్ధశిలాజతువు, కరకకాయలు, వాయువిడంగములు, ఉమ్మెత్త, గంజాయి,

జాపత్రి వీనినన్నింటిని చూర్ణముజేసి యాచూర్ణమును పెన్నేరుగడ్డచేనైన యర్కమునందును పల్లేరుచేనైన యర్కమునందును వేర్వేరుగ భావనజేసి యందు తేనెను నేతినికలిపి యేడుదినములు పూటకు వల్లప్రమాణము వంతున సేవించి పెద్ద దూడగలయావు (తరిపావు)యొక్క పాలతో సిద్ధమైన పాయసమును; చక్కెర, తేనె, నెయ్యి ఈమూటితో గలిసిన గోధుమపిండినిభుజించుచు బ్రహ్మచర్యము నవలంబించి యున్నచో పుష్టికల్గును.

శ్లో॥ శ్వేతార్కతూలవర్త్యా వరాహమేదఃప్రదిగ్ధికాంకృత్వా।

... ... ... ... ...

తా॥ తెల్లజిల్లేడు ప్రత్తిని వత్తిజేసి పందియొక్క మేదస్సున తడిపి యుపయోగించినచో పాటవము నాపాదించును.

శ్లో॥ అపర్ణా బీజసంయుక్త ముగ్రబీజం ప్రకల్పయేత్ ।
తుల్యముస్మత్త బీజఞ్చ తదర్కేణైవ భావితమ్॥ ౯౫॥
తత్తైలే భావితంపశ్చా దస్య వల్లప్రభుఞ్జనరః ।
ససితం భక్షయేత్... ... ...॥ ౯౬॥

తా॥ నల్ల ఉమ్మెత్తగింజలు, మునగగింజలు, ఉమ్మెతగింజలు, ఈమూటిని సమభాగముగ జేర్చి వానియర్కమునందు భావనజేసి పిదప వానితైలమునందును భావనజేసి చూర్ణముజేసి యాచూర్ణమును వల్ల (మూడుగురిగింజల)ప్రమాణము చక్కెరతోగూర్చి సేవించినచో వీర్యమువృద్ధినొందును.

శ్లో॥ స్వచ్ఛవల్కం బబూలస్య నిమ్బూరస విభావితమ్ ।
సాయంవేదాఙ్గుళం దుగ్ధే ఝౌళ్యందుగ్ధం పిబేత్తతః॥ ౯౭॥

... ... ... ... ...



తా॥ నాలుగంగుళముల పరిమితిగల స్వచ్ఛమగు వెలితుమ్మపట్టను గజనిమ్మరసమున భావనజేసి దానిని త్రాగదగినపాలతో గలిపి యాపాలను సాయంకాలమున పానముజేయందగు.

శ్లో॥ బబూల్యర్కం సలవణం పీత్వాతద్వేగ రోధనాత్॥ ౯౮॥

... ... ... ... ...

తా॥ వెలితుమ్మచేనైన యర్కమున సైంధవలవణమును కలిపి పానమొనర్చిన పుష్టినిచ్చును.

శ్లో॥ బస్తాణ్డ స్సర్పిషాభృష్టః కణాసైన్ధవ మిశ్రితః ।
భక్షయే త్సతతంయస్తు... ... ...॥ ౯౯॥

తా॥ బస్తాండములను నేతిలోవేచి దానితో పిప్పళ్లను, సైంధవలవణమును గలిపి భుజించినచో బలముగల్గును.

శ్లో॥ గోక్షురేక్షురకాభీరువానర్యతిబలాబలాః ।
పయోఽనుపానం యోలిహ్యా న్నిత్యవేగ స్సదాభవేత్॥

తా॥ పల్లేరు, నీరుగొబ్బివిత్తులు, పిల్లపీచరగడ్డ, దూలగొండివిత్తులు, పేరాముట్టి, చిట్టాముట్టి వీనిని చూర్ణముజేసి పాలతోజేర్చి సేవించినచో యెల్లప్పుడును శక్తికల్గియుండును.

శ్లో॥ కేతక్యర్కో బహుశో గన్ధపాషాణ ధూపితో దశధా।

... ... ... ... ...

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య విరచితార్కప్రకాశే
సప్తమశతకం సమ్పూర్ణమ్.

---

తా॥ మొగలిపువ్వుల యర్కమును గంధకముచే పదిసార్లు పొగబట్టి యాయర్కము నుపయోగించిన మర్మప్రదేశములగల దుర్గంధము నశించును.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్న సింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రీ చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషజ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్రి తాత్పర్యము
సమాప్తము.

---

# నవమశతకము.

—:o:—

పైజెప్పబడిన యోగములన్నిటికిని వస్తుగణముల దెలియుట యావశ్యకముగాన నీశతకమున నాయావస్తువుల గణములను వివరించుట.

## కర్ణ్యగణము.

శ్లో॥ తిలపర్ణీ సముద్రస్య ఫేనోఽథ నవధా తథా ।
సముద్రాస్థీని తస్యైవసిరాః కర్ణ్యగణస్త్వయమ్॥ ౧॥

తా॥ రక్తచందనము, సముద్రపునురుగు, తొమ్మిదివిధములగు సముద్రాస్థులు, సముద్రసిరలు, (అనగా పొగడపుతీగవంటి తెల్లనికొమ్మలవలె నుండి సముద్రమున బుట్టినవి) ఇవియన్నియు జేరి కర్ణ్య (చెవులకు హితమును జేయు) గణమని జెప్పంబడును.

## వామనీయగణము.

శ్లో॥ జ్యోతిష్మతీచ హేమాహ్వాః కలఙ్కోఽనఙ్గజంఫలమ్ ।
మక్షికా దేవదాలీచ గణోఽయం వామనస్స్మృతః॥ ౨॥

తా॥ మాల్కంగిని, ఉమ్మెత, కలంకము (రాగిమున్నగు లోహముల యొక్క చిలుము), మంగకాయ, ఈగలు, దేవదారు, ఇవియన్నియు జేరిన వామనీయ (వాంతినిగల్గించు) గణమని దెలియందగు.

## రంజనగణము.

శ్లో॥ చతుర్విధా హరిద్రాస్యాత్పత్తంగో రక్తచన్దనమ్ ।
నీలీ కుసుమ్భ మఞ్జిష్ఠా లాక్షా మేహన్ది కింశుకమ్॥ ౩॥
జలపుష్పం చాఞ్జనఞ్చ విమలా పరిజాతకమ్ ।
పూగీఫలం బీజసారో గణోఽయం రఞ్జనస్స్మృతః॥ ౪॥

తా॥ కస్తూరిపసుపు, అడవిపసుపు, మ్రానిపసుపు, కూరపసుపు, అను నాల్గువిధముల పసుపులును, భూర్జపత్రము, ఎఱ్ఱచందనము, నీలి, కుసుంభము,

మంజిష్ఠి, లత్తుక, మేహంది, మోదుగ, జలపుష్పము, నీలాంజనము, విమలము, పరిజాతకము, పోకకాయ లేక పోయీఫలము, బీజసారము ఇవియన్నియు జేరి రఙ్జన (రంగునుగల్గించు) గణమని యెఱుఁగునది.

—⁓ నేత్ర్యగణము. ⁓—

శ్లో॥ రసాఞ్జనం ద్విధాప్రోక్తం త్రిఫలా లోధ్రకద్వయమ్।
కుమారికా కులుత్థాచ గణోఽయం నేత్ర్యసఞ్జ్ఞకః॥ ౫॥

తా॥ ఇరుతెరంగులగు రసాంజనము, త్రిఫలములు, తెల్లలొద్దుగ, ఎఱ్ఱలొద్దుగ, కలబంద, శుద్ధిజేసిన కులుత్థాంజనము, ఇవి యన్నియు జేరి నేత్ర్య (కన్నులకు హితకరమైన) గణమని వ్యవహరించెదరు.

(ఇచ్చట రసాంజనము సహజమనియు, కృత్రిమమనియు రెండువిధములు, అందు నల్లనిరాయివలె నుండు ధాతుద్రవ్యము సహజము. దీనినే కొందరు స్రోతోఞ్జనమని వ్యవహరించెదరు. మ్రానిపసుపు కషాయమున సమభాగముగ ఆవుపాలుగలిపి కాచినయెడ ఘనీభవించి పచ్చనికాంతియు, ఎఱ్ఱనికాంతియు గల్గియుండునది కృత్రిమరసాంజనము. ఈయర్థమును సుశ్రుతమునందు "దార్వీక్వాథసమంక్షీరం పాదంపక్త్వాయదాఘనమ్। తదారసాఞ్జనాఖ్యంతత్ నేత్రయోఃపరమంహితమ్" అనిచెప్పియున్నది.)

—⁓ త్వచ్యగణము. ⁓—

శ్లో॥ తైలన్తు నవధాప్రోక్తం వాకుచీ చక్ర మర్దకమ్।
స్థౌణేయం పర్పటీస్పృక్కా త్వచ్యోఽయం గణఉచ్యతే॥

తా॥ నువ్వులనూనె, ఆవనూనె, కుసుమనూనె, అగిసినూనె, దనియాలనూనె, ఆముదము, కానుగనూనె, గారనూనె, వేపనూనె అనునీ తొమ్మిది విధములగు తైలంబులును; బావంచివిత్తులు, తగిరిస, స్థౌణేయకమను గ్రంథ్యద్రవ్యము, పర్పాటకము, స్పృక్కయను గంధద్రవ్యము, ఇవియన్నియు త్వచ్య (చర్మమునకు హితమైన) గణమని యెఱుంగునది.



—⁓ ఉపవిషగణము. ⁓—

శ్లో॥ భల్లాతకం చాతివిషం చతుర్భఙ్గాచ ఖస్ఖసమ్।
కరవీరం ద్విధాప్రోక్తం అహిఫేనం ద్విధామతమ్॥ ౭॥
ధత్తూరస్తు చతుర్ధాస్యాత్ ద్విధాగుఞ్జాపి నిర్విషా।
విషముష్టి లాఙ్గలీచ గణశ్చోపవిషాహ్వయః॥ ౮॥

తా॥ జీడిగింజలు, అతివస, నాల్గుతెరంగులైన భంగి, గసగసాలు రెండువిధములగు (తెల్లనిది, ఎఱ్ఱనిది) గన్నేరు, రెండువిధములగు నల్లమందు, తెలుపు, ఎరుపు, నలుపు, పసుపు, అను వర్ణభేదములచే నాల్గువిధములైన ఉమ్మెత్త, తెల్లగురిగింజ, ఎఱ్ఱగురిగింజ, నిర్విషము, విషముష్టి, పొత్తిగడ్డ, ఇవియన్నియుజేరి యుపవిషగణమని జెప్పంబడును.

(నల్లమందు తెల్లనిరంగుగల్గి భుజించిన యాహారమును జీర్ణింపజేయునది జారణమనియు, నల్లనై మరణమునొందించునది మారణమనియు, పచ్చనిరంగుకల్గి శరీరమును ధరింపజేయునది ధారణమనియు, దూసరవర్ణముకల్గి విరేచనకారియైనది సారణంబనియు నాల్గువిధములుగ నుండునట్టులు తన్త్రాన్తరమున గానంబడుచున్నది. ఇచ్చట మారణరేచనంబులను వానిరెంటినిమాత్రము ఉపవిషములలో జెప్పినట్టులు తోచెడిని.

—⁓ జలపుష్పగణము. ⁓—

శ్లో॥ అష్టధా కమలానిస్యుః జలవాసీ చతుష్పదా।
జలజీవీచ కుమ్భీకా జలపుష్ప గణస్త్వయమ్॥ ౯॥

తా॥ ఎనిమిది విధములగు తామరపూవులు, జలవాసి (జలమునందే యెల్లప్పుడు నుండునది), చతుష్పద, జలజీవి, కుంభీక (పాచితీగెలు), ఇవి యన్నియు గలిసి జలపుష్ప (నీళ్ళకు పుష్పముల బోలియుండు) గణమని యెఱుంగునది.

—॥ కందగణము. ॥—

శ్లో॥ ఆలూక మష్టధా ప్రోక్తం మూలకం త్వష్టధా తథా।
అష్టధా కదలీకన్దో గృఞ్జనం ద్వివిధం మతమ్॥ ౧౦॥
హస్తికన్దశ్చ లశునః పలాణ్డు ర్ద్వివిధో మతః।
అష్టధా పద్మినీకన్దో వారాహీ కన్దలక్ష్మణౌ॥ ౧౧॥
కేముకం ముసలీకన్దో విదారీచ కసేరుకమ్।
శతావరీ చాశ్వగన్ధా బృహత్కన్ద స్సుదర్శనః॥ ౧౨॥
ఆర్ద్రికం శక్రకన్దశ్చ కోలకన్దో నగోద్భవః।
మాలికన్దో గణో జ్ఞేయః గణకన్ద స్త్వయంస్మృతః॥ ౧౩॥

తా॥ ఎనిమిదివిధములగు ఆలూకమను కందములు, ఎనిమిదివిధములగు ముల్లంగి, ఎనిమిదివిధములైన అరటిగడ్డలు, తెల్లని వెల్లుల్లి, పచ్చని వెల్లుల్లి, హస్తికందము, ఉల్లిపాయలు, తెల్లనినీరుల్లి, ఎఱ్ఱనినీరుల్లి, ఎనిమిదివిధములైన తామర దుంపలు, తీయకందగడ్డ. లక్ష్మణకందము, కేముకకందము, నేలతాటిగడ్డ, నేలగుమ్మడిగడ్డ, నమ్మదుంప, పిల్లిపీచరగడ్డ. పెన్నేరుగడ్డ. బృహత్కందము, సుదర్శనము, అల్లము, శక్రకందము, కోలకందము, నగోద్భవము, మాలికందము, అనునవియన్నియు కంద(దుంపలే ప్రధానముగాగల)గణమనందగు.

(ఆలుకమనునది. కాష్ఠాలుకమనియు, శంఖాలుకమనియు, హస్త్యాలుకమనియు, రక్తాలుకమనియు, పిండాలుకమనియు, మధ్వాలుకమనియు నారు విధములుగ నుండుననిమాత్రము కోశమున గనబడుచున్నది.) అందు కాష్ఠాలుకము (కర్రపెండలము) మిక్కిలి కఠినమై నిడుపుగనుండును. శంఖాలుకము తెల్లగనుండును. హస్త్యాలుకము మిక్కిలి నిడుదయై గొప్పదిగానుండును. రక్తాలుకము ఎఱ్ఱనైయుండును. పిండాలుకమనునది పెండలము, మధ్వాలుకము తీపిగల్గి రోమములవంటి సన్నని కంటకములుగల్గి యుండును.



—॥ లవణవర్గము. ॥—

శ్లో॥ శాకమ్భరీచ సాముద్ర మౌద్భిదం బిడ వర్చలమ్।
సైన్ధవం నీలకణ్ఠశ్చ ద్రౌణం లవణ మష్టధా॥ ౧౪॥

తా॥ శాకంభరిలవణము, సాముద్రలవణము, ఔద్భిదలవణము, బిడాలవణము, సౌవర్చలలవణము, సైంధవలవణము, నీలకంఠలవణము. ద్రోణలవణము, అనునీ యెనిమిదియుజేరి అష్టలవణములనంబరగు.

—॥ క్షారవర్గము. ॥—

శ్లో॥ సర్జక్షారో యవక్షార ష్టంకణశ్చ సువర్చలమ్।
పలాశసౌర్యం శిఖరీ క్షారసప్తక మీరితమ్॥ ౧౫॥

తా॥ సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, సువర్చలక్షారము, పలాశ (మోదుగ) క్షారము, సౌర్య (అర్క) క్షారము, శిఖరి (ఉత్తరేణి) క్షారము, అనునీ యేడునుజేరి క్షారసప్తక మనంజను.

—॥ అమ్లవర్గము. ॥—

శ్లో॥ జమ్బీరద్వితయం బీజపూరం మధుకకర్కటీ।
నిమ్బూ కమరికం చిఞ్చా వృక్షామ్లశ్చామ్లవేతసమ్॥ ౧౬॥
నేపాలం చణకామ్లంచ నారఙ్గం గజదం తథా।
ధాన్యామ్ల మమ్లపత్రీచ చుక్ర మమ్లగణ స్త్వయమ్॥ ౧౭॥

తా॥ పెద్దనిమ్మ, చిన్ననిమ్మ, మాదీఫలము, తీయనిమ్మ, పుల్లనిమ్మ, కమరికము (నిమ్మచెట్టులో భేదము సంస్కృతమున కర్మరంగమనియు కర్మార మనియు ప్రసిద్ధమైనది), పులిచింత, చింతచెట్టు, పుల్లప్రబ్బలి, సోమలత (పుల్లతీగె), సెనగపులుసు, నారింజ, గజదము, ధాన్యామ్లము (పులిగంజి), అమ్లపత్రి, చుక్రము (చుక్కకూర), ఇవియన్నియుజేరి అమ్లగణమగును.

—॥ ఫలవర్గము. ॥—

శ్లో॥ ఆమ్రస్తు త్రివిధం ప్రోక్తం ద్విధా౽మ్రాతకముచ్యతే ।
రాజామ్రం చైవ కోశామ్రం పనసస్త్రివిధో మతః ॥ ౧౮॥
కదలస్త్వష్టధా ప్రోక్తం లకుచం చిర్భిటా ద్విధా ।
త్రిధా తు నారికేలం స్యాత్ కలిఙ్గం ద్వివిధం మతమ్ ॥ ౧౯॥
త్రివిధం ఖర్బూజకం స్యాత్పఞ్చధా కర్కటీఫలమ్ ।
పూగీఫలం చతుర్ధా స్యాద్ద్విధా తాలఫలం భవేత్ ॥ ౨౦॥
బిల్వం కపిత్థం నారఙ్గం తిన్దుకం స్యాచ్చతుర్విధమ్ ।
రాజామలంచ జమ్బ్వాశ్చ బదరం చక్రమర్దకః ॥ ౨౧॥
ద్విధా చైతాని చత్వారి వివిధస్తు పియాలకమ్ ।
క్షీరిణీ పద్మబీజఞ్చ మఖూ శృఙ్గాటకం వరా । ౨౨॥
పారూషకం మధూకఞ్చ దాడిమం స్యాచ్చతుర్విధమ్ ।
ద్విధా గౌరీఫలం కోలం శృఙ్గారి మిష్టబీజకమ్ ॥ ౨౩॥
బహువారశ్చ కతకం సునైపాలీ బదామకమ్ ।
ద్రాక్షా ఖర్జూరికా ద్వేధా బాదామా౽క్షోట పీలుకమ్ ॥
మిష్టనిమ్బూఫలం సేవం శిలీన్ధ్రం కట్ఫలం తథా ।
ఆంతకో జీముతః ప్రోక్తః ప్రోక్తః ఫలగణస్త్వయమ్ ॥ ౨౪॥

తా॥ మూడువిధములుగనుండు మామిడి, రెండువిధములగు అంబాళములు, రాజామ్రము(అడవిమామిడి), కోశామ్రము (పిన్నమామిడి), మూడువిధములగు పనసలు, ఎనిమిదివిధములగు అరటి, కమ్మరేగు, రెండువిధములగు చిర్భిటములు(బుడమదోస), మూడువిధములగుకొబ్బరి, రెండువిధములగు పుచ్చకాయలు (పుచ్చ, చేదుపుచ్చ), మూడువిధములగు ఖర్బూజపండ్లు, కర్కటీ, అరణ్య



కర్కటీ, తిక్తకర్కటీ, చీనాకర్కటీ, సర్వకర్కటీ అను ఐదువిధములగు దోసలు, నాల్గువిధములగు పోకలు, రెండువిధములుగనుండు తాటి, మారేడు, వెలగ, నారింజ, నాల్గువిధములగుతుమ్మి, చిన్నఉసిరికె, కొండఉసిరికె అని రెండు విధములగు ఉసిరికెలు, పిన్ననేరేడు, పెద్దనేరేడు, పిన్నరేగు, పెద్దరేగు, రెండు విధములగు చక్రమర్దకము, అనేకవిధములగు మొరటి, పాలపండ్లు, పద్మబీజము, చారచెట్టు, శృంగాటకము (పరికెచెట్టు), ములుదోస, ఈతపండు, ఇప్ప, స్వాదు (తియ్యదానిమ్మ) స్వాద్వమ్లము (తీపునుపులుపును కలిగినది) అమ్లము (పులుపుమాత్రముకల్గినది) తీగెదానిమ్మ అని నాల్గువిధములగుదానిమ్మ, రెండువిధములైన గౌరీఫలము (స్వర్ణకదళి), కోలము(రేగులోనొకవిధమైనది), శృంగార ఫలవృక్షము, మిష్టబీజము (విత్తనములయందు మాధుర్యముకల ఫలవృక్షము), బహువార(భవ్యఫల) వృక్షము, కతకవృక్షము, నైపాలి (నేపాలదేశమున బుట్టిన నిమ్మచెట్టులో భేదము), బాదముచెట్టు, ద్రాక్ష, రెండువిధములగు ఖర్జూరములు, అక్రోటవృక్షము, పీలుక (పిన్నవరగోగుచెట్టు), మిష్టనింబూఫలము (తీయనిమ్మచెట్టు), సేవము, శిలీంధ్రము (స్వనామఖ్యాత ఫలవృక్షము), కాయఫలము, ఆంతకము, జీమూతము(ఘోషాఫలమను నామాన్తరముగల ఫలవృక్షవిశేషము దీనిని దేవదాళియని కొందరందురు) ఇవియన్నియు జేరి ఫలగణమనబడును.

—॥ శాలిగణము. ॥—

శ్లో॥ రక్తశాలి స్సకలమః పాణ్డుక శ్శకునాహృతః ।
సుగన్ధకః కర్దమకో మహాశాలి రదూషకః ॥ ౨౫॥
పుష్పాణ్డకః పుణ్డరీకః తథామాహిషమస్తకః ।
దీర్ఘశూకః కాఞ్చనకో హాయనశ్చామ్రపుష్పకః ॥ ౨౬॥
షష్టికో౽నఙ్గమాలశ్చ పార్వతీయశ్చ ఝుఝ్ఝుణః ।
హాకువా రాజభోగశ్చ ప్రోక్తశ్శాలిగణస్త్వయమ్ ॥ ౨౭॥

తా॥ రక్తశాలి (ఎఱ్ఱవరి), కలమములు(రాజనములు), పాండుకములు (తెల్లని వరిధాన్యములు), శకునాహృతము (పక్షులచే తేబడిన వరిధాన్యము), సుగంధకము, కర్దమకము, మహాశాలి (పెద్దవరి), ఆదూషకము, పుష్పాణ్డకము, పుణ్డరీకము, మాహిషమస్తకము, దీర్ఘశూకము (పొడవైన ముల్లుగల నెమలివరి సంబావు), కాంచనకము (బంగరువంటి పచ్చని రంగుకల మొలకలుకలుమున్న గునవి), హాయనము (సంవత్సరకాలమునకు ఫలించు సంబావులు), ఆశుపుష్పకము, షష్టికము(అరువదినాళ్లకు ఫలించుసంబావులు), అనంగమాలము, పార్వతీయము (పర్వతముల జనించు వరిధాన్యము), ఝుంఝుణయ, హాయవములు, రాజభోగములు, ఇవియన్నియు జేరి శాలిగణమనంబరగు, (శాలిధాన్యలక్షణము గ్రంథాంతరమున "కండనేనవినా శుక్లా హైమన్తాః శాలయస్మృతాః" అని యగపడుచున్నది.)

—॥ శింబీధాన్యగణము. ॥—

శ్లో॥ త్రిధా యవశ్చ గోధూమః ముద్గష్షడ్విధ ఈరితః।
త్రివిధః ప్రోచ్యతే మాషో రాజమాషాస్త్రిధామతాః॥
మకుష్ఠస్తువరీ త్రేధా నిష్పావశ్చ మసూరకః।
త్రిధా చణక ఉద్దిష్టః కలాయశ్చ త్రిపుండ్రకః॥ ౩౦॥
సర్షపస్త్రివిధః ప్రోక్తః తిలః ప్రోక్త శ్చతుర్విధః।
అతసీ తువరీ రాజీ శిమ్బీధాన్య గణస్త్వయమ్॥ ౩౧॥

తా॥ మూడువిధములగు యవలు (బేరలబియ్యము), గోధుమలు, నల్లపెసలు, పెద్దపెసలు, పచ్చపెసలు, పసుపురంగుకలపెసలు, తెల్లపెసలు, ఎఱ్ఱపెసలు అని యాఱువిధములగు పెసలు; మూడువిధములైన మినుములు, చిన్నఅలచందలు, పెద్దఅలచందలు, నల్లఅలచందలు అని మూడువిధములైన అలచందలు, అడవిపెసలు, తెల్లకందులు, ఎఱ్ఱకందులు, పెద్దకందులు అని మూడువిధములైన కందులు; అనుములు, చిరుసెనగలు, మూడువిధములగు



సెనగలు, బటానులు, త్రిపుండ్రములు, ఎఱ్ఱావాలు, తెల్లావాలు, నల్లావాలు అని మూడువిధములైన యావాలు, నల్లనువ్వులు తెల్లనువ్వులు ఎఱ్ఱనువ్వులు అడవినువ్వులు అని నాల్గువిధములైన నువ్వులు; అగిసి, నీరుడుగింజలు, సన్నావాలు అనునవి యన్నియుజేరి శింబీధాన్య గణమని చెప్పంబడును.

—॥ క్షుద్రధాన్యగణము. ॥—

శ్లో॥ కఙ్గుశ్చతుర్విధః ప్రోక్తః శ్యామాకశ్చణకః కుడః।
కోద్రవ్రో ద్వివిధః ప్రోక్తో వంశబీజం శరోద్భవమ్॥ ౩౨॥
కుసుమ్భబీజం కుఱ్రీచ యోనిరీచ గవేధుకా।
ద్విధాన్ధలా బాజరీచ క్షుద్రధాన్య గణస్త్వయమ్॥ ౩౩॥

తా॥ నాల్గువిధములైన కొఱ్ఱలు (తెల్లకొఱ్ఱలు, పచ్చకొఱ్ఱలు, ఎఱుపుకొఱ్ఱలు, నల్లకొఱ్ఱలు), చామలు, సెనగలు, కుడములు (కొడిశపాలవిత్తులు), రెండువిధములైన యారుకలు(వెలియారుక,నీల్లారుక.), వెదురుబియ్యము, చెఱకుబియ్యము, కుసుమవిత్తులు, కురీధాన్యము(యమునాతీరమునజనించు తృణధాన్యవిశేషము), యోనిరి (పీవారములు), అడవి గోధుమలు, రెండువిధములైన అంధల, బాజరి (ఆముదాలు) ఇవియన్నియుజేరి క్షుద్రధాన్య గణమనంబరగు.

—॥ పత్రశాకగణము. ॥—

శ్లో॥ ద్విర్వాస్తుకం పోతకీద్విస్త్రిర్మాష స్తణ్డులీయకమ్।
ద్విధాపాలంక్యపి త్రేధా ద్విధావై కాలశాకకమ్॥ ౩౪॥
కరవీ లోణికా ఘోలీ చుఞ్చుశ్చాఙ్గేరి చుక్రికా।
సునిషణ్ణక గోజిహ్వా ద్రోణపుష్పీ పటోలకమ్॥ ౩౫॥
శతపుష్పా మేథికాచ కుణ్జలీ తీక్ష్ణకంటకః।
ధాన్యకం చక్రవర్తీచ జీవన్తీ కాకమాచికా॥ ౩౬॥

పర్పటః కాసమర్దశ్చ ద్విధా రాజగిరీతకః ।
లిఙ్గదణ్డో ద్విధా ప్రోక్తః పత్రశాక గణస్త్వయమ్॥ ౩౭॥

తా॥ రెండువిధములుగనుండు చక్రవర్తికూర (తెల్లనిది ఎఱ్ఱనిది), రెండు విధములగు బచ్చలి(దుంపబచ్చలి తీగెబచ్చలి), మూడువిధములగు మాషశాకము, రెండువిధములగు చిఱ్ఱికూర, మూడువిధములగు పాలంక్యశాకము (ఇయ్యది చక్రవర్తికూరను బోలిన పత్రశాకము), రెండువిధములైన కరివేప (కరేపాకు), కరవి (హింగుపత్రి), లోణిక (పత్రశాకవిశేషము), ఘోలి(పత్రశాక భేదము), చింతాకు, పులిచింతాకు, చుక్కకూర, సునిష్ణకము (చక్రవర్తికూరలో భేదము), బెండ, తుమ్మి, పొట్ల, సదాప, మెంతి, ఉలిమిరి, దూలగొండి, కొత్తిమిరి, పాలకూర, కాచికూర, పర్పాటకము, కసివెంద, రాజగిరీతకము (ఆవకూర), లింగదండము (శాకభేదము), ఇవియన్నియుఁ జేరి పత్రశాకగణమని యెఱుంగునది.

—॥ పుష్పశాకగణము. ॥—

శ్లో॥ కాఞ్చనారో ద్విధా రాస్నా ఖదిరశ్శాల్మలీ ద్విధా।
చతుశ్శోభాఞ్జనోఽగస్తిః పుష్పశాకగణస్త్వయమ్॥ ౩౮॥

తా॥ రెండువిధములగు దేవకాంచనములు (రక్తకాంచనము, శ్వేతకాంచనము), సన్నరాష్ట్రము, చండ్ర, రెండువిధములగు బూరుగలు, నాల్గువిధములగు మునగలు(తెల్లమునగ, ఎఱ్ఱమునగ, పచ్చమునగ, నల్లమునగ), నల్లఅగసి, ఇవియన్నియుఁ జేరి పుష్పశాక (పువ్వులు కూరకుపయోగింపదగిన) గణమని యెఱుంగునది.

—॥ ఫలశాకగణము. ॥—

శ్లో॥ ద్విఃకూశ్మాణ్డం త్రిధాలాబుః కరసీ ద్విశ్చ డిణ్డిశమ్ ।
ద్విఃకారవేల్లం వృన్తాకం చతుః కర్కోటకీ ద్విధా॥ ౩౯॥
త్రిధా కోశాతకీ బిమ్బా త్రిధా శిమ్బా ద్విధాభవేత్ ।
దాక్షిణా పఞ్చధా దోడ్డీ కణ్టకారీఫలం ద్విధా॥ ౪౦॥

పిణ్డారకశ్చ గోవిన్దం ద్విధా చైలం తథైవచ ।
శ్లేష్మాతకం కాకతిన్దుః ఫలశాక గణస్త్వయమ్॥ ౪౧॥

తా॥ గుమ్మడి రెండువిధములు (గుమ్మడి, బూడిదెగుమ్మడి), మూడు విధములగు సొర (గుండుసొర, కోలసొర, చేదుసొర), కరసి, డిణ్డిశము, రెండు విధములగు కాకర (పొట్టికాకర, పెద్దకాకర), నాల్గువిధములగువంగ, రెండు విధములగు దోస (నక్కదోస, పెద్దదోస), మూడువిధములగు బీర (పెద్దబీర, నేతిబీర, చేదుబీర), మూడువిధములగు దొండ, రెండువిధములగు, శింబియను ఫలశాకవిశేషము (కారుచిక్కుడు పెద్దచిక్కుడు) ఐదువిధములగు కొబ్బరి, చిన్నబీర, రెండువిధములగు ములక (ఎఱ్ఱములక, తెల్లములక), పిండారకము (ఫలశాకవిశేషము), ప్రేంకణము, రెండువిధములగు ఏలకులు(చిన్నయేలకులు, పెద్దయేలకులు), శ్లేష్మాతకము, కాకితుమ్మి ఇవియన్నియుఁ జేరి ఫలశాక (కాయలు శాకములుగ నుపయోగింపందగిన) గణమని యెఱుంగునది.

జాంగలజంతువులు.

—॥ జంఘాలములు. ॥—

శ్లో॥ హరిణైణ కురఙ్గర్శ్య పృషత న్యఙ్కుశమ్బరాః ।
రాజీవ్వోపిచముండీచేత్యాద్యాజంఘాల సంజ్ఞకాః॥ ౪౨॥

తా॥ హరిణము, ఏణము, కురఙ్గము, ఋశ్యము, పృషతము, న్యఙ్కువు, శంబరము, రాజీవము, ముండీ అనునివి జంఘాలములు.

అడవులయందుండు ఘాతుకజంతువులనుండి తమ్ము రక్షించుకొనుటకు జంఘా సామర్థ్యము నాధారపరచుకొని యుండు మృగములు జంఘాలము లనబడును ఆజాతి యిట్లు వర్ణింపబడియున్నది, "హరిణ స్తామ్రవర్ణస్స్యా దేణఃకృష్ణః ప్రకీర్తితః । కురఙ్గ ఈషత్తామ్రస్స్యా దేణతుల్యాకృతిర్మహాన్ । ఋశ్యో నీలాఙ్గకో లోకే సరోజ్ఞ ఇతి కీర్తితః । పృషతశ్చన్ద్రబిన్దుస్స్యా ద్ధరిణాత్కిఞ్చిదల్పకః । న్యఙ్కుర్బహువిషాణో ఽథశమ్బరో గవయో మహాన్ । రాజీ

వస్తు మృగో జ్ఞేయో రాజిభిః పరితో వృతః। యో మృగ శ్శృఙ్గహీనస్స్యాత్స ముణ్డీతి నిగద్యతే॥" ఎఱ్ఱని రంగుగలది హరిణమనబడును. నలుపురంగుగలది ఏణమనబడును. ఏణమువంటి యాకారము కలిగి దానికంటె పెద్దదై కొంచెమెరుపుగ నుండునది కురంగమనబడును. నల్లనిరూపముగలిగి సరోఘ్న మని ప్రసిద్ధంబైయుండునది ఋష్యము. తెల్లనిమచ్చలుగలిగి హరిణముకంటె కొంచెము చిన్నదిగ నుండునది పృషతము. పలవలుగల కొమ్ములుగలది న్యంకువని చెప్పబడును. గవయమునకు శంబరమని పేరు. చారలుగల లేడికి రాజీవమని పేరు. కొమ్ములు లేనిది ముండియనంబడును.

—॥ బిలేశయములు. ॥—

శ్లో॥ గోధాశశ భుజఙ్గాఖు పూత్కార శ్శల్లకీ శివా।
చుచున్దరీ స్థూలమూష ఘుంసాద్యాస్తు బిలేశయాః॥ ౫౩॥

తా॥ ఉడుము, కుందేలు, సర్పము, ఎలుక, పూత్కారము, శల్లకి, గుంటనక్క, చుంచు, పందికొక్కు, ఘుంస, ఇవి మున్నగునవి బిలేశయములు (బిలములయందుండునవి).

—॥ గుహాశయములు. ॥—

శ్లో॥ సింహవ్యాఘ్రవృకా ఋక్షా హరిహా ద్వీపి ఖడ్గినః।
బభ్రుజమ్బుక మార్జారా ఇత్యాద్యాస్స్యుర్గుహాశయాః॥

తా॥ సింహము, పెద్దపులి, తోడేలు, ఎలుగుబంటి, శివంగి, చిరుతపులి. ఖడ్గమృగము, ముంగిస, పెద్దనక్క, పిల్లి, ఇవిమున్నగునవి గుహాశయ (గుహలయందు నివసించు) మృగగణము.

—॥ పర్ణమృగగణము. ॥—

శ్లో॥ లాఙ్గలీ వానరీ ఖారీ వృక్షమార్జార లంపటాః।
కుమ్భేరీ ఝిఙ్గునీ లణ్టీ ఇతిపర్ణ మృగామతాః॥ ౫౪॥



తా॥ లాంగలి, వానరి (అడవికోతి), ఖారి, వృక్షమార్జాలము (మానుపిల్లి), లంపటు, కుంభేరి, ఝింగుని, లంటి అనునీమృగములు పర్ణ (చెట్లులపై నివసించు) మృగములని యెరుంగునది.

—॥ విష్కిరగణము. ॥—

శ్లో॥ వర్తకా లావ గిరికా కపిఞ్జలక తిత్తిరాః।
పాదాయుధః కులిఙ్గశ్చ చకోరాద్యాస్తు విష్కిరాః॥ ౫౬॥

తా॥ వెలిచెపిట్ట, లావుకపిట్ట, గిరికయనుపిట్ట, కపింజలము, తీతువుపిట్ట, కోడి, పిచ్చుక, వెన్నెలపులుగు, ఇవిమున్నగునవి విష్కిరములు (భూమి పైగీచి పురుగులు మున్నగువానిని తినునవి).

—॥ ప్రతుదగణము. ॥—

శ్లో॥ హారీతశ్చ బకః పాణ్డుః చిత్రకణ్ఠో బృహచ్ఛుకః।
పారావతః ఖఞ్జరీటః పికాద్యాః ప్రతుదాస్స్మృతాః॥

తా॥ హారీతము (పచ్చనిరంగుగలపిట్ట), కొంగ, తెల్లనిపావురము, చిత్రకంఠము (నెమలి), బృహచ్ఛుకము, (పెద్దచిలుక), పావురము, కాటుకపిట్ట, కోయిల ఇవిమున్నగునవి ప్రతుదములు(ముక్కుతో మాంసాదులబొడిచితినునవి).

—॥ ప్రసహగణము. ॥—

శ్లో॥ కాక కాకారి కకుహ శశహా గృధ్ర చిల్లకాః।
చాష భాసాశ్చకురరః సూచ్యాద్యాః ప్రసహాస్స్మృతాః॥ ౫౭॥

తా॥ కాకి, గుడ్లగూబ, కోయిల, డేగ, గ్రద్ద, చిల్లకము (పిన్నగద్ద), పాలపిట్ట, భాసపక్షి, పెన్నెడపులుగు, సూచియనుపక్షి, ఇవియన్నియు ప్రసహములు (బలాత్కారముగ నాహారపదార్థముల దీసి తినుస్వభావముగల పక్షులు.)

— గ్రామ్యమృగగణము. —

శ్లో॥ ఛాగో మేషో వృషోఽశ్వశ్చ లులాయో గ్రామసూకరః ।
పృషదంశ స్సారమేయః ఏతే గ్రామ్య మృగాస్స్మృతాః॥

తా॥ మేకపోతు, పొట్టేలు, ఆబోతు, గుఱ్ఱము, ఎనుబోతు, ఊరపంది, పిల్లి, కుక్క, ఇవియన్నియు గ్రామ్యమృగములనబడును.

ఆనూపజంతువులు.

— కూలచరగణము. —

శ్లో॥ సర్పశ్శృఙ్గీ ఖడ్గశ్చ వనమాహిష సూకరాః ।
చమరీ గవయో రోచ ఇత్యాద్యాః కూలసంశ్రయాః॥ ౧౦॥

తా॥ సర్పము, శృంగియనుమృగము, ఖడ్గమృగము, అడవియెనుబోతు, అడవిపంది, చమరీమృగము, గవయము, రోచము అనుమృగము ఇవియన్నియు కూలచరములు (నీటిగట్టున వసియించునవి).

— ప్లవగణము. —

శ్లో॥ హంససారస కారండ చక్రక్రౌఞ్చ శరారికాః ।
నన్దీముఖీ సకాదమ్బా బలాకాద్యాః ప్లవాస్స్మృతాః॥

తా॥ హంసలు, బెగ్గురుపక్షులు, కారండపక్షి (కన్నెలేడు), చక్రవాకము, కొంగ, ఆడేలు, నన్దీముఖియనుపక్షి, హంసలు, తెల్లకొక్కెర ఇవిమున్నగు పక్షులు ప్లవము (నీటిమైసంచరించునవి), లనబడును.

— కోశగగణము. —

శ్లో॥ శఙ్ఖః శఙ్ఖనఖః కోశీ శుక్తి శమ్బూక కర్కటాః ।
భేక మేడక భూనాగ డుణ్డుభాద్యాశ్చ కోశగాః॥ ౧౧॥



తా॥ శంఖము, నత్తగుల్లలు, కోశి, ముత్యపుచిప్పలు, కప్పచిప్పలు, ఎండ్రకాయలు, కప్పలు, మేడకము, భూనాగము (మట్టిపాము), ఇరుదలశిఖండి, ఇవియన్నియు కోశగములనంజను..

— పాదిగణము. —

శ్లో॥ కుమ్భీర కూర్మ నక్రాహ్వా గోధా మకర శఙ్కవః ।
ఘణ్టికా శిశుమారశ్చ గ్రాహాద్యాః పాదినస్స్మృతాః॥

తా॥ కుంభీరము (ఏనుగను హింసించు జలజంతువు), తాబేలు, నక్రము (మొసలిజాతిలో నొకవిధమైనది), ఉడుము, మొసలి (చొరమీను), శంకువు (నీటిపంది), ఘంటికయను జంతువిశేషము, శిశుమారము (తనపిల్లలను హింసించుమొసలి), గ్రాహము (తీగవలె జుట్టికొని ప్రాణులహింసించు జలజంతువు), ఇవియన్నియు జేరి పాది (పాదములుకల) జంతువులగణమని చెప్పంబడును.

— మత్స్యజాతీయగణము. —

శ్లో॥ రోహీతకశ్చ ఝుఙ్గారః ప్రోష్ఠీ చిలిచిమోఽరలః ।
శృఙ్గీముణ్డీ రోమశాల ఖల్ల్యాద్యా మత్స్యజాతయః॥ ౧౨॥

తా॥ రోహితమత్స్యము (ఎఱ్ఱనిరంగుకలచేప), ఝుంగారమనుమత్స్యము, ప్రోష్ఠి (భుజించినవానికి ఉదరమున పిత్తమును కల్గించు మత్స్యము), చిలిచిమము (క్రాలుకసుపున దిరిగెడుచేప), అరలమను మత్స్యము, శృంగి, ముండి, రోమమను మత్స్యము, శాలము (శీఘ్రమున నడచునట్టి అరుగుమీను అనుమత్స్యము), ఖల్లి అనుమత్స్యము, ఇవిమున్నగునవి మత్స్యజాతులు.

(మాంసవర్గములు జాంగలములనియు ఆనూపములనియు రెండుతెరంగుల నుండును. అందు జంఘాలములు, బిలేశయములు, గుహాశయములు, పర్ణమృగములు, వికిరములు, ప్రతుదములు, ప్రసహములు, గ్రామ్యములు ననునీయెనిమిది విధములును జాంగలములు (మెట్టనుండునవి). కూలచరములు, ప్లవ

ములు, కోశస్థములు, పాదులు, మత్స్యములు అను నీదైదుజాతులును ఆనూపములు (జలములనుండునవి) యిందుకు ప్రమాణము గ్రంథాన్తరమున నిట్లు కనబడుచున్నది. "మాంసవర్గో ద్విధాజ్ఞేయో జాంగలానూపభేదతః । మాంసవర్గోఽథ జఙ్ఘాలాః బిలస్థాశ్చ గుహాశయాః। తథా పర్ణమృగాజ్ఞేయాః వికిరాః ప్రతుదోఽపిచ । ప్రసహా అథచగ్రామ్యా అష్టౌ జాఙ్గలజాతయః" "కూలేచరాః ప్లవాశ్చాపి కోశస్థాః పాదినస్తథా । మత్స్యా ఏతే సమాఖ్యాతాః పఞ్చధానూపజాతయః" యీ ప్రమాణము ననుసరించి యిచ్చట జంఘాలములు మొదలు గ్రామ్యములవరకు జాంగలములుగను కూలచరము మొదలు మత్స్యములవరకు నానూపములుగను విభజింపబడినది.

—॥ రేచనగణము. ॥—

శ్లో॥ ఆరగ్వధశ్చ కమ్పిల్లః కటుక్యఙ్కోలవారుణీ ।
శివలిఙ్గీ నాగపుష్పీ ద్విధాదన్తీ త్రిధాత్రివృత్॥ ౫౫॥
సన్నాహమాక్షికాద్వేధా రేవాచీనీ స్దరివారుణీ ।
జైపాలః పాలకశ్చైవ విరేచన గణస్త్వయమ్॥ ౫౬॥

తా॥ రేల, కంపిల్లము, కటుకరోహిణి, అంకోలము(ఊడుగ), వారుణి (కొంకణదేశమున ప్రసిద్ధమైన వృక్షము), శివలింగి (లింగదొండ), నాగకేసరములు, రెండువిధములగు దన్తిచెట్టు, మూడువిధములైన తెగడలు (తెల్లతెగడ, ఎఱ్ఱతెగడ, నల్లతెగడ), సన్నాహమక్షికము (విరేచనకరమగు మక్షికావిశేషము), రెండువిధములుగనుండు రేవలచిన్ని, పెద్దపాపరలేక చేదుపుచ్చ, నేపాళము, చిత్రమూలము, ఇవియన్నియు జేరి విరేచనగణమనబడును.

—॥ పాచనగణము. ॥—

శ్లో॥ పాషాణభేదో మరిచం యవానీ జలశీర్షకమ్ ।
శుంఠీ చవ్యం గజకణా శృఙ్గ్యాదిః పాచనోగణః॥ ౫౭॥



తా॥ పాషాణభేది (కొండపిండిచెట్టు), మిరియాలు, ఓమము, జలశీర్షకము, శుంఠి, చవ్యము, గజపిప్పలి, కర్కాటకశృంగి, ఇవియన్నియు జేరి పాచన (భుజింపబడిన యాహారమును పచింపజేయు) గణమని యెరుంగునది.

—॥ దీపనగణము. ॥—

శ్లో॥ త్రిధాతు పిప్పలీ తస్యా మూలం తుమ్బురుకాస్త్రిధా ।
తేజోహ్వా కట్ఫలంభార్ఙ్గీ పౌష్కరాదిక మూలకమ్॥ ౫౮॥
ద్వివిధ శ్చిత్రకోధాన్య మజమోదాచ జీరకమ్ ।
చతుర్ధాహాపుషాద్వేధా గణోఽయం దీపనస్స్మృతః॥

తా॥ మూడువిధములగు పిప్పళ్లు, (సన్నపిప్పలి, పెద్దపిప్పలి, నీరుపిప్పలి), పిప్పలీమూలము (మోడి), మూడువిధములగు తుంబురుకయను వృక్షముయొక్క ఫలములు, మాల్కంగిని, కాయఫలము, మంజిష్ఠి, పుష్కరమూలము, రెండువిధములగు చిత్రమూలములు, (ఎఱ్ఱచిత్రమూలము, తెల్లచిత్రమూలము), దనియాలు, ఓమము, నాల్గువిధములుగనుండు జీలకర (సన్నజీలకర, పెద్దజీలకర, అడవిజీలకర, నల్లజీలకర), రెండువిధములగు బోడతరములు ఇవియన్నియు జేరి దీపన (అగ్నినిదీపింపజేయు) గణమని యెరుంగునది.

—॥ పౌష్టికగణము. ॥—

శ్లో॥ చతుర్ధాతు తుగాక్షీరీ చన్ద్రసూరో ఽష్టవర్గకః ।
ద్వీపాన్తరవచాచిహ్లాం త్వక్పత్రం నాగకేసరమ్॥ ౬౦॥
తాలీసపత్రం త్వక్షీరీ త్వచాంగో ఽగురు రోహిణీ ।
కపికచ్ఛూత్తోయబద్ధ భూఫలం పౌష్టికోగణః॥ ౬౧॥

తా॥ నాల్గువిధములుగనుండు తవక్షీరి, చంద్రసూరము, అష్టవర్గము (కాకోలి, క్షీరకాకోలి, మేద, మహామేద, ఋద్ధి, వృద్ధి, జీవకము, వృషభకము), పరంగిచెక్క, చిహ్లాకము, లవంగపుపట్ట, ఆకుపత్రి, నాగకేసరములు,

తాలిసపత్రి, గంధపలాశము, త్వచాంగము (నాగరంగమనువృక్షము), కృష్ణాగురు కటుకరోహిణి, దూలగొండి, గొలిమిడి, భూఫలము (పచ్చపెసలు), ఇవి యన్నియు జేరి పుష్టికరమగుగణముగ దెలియందగు.

— వాతహరగణము. —

శ్లో॥ మహానిమ్బశ్చ కార్పాసీ ద్విధైరణ్డో వచాద్విధా ।
నిర్గుండీ ద్వివిధాహిఙ్గుః గణోఽయం వాతహారకః॥ ౬౨॥

తా॥ పెద్దవేప, పత్తిచెట్టు, రెండువిధములగు ఆముదము (పెద్దాముదము, చిట్టాముదము), రెండువిధములగు వస, రెండువిధములగు వావిలి (తెల్లవావిలి, నల్లవావిలి), ఇంగువ, ఇవియన్నియు జేరిన గణము వాతహారంబై యుండును.

— క్రిమిహరగణము. —

శ్లో॥ విడఙ్గం నాగభిన్నా చ ఖురాసానీ జవానికా ।
ద్విధాకరఞ్జ స్టంకారీ కౌటజః క్రిమిహాగణః॥ ౬౩॥

తా॥ వాయువిడఙ్గములు, నాగభిన్న (అందుకుచెట్టు), ఖురాసాని యోమము, ఓమము, రెండువిధములగు కానుగలు, టంకారియను క్షుపజాతిలోఁ జేరినయోషధి, కొడిశెపాలవిత్తులు, ఇవియన్నియు జేరి క్రిమిహరగణమనబడును.

— తృణగణము. —

శ్లో॥ త్రిధావంశః కుశాః కాశాః త్రిధాదూర్వా నడస్తథా ।
గుంద్రా ముఞ్జో దర్భ మోథా తృణానాం గణఈరితః॥

తా॥ మూడువిధములగు వెదుళ్ళు, కుశదర్భ, రెల్లుదర్భ, మూడువిధములగు గరికలు, క్రాలుకసవు, భద్రముస్తలు, ముంజిగడ్డి, దర్భ, తుంగముస్తలు ఇవియన్నియు జేరి తృణగణమనంబడును.



— ప్రసరగణము. —

శ్లో॥ ప్రసారిణీ ద్వయంముణ్డీ లజ్జాలుర్ద్వే పునర్నవే ।
ద్విశ్శారిబా భృఙ్గరాజః పఞ్చధా చ్ఛిక్కనీద్విధా। ౬౫॥
బ్రాహ్మీద్వయ మలంబూషా శఙ్ఖపుష్పీ సుశీతలా ।
పాతాళగరుడీ ఘోషా గణః ప్రసర సంజ్ఞకః॥ ౬౬॥

తా॥ రెండువిధములగు గొంతెమగోళ్ళు, బోడతరము, లజ్జాలు (అత్తపత్తియాకు), రెండువిధములగు గలిజేర్లు (ఎఱ్ఱగలిజేరు, తెల్లగలిజేరు), రెండువిధములగు సుగంధపాలలు (చిన్నసుగంధపాల, పెద్దసుగంధపాల), ఐదువిధములగు గుంటగలిజేర్లు (తెలుపు, నలుపు, పసుపు, ఎఱుపు, ఆకుపచ్చరంగులుగల పూవులుగలవి), రెండువిధములగు ఛిక్కనీయను ప్రసరము, రెండువిధములగు సరస్వతి, అలంబుసయను లజ్జాలుభేదము, దింటెన, సుశీతల (శీతలకుటుంబిని యను నామాంతరముకల ప్రసరము), పాతాళగరుడ, పెద్దపాపర, ఇవియన్నియు జేరి ప్రసర (భూమిపైఁబ్రాకి యల్లునట్టి శక్తిగల యోషధుల) గణమని యెఱుంగునది.

"అలంబుషా ఖరత్వక్చ తథామేదో గలాస్మృతా" అని లజ్జాలు భేదముల జెప్పుతరి భావప్రకాశికలో వచించెనుగాన నియ్యెడ నలంబుస లజ్జాలుభేదమని జెప్పబడియె.

— వృక్షగణము. —

శ్లో॥ గమ్భారీ టుణ్డుక శ్శాలః సర్వబీజక సల్లకీ ।
శిశుకః కకుభోనన్ది రోహితః ఖదిరత్రయమ్॥ ౬౭॥
వత్సకః పుత్రజీవశ్చ అరిష్టే ఙ్గుది జిఙ్గినీ ।
తమాల భూర్జ భూమ్యశ్చ ధామధన్వఙ్గ ముష్కకః॥ ౬౮॥
భూమీసహా స్సప్తపర్ణ శ్శాఖోటో వరణశ్శమీ ।
కటభీ తినిశోమాలూ చైత్రో వృక్ష గణ స్త్వయమ్॥ ౬౯॥

తా॥ పెగ్గమ్మకు, దుండిగపుమ్రాను, కమ్మరేగు, సర్వబీజమను వృక్షము, అందుగుచెట్టు, శిశుకమనువృక్షము, ఏరుమద్ది, సందీవృక్షము (మఱ్ఱిచెట్టులో నొకవిధమైనది), ములుమోదుగ, మూడువిధములగు చంద్ర (తెల్ల చంద్ర, ఎఱ్ఱచంద్ర, నల్లచంద్ర), కొండిశెపాల, పుత్రజీవి, వేపచెట్టు, గారచెట్టు, నల్లబూరగ, కానుక, భుజపత్రిచెట్టు, భూమ్య (భూమికదంబము), ధన్వంగ (ధామనమను నామాంతరముగల వృక్షము), మొక్కపుచెట్టు, భూమీసహము (శాకవృక్షము), ఏడాకులరటి, శాఖోటవృక్షము (భరణికెచెట్టు), ఉలిమిరిచెట్టు, జమ్మిచెట్టు, కటభియనువృక్షము, నెమ్మిచెట్టు, మాలుకము, జైత్రము (జయంతీవృక్షము), ఇవియన్నియుజేరి వృక్షగణమనంబరగు.

—॥ గుల్మగణము. ॥—

శ్లో॥ బలాచతుష్టయం పర్ణీ పఞ్చకం చాగ్నిమస్థకః।
పాఠాయవాసా వార్తాకీ కోకిలాక్షః సనోద్విధా॥ ౭౦॥
అపామార్గ ద్వయంమూర్వా త్రాయమాణా చ పుఙ్ఖికా।
కాకనాసా కాకజఙ్ఘా మేషశృఙ్గీచ చన్ద్రికమ్॥ ౭౧॥
వన్ధ్యాకర్కోటకీ త్రేధా బర్బరీ తులసీ ద్విధా।
వజ్రదన్తీ ద్విధాజాతీ నామ్నాగుల్మగణస్త్వయమ్॥ ౭౨॥

తా॥ బలాచతుష్టయము (బల (చిట్టాముట్టి), అతిబల (పేరాముట్టి), మహాబల (సహదేవి), నాగబల (జిబిలికె); పర్ణిపంచకము, ముద్గపర్ణి (అడవిపెసర), మాషపర్ణి (అడవిమినప), శాలిపర్ణి (ముయ్యాకుపొన్న), పృశ్నిపర్ణి (కోలపొన్న), మండూకపర్ణి (బ్రాహ్మి); కూరనెల్లి, చిరుబొద్ది, దూలగొండి, ములక, గొలిమిడి, రెండువిధములగు (సనయనుగుల్మవిశేషము), రెండువిధములగు ఉత్తరేణి, చాగ, కలుక్రానుగ, తెల్లవెంపలి, కాకిదొండ, గురుగింజతీగె, దుష్టపు, తెల్లమిరియపుచెట్టు, వంధ్యా కర్కోటకి, మూడువిధములగు ఖాయింట (తెల్లవాయింట, పచ్చవాయింట, కుక్కవాయింట), రెండువిధము



లగు తులసి (తెల్లతులసి, నల్లతులసి), వజ్రదంతి (అస్థిసంహారకమను ఓషధివిశేషము), రెండువిధములగు జాజి ఇవియన్నియు జేరి గుల్మముల (పొదలుగా నల్లుకొను స్వభావముగల యోషధులు) గణమని యెరుంగునది.

—॥ లతాగణము. ॥—

శ్లో॥ గుడూచికా నాగవల్లీ సోమవల్ల్యపరాజితా।
స్వర్ణవల్ల్యస్థిసంహారీ శ్వదన్త్యాకాశవల్లికా॥ ౭౩॥
వటపత్రీ హిఙ్గుపత్రీ వంశపత్రీ బృహన్నలా।
అర్కపుష్పీచ సర్పాక్షీ ద్రోణ మూషకకర్ణికే॥ ౭౪॥
ద్విపోతకీ మయూరస్య శిఖా బన్ధనమల్లికా।
కనకాహ్వాచ వాసన్తీ మనోజ్ఞేతి లతాగణః॥ ౭౫॥

తా॥ తిప్పతీగె, తమలపుతీగె, బావంచి లేక సోమలత, విష్ణుక్రాన్త, ఎక్కుడుతీగె, అస్థిసంహారియనుతీగె, చిన్నపల్లేరు, ఆకాశవల్లి, పిండిదొండ, హింగుపత్రి, వంశపత్రి, బృహన్నల (పెద్దకిక్కిసగడ్డి), అర్కపుష్పి (సూర్యవల్లియనులత), సర్పాక్షియనుతీగె, ఏనుగుతుమ్మి, ఎలుకచెవి, రెండువిధములగు బచ్చలి (తీగబచ్చలి, దుంపబచ్చలి), మయూరశిఖి, మల్లెతీగె, చిట్టిసూర, పువ్వుకురువిందపుతీగె, మనోజ్ఞ (ఆవర్తకియను నామాంతరముకలతీగె), ఇవియన్నియు జేరి లతాగణమనియెరుంగునది.

—॥ పుష్పగణము. ॥—

శ్లో॥ చతుర్ధా స్థలపద్మాని సేవన్తీ గులదావతీ।
నైపాలీచ గులాబశ్చ గులవాసశ్చ దణ్డినీ॥ ౭౬॥
జాతీ యూథీ రాజవల్లీ క్షుద్రయూథీ త్రిధాస్మృతా।
చమ్పకో నాగచమ్పశ్చ వకుళశ్చ కదమ్బకః॥ ౭౭॥

కుబ్జశ్చ శివమల్లీచ ద్వికున్దః కేతకీ ద్విధా ।
కిఙ్కిరాతః కర్ణికారో హ్యశోకో బాణపుష్పకమ్॥ ౨౮॥
కురంటక శ్చతుర్ధాస్యా త్తిలకో ముచకున్దకః ।
బన్ధూకశ్చ చతుర్ధాస్యా జ్జపాదేవ్యాచ సిన్ధురీ॥ ౨౯॥
అగస్తి ర్దమనీ మారుః పేటారీ బహువర్ణికః ।
ద్విపాటలా సూర్యముఖీ దాసీ పుష్ప గణ స్త్వయమ్॥ ౩౦॥

తా॥ నాల్గువిధములగు మెట్టదామర, చేమంతి, గులదావరి, విరజాజి, గులాబి, గులవాసము, దమనకము, జాజి, అడవిమొల్ల, రాజవల్లి, మూడువిధములగు చిన్నమొల్లలు, సంపంగి, నాగచంపకము, పొగడ, కడిమి, కుబ్జము (స్వనామప్రసిద్ధ పుష్పజాతిక్షుపము), శివమల్లి (బకపుష్పము), రెండువిధములగు మొల్లలు, రెండువిధములగు మొగిలి (పచ్చమొగిలి, తెల్లమొగిలి), కింకిరాతము, కొండగోగు, అశోకము, నల్లగోరింట, పచ్చగోరింట నాల్గువిధములగు తిలకపుచెట్టు, ముచకుందకము (కొంకణదేశమున ప్రసిద్ధమగు పుష్పవృక్షము), నాల్గువిధములగు మంకెన, దాసాని, దేవ్యా, సింధూరపుచెట్టు, అగసి, నాగదమని, దమనము, మరువకము, పేటారి, భూర్జపత్రము, రెండువిధములగు పాదిరి, సూర్యముఖి (ప్రొద్దుతిరుగుడుపువ్వు), గోరింట, ఇవియన్నియుజేరి పుష్పగణమని చెప్పబడును.

— క్షీరిగణము. —

శ్లో॥ ద్విధార్కః పఞ్చధావజ్రీ సాతలా దుగ్ధికాద్విధా ।
వటస్త్రిః పిప్పలప్లక్షోదుమ్బరాశ్చ పయోగణః॥ ౩౧॥

తా॥ రెండువిధములగు జిల్లేడు (తెల్లజిల్లేడు, ఎఱ్ఱజిల్లేడు), ఐదువిధములగు జెముడు (బొంతజెముడు, పుల్లజెముడు, ఆకుజెముడు మున్నగునవి), రెండువిధములగు కానుగ (కానుగ, కలుగానుగ), రెండువిధములగు పాల



చెట్టు, మూడువిధములగు మఱ్ఱిచెట్టు, రావిచెట్టు, జువ్విచెట్టు, అత్తిచెట్టు ఇవియన్నియుజేరి క్షీరి (పాలుగల చెట్లయొక్క) గణమనియెఱుంగునది.

— ధూపగణము. —

శ్లో॥ ద్విధాఽగురుః దేవదారు గ్గన్ధపాషాణక స్త్రిధా ।
గుగ్గులుః పఞ్చధా సర్జో నిర్యాస స్సరళస్యచ॥ ౩౨॥
పద్మకాష్ఠం మోచరసో నిర్యాస స్సల్లకీభవః ।
రాలంనైపాలకం చేతిగణో ఽయం ధూపసంజ్ఞకః॥ ౩౩॥

తా॥ రెండువిధములగు అగరు (అగరు, కృష్ణాగరు), దేవదారువు, తామ్ర పీత శుక్ల వర్ణములచే మూడువిధములగు గంధకములు, ఐదువిధములగు గుగ్గిలము (మయిసాక్షి, మహానీలము, పద్మము, కుముదము, హిరణ్యము), మద్దిబంక, దేవదారుబంక, పద్మకాష్ఠము (సుగంధద్రవ్యవిశేషము), బూరగబంక, అందుగుబంక, మడ్డిపాలు, నైపాలకము (సుగంధద్రవ్యవిశేషము), ఇవియన్నియుజేరి ధూప(వాసనగల్గుటకై పొగవేయు) ద్రవ్యగణమని యెఱుంగునది.

— సుగన్ధద్రవ్యగణము. —

శ్లో॥ ద్వికర్పూర స్త్రికస్తూరీ లతాకస్తూరికాఽణ్డజః ।
శిలారసో జాతిఫలం జాతిపత్రీ లవఙ్గకే॥ ౩౪॥
ద్విధైలా రోచనం ద్వేధా పఞ్చధా కుఙ్కుమంప్రియే ।
గాఢపత్రీ సుధాసశ్చ సుగన్ధాహ్వా గణ స్త్వయమ్॥

తా॥ రెండువిధములగు కర్పూరము, (కర్పూరము, పచ్చకర్పూరము), మూడువిధములగు కస్తూరి (కామరూపదేశమున పుట్టినది కృష్ణవర్ణమైయుండును, కాశ్మీరదేశమున పుట్టిన కస్తూరి పింగళవర్ణము గల్గియుండును, నేపాళదేశమున పుట్టినది కపిలవర్ణము గల్గియుండును), లతాకస్తూరి, పునుగు, శిలా

రసము, జాజికాయ, జాజిపత్రి, లవంగము, రెండువిధములగు ఏలకులు (చిన్న యేలకులు, పెద్దయేలకులు), ఎరుపు పసుపు రంగులచే రెండువిధములగు గోరోచనము, ఐదువిధములగు కుంకుమపువ్వు (అందొకటి కాశ్మీరదేశమున బుట్టి చిన్న కేసరములుకల్గి రక్తవర్ణమైయుండును, రెండవది బాహ్లీకదేశమున బుట్టి కొంచము పచ్చనిరంగు కల్గియుండును, మూడవది పారసీకదేశమున బుట్టి మధురరసము కల్గి సుగన్ధయుక్తమైనది, నాల్గవది కటురసము కల్గినది, ఐదవది తిక్తరసమై యుండును), గౌడపత్రి, సుధాసము, అనునవి యన్నియుజేరి సుగంధగణమని జెప్పంబడును.

## —॥ ద్వితీయధూపగణము. ॥—

శ్లో॥ బాలకం వీరణం మాంసీ ద్వినఖం చన్దనం త్రిధా।
శైలేయం త్రివిధం ముస్తం గన్ధపాలాశికా మురా॥ ౮౮॥
ద్వికర్పూరః ప్రియఙ్గుశ్చ రేణుకా గన్ధమాలతీ।
గ్రన్థిపర్ణి త్రిధాస్పృక్కా కఙ్కోలాఖ్యంచ తాలిశమ్॥
లామజ్జకం స్థలేజాతా పద్మవల్లైలవాలకమ్।
ద్విరోహిషం పౌణ్డరీక మన్యో ధూపగణ స్త్వయమ్॥౮౯॥

తా॥ కురువేరు, కినపదంటు, జటామాంసి, రెండువిధములగు నఖము చిప్పలు, మూడువిధములగు చందనము (రక్తచందనము, పీతచందనము, శ్వేతచందనము), శిలాజతువు, మూడువిధములైన తుంగగడ్డలు, గంధపలాశము, మరువము, రెండువిధములగు కర్పూరములు (పచ్చకర్పూరము, కర్పూరము), ప్రేంకణము, రేణుకలు, సుగంధముతోగూడిన జాజి, మూడువిధములగు మాచిపత్రి, స్పృక్కయను గంధద్రవ్యము, తక్కోలములు, తాలిసపత్రి, వట్టివేరు, మెట్టదామర, ఏలకి, వాలకమను గంధద్రవ్యము, రెండువిధములగు రోహిషము, పౌండరీకము (గంధద్రవ్యము) ఇవియన్నియుజేరి ధూపగణద్రవ్యములుగ నెరుంగునది.



## —॥ దుగ్ధాదిగణము. ॥—

శ్లో॥ గావస్తు దశధా కాలీ త్రిధాఽజాఽవి స్త్రిధామతా।
మృగీహ్యేకా త్రిధా మేషీ త్రిధోష్ట్రీ దశధా హయాః॥
పఞ్చధా కరిణీ నారీ దశధా సూకరీ ద్విధా।
వ్యాఘ్రీ శునీ శ్వదంష్ట్రీచ దశధా పఞ్చధా పృథక్॥ ౯౦॥
త్రిధా వృక్యష్టధా మత్స్య గవయీ ఖణ్డినీ రుడీ।
దుగ్ధం దధిఘృతం తక్రం దుగ్ధాత్సర్వం ప్రజాయతే॥ ౯౧॥

తా॥ పదివిధములగు ఆవులు, మూడు విధములగు గేదెలు, మూడువిధములగు మేకలు, మూడువిధములగు గొఱియలు, లేడి, మూడువిధములగు మేషులు (గొఱియలలోభేదము), మూడువిధములగు ఒంటెలు, పదివిధములగు గుఱ్ఱములు, ఐదువిధములగు ఏనుగులు, పదివిధములగు స్త్రీలు, రెండువిధములగు పందులు (అడవిపంది, ఊరపంది), రెండువిధములగు పులులు (చిఱుతపులి, పెద్దపులి), పదివిధములగు కుక్కలు, ఐదువిధములగు అడవిపిల్లులు, మూడువిధములగు తోడేళ్లు, ఎనిమిదివిధములగు (మత్స్య) అను ఆరణ్యకమృగ విశేషములు, గవయము (అడవియావు), ఖండినియను మృగవిశేషము, రుడియను ఆరణ్యకమృగము, ఇవియన్నియు పాలు, పెరుగు, నెయ్యి, అనునీ మూటిని ఇచ్చుమృగములై యుండును.

## —॥ సప్తధాతుగణము. ॥—

శ్లో॥ త్రివిధంతు సువర్ణంస్యాత్ అష్టధా రజతంభవేత్।
పఞ్చప్రకారం తామ్రంచ వఙ్గంతు ద్వివిధంస్మృతమ్॥ ౯౨॥
జసదం త్రివిధంప్రోక్తం భవేన్నాగస్తు షడ్విధః।
అష్టధా లోహముద్దిష్టం ఏతేసప్తైవ ధాతవః॥ ౯౩॥

తా॥ ప్రాకృతము, సహజము, వహ్నిజము అని మూడువిధములైన సువర్ణములు, ఎనిమది విధములగు రజతము, ఐదువిధములగు తామ్రము, ఖురకమనియు, మిశ్రకమనియు రెండువిధములగు వంగము, మూడువిధములగు జసదము, ఆరువిధములగు నాగము, ఎనిమిది విధములగు లోహములు, ఈయేడును సప్తధాతువులనంబడు.

## —॥ సప్తోపధాతువులు. ॥—

శ్లో॥ స్వర్ణజం స్వర్ణమాక్షీకం తారజం తారమాక్షికమ్ ।
తుత్థంతామ్రభవంజ్ఞేయం కఙ్కుష్ఠం వఙ్గసమ్భవమ్॥ ౯౪॥
రసకో జసదాజ్జాతో నాగాత్సిన్దూర సమ్భవః ।
లోహజాతం లోహకిట్టం ఏతేసప్తోపధాతవః॥ ౯౫॥

తా॥ స్వర్ణమువలనబుట్టిన స్వర్ణమాక్షికము, వెండివలన జనించిన తారమాక్షికము, తామ్రమునుండి జనించిన మైలతుత్థము, వంగమునబుట్టిన కంకుష్ఠము, జసదమునంజనించిన రసకము, నాగమువలనజనించిన గంగసిందూరము, లోహమునబుట్టిన లోహకిట్టము, ఇవియన్నియు నుపధాతువు లనంబరగు.

## —॥ రసములు. ॥—

శ్లో॥ సూతశ్చతు ర్గన్ధకశ్చ తాలకంచ ద్విధామతః ।
ద్విధాఞ్జనంచ కాసీసం గైరికం ద్విరసాఇమే॥ ౯౬॥

తా॥ నాల్గువిధములగు రసములు (రసేన్ద్రము, సూతము, పారదము, మిశ్రకము), నాల్గువిధములగు గంధకము (శ్వేతగంధకము, రక్తగంధకము, పీతగంధకము, కృష్ణగంధకము), రెండువిధములగు తాళకములు(పత్రతాలకము, పిండతాళకము), రెండువిధములైన యంజనములు (స్రోతోఽఞ్జనము, సౌవీరాఞ్జనము), వాలుకాకాసీసమనియు, పుష్పకాసీసమనియు రెండువిధములగనుండు కాసీసము, రెండువిధములగు గైరికములు (పాషాణగైరికము, స్వర్ణగైరికము), ఇవి రసములనబడును.



## —॥ ఉపరసములు. ॥—

శ్లో॥ పారదా ద్దరదోజాతః టఙ్కణం గన్ధకాత్తథా ।
స్ఫటికో ఽభ్రకతోజాతః హరితాలా న్మనశ్శిలా॥ ౯౭॥
అఞ్జనాచ్ఛుక్తిశంఖాద్యాః కాసీసా చ్ఛఙ్ఖపూర్వకః ।
గైరికా న్మృత్తికా జాతా తస్మాదుపరసా ఇమే॥ ౯౮॥

తా॥ పాదరసమువలన జనించిన యింగిలీకంబును, గంధకమువలన జనించిన వెలిగారంబును, అభ్రకజన్యమగు స్ఫటికంబును, హరిదళమువలన బుట్టిన మనశ్శిలయును, అంజనమువలన నుత్పన్నమైన ముత్యపుచిప్పలు, శంఖములు మున్నగునవియు, కాసీసమువలన జన్యమైన శంఖపాషాణంబును, గైరికమువలన గల్గిన మృత్తికయు నుపరసములుగ నెరుంగునది.

[ఈయుపరస విభాగమును ఇతర సంప్రదాయములనుండి బరికించిన యోచనీయముగా నున్నయది.]

## —॥ రత్నములు. ॥—

శ్లో॥ వజ్రముక్తా ప్రవాళాని గోమేదో నీల కల్పకమ్ ।
పుష్పకం పిచుమాణిక్యం రత్నాన్యేతా న్యనుక్రమాత్॥

తా॥ వజ్రము, మౌక్తికము, ప్రవాళము, గోమేదకము, నీలము, వైడూర్యము, పుష్పరాగము, మరకతము, మాణిక్యము, ఇవియన్నియు రత్నములనబడును.

## —॥ రత్నజాతులు. ॥—

శ్లో॥ వైక్రాన్తో మౌక్తికీ శుక్తిః కాచో మరకతం లశునః ।
రాజా గరుడజన్మాచ స్ఫటికా రత్నజాతయః॥ ౧౦౦॥

ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య విరచితార్కప్రకాశే
నవమశతకం సమ్పూర్ణమ్.

---

తా॥ వైక్రాంతము, ముత్యపుచిప్పలు, కాచము, మరకతము, వైడూర్యము, రాజావర్తము, గారుత్మతము, స్ఫటికము, ఇవి రత్నములని కొందరు వచించెదరు.

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్న సింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీశ్రీకృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దీవ్యన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకా
శాంధ్ర తాత్పర్యము
సమాప్తము.

# దశమశతకమ్.

—:o:—

ఈశతకమున స్వర్ణాది ధాతూపధాతువులయొక్క లక్షణములును, శోధనమారణాదులును వివరింపబడును.

## — హేమలక్షణము. —

శ్లో॥ దాహే రక్తం సితంఛేదే నికషే కుఙ్కుమప్రభమ్ ।
తార తామ్రోజ్ఝితం స్నిగ్ధం కోమలం గురుహేమయత్ ॥

తా॥ నిప్పననునిచి కాచునప్పుడు రక్తవర్ణంబును, తెగగొట్టినపుడు తెల్లనిరంగును, ఒరగల్లుపై గీటుపెట్టినపుడు కుంకుమవంటి రంగునుగల్గి వెండియు రాగియు గలియక నిగనిగలాడు కాంతిగల్గి, మృదువై వెండి మున్నగు లోహములకన్న మిక్కిలి బరువుకల్గి యుండునది బంగారమని యెరుంగునది.

## — హేమాదిసప్తధాతుశోధనమారణములు. —

శ్లో॥ పత్రాణి సప్తధాతూనాం వహ్నౌతాని ప్రతాపయేత్ ।
వేష్టనైస్తైస్సమావేష్ట్య తైలవర్గే వినిక్షిపేత్ ॥ ౧॥
పృథక్పృథక్చ దశధా తక్రవర్గే తథైవచ ।
ధాన్యక్వాథే మూత్రవర్గే మద్యవర్గే కటూద్భవే॥ ౩॥
అమ్లవర్గే పుష్పవర్గే రక్తవర్గే ఫలోద్భవే ।
క్షీరవర్గే హ్యర్కవర్గే నిర్వాప్యాస్తే సమన్తతః॥ ౪॥
కృత్రిమా ధాతుసమ్మిశ్రా యేచనో కార్య సాధకాః ।
జాయన్తే దగ్ధదోషాస్తు ధాతవో గాఙ్గవారివత్॥ ౫॥
గైరికం స్వర్జికక్షారో బిడాలవణ భాస్వరమ్ ।
నవసాగరకః కన్యా గుఞ్జాస్వర్ణాది వేష్టితమ్॥ ౬॥

దద్యాత్పత్రాణి ధాన్యామ్లస్య థతాని సముద్ధరేత్ ।
గోమూత్రకే ఽథవా తాని దత్వావారత్రికంత్రికమ్॥ ౭॥
పత్రేషు సర్వధాతూనాం దత్వా తత్తుల్యకజ్జలమ్ ।
దత్వాఽనలాస్తరే తాని వాలుకాయన్త్రకే పచేత్॥ ౮॥
పృథక్ పృథక్ సూర్యసంఖ్యై ర్వహ్నిభి ర్దీపికాదిభిః।
శుద్ధీకృత్య పునస్తాని యథేచ్ఛం పుటతః పచేత్॥ ౯॥

తా॥ స్వర్ణము మున్నగు సప్తధాతువులను పలుచని రేకులుగ జేసి నిప్పనకాచి క్రిందజెప్పబడురీతిగ గైరికము మున్నగు నేడుద్రవ్యములను స్వర్ణాది సప్తధాతువులకును వరుసగ కవచములు జేసి తైలవర్గమునందు వేర్వేరుగ నొక్కొకదానియందు పదేసిపర్యాయముల వంతున నిర్వాపము జేయునది. (నిర్వాపమనగా నొక్కొకసారి నిప్పనకాచి ఆయాద్రవములయందు ముంచుట) ఇత్తెరంగున నే తక్రవర్గమునందును, కాంజికమునందును, మూత్రవర్గమునందును, మద్యవర్గమునందును, కటు (క్షార) వర్గముయొక్క రసమునందును, అమ్లవర్గరసమునందును, పుష్పవర్గరసమునందును, రక్తవర్గమునందును, ఫలవర్గరసములయందును, క్షీరవర్గమునందును, అర్కవర్గమునందును వరుసగ నొక్కొకదానియందు పదేసిమార్లు నిర్వాపము జేయునది. ఇట్లొనర్చినచో కృత్రిమములగుటచేతగాని ధాతుసంమిశ్రములగుటచేతగాని కార్యసాధకములు గాని ధాతువులు దోషములునశించి గంగాజలములబోలె పరిశుద్ధములగును. మఱియు గైరికము (కావిరాయి), సర్జక్షారము, బిడాలవణము, కాచలవణము, నవసారకము, కలబంద, గురిగింజ, ఈయేడును వరుసగ స్వర్ణాది ధాతువులకుపైన కవచము జేయుట కుపయోగింపందగును.

లేక పైజెప్పినరీతిగ స్వర్ణాదిధాతువులను పలుచని రేకులుగ జేసి యథాక్రమముగ గైరికము మున్నగు వానిచే కవచమిచ్చి యగ్నిలోకాచి యారేకులను కుడితినీటియందైనను, గోమూత్రమునందైనను మూడేసిమార్లు నిర్వాపము



జేసి యారేకులను వెలికిందీసి వానికి సమభాగముగ కజ్జలిని (రసగంధకములను జేర్చి మర్దనము జేసినచో కాటుకవలె మెత్తనైయుండు ఔషధము) బూసి వాలుకాయంత్రమున నునిచి ప్రథమశతకమున జెప్పినరీతిగ దీపాగ్ని మొదలగు నారగ్నులలో నొక్కొకదానియందును పండ్రెండు గడియలవంతున పచనము జేసినచో స్వర్ణాదిధాతువులు భస్మమగును. లేక వానిని పైజెప్పినరీతిగ శుద్ధిజేసి పుటములబెట్టినను భస్మాదిరూపాంతరము నొందును.

—॥ హేమభస్మము నుపయోగించువిధము. ॥—

శ్లో॥ యోగేనమత్స్యపిత్తాయాస్స్వర్ణంతత్కాలదాహహృత్।
భఙ్గాయోగాచ్చ తద్వృష్యం దుగ్ధయోగా ద్బలప్రదమ్॥
పునర్నవా యుగేనేత్ర్యం ఘృతయోగా ద్రసాయనమ్।
స్మృత్యాదికం పచాయోగా త్కాన్తికృత్కుఙ్కుమేనచ॥
పయసా రాజయక్ష్మాణం నిర్విషాచ విషం హరేత్ ।
శుణ్ఠీలవఙ్గ మరిచై స్త్రిదోషోన్మాద హృత్పరః॥ ౧౨॥
అసమ్యఙ్మారితం స్వర్ణం బలం వీర్యఞ్చ నాశయేత్ ।
కరోతిరోగా న్మృత్యుంచ తస్మాత్కార్యా త్ప్రియత్నతః॥

తా॥ పైజెప్పినరీతిగ స్వర్ణమును శుద్ధిచేసి భస్మాది రూపాంతరముగ మార్చి కటుకరోహిణితో కలిపి సేవించినయెడ తత్కాలమున గలిగిన తాపమును హరించును. మఱియు బంగియాకుతోగూర్చి సేవించినచో వృష్యంబును, పాలతో కలిపి సేవించునెడ బలమును గల్గించునదియు, ఎఱ్ఱగలిజేరుతోనైనను తెల్లగలిజేరుతోనైనను కలిపి సేవించునపుడు నేత్రములకు హితకరంబును, నేతితోగలిపి సేవించుతరి రసాయనంబును (ముదిమిని పోనడచి యాయువును బలమును వృద్ధినొందించునది), వసతోగూర్చి యుపయోగించినచో స్మృతి (జ్ఞాపకశక్తి) మున్నగు మానసికకృత్యముల పాటవము గల్గించునదియు, కుంకుమపూవుతో కలిపి సేవించునెడ శరీరమునకు కాంతిని గల్గించు

నదియు, పాలతోఁగలిపి సేవించినయెడ రాజయక్ష్మవ్యాధిని శమింపజేయు నదియు, నిర్విషముతోఁగలిపి యుపయోగించుతరి విషహరంబును, శుంఠి, లవంగములు, మిరియాలు, ఈమూటితోఁ జేర్చి సేవించు నెడ త్రిదోషములచే గల్గిన యున్మాదమును హరించునదియు నగును.

అట్టిస్వర్ణము చక్కగ మృతముగాకుండిన బలమును వీర్యమును నశింపజేసి నానావిధరోగములనుగల్గించి కడకు మనుజుని మరణముగూడ నొందించును. కావున మిగుల శ్రద్ధతో స్వర్ణమును శుద్ధిజేసి పిదప భస్మముజేసి పైజెప్పిన ప్రకార ముపయోగించవలెనని భావము.

—॥ రజతలక్షణము. ॥—

శ్లో॥ గురు స్నిగ్ధం మృదు శ్వేతం దాహేచ్ఛేదే ఘనక్షమమ్ ।
వర్ణాఢ్యం చన్ద్రవత్స్వచ్ఛం తారం నవగుణం శుభమ్॥

తా॥ వెండి గురుస్నిగ్ధగుణములు కల్గినదియు, మెత్తనైనదియు, నిప్పునకాచినపుడును ఛేదించునపుడును తెల్లనికాంతి గల్గినదియు దెబ్బకు నోరువజాలినదియు, వర్ణములలో ముఖ్యమగు వర్ణముకల్గినదియు, చంద్రునిబోలె నిర్మలమగు కాంతిగల్గినదియునై అప్పటప్పటికిని నూతనమగు గుణముగల్గియుండును.

—॥ రజతమున కనుపానభేదముచేగల్గు విశేషగుణములు. ॥—

శ్లో॥ సితయా హన్తి దాహాద్యం వాతపిత్తం ఫలత్రికాత్ ।
త్రిసుగన్ధైః ప్రమేహాది రజతం హన్త్యసంశయమ్॥ ౧౫॥
విడ్బన్ధనఞ్చ వీర్యఞ్చ వృష్యం సంక్షయజిత్పరమ్ ।
కృశత్వం రోగసఙ్ఘాతం కురుతే త్వశోధితమ్॥ ౧౬॥

తా॥ శుద్ధిచేసిన రజతమును భస్మముజేసి చక్కెరగూర్చి సేవించినయెడ తాపమునడంచును. త్రిఫలముల జేర్చి సేవించునెడ వాతపిత్తములను



హరించును. త్రిసుగంధము (దాల్చిన్ని, ఏలకులు, లవంగపుపత్రి) తోఁ గూర్చి సేవించుతరి ప్రమేహాము మున్నగు రోగములు నివర్తించును. మరియు మలబంధమును హరించునదియు, వీర్యకరంబును, వృష్యంబును, క్షయమును బోగొట్టునదియు నగును. అట్టి రజతమును శుద్ధిజేయక యుపయోగించినయెడ శరీరకృశత్వమును, నానావిధరోగములను గల్గించును.

—॥ తామ్రలక్షణము. ॥—

శ్లో॥ జపాకుసుమ సఙ్కాశం స్నిగ్ధం మృదుఘనక్షమమ్ ।
లోహనాగోజ్ఝితం తామ్రం మారణాయ ప్రశస్యతే॥

తా॥ మంకెనపువ్వునుబోలె యెఱ్ఱనికాంతిగల్గి స్నిగ్ధంబును, మృదువునై కఠినములగు దెబ్బలనోరువజాలి లోహమును నాగమును కలియక అప్పటముగనుండు తామ్రము (రాగి) మారణమునకు (భస్మముచేయుటకు) మిగుల ప్రశస్తమై యుండును.

—॥ తామ్రభస్మముచేగల్గు గుణములు. ॥—

శ్లో॥ దుగ్ధసారఘుఖణ్డైర్వ్యః తామ్రంరక్తిద్వయోన్మితమ్ ।
పిబేత్తస్య విరేకేణ ప్రాస్తాన్తా నిర్జగుర్గదాః॥ ౧౭॥
కుష్ఠకాసశ్వాసపిత్తం హరేత్ శ్లేష్మోదరామయాన్ ।
జ్వరామ్లపిత్త పాణ్డ్వర్శః శూలశోథ క్రిమీనపి॥ ౧౮॥

తా॥ తామ్రభస్మమును పాలు, తేనె, కల్కండ, ఈమూడిటియందును గుంజాప్రమాణమును కలిపి సేవించినయెడ విరేచనరూపముగ దోషములన్నియు బైటవెడలి కుష్ఠము, కాసశ్వాసములు, పిత్తరోగములు, శ్లేష్మరోగములు, ఉదరరోగము, జ్వరము, అమ్లపిత్తము, పాండురోగము, మూలరోగము, శూలరోగము, నంజు, క్రిమిరోగము, మున్నగువ్యాధులన్నియు నివర్తించును.

—॥ శుద్ధముగాని తామ్రముచేగల్గు దోషములు. ॥—

శ్లో॥ ఏవందోషా స్స్మృతాస్తామ్రే త్వసమ్యఙ్మారితేసతి।
దాహస్స్వేదో ఽరుచిర్మూర్ఛా ఛేదోరేకో వమి ర్భ్రమః॥

తా॥ తామ్రము చక్కఁగ భస్మముకానియెడ తాపము, చెమట, అరుచి, మూర్ఛ, క్లేదము, అతిసారము, వమనము, భ్రమము, ఈరోగములు కల్గును.

—॥ వంగలక్షణము. ॥—

శ్లో॥ శీఘ్రద్రావి సశబ్దంవా స్ఫుటనం చన్ద్రసన్నిభమ్।
చన్ద్రికామలహీనం యత్ గాలితం వఙ్గముత్తమమ్॥

తా॥ నిప్పునకాల్చినయెడ శీఘ్రముగ కఱుగునదియు, నఱుకునపుడు శబ్దముతోఁగూడినదియు, కఱిగినపుడు వెన్నెలబోలె నిర్మలమైన కాంతికల్గినదియు నగునది యుత్తమమైన వంగ (తగరము) మని యెఱుంగునది.

—॥ వంగభస్మముచే కలుగుగుణములు. ॥—

శ్లో॥ సర్వమేహాన్ సితాదుగ్ధైః సతాలంయచ్చ మారితమ్।
హన్త్యష్టాదశకుష్ఠాని రజనీక్వాథ సంయుతమ్॥ ౨౨॥

తా॥ శుద్ధమగు వంగమును హరిదలముతోఁజేర్చి భస్మముచేసి చక్కెరయందును పాలయందును కలిపి సేవించినయెడ సకల మేహరోగములును నివర్తించును. పసుపుకషాయమునకలిపి సేవించినచో పదునెనిమిది విధములగు కుష్ఠములను హరించును.

—॥ అశుద్ధవంగముచేగల్గు దోషములు. ॥—

శ్లో॥ అశుద్ధవఙ్గం కురుతే శూలం గుల్మం త్వగఘ్రిజమ్।
వాతశోథం ప్రమేహాఞ్చ పాణ్డురోగం భగన్దరమ్॥ ౨౩॥



తా॥ అశుద్ధమగు వంగమును సేవించినయెడ శూలము, గుల్మము, వాతప్రకోపముచేత చర్మమునందును పాదములయందునుగల వాపు, ప్రమేహము, పాండురోగము, భగందరము, అనునీరోగముల గల్గించును.

—॥ జసదలక్షణము. ॥—

శ్లో॥ జసదం దర్పణాభాసం ఘనచ్ఛాయం సితప్రభమ్।
నికషే య ద్రజతవత్ దాహే చ్ఛేదేచ తాలవత్॥ ౨౪॥

తా॥ జసదము (సత్తు) నునది యద్దమువలె ప్రకాశించునదియు, నిబిడమగు కాంతికల్గినదియు ఒరగల్లునందు రాచినప్పుడును నిప్పున కాచినప్పుడును వెండివలె తెల్లనికాంతికల్గినదియు, ఛేదించినపుడు తాలకమువలె నుండునదియు నగును.

—॥ జసదగుణము. ॥—

శ్లో॥ పురాణ గోఘృతేనేత్ర్యం త్రామ్యాబలేన ప్రమేహజిత్।
అగ్నిమన్థేనాగ్నికారీ త్రిసుగన్ధే త్రిదోషజిత్॥ ౨౫॥

తా॥ పైజెప్పిన శుద్ధమగు జసదముయొక్క భస్మమును ప్రాతదియగు ఆవునేతిలోఁకలిపి సేవించినచో నేత్రములకు హితకరమగును. తమలపాకుతో కలిపి సేవించినయెడ ప్రమేహములను హరించును. కూరనెల్లితోఁకలిపి సేవించినయెడ జఠరాగ్ని దీపించును. త్రిసుగంధముల (దాల్చిన్ని, ఏలకులు, లవంగపత్రి), తోఁ గలిపిసేవించినయెడ త్రిదోషముల హరించును.

—॥ అశుద్ధ జసదముచేగల్గు దోషములు. ॥—

శ్లో॥ అశుద్ధజసదం కుర్యా ద్రక్తపిత్తఞ్చ శీతలమ్।
మన్దానలత్వ మధికం ధాతునాశం జ్వరాదిచ॥ ౨౬॥

తా॥ జసదము శుద్ధముగానియెడ రక్తపిత్తమును, కఫమును, అగ్నిమాంద్యమును, ధాతుక్షయమును గల్గించును.

—॥ శుద్ధనాగ లక్షణము. ॥—

శ్లో॥ వికీర్ణం దృశ్యతే శ్వేతం గాలితం గగనోపమమ్ ।
దృశ్యతే నాగవత్తత్ర సన్నాగం తత్సమాదిశేత్ ॥ ౨౭॥

తా॥ ఛేదించినపుడు తెల్లనివర్ణంబును, కరిగించినపుడు ఆకసమును బోలిన వర్ణంబును కలిగి చూచుటకు సర్పమునుబోలి చంచలమై యుండునది మంచినాగ (సీసము) మని చెప్పంజనును.

—॥ నాగగుణములు. ॥—

శ్లో॥ నాగస్తు నాగశతతుల్యబలం దదాతి
వ్యాధించనాశయతి జీవనమాతనోతి।
వహ్నిం ప్రదీపయతి కామబలం కరోతి
మృత్యుంచనాశయతి సన్తతసేవితస్సః॥ ౨౮॥

తా॥ పైజెప్పిన నాగమును భస్మమునుజేసి నిరంతరముగ సేవించినయెడ నూరేనుగుల బలమునుగల్గించి నానావిధరోగములను నివర్తింపజేయును. మరియు మనోబలమునుకల్గించి అగ్నినివృద్ధినొందించును. సంభోగశక్తిని వృద్ధినొందించును. అకాలమున సంభవించు మరణమునుగూడ నివర్తింపజేయును.

—॥ అశుద్ధనాగముచేగల్గు దోషములు. ॥—

శ్లో॥ మన్దాగ్ని మామశూలఞ్చ పిత్తం మేహాదిరుగ్వ్రజమ్ ।
అశుద్ధనాగః కురుతే ప్రాణానపి నిహన్తిచ॥ ౨౯॥

తా॥ శుద్ధముకాకుండు నాగము అగ్నిమాంద్యమును, ఆమాజీర్ణముచే గలుగు శూలలను, పిత్తమును, మేహముమున్నగు నానావిధరోగములను కల్గించి తుదకు ప్రాణములగూడ హింసించును.

—॥ సారలోహలక్షణము. ॥—

శ్లో॥ క్షమాభృచ్ఛిఖరాకారా న్యగ్రాన్యమ్లేన లేపితే ।
లోహే స్యుర్యత్ర సూక్ష్మాణి తత్సార మభిధీయతే॥ 3౦॥



తా॥ లోహమును నిప్పునకాచి అమ్లరసమును బూసినయెడ అట్టిలోహముపైన పర్వతశిఖరములవంటి గుండ్రని యాకారముగల సూక్ష్మావయవములు జనించెనేని అయ్యది సారలోహమని పేర్కొనంబడును.

—॥ సారలోహభస్మవిధానము. ॥—

శ్లో॥ శుద్ధలోహభవంచూర్ణం పాతాళ గరుడీరసైః ।
త్రిపుటేచ కుమార్యాపి త్రిష్షడ్వ మాచికారసైః॥ 3౧॥
యద్వా దశాంశం దరదం యన్త్రేక్షిప్త్వా పునఃపుటేత్ ।
త్రిపుటం త్రిఫలాభిశ్చ దాడిమస్య త్వచైకకమ్॥ 3౨॥
ఉరుబూకేనాగ్నిపత్రేణ నిర్గుణ్డీ పత్రనీరకైః ।
ఏవం సప్తపుటైర్లోహం మృతం వారితరం భవేత్॥ 33॥

తా॥ పైజెప్పినరీతిగనుండు సారలోహమును చూర్ణముజేసి పాతాళగరుడీ(దూసరితీగె)రసమునను, తెగడరసమునను, కలబందరసమునను నూరుచు ముమ్మారులు మూడుపుటములను; అంబాళపు రసమునం దారుసార్లు నూరుచు ఆరుపుటములనుబెట్టిన భస్మమగును. లేక లోహచూర్ణమునకు పదియవపాలు ఇంగిలీకమును కలిపి త్రిఫలముల కషాయమున వేరువేరుగ నూరి యంత్రమున నునిచి మూడుసార్లును; దానిమ్మ బరడు కషాయమునను, ఆముదపాకురసమునను, చిత్రమూలపు రసమునను, నల్లవావిలియాకు రసమునను ప్రత్యేకముగ నూరుచు వరుసగ నాలుగు పుటముబెట్టిన నీయేడుపుటములచేతను లోహము చక్కగ భస్మమై నీటియందుంచినను మునగక తేలుచుండును.

—॥ సారలోహభస్మానుపానములు. ॥—

శ్లో॥ శుణ్ఠీవాతే సితాపిత్తే కఫేకృష్ణా త్రిజాతకమ్ ।
సన్ధిరోగే వరాపాణ్డౌ ప్రోక్తం లోహానుపానకమ్॥ 3౪॥

తా॥ పైజెప్పిన సారలోహభస్మమును వాతరోగములయందు శుంఠితో జేర్చియు, పిత్తరోగమునందు చక్కెరతో జేర్చియు, కఫరోగమునందు పిప్పళ్లతోగూర్చియు, సంధిరోగముల (కీళ్లనొప్పుల) యందు త్రిజాతక (లవంగపుపట్ట, ఏలకులు లవంగపుపత్రి) ములతోగూర్చియు, పాండురోగమునందు తిప్పతీగ కషాయముతోజేర్చియు సేవింపదగును.

—॥ సారలోహభస్మముచే నివర్తించు వ్యాధులు. ॥—

లోహంసారాహ్వయం హన్యాద్గ్రహణీ మతిసారకమ్ ।
అర్ధసర్వాఙ్గజం వాతం శూలఞ్చ పరిణామజమ్॥ ౩౫॥
శీతశ్లేష్మ గుదారోగం శోథగుల్మ భయాపహమ్ ।
ఛర్దించ పీనసంపిత్తం శ్వాసంకాసం వ్యపోహతి॥ ౩౬॥

తా॥ మఱియు నీభస్మమును సేవించుటవలన గ్రహణి, అతిసారము, అర్ధాంగవాతము, సర్వాంగవాతము, పరిణామశూలము, శీతపిత్తరోగము, శ్లేష్మరోగము, అర్శోరోగము, నంజు, గుల్మము, వాంతి, పీనసము (పడిశెము), రక్తపిత్తము, శ్వాసకాసములు, అనునీవ్యాధులన్నియు నివర్తించును.

—॥ అశుద్ధలోహభస్మ దోషములు. ॥—

శ్లో॥ త్వక్షుకణ్ఠంచ హృద్రోగం శూలంహృల్లాస మశ్మరీమ్ ।
నానారోగాన్ ప్రకురుతే చూర్ణంలోహ మశోధితమ్॥

తా॥ అట్టిలోహభస్మము శుద్ధమైనదిగాకుండు నేని చర్మగతరోగములను కంఠరోగమును, హృద్రోగమును, శూలవ్యాధిని, హృల్లాసమును, అశ్మరీరోగమును, నానావిధములగు నితరవ్యాధులను గల్గించును,

—॥ ఉపధాతువుల శోధన మారణవిధి. ॥—

శ్లో॥ పాదాంశం సైన్ధవందత్వా ఉపధాతూన్విమర్దయేత్ ।
దశధా చామ్లవర్గేణ కటాహే లోహసమ్భవే॥ ౩౭॥



ఘర్షయేల్లోహదణ్డేన ప్రత్యేకంచ ముహూర్తకమ్ ।
యథాసిన్దూర వర్ణత్వం ధాతూనాం సమ్ప్రజాయతే॥ ౩౮॥
అథవా దోషశాన్త్యర్థం త్రికట్వర్క వరార్కకే ।
విభావయే ద్ద్వాదశధా తతస్తాన్పుటతః పచేత్॥ ౪౦॥
కపోతోత్థో ర్విష్ఠయావా లిప్త్వాతాని వినిక్షిపేత్ ।
అజామూత్రేఽథ తప్తాంస్తాన్ క్వాథేకౌలుత్థకేతథా॥ ౪౧॥
మధునాఽభ్యజ్య తైలేన మర్దయిత్వా పృథక్పృథక్ ।
టఙ్కణం దశమాంశేన దత్వా కుక్కుటకే పుటే॥ ౪౨॥
దత్వావహ్నిం దృఢతర ముపధాతూన్ పునఃపచేత్ ।
అభావే ముఖ్యధాతూనాం ప్రయోజ్యా ఉపధాతవః॥ ౪౩॥

పైజెప్పఁబడిన యుపధాతువులనంబడు స్వర్ణమాక్షికము, తారమాక్షికము, తుత్థము (మైలతుత్తము) కంకుష్ఠము, రసకము, పాలుతుత్తము, సింధూరము, ఇనుపచిట్టెము అను నీయేడు పదార్థములను వేర్వేరుగ త్రికటుకముల యర్కముననైనను త్రిఫలముల యర్కముననైనను పంద్రెండుమార్లు పరిభాషయందు జెప్పినప్రకారము భావనజేసిన శుద్ధంబగు.

లేక పావురముయొక్కయు మార్జాలముయొక్కయు మలము నుపధాతువులకు సంప్రదాయముల ననుసరించి పైన చక్కగబూసి నిప్పునగాల్చి పిదప మేకమూత్రముననను ఉలవకట్టుననను నుంచిన శుద్ధియగును.

లేక ఉపధాతువులకు నెద్దానికైన పదియవభాగము వెలిగారమును గ్రహించి దానిని తేనెచేతను నూనెచేతను చక్కగ మర్దించి యుపధాతువుల పైనబూసి కుక్కుటపుటమున పాకము జేసిన దోషరహితంబగునని యార్యులు వచించెదరు.

పైనజెప్పిన చొప్పున శుద్ధమగు నుపధాతుసామాన్యము సిందూరాదిపరిణామమునందించుతరి వెవ్వేరుపదార్థమునకుపదునాలవపాలు సైంధవలవణమును కలిపి గట్టియినుపపాత్రమునం దునిచి గాఢాగ్నితోగూడిన పొయ్యిమీదబెట్టి ఆ పాత్రమునందు అమ్లగణమునజెప్పిన పులుసులను వెవ్వేరుగబోయుచు నాయుపధాతుసముదాయమును మంచి దృఢమగు లోహదండముచే నొక్కొకరసము బోసినపుడొక్కొకముహూర్తకాలము బాగుగమర్దనజేయుచు అన్నిపులుసులతోను సింధూరమగువరకు నాగాఢాగ్నియందు పచనము జేయుచుండవలెను. ఇట్లుజేసిన నుపధాతుసామాన్యము శుద్ధమగు సింధూరమగును. స్వర్ణాది ప్రధాన ధాతువులు లభింపనపుడీ యుపధాతువులను వానికి బదులుగ నుపయోగింపవలయును.

—॥ ఉపధాతువుల శుద్ధిచేయనిచోగల్గు దోషములు. ॥—

శ్లో॥ నకుర్వన్తి గుణాంస్తేఽపి ప్రాయఃకుత్సిత శోధితాః ।
కుర్వన్తిదోషాన్భోక్తౄణాం సిన్ధూరంయదిభక్షయేత్ ॥

తా॥ పైజెప్పినరీతిగ నుపధాతువులను శుద్ధిచేయక సేవించినయెడ గుణము నిం చుకేనియు జూపకుండుటయేకాక ప్రబలములగు రోగములనుగల్గించును; కావున చక్కగ శుద్ధిజేసి సేవింపదగును.

ఇచ్చట ౧౫ శ్లోకము మొదలు ౫౫ శ్లోకాంతమువరకును వైద్యవిద్యకు సంబంధించకుండుటచే విడువబడినది.

—॥ పారదశుద్ధి. ॥—

శ్లో॥ ఉన్మత్తవిజయార్కేవా కాఞ్జికే సూతధావనమ్ ।
హాలాహలేన తుల్యేన దరదోత్థం విమర్దయేత్ ॥ ౫౬॥
నష్టపిష్టిం తదాదాయ భావయేత్పద్మినీదళైః ।
గోధూమరాశౌ సంస్థాప్య మాసమేకం తతఃపునః॥ ౫౭॥



నిష్కాస్య క్షాలయిత్వాచ త్వహింపేనేన మర్దయేత్ ।
కుర్యాచ్చ పూర్వవత్పశ్చాత్ నవసారేణ మర్దయేత్ ॥
కమలస్య రసేనాపి కృష్ణోన్మత్తరసేన చ ।
హిఙ్గునా గన్ధపాషాణసత్వేనాథ విమర్ద్యచ॥ ౫౮॥
షణ్మాసేఽన్తరతస్థాప్యః సూరణస్యోదరే రసః ।
ఏవంవర్షేణ సిద్ధస్స్యాత్ రసరాట్చ స్వయం మతః॥ ౬౦॥
దృశ్యతే చూర్ణసఙ్కాశో జీవనాఖ్యో రసోత్తమః ।
ఏవంగుఞ్జా ద్విగుఞ్జావా దృష్ట్వాదోషబలాఽబలమ్॥ ౬౧॥
దృష్ట్వౌషధగుణం దేయః తేన సోఽర్కరసోత్తమః ।
దేయోగుణో నచేచ్చేతః తం బ్రహ్మాపి నజీవయేత్ ॥ ౬౨॥

తా॥ ఇంగిలీకమునుండి తీయబడిన రసమును ఉమ్మెత్తయొక్క అర్కముననైనను బంగియాకుచేనైన యర్కమునయినను కాంజికమునయినను తొలుత కడిగి దానికి సమభాగముగ వత్సనాభాది మహావిషభేదంబగు హాలాహలంబను విషమునుకలిపి మర్దనముచేసినచో పాదరసము స్వాభావికగుణమును వదలి పిష్టరూపమునొందును. పిమ్మట నారసమునుదీసి తామరరేకుల యర్కమున భావనజేసి యొకమాసముదనుక గోధూమరాశియందునిచి పిమ్మట వెలికిందీసి రసమునుకడిగి అభినితో (నల్లమందు) జేర్చి మర్దనముజేసి మునుపటివలె గోధూమరాశియం దొకమాసమునిచి మరల వెలికిందీసి కడిగి నవాసారమును కలిపి మర్దనముజేసి యొకమాసము మునుపటివలె గోధూమరాశిలోనునుచునది. ఇత్తెరంగుననే తామరరేకుల రసమునను, ఇంగువను, నల్లనియుమ్మెత్త రసమును గంధకమును జేర్చియు మర్దనము జేయుచు నొక్కొకమాసము గోధూమరాశియందునిచి పిమ్మట నారుమాసములవరకు అడవికందగడ్డలోబెట్టియుంచునది. ఇత్తెరంగున నొకసంవత్సరము గడచినపిదప రసము

శుద్ధమై సున్నమునుబోలె యుండును. ఇత్యాది జీవన (బ్రతికించునది) రసమని చెప్పందగును. ఇట్టి రసరాజమును రోగముల బలాబలమును ఔషధగుణమును బట్టి గురిగింజ పరిమాణమునుగాని రెండుగురిగింజల పరిమాణమునుగాని సేవించినయెడ రోగములును నివర్తించును. ఈరసరాజముచే రోగములు నివర్తించి బ్రతుకకున్న నారోగిని బ్రతికింప బ్రహ్మకైన శక్యముగాదు.

### —॥ హింగుళశుద్ధి. ॥—

శ్లో॥ చణకాభాని ఖణ్డాని దరదస్యతు కారయేత్ ।
తామ్రజే వాఽఽయసేపాత్రే స్థాపయిత్వాఽథ మేద్ధ్రుఢమ్॥
జాతాయా ముష్ణతాయాన్తు తద్ద్రవేణచ సేనయేత్ ।
ద్రవ్యతుల్యం ద్రవద్రవ్య మేషాస్యా ద్వహ్నిభావనా॥
మేషీక్షీరేణ దశధా దశధా క్షీరిజార్కకైః ।
దీప్తవర్గేణ దశధా విరేక్యార్కేణ పఞ్చధా॥ ౬౫॥
పఞ్చధా దుగ్ధవర్గేణ త్వన్తరాఽమ్లస్య భావనా ।
అయంశతార్క దరదో నానారోగ వినాశకః॥ ౬౬॥
క్షుదుద్బోధకరోనిత్యం యోగవాహీ నిగద్యతే ।

తా॥ ఇంగిలీకమును సెనగలంతేసి ఖండములుగజేసి రాగిపాత్రమునందైనను ఇనుపపాత్రమునందైనను ఉనిచి నిప్పనబెట్టి దృఢముగనూదిన నయ్యది వేడియగును. పిమ్మట నాద్రవ్యమునకు సమభాగముగ ద్రవద్రవ్యమునునిచిన నయ్యది యగ్నిభావన యనంబరగు. ఇత్తెరంగున మేకపాలచే పదిసార్లును, అశ్వత్థమున్నగు క్షీరి (పాలుగల) వృక్షములచేనైన యర్కములచే పదిమార్లును, దీపనీయగణ ద్రవ్యములచేనైన యర్కమునందు పదిసార్లును, రేచనీయగణ ద్రవ్యములచేనైన యర్కమున నైదుసార్లును, దుగ్ధగణమున జెప్పబడిన పాలచే నైదుమార్లును, అమ్లరసముచేనైన యర్కములచే పదిసార్లును భావన



జేయునది. మఱియు నీజెప్పబడిన యేబది భావనలయందును ఒకదానితో భావనజేసి పిమ్మట నమ్లరసమున భావనజేసి మరల వేరొకదానితో భావనజేయుచు మాటిమాటికిని యమ్లరసములయందును భావనజేయునది. ఇత్తెరంగునజేసినచో నూరుభావనలగును. గాన దీనిని శతార్కదరదమని వచించెదరు. ప్రతిభావనయందును పైజెప్పినరీతిన నిప్పనకాచుచు ద్రవద్రవ్యములచే భావనజేయునది. ఈశతార్క దరదమును సేవించినచో నానావిధ రోగములును నిశ్శేషముగనివర్తించి యాకలి విశేషముగ గల్గించును. ఇయ్యది యోగవాహి (ఏయౌషధమున జేర్చిన నాయౌషధగుణమును గల్గించునది) యై యుండును.

### —॥ గంధకశుద్ధి. ॥—

శ్లో॥ గన్ధకం భూమిలవణం సమమేకత్ర చూర్ణయేత్॥ ౬౭॥
అప్రకాశ మసూర్యాస్తం తోయం ఖల్వే వినిక్షిపేత్ ।
నిషాకస్య తజ్జలం ప్రాతః సమమమ్లేన మర్దయేత్॥ ౬౮॥
పునర్దత్వా జలం క్షిప్త్వా శతవారం సమాచరేత్ ।
జాయతే గన్ధకోదివ్య శ్శ్వేతోగన్ధ వివర్జితః॥ ౬౯॥
శతధా భావయేత్తన్తు కదళీదణ్డజైర్జలైః ।
దీప్తో న జాయతే వహ్నిః తత్సంయోగాత్కదాచన॥ ౭౦॥
సుగన్ధార్కేణ భావ్యోఽసౌ నవవారం ప్రయత్నతః ।
కోవాతస్య గుణాన్ వక్తుం భువి శక్తోహి మానవః॥ ౭౧॥
హన్తి కుష్ఠాదికాన్ రోగాన్ పామాదీనాన్తు కాకథా ।

తా॥ గంధకమునకు భూమిలవణమును (చవుటియుప్పు)సమభాగముగ కలిపి చూర్ణముజేసి యొక కల్వమున నునిచి యందు నీళ్లుబోసి రాత్రియంతయు వానబెట్టి ఉదయకాలమున నీళ్లనుమాత్రము వేరుపరచి గంధకమునకు సమభాగముగ అమ్లరసమును బోసి సూర్యరశ్మి సోకనీయక మర్దనముచేయునది.

ఇత్తెరంగున రాత్రులు జలమున నానబెట్టి పవళ్లయందు అమ్లరసమునుజేర్చి మర్దనము జేయుచు నూరుసార్లు భావన జేసినయెడ గంధకము తెల్లనిరంగుకల్గి యుంచుకేనియు వాసనలేక శుద్ధముగ నుండును. అట్టి గంధకమును మరల అరటిబొందె రసమున నూరుమార్లు భావనజేసినచో నిప్పుపైనునిచినను నిప్పు మండకుండును. మఱియు సుగంధద్రవ్యములచేనైన యర్కమున తొమ్మిది మార్లు భావనజేసిన నయ్యది మహౌషధములు మున్నగు వ్యాధులనన్నింటిని నిశ్శేషముగ జేయును. ఇంక పామ (తీట) మున్నగు క్షుద్రవ్యాధుల నివర్తి జేయుననుటకు సందియమా? అట్టి గంధకమును గొనియాడ భూమిలో నేరికిని శక్యముకాదు. (ఈ ప్రక్రియా విభాగము అన్నిటిలో నుత్తమమైనదిగను నగ స్త్యసంప్రదాయమును బోలినదిగను దోచుచున్నది.)

## —॥ అభ్రిక శోధనమారణములు. ॥—

శ్లో॥ యదభ్రికం గజపుటే గణైస్సర్వైః పుటీకృతమ్॥ ౭౨॥
సహస్రాభ్రిం తదాఖ్యాతం వయస్స్థాపనం పరమ్।
పరం గుణావహంచాపి వయస్స్థాపనం మతమ్॥ ౭౩॥

తా॥ అభ్రికమును పైజెప్పియుండు దీపనాదిగణద్రవ్యముల యర్కము జేర్చి వేయిమార్లు గజపుటము బెట్టిన నయ్యది సహస్రపుటాభ్రికమని జెప్పం దగును. ఇయ్యది ఆయువును వయసును స్థిరముగ జేసి మనుజులకు మిక్కిలి గుణమును కల్గించును.

## —॥ హరితాళశోధన మారణములు. ॥—

శ్లో॥ హరితాళో ద్విధాప్రోక్తో గోదన్త స్సర్వతోఽధికః।
తదభావే తు పత్రాఖ్యః తస్య పత్రాణి కారయేత్॥ ౭౪॥
యామంయామంతుతత్స్వేద్యం ద్రవ్యేషునవసుక్రమాత్।
తిలతైలే వరాక్వాథే చూర్ణతోయే కులుత్థజే॥ ౭౫॥



కాఞ్జికే కదళీతోయే దుగ్ధకూష్మాణ్డజే ద్రవే।
అజాదుగ్ధేచ తత్తాలం సంశుద్ధం దోషవర్జితమ్॥ ౭౬॥
అశీతికర్షం చిఞ్చాయాః గ్రాహ్యం భస్మ సుశోధితమ్।
త్రింశత్కర్షం హణ్డికాయాం దృఢాయాం తన్నివేశయేత్॥
ఆస్తీర్య తాలపత్రాణి కర్షద్వయ మితానిచ।
త్రింశత్కర్షం పునర్భస్మ స్థాపయేత్తాళకోపరి॥ ౭౭॥
సంపూజ్య భైరవాదీంశ్చ హణ్డీం చుల్ల్యాం నివేశయేత్।
యామంయామంక్రమాదగ్నిం సంస్థు ర్యాత్పఞ్చయామకమ్॥
పశ్యేత్తదేకచిత్తస్తు కుత్ర ధూమోఽస్య గచ్ఛతి।
గచ్ఛన్తం ధూమమాలోక్య భస్మనాచాఽవరోధయేత్॥
ఏవన్తు పఞ్చభిర్యామైః తత్తాలన్తు మృతం భవేత్।
భస్మోపరిస్థం యుక్త్యాచ గృహ్ణీయాద్రవిసన్నిధౌ॥ ౮౦॥
తస్మింస్తాలే విచూర్ణాని పత్రాణ్యన్యాని నిక్షిపేత్।
పుటందద్యా త్పూర్వవచ్చ ఏవం వార్క దినావధి॥ ౮౧॥
తత్తాలం జాయతే దివ్యం సర్వరోగనికృన్తనమ్।
రక్తికాయా స్సప్తమాత్రా తాలకస్య సుసమ్మితిః॥ ౮౩॥

తా॥ హరితాళము గోదన్తమనియు (పిండాఖ్యము), పత్రతాలమనియు రెండువిధములు. అందు గోదన్తతాలకము మిగుల శ్రేష్ఠమైనది. అయ్యది దొరకనిచో పత్రతాలకమునైన నుపయోగింపందగును. అట్టి పత్రతాలకమును రేకులను వేర్వేరుగ విడదీసి నువ్వులనూనెయందును, త్రిఫలాకషాయమునందును; సున్నపు తేటనీటియందును, ఉలవల కషాయమునందును, కాంజికము నందును, అరటిబొందెరసమునందును, పాలయందును, పెద్దగుమ్మడికాయ రస

మునందును, మేకపాలయందును వరుసగ నొక్కొకదానియందు నొక్కొక జాముపంతున స్వేదనము జేయవలెను. (స్వేదనమనగ స్వేద్యద్రవ్యమును గుడ్డలో మూటగట్టి యొకపాత్రములో పైజెప్పిన ద్రవద్రవ్యముల నునిచి యా మూటను డోలాయంత్రవిధానముగ నాద్రవమున నిలిపి మంటవేసి యుడికించుట) అట్టి తాళకము పరిశుద్ధమై దోషరహితమై సకలయోగములయందును గ్రహింపదగియుండును.

పిమ్మట చింతచెక్కల బూడిదెను ఎనుబదికర్షముల (౨౦ పలముల) పరిమితిగ్రహించి యందు ముప్పదికర్షముల భస్మమును దృఢముగనుండు నొక దుత్తలో నునిచి యా బూడిదెమీద రెండుకర్షముల (అర్ధపల) పరిమితిగల తాలకపురేకుల బరచి యందుపైన ముప్పదికర్షముల పరిమితిగల చింతబూడిదెను గప్పి భైరవుడు మున్నగుదేవతల బూజించి యాదుత్తను పొయిమీదనునిచి క్రింద నిప్పును రగిలించి క్రమముగ నొక్కొకజామునందును దీపాగ్ని మున్నగు నైదగ్నుల పరిమాణప్రకారము జ్వలించునట్లులు నైదుజాములు మంట వేయవలెను. మఱియు నప్పుడు అందుండి పొగ బైటవెడలకుండునట్లులు మిక్కిలి జాగ్రతతో జూచుచుండవలెను. ఒకవేళ పొగ వెడలెనేని చింతచెక్కల భస్మముతో నప్పుడప్పుడును వెడలనీయక గప్పవలెను.

ఇత్తెరంగున నైదుజాములకాలము మంటవేసినచో తాలకము మృత (భస్మ) మగును. అట్టి కుండలో భస్మముమీదనుండు తాలకపురేకులను ఎండలో చక్కగ పరిశీలించి చెడకుండ వెలికిందీసి మరల పైజెప్పినరీతిగ నైదేసిజాములవంతున పండ్రెండుదినములవరకు పుటముబెట్టిన శుద్ధముగ భస్మమగునని పక్షాంతరము.

ఈ తాలకభస్మమును ఒక రక్తికాప్రమాణము వంతున నేడుపూటలు సేవించిన మిక్కిలి వీర్యవంతమై సకలరోగములను నివర్తిజేయుట కద్వితీయమైయుండును.



## —॥ తాళకభస్మానుపానములు. ॥—

శ్లో॥ ఉపోదక్యథ వక్ష్యేఽహం తాళకస్యాను పానకమ్ ।
హరితాళేతు సంసిద్ధే హరిణా కింప్రయోజనమ్॥ ౮౪॥
సర్వరక్తవికారేషు దేయమామ్రమహార్ద్రయా ।
సుహాలాహలజీరాభ్యాం అపస్మారవినాశనమ్॥ ౮౫॥
సముద్రఫలయోగేన జలోదర వినాశనమ్ ।
దేవదాళీరసైర్యుక్తో భగన్దర హారస్స్మృతః॥ ౮౬॥

తా॥ హరితాళము సిద్ధియైనచో విష్ణువుతోనైన పనియుండదు కావున అట్టి హరితాళభస్మమును సర్వరక్తరోగములయందును ఆమ్రహార్ద్ర (మామిడి పసుపు) తో జేర్చియు, అపస్మారరోగమునందు శుద్ధమగు హాలాహలముతోను జీలకరతోను జేర్చియు, జలోదరమునందు సముద్రఫలముతో జేర్చియు, భగందరమునందు దేవదాళీరసమున జేర్చియు, సేవించినచో నాయావ్యాధులు నిర్మూలముగ హరించును.

## —॥ మనశ్శిలాశుద్ధి. ॥—

శ్లో॥ పచేత్త్ర్యహ మజామూత్రే డోలాయన్త్రే మనశ్శిలామ్ ।
ధావయేత్సప్తధా పిత్తైః అజాయాస్సావిశుద్ధ్యతి॥ ౮౭॥

తా॥ మణిశిలను మేకలమూత్రమునందు డోలాయంత్రమున మూడు దినములు ఉడకబెట్టి పిమ్మట మేకల పిత్తమున నేడుమార్లు భావనజేసినచో శుద్ధమగును.

## —॥ మనశ్శిలానుపాన నియమము. ॥—

శ్లో॥ ఘృతానుపానతోవ్రణం వరానుపానతో మలమ్ ।
వసానుపానతః కఫం హరేన్మనశ్శిలా అలమ్॥ ౮౮॥

తా॥ అట్టి మణిశిలను నేతితోఁజేర్చి సేవించిన వ్రణములను మాన్పును. త్రిఫలములతోఁ గలిపి సేవించిన మలబంధము నివర్తించును. వస (కొవ్వు) తోఁ గలిపి సేవించిన కఫమును హరించును.

—॥ కఫరిశోధనము. ॥—

శ్లో॥ దోలాయన్త్రేణ సప్తాహం మూత్రవర్గేరసం పచేత్ ।
తచ్ఛుద్ధం నేత్రరోగాణాం నాశకం వరయా సహ॥ ౮౯॥

తా॥ రసకమును (కఫరిని) దోలాయంత్రమున నునిచి యేడుదినములు మూత్రవర్గములచే పక్వము జేసినచో శుద్ధమగును. దానిని త్రిఫలములతోఁ జేర్చి సేవించినచో నేత్రరోగముల హరించును.

—॥ ఉపరస సామాన్యశోధనము. ॥—

శ్లో॥ త్రిక్షారే లవణే దేయ మమ్లవర్గే త్రిధాపచేత్ ।

తా॥ ఉపరస సామాన్యమును క్షారత్రయమునందును, సైంధవలవణమునందును మూడుసార్లు భావనజేసి అమ్లరసమున మూడుసార్లు పచనము జేసిన శుద్ధమగును.

శ్లో॥ ఏవంతూపరసాశ్శుద్ధాః జాయన్తే దోషవర్జితాః॥ ౯౦॥
రసాభావే ప్రదాతవ్యా స్తస్యైవోపరసా రసే ।
సేవతో బహుకాలం స సర్వతః కురుతే గుణమ్॥ ౯౧॥

తా॥ పైజెప్పినరీతిగ శుద్ధిజేసినచో నుపరసములన్నియు శుద్ధములగును. మహారసములు దొరకనిచో నాయామహారసములకు బదులుగ వానివాని యుపరసములను శుద్ధిచేసి చిరకాలము సేవించినయెడ మిక్కిలి గుణమును కల్గించును.



—॥ వజ్రశోధనమారణములు. ॥—

శ్లో॥ హిఙ్గుసైన్ధవ సంయుక్తే క్షిపేత్క్వాథే కులుత్థజే ।
రత్నాని తప్తతప్తాని భవేద్భస్మ త్రిసప్తధా॥ ౯౨॥
శ్రేష్ఠంవజ్రం తతోహీనగుణమన్యోన్య మీరితమ్ ।
సేవితం సర్వరోగఘ్నం బలపుష్టి వివర్ధనమ్॥ ౯౩॥

తా॥ వజ్రము మున్నగు రత్నములను నిప్పునకాచి ఇంగవను, సైంధవ లవణమును, ఉలవలను జేర్చి కషాయముగాచి యాకషాయమున నుంచునది. ఇత్తెరంగున మాటిమాటికి నిప్పునకాచి సైకషాయమున ముంచుచు నిరువది యొకమార్లు పుటముబెట్టిన రత్నములు భస్మమగును. నవరత్నములలో వజ్రము మిక్కిలి గుణవత్తరమైయుండును. దానిని సేవించినచో సకలరోగములును నివర్తించి శరీరబలంబును పుష్టియుగల్గును, వజ్రమువక్క తక్కినమణులొకటికన్న నొకటి గుణహీనములై యుండును. వజ్రమన్నింటికన్న నెక్కుడు శ్రేష్ఠమగును.

—॥ విషోపవిషశోధనము. ॥—

శ్లో॥ గోమూత్రే త్రిదినం స్థాప్యం విషంతేన విశుధ్యతి ।
రక్తసర్షపతైలాక్తే తథా ధార్యశ్చ వాససి॥ ౯౪॥
పఞ్చగవ్యేషు శుద్ధాని దేయాన్యుపవిషాణి చ ।
విషాభావే ప్రయోగేషు యోజ్యా స్తత్కార్యకారిణః॥

తా॥ మహావిషములను గోమూత్రమునందు మూడుదినములుంచినయెడ శుద్ధములగును. అట్టి విషములను ఎఱ్ఱనియావాలనూనెచే తడపబడిన వస్త్రమునందు కట్టియుంచునది. ఉపవిషములను పంచగవ్యములయందు శుద్ధిజేసి యుపయోగింపందగును. విషములు దొరకనియెడ నుపవిషముల నాయాయోగములయందు జేర్చినచో విషముతో సమముగ కార్యముజేయును.

—॥ నేపాళము శుద్ధి. ॥—

శ్లో॥ నవిషం విషమిత్యాహుః జేపాలో విషముచ్యతే ।
శోధితోఽయం విరేకేషు చమత్కృతికరః పరః॥ ౯౬॥

పఞ్చగవ్యేషు సంశోధ్య దూరీకుర్యాచ్చ జిహ్వికామ్ ।
తతోఽమ్లవర్గే దశధా క్షారవర్గే త్రిధాపునః॥ ౯౭॥

కుమారికా ద్రవే భస్మజలేచైవం విశోధయేత్ ।
ఏవంశుద్ధస్తు జైపాలో వాన్తిదాహ వివర్జితః॥ ౯౮॥

తా॥ లోకమున విషము విషమని (క్రూరమని) జెప్పబడదు. అంతకన్న క్రూరమైన విషము నేపాలమని యార్యులచే జెప్పబడును. అట్టి నేపాలమును శుద్ధిజేసి యుపయోగించినచో మిక్కిలి యుత్తమమైయుండును. నేపాలమును పంచగవ్యములయందు భావనజేసి ఆగింజలలో నాలుకవలెనుండు ఆకులనుదీసి దూరంబుచ్చి పిదప అమ్లవర్గరసములయందు పదిమార్లును, క్షారవర్గోదకమునందు మూడుసార్లును, కలబందరసమున నొకసారియు, బూడిదెనీటియందొకసారియు, భావనజేసినచో శుద్ధమగును. అట్టి నేపాలమును ఔషధయోగములయందుజేర్చి యుపయోగించినచో వాంతియు తాపంబును లేక సుఖముగ విరేచనములగును.

—॥ గ్రంథోపసంహారము. ॥—

శ్లో॥ మణ్డోదరి తవాఖ్యాతం యన్మయా శివతచ్ఛ్రితమ్ ।
ఏతత్ జ్ఞాత్వాతు గర్భిణ్యా త్వయాయత్నో విధీయతామ్॥
సుయోగ్యం నిజదేహస్య సుఖంకార్యం కురుప్రియే ।
అహంసన్ధ్యా విధానార్థం త్వథ యామి నదీతటమ్॥ ౧౦౦॥



ఏవముక్త్వాతు భైషజ్య రహస్యం స దశాననః ।
సాయంసన్ధ్యావిధిం కర్తు ముత్థితో మన్దిరంయయౌ॥ ౧౦౧॥
ఇతి శ్రీలఙ్కాధిపతి రావణాచార్య విరచితార్కప్రకాశే
దశమశతకం సమ్పూర్ణమ్.

---

తా॥ నేను పరమేశ్వరియగు పార్వతీదేవివలన వినినప్రకారము వైద్య రహస్యమును నీకుందెలిపితిని. ఇందు గర్భవతియగునీవు నీశరీరమునకు సుఖకరంబగునది యెద్దియో యట్టిపనినిజేయుము. నేను సంధ్యోపాసనము జేయుటకై నదీతీరమున కేగెదనని రావణుడు మండోదరికి వైద్యరహస్యమును సవిశేషముగ నెరింగించి తన గేహమున కరిగెను.

—:0:—

శ్లో॥ రాజాధిరాజబిరుదాంకితకృష్ణరాజ
శ్రీసార్వభౌమమహీశూరపురాధిరాజ్యే ।
సంస్థానవైద్యవిబుధాగరవంశపుట్ట
స్వామ్యాఖ్యశాస్త్రిగురువర్యకృపాత్తవిద్యః॥
శ్రీమద్గౌతమ గోత్ర సంతతిగతే దివ్యన్వయె జృంభితే
ఆయుర్వేదికవైద్యశాస్త్రనిపుణై రాసప్తమాత్పూరుషాత్ ।
పౌత్రఃపండితకృష్ణమార్యవిదుషః కోదండరామాఖ్వరే
ర్దౌహిత్రః ప్రియరాజ్యలక్ష్మ్యనుసృత శ్రీరామకృష్ణాత్మజః॥
ఆసేతోరాహిమాద్రేరపిభువిపరతస్సార్వభౌమఃప్రశాస్తా
ప్రాదాచ్ఛ్రీకృష్ణరాజో బిరుదమభినవం వైద్యరత్నేతియస్మై ।
విద్వాంసోవైద్యవిద్యాదిషుబిరుదమదుర్వైదమార్తాణ్డసంజ్ఞం
ఆయుఃపూర్వంచముంబాపరిసరవిలసద్వైద్య విద్యాప్రపీఠే॥

వంగీయైర్యః ప్రదత్తాం వహతిచ కవిరాజైర్భిషఙ్మణ్యుపాహ్వామ్
విఖ్యాతేయః ప్రవృత్తో విఖనసమునిరాట్ స్థాపితే సూత్రమార్గే।
గోపాలాచార్యనామా వ్యతనుతవిశదాం సాంధ్రవాణీవిలాసామ్
టీకామర్కప్రకాశ ప్రకటనచతురామద్యవిద్యోత నామ్నీమ్॥
శ్రీమత్క్రిస్తుశకే చతుర్దశయుతే హ్యేకోనవింశే శతే
మాసేనావమికే త్రయోదశదినే నైకేఽద్య శాలీశకే।
షట్ త్రింశత్కలితే పురాణగణనాయుక్తే శతే భాద్రమా-
స్యష్టమ్యామసితే హ్యపూరయదసౌ విద్యోతనామ్నీమిమామ్॥

ఇతి శ్రీమన్మహీశూర మహారాజధానీ మధ్యవిద్యోతమాన సర్వతోభద్ర దివ్య
రత్నసింహాసనాధీశ్వర శ్రీమద్రాజాధిరాజేత్యాది బిరుదావళీ విరాజమాన
శ్రీ శ్రీ కృష్ణరాజసార్వభౌమ సంస్థానాస్థానాయుర్వేద విద్వద్వైద్య
ప్రకాణ్డ శ్రీమద్రాజకీయ సంస్కృత మహాపాఠశాలాయుర్వేద
మహోపాధ్యాయ అగరం. పుట్టస్వామిశాస్త్రి చరణారవిన్ద సంసే
వాసమాసాదితాయుర్వేదవిద్యా సత్సంప్రదాయ గౌతమగోత్ర
విరాజమాన దివ్యాన్వవాయ శ్రీకృష్ణమాచార్యపౌత్ర కోదండ
రామాధ్వరి దౌహిత్ర రామకృష్ణార్య రాజ్యలక్ష్మ్యమ్బా
తనూభవ సకల సహృదయ విధేయ శ్రీమత్పంచమజార్జి
చక్రవర్తి ప్రదత్త "వైద్యరత్న" బిరుదావళీ విరాజ
మాన "ఆయుర్వేదమార్తాండ" భిషఙ్మణి,
పండిత గోపాలాచార్య విరచితంబైన
"విద్యోత" మను అర్కప్రకాశాంధ్రి
తాత్పర్యము సర్వంబును
సమాప్తము.

శ్రీః.

# తప్పొప్పులను దెలుపు పట్టిక.

| తప్పు. | ఒప్పు. | పుట | పంక్తి |
|---|---|---|---|
| నాధా ... | నాథా ... | ౩ | ౬ |
| దాన, ... | దాన. ... | ,, | ౯ |
| తంబును, ... | తంబును ... | ,, | ౧౧ |
| నాసురూ ... | నానురూ ... | ,, | ౧౯ |
| స్నుత!! ... | స్నుత! । ... | ,, | ౨౨ |
| మవస్సు ... | మనస్సు ... | ౪ | ౮ |
| గారు, ... | గారు. ... | ,, | ౧౦ |
| మిక్కవం ... | మిక్కటం ... | ౫ | ౧౦ |
| అల్లి ... | అల్లు ... | ,, | ౨౦ |
| అల్లి ... | అల్లు ... | ,, | ౨౩ |
| దవరి ... | దపరి ... | ౭ | ౨౨ |
| సమూ్భతం ... | సముద్భూతం ... | ౧౨ | ౭ |
| పాకమి ... | పాకమ ... | ,, | ౧౯ |
| తత్స్వభా ... | తత్ప్రభా ... | ౧౩ | ౧౮ |
| నుస్న ... | నున్న నః ... | ౧౪ | ౧౦ |
| రికె ... | రిక ... | ,, | ౧౪ |
| ములు, ... | ములు. ... | ౧౫ | ౩ |
| ... ... | —( అర్కయన్త్రోపయోగిప్రకృతికాప్రక్రియ. )— | ౧౬ | ౧౨ |
| బ్రఘ్న ... | బృఘ్న ... | ౧౭ | ౫ |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| రస్య ... | రస్య ... | ౨౦ | ౨౨ |
| ణస్య ... | ణస్య ... | ,, | ౨౩ |
| అట్రియ ... | అర్కా ... | ౨౪ | ౨౨ |
| క్షోష్టే ... | క్షోష్టే ... | ౨౮ | ౧౪ |
| సగ్గర ... | సగ్గము ... | ౨౭ | ౧౭ |
| క్రిష్ణ ... | కృష్ణ ... | ౨౯ | ౧౪ |
| అథా ... | అథా ... | ౩౦ | ౬ |
| రథో ... | రథో ... | ,, | ౧౪ |
| స్తథా ... | స్తథా ... | ౩౧ | ౨౧ |
| ద్విథా ... | ద్విధా ... | ౩౨ | ౨౧ |
| తథా ... | తథా ... | ,, | ,, |
| మునకే ... | మునే ... | ౪౮ | ౧౯ |
| ల్మ్షభ ... | ల్మచ్ఛ ... | ౫౮ | ౩ |
| స్మాద ... | స్మాదం ... | ౫౯ | ౩ |
| యును, ... | యును. ... | ,, | ౯ |
| వస్యా ... | వశ్చా ... | ,, | ౧౧ |
| హాణి ... | హాణీ ... | ,, | ౨౪ |
| శ్శిత ... | శ్శితో ... | ౬౦ | ౧౯ |
| గెడ్డ ... | గడ్డ ... | ౬౩ | ౧౪ |
| శోధ ... | శోధ ... | ౬౭ | ౨౦ |
| లత్రు ... | లత్రు ... | ౬౯ | ౧౬ |
| మంధా ... | మంథా ... | ,, | ౨౩ |
| చును, ... | చును. ... | ౭౮ | ౧౫ |
| పుష్య ... | పుష్ప్య ... | ,, | ౨౧ |
| శోధ ... | శోథ ... | ,, | ౨౪ |



| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| ధికియ ... | ధిక ... | ౧౨౦ | ౨౩ |
| ఘూమ ... | ధూప ... | ౧౨౧ | ౧౨ |
| ర్కము ... | ర్కమును ... | ౧౩౮ | ౧౬ |
| గ్గల్య ... | గ్గలా ... | ౧౩౭ | ౧౦ |
| వాంతిహావిరేచనకరా ... | వాంతివిరేచనకరా ... | ౧౩౯ | ౨౩ |
| గల్గించును. ... | పోగొట్టును. ... | ౧౪౦ | ౩ |
| పసపు ... | పసుపు ... | ౧౪౮ | ౮ |
| దోషరోగము ... | రోగము ... | ౧౫౪ | ౧౬ |
| పతా ... | పరా ... | ౧౫౭ | ౧౧ |
| గణము ... | గణమును ... | ౧౬౦ | ౧౬ |
| గాడిదె ... | గాడిద ... | ౧౬౪ | ౩ |
| శీతలోవాచ ... | ... ... | ౧౬౫ | ౪ |
| గ్జతి ... | గ్జత్రి ... | ౧౮౨ | ౯ |
| శృంగి ... | శృంగి, ... | ౧౮౯ | ౧౩ |
| సిహ్మ ... | సింహ ... | ,, | ౨౦ |
| తుమ్మ ... | తుమ్మ ... | ౧౭౦ | ౬ |
| యాండి ... | నెండి ... | ౧౭౧ | ౮ |
| నందునాలు ... | నందుకొండనాలు ... | ౧౭౨ | ౯ |
| మర్దనము జేసి ... | పూసి ... | ,, | ,, |
| పదిపే ... | పరిపే ... | ౧౭౭ | ౧౧ |
| గిగిం ... | గురిగిం ... | ౧౯౦ | ౩ |
| వలెసె ... | వలసె ... | ,, | ౪ |
| వస్తు ... | వస్తు ... | ౧౯౫ | ౨ |
| గ్రంథ్య ... | గ్రంథి ... | ౧౯౬ | ౨౩ |
| దాని ... | దానిమ్మ ... | ౨౦౧ | ౯ |

| తప్పు. | ఒప్పు. | పుట. | పంక్తి. |
|---|---|---|---|
| మిట్టనిం ... | మిష్టనిం ... | ,, | ౧౪ |
| ఝుంఝుణయ ... | ఝుంఝుణము ... | ౨౦౨ | ౯ |
| పీవా ... | నీవా ... | ౨౦3 | ౧౫ |
| సప్తమ ... | నవమ ... | ౨౦౬ | ౧ |
| కొమ్మ్మ ... | కొమ్ము ... | ,, | ౭ |
| చరము ... | చరములు ... | ౨౧౦ | ౯ |
| మది ... | మిది ... | ౨౨౦ | 3 |

# ఆయుర్వేదాశ్రమ గ్రంథమాల నియమములు.

ఆయుర్వేద వైద్యగ్రంథములను అందలి ప్రత్యేక ప్రత్యేక విషయములనంబరగు శస్త్ర, గర్భిణి, రసాయన, ఓషధితత్వాది భాగములను నితర వైద్యపద్ధతులతోఁ జక్కఁగఁజర్చించి యాంధ్రభాషలో గ్రంథములుగవ్రాసి ముద్రించెదను.

గ్రంథమాలయందలి గ్రంథములన్నియు జనోపయోగముకొఱకై ముద్రింపఁబడుచున్నందున సులభమైన వెలలకు నీయఁబడును.

ఆయుర్వేదాశ్రమ గ్రంథమాలలోఁ బ్రచురింపఁబడు గ్రంథములన్నియు గైకొనుటకు నొప్పుకొనువారు శాశ్వతపు జందాదారులుగ నెంచఁబడుదురు.

శాశ్వతపుఁ జందాదారులకు మాగ్రంథమాలలోని మాధవనిదానమునకు తప్ప మిగిలిన గ్రంథములన్నిటికి నియమించిన ఖరీదులలో నొకరూపాయకు నాలుగు అణాలవంతునఁ దగ్గించి యిచ్చెదను.

శాశ్వతపుఁ జందాదారులుకానివారికి నిర్ణీతమగు వెలలకు నేమాత్రము తగ్గింపఁబడదు.

శాశ్వతపుఁ జందాదారులుగాని, శాశ్వతపుఁ జందాదారులు కానివారలుగాని యంచెవారి (వి. పి. చార్జి) వగైరాలు భరింపవలెను.

మా గ్రంథమాలకు శాశ్వతపుఁ జందాదారులుగ నుండువారు ముందుగాఁ జందాధనము నీయనక్కఱలేదు.

పుస్తకములు ముద్రణమైనతోడనే ముందుగఁ దెలియఁజేసి యాయా గ్రంథములను వి. పి. గాఁ బంపెదను.

శాశ్వతపుఁ జందాదారులుగఁ గాఁదలచినవారు ప్రవేశపు రుసుము క్రింద రు. 0—2—0 ల పోస్టుబిళ్లలను బంపుచు నిందుఁగనఁబఱచిన ప్రకారము గ్రంథమాలాధిపతులకు నుత్తరమును వ్రాసికొనవలయును.

అట్లు ప్రవేశపు రుసుమును ముందుగాఁబంపక పుస్తకములను గోరువారికి ముందుగాఁ బంపెడు పుస్తకముల వీఁపీలో 2 అణాలను జేర్చి వసూలు చేయఁబడును.

గొప్పగొప్ప డాక్టర్ల చేతను, మంత్రిపుంగవుల చేతను, గొప్ప వైద్య
విశారదుల చేతను పొగడబడిన

### ఆయుర్వేదాశ్రమ గ్రంథమాలలోని ప్రథమగుచ్ఛము

## మాధవనిదానము.

"ప్రతిమనుజుని వద్ద నుండదగిన వైద్యగ్రంథము."

ఈగ్రంథము మధుకోశ, పంజికా, ఆతంకదర్పణాద్యనేక వ్యాఖ్యాతల యభిప్రాయములతోడను, చరక సుశ్రుత వాగ్భటాదుల మతానుసారముగను మాచేత భాషాంతరీకరింపబడినదై, నిదానదీపికయను నాంధ్రవ్యాఖ్యతో గూడియున్నది. వైద్యుల సహాయములేకనే సులభముగ వ్యాధులను గుర్తించునటుల జేయుటయందు దీనిని మించిన గ్రంథ మింకొకటిలేదు. జ్వరము, అతిసారము, పాండువు, నంజు, మొదలగు 100 ప్రధాన వ్యాధులయొక్కయు, వానిలో నంతర్భూతములగు 1000 రోగములయొక్కయు పుట్టుటకు కారణములను, అవి రాబోవులక్షణములను, వాని నిజస్వరూపములను, ఇట్టి యనేక విషయములన్నిటిచే రోగముల నిశ్చయించుటయందీగ్రంథము విపులముగ సూచించుచున్నది. మరియు శాస్త్రమర్యాదను దెలుపు మంచి పీఠికయు సంస్కృతభాషతోకూడిన రోగముల పేరులకు తెనుగు ఇంగ్లీషు పేర్లను వివరముగ సర్వజనోపయోగముగ వ్రాయబడి మంచి గ్లేజుకాగితములమీద ముద్రింపబడి సుమారు 600-పేజీలుకలిగి చక్కని కాలికోబైండు చేయబడియున్నది.

వెల పోస్టేజిఖర్చులుగాక రు. 3-0-0.

---

## పథ్యాపథ్యము-2.

ఈ గ్రంథమునందు ప్రతిరోగియు నాచరింపదగిన పథ్యములగు నన్నము, కూరలు, పప్పులు, మాంసరసములు, శరీరవ్యాయామములు, వీనిలో నాచరింపగూడని యపథ్యములును మఱియు నానా చికిత్సావసరముల పథ్యాపథ్యములగు వస్తి వమన విరేక స్వేద ప్రతిసారణాగ్నిక్రియలయొక్క వివరణములును, [illegible]



వులయందు నాయా ఋతుధర్మములననుసరించి యాచరింపదగిన యాహార విహారాది హితాహితములను బోధించెడు "వివరణ" మను నాంధ్రటీకతోడ ముద్రింపబడియున్నది.

చందాదారులకు రు. 0-12-0. ఇతరులకు రు. 1-0-0.

---

## ఆయుర్వేదపరిభాష-3.

ఇయ్యది హిందూవైద్యులకు జ్ఞాననేత్రమువంటిది.

ఈపుస్తకము చేతనున్నయెడల వైద్యశాస్త్రమున నేసందేహము గలుగదు.

కషాయ, కల్క, తైల, ఘృత, ఆసవ, అరిష్ట, మోదక, రస, రసాయనాదుల జేయువిధములును వానియందు జేర్పదగు ఓషధులు మొదలగువాని పరిమితిని (అనగా తూనికెను) దెలియజేయు మానపరిభాషలును, ఆహారమునకు యోగ్యముగు ద్రవాద్రవాహారములను బోధించు పరిభాషలును; ఓషధులలో గ్రహించదగు నియమములును; పంచపల్లవము, పంచభద్రము మొదలగు సాంకేతికములును; వమనౌషధ, రేచనౌషధ, వ్యవాయౌషధ, వికాస్యౌషధాది భేదములును; స్వేదనము, ఆశ్చ్యోతనము మొదలగు కర్మలయొక్క భేదముల వివరమును అభావప్రతినిధివస్తువులను సూచించు పరిభాషలును వివరముగ నిందు జెప్పంబడియున్నయవి. ఈగ్రంథమును జదివినమీద ఇందలి యుపయోగము అందరికి జక్కగ గోచరమగును.

చందాదారులకు రు. 1-2-0. ఇతరులకు రు. 1-8-0.

---

## అగస్త్యవైద్యము-4.

ఇందు దక్షిణదేశమున నభివృద్ధిగాంచిన యగస్త్యవైద్య సంప్రదాయము దాని ప్రాచీనత మొదలగునవి వివరముగ దెలియగలవు.

చందాదారులకు అణాలు 3. ఇతరులకు అణాలు 4.

# శల్యతంత్రము-౧.

ప్రథమభాగము.

(ఆయుర్వేదీయ శస్త్రచికిత్సాభ్యాసాదివిధి.)

శల్యతంత్రమును కనిపెట్టినరీతి, ప్రాచీనత, శస్త్రచికిత్సల స్వరూపము, యంత్రములు, శస్త్రములు, వానిని బట్టుకొనురీతి, వానిచే చేయదగిన శస్త్రకర్మభేదములు, బంధనములు, చరిత్రకారుల యభిప్రాయములు మొదలగునవి విపులముగ చర్చించబడినవి.

చందాదారులకు అణాలు 3. ఇతరులకు అణాలు 4.

---

# వస్తికర్మ-౨.

ప్రథమభాగము.

(ఇనిమా లేక పిచికారి.)

వస్తిచరిత్ర స్వరూపము అందు గొట్టముల భేదములు నిరూహ అనువాసన వస్తిభేదములు అందుజేరు వస్తుపరిమితి అర్హులు అనర్హులు వస్తివినియోగము ప్రచారము అభివృద్ధి మొదలగు విషయములను ఆంగ్లవైద్యమునందలి వస్తివిధమునకంటె నియ్యది అధికమని నిరూపించుట ఇత్యాది విషయములు గలవు. ముఖ్యముగ దేశీయవైద్యులు చూడదగినది.

చందాదారులకు అణాలు 3. ఇతరులకు అణాలు 4.

---

# ఆయుర్వేద(చరిత్ర)ము.

ఆయుర్వేదవైద్యము ఏకాలమునుండి ఆరంభమైనదియు, అందు ఏయే విషయములుగలదియు, వానివిభాగములును, అక్కాలమునగల శస్త్రవైద్యము యొక్క అభివృద్ధియు, ప్రకృతకాలమున భరతఖండమునందు ఆయుర్వేద మెట్లభివృద్ధికి దెచ్చుకొనవలసినదనియు నిందు చక్కగ చర్చింపబడియున్నవి.

చందాదారులకు అణాలు 3. ఇతరులకు అణాలు 4.



## ముద్రణలోనున్న గ్రంథములు.

# భేషజకల్పము.

ఇయ్యది యాంధ్రదేశమున వైద్యపుంగవులుగను కవిశిఖామణులుగను విఖ్యాతిగాంచిన శ్రీమాన్ - ముడుంబి. వేంకటాచార్యస్వామి ప్రణీతంబగు చక్కని వైద్యవిషయక పద్యగ్రంథము. ఇది యనేక వ్యాఖ్యలతోగూడి సంస్కృతమున వ్రాయబడి యుండు భేషజకల్పమను గ్రంథము ననుసరించి తేట తెనుగున వ్రాయబడియున్నది. ఇందు మానపరిభాషలు కషాయాది కల్పనములు ఓషధి సంగ్రహణము మొదలగు విషయములు విశదముగ వర్ణితములై యున్నవి. ఈగ్రంథమంతయు సంగ్రహముగ నేయున్నను వైద్యసాంకేతిక పద భూయిష్ఠముగ నుండుటచే నిక్కాలపు వైద్యసామాన్యులకందరకు సులభముగ దెలియునటుల లలితమగు తెలుగుపదముల టిప్పణి వ్రాసినాడను. ఆంధ్రభాష నెరింగిన ప్రతివైద్యునకీ గ్రంథము జ్ఞాననేత్రమువలె నుపయోగించును. ఈ డిసంబరుమాసాంతమునకు వెలువడును.

---

# శారీరక విభాగశాస్త్రము.

ఆంగ్లవైద్య విశారదులచే "అనాటమీ" అని వ్యవహరింపంబడు శారీరక విభాగశాస్త్రము అతి శీఘ్రముగ ముద్రణముగానున్నది. యిందు అస్థులు, కండరములు, సిరలు, స్నాయువులు, ధమనులు మొదలగువాని భేదములు వాని నిర్మాణము వాని కృత్యములు మొదలగునవన్నియు మిక్కిలి విపులముగ వర్ణితములు. ఆంధ్రభాషయందు ఇట్టి పుస్తకము నింతవరకు యెవరు నెరింగియుండరు. ఇట్టిగ్రంథము ఆంధ్రభాషలో నిదివరకు లేదు.

---

# నవనాథసిద్ధప్రదీపిక.

కొన్ని శతాబ్దములకు ముందు తక్కినవిద్యలన్నిటితోబాటు వైద్యశాస్త్రమునందును మిగుల ప్రఖ్యాతిగాంచిన "నవనాథసిద్ధుల" ను వైద్యశ్రేష్ఠులయొక్క చికిత్సాప్రక్రియలన్నియు ఆంధ్రమున పద్యరూపముగ పేరయమంత్రియను వైద్యవిశారదునిచే వ్రాయబడెను. ఇందు శైలి సులభముగను

విషయము మనోజ్ఞముగను వర్ణింపబడెను. తరుచుగ మన పల్లెటూరి వైద్యులు వైద్యప్రక్రియలనుగురించి చదువుచుండు పద్యము లిందులోనివే రైయుండ వచ్చును. యీ గ్రంథముయొక్క కొన్ని భాగముల స్వీకరించి మనవా రుప యోగించుకొను మన్నట్లగుపడుచున్నది. ఇట్టి మంచిగ్రంథ మాంధ్రసోదరుల కరంబులలంకరించిన మిగుల నుపయుక్తముగ నుండుననితలచి యనేక ప్రతుల సహాయమునంది యీ గ్రంథమును ముద్రించుచున్నాడను, ఇం దచ్చటచ్చట నుం డుక్లిష్టభాగములకు టిప్పణిగూడ వ్రాసినాడను. త్వరలో వెలువడును. గ్రంథముయొక్క ప్రతు లెవరియొద్దనైన నుండునెడల వానిని ముద్రణకు పూర్వమే మావద్ద కనిపించచో సరిచూచి విశేషాంశముల ముద్రింతును. అట్లు ప్రతినంపినవారికి ముద్రణముపూర్తియైనపిదప నొకప్రతినుచితముగ నీయబడును.

---

# చలిజ్వరము.

## (Malaria.)

| మధుమేహము. | విషూచి | రాజయక్ష్మ. |
|---|---|---|
| (Diabetes.) | (Cholera.) | (Consumption.) |

ప్రపంచమంతటను విరివిగవ్యాపించిన వ్యాధులు నాలుగని తెలియు చున్నది. అందు ౧. చలిజ్వరము. ౨. మధుమేహము, లేక బహుమూత్రము. 3. రాజయక్ష్మ. కలరా ఈనాలుగువ్యాధులను రూపుమాపుటకు పలుదేశముల యందును తగుప్రయత్నములు జరుగుచున్నయవి. ఇట్టి ప్రాణాంతకమగువ్యాధులను గురించి మనప్రాచీనమహర్షులు కనుగొనిన మార్గములు గ్రంథరూపముగ వెల్లడి బరుప ననేక మిత్రులచే కొన్ని వత్సరములకుపూర్వము ప్రేరితుడనైతిని. యిందు మన ఆయుర్వేదీయ ప్రక్రియా విభాగములనేగాక యూనాని ఆంగ్ల మతముల ననుసరించిన చికిత్సలు వారి యభిమతములను ఆయాదేశములయందు వారివారి స్వానుభవమునంగల ఔషధాద్యుపాయములనుకూడ జేర్చినాడను. వేదకాలము మొదలు నేటివరకును వ్యాధుల నెట్లు గనుగొనినదియు తన్నివర్త్యుపాయములును పథ్యనియమములును వానిచరిత్ర మొదలగునవియు చక్కగ "చలిజ్వరము" "మధుమేహము" "రాజయక్ష్మ" "విషూచి లేక కలరా" అను నీగ్రంథముల వివరింపబడియున్నవి.

ఈ నాలుగు పుస్తకములును అతిత్వరలో వెలువడును.



త్వరలో వెలువడును. త్వరలో వెలువడును.

# చరకసంహిత—సుశ్రుతసంహిత.

ఆయుర్వేదవైద్య సంప్రదాయములు యేమాత్రము దెలియక యిచ్చ వచ్చినట్లు వ్రాయబడిన తెనుగు టీకలవలెగాక సంప్రదాయ సిద్ధముగ అనేకతడవలు పాఠములు జెప్పియు జదివియు అనేక వ్యాఖ్యాతల యభి ప్రాయముల ననుసరించియు అనుభవజన్యమగు స్వాభిప్రాయములను జేర్చియు పులముగ తేటతెనుగున వ్రాయబడిన ఆంధ్రవ్యాఖ్యతోగూడిన చరక - సుశ్రుతములు విస్తారముగు నుపోద్ఘాతములతోడను ముద్రణము త్వరలో పూర్తి యై ఆంధ్రసోదరులకరంబు లలంకరించును.

అందు సుశ్రుతము యంత్రములు, శస్త్రములు, శారీరకసంబంధమగు ప్రసవసంబంధమగు చక్కని ప్రతిమలును జేర్చిన షుమారు మున్నూరు ప్రతిమలతోను కూడియుండును.

---

# శారీరము.

## Physiology. (ఫిజియాలజి)

ఇయ్యది చిరకాలముగ మా ఆయుర్వేదిక్ కాలేజియం దనాటమీ ఫిజియాలజీ బోధకులచే విరచితము. చర్మము, రక్తము, ఎముకలు, మాంస కోశము మొదలగువానిని బోధించు చిత్రప్రతిమలు షుమారు మున్నూరుగలవు.

ఆయా భాగములయందలి సాంకేతిక పదములకు ఆయుర్వేద వైద్యక సంస్కృతపదములును ఇంగ్లీషు పదములును వివరముగ సూచింపబడెను.

ఇంగ్లీషురాని ప్రతివారికిని మఱియు భాష తెలిసిన ప్రతిమనుజునికి మిక్కిలియుపయోగము. శైలిసులభము.

ఇట్టి గ్రంథమిదివరకు ఆంధ్రభాషయందు లేదు.

సంస్కృతాక్షరములతో ముద్రింపఁబోవు

# ఆయుర్వేద గ్రంథములు.

| | |
|---|---|
| ఆయుర్వేదసూత్రములు. | యోగానందనాథ విరచిత వ్యాఖ్యానసహితము. |
| భేడసంహిత. | మహర్షి భేడవిరచితము. |
| కల్యాణకారకము. | ఉగ్రాదిత్యాచార్య విరచితము. |
| యోగశతకము. | వరరుచివిరచితము (వ్యాఖ్యాసహితము) |
| ప్రశ్నోత్తరరత్నమాల. | అగ్నివేశ పునర్వసు సంవాదరూపము. |
| భేషజకల్పము. | చన్దనాచార్య వ్యాఖ్యాసహితము. |
| వాగ్భటమండనము. | పండితభట్ట నరహరివిరచితము. |
| చారుచర్య. | భోజమహారాజ విరచితము. |
| ఆయుర్వేదసారము. | రేవణసిద్ధవిరచితము. |
| ఆనందకందము. | మన్థానభైరవసిద్ధ విరచితము. |
| కాశ్యపసంహిత. | మహర్షి కశ్యపవిరచితము. (అతిప్రాచీనము) |
| శివతత్వరత్నాకరము. | కేరళిబసవరాజ విరచితము. |
| భేషజతర్క. | ప్రాచీనము. |
| రసప్రదీపము. | ప్రాచీనము. |
| నాడీతంత్రము. | ప్రాచీనము. |

మొదలగు గ్రంథములు అనేక గ్రంథముల సాహాయ్యమువలన నాయుర్వేదాశ్రమ పండితులచే జక్కఁగఁ బరిశోధింపంబడి ముద్రణమునకు సిద్ధముగ నున్నయవి. మఱియుఁ బైగ్రంథములుగాని యింక నితరవైద్య గ్రంథములుగాని యెవరివద్దనైన నుండినయెడల మాకార్యాలయమునకు దయతోఁ బంపిన వందనములతోనందుకొని మాపుస్తకములతో సరిమాచుకొని పంపెదను.

మఱియు ముద్రణానంతరము ముద్రితమగు నొక గ్రంథమునుగూడ నుచితముగ బంపెదను.

వైద్యరత్న, పండిత డి. గోపాలాచార్లు,

టెలిగ్రాఫ్ అడ్రసు "పండిట్" మదరాస్.

ఎ.వి.ఎస్., ఎ.ఎమ్.బి.,
ఆయుర్వేదాశ్రమం, జి. టి, మదరాస్.

ఆయుర్వేద ముద్రాయంత్రమున ముద్రితము, మదరాస్.

శ్రీరస్తు.

భరతఖండమునందలి కలకత్తా, బొంబాయి, బనారస్,
మొదలగు పట్టనములయందు జరిగిన చిత్రవస్తు మహాప్రదర్శనములయందు
బంగారు పతకములను, మొదటితరగతి యోగ్యతాపత్రములను
శ్రీ శ్రీ శ్రీ గద్వాలమహారాణిగారినుండి మహామారినివారకౌషధములకై
బంగారు పతకమును బొంది
శ్రీమత్పంచమజార్జిచక్రవర్తి సార్వభౌమునిచే "వైద్యరత్న" యను
బిరుదమునుబొందిన ఆయుర్వేదమార్తాండ, భిషఙ్మణి

## పండిత డి. గోపాలాచార్యులు, ఎ. వి. ఎస్.,

గారిచేత, శాస్త్రోక్తముగ తయారుచేయబడిన

# ఆయుర్వేదీయౌషధములు.

ప్రమేహభంజని:—మధుమేహము, బహుమూత్రము అను క్రూరవ్యాధులను బోగొట్టి, యెట్టియవస్థలోనయినను రోగికి శ్రమ నివారణమును కలుగజేయుటకు నిశ్చయమునయిన యౌషధము. ఈ యౌషధమువలన గుణమునుగాంచిన గొప్పవారనేకులు దీనివలన తమకు కలిగిన అధిక ప్రయోజనమును కృతజ్ఞతాపూర్వకముగ నొప్పుకొనుచున్నారు. వెల రు. 2—8—0.

వజ్రదంతచూర్ణము:—ప్రతిదినము దంతధావనము జేసినయెడల దంతములనుండి రక్తము కారకుండ జేసి, దంత సంబంధమగు నితరవ్యాధులను నిర్మూలముచేసి దంతమూలములకు మిగుల దారుఢ్యము గలుగజేయును.

డబ్బా 1-కి 4 అణాలు.

వృష్యయోగము:—వీర్యవృద్ధినిచ్చి బలమును కలుగచేయుటయందు ఉత్తమోత్తమమయినది. మెదడునకు మెదడునందుండు నరములకును ప్రధానాద్యవయవములకును పటుత్వమును, రక్తవృద్ధిని, దృఢబలమును కలుగజేయుటయందిది సంజీవివంటిది. వెల డబ్బా 1-కి రు. 1—0—0.

పూజ్యపాదవటి:—నరముల నొప్పులను నరముల ఈడ్పులను పక్షవాతములను, చచ్చువాతములను, నిర్మూలముచేయును. హృదయమునకు మిక్కుటమగు బలమును గలుగజేయును. వెల సీసా - 12 - అణాలు.

పంచానన లేపము:—ఈ యౌషధము తామరను శుభ్రముగ పోగొట్టి విడవకుండ నుపయోగించినయెడల, తిరిగి యెప్పటికి పొడచూపకుండ చేయును.
వెల డబ్బా 1-కి 8-అణాలు.

సుఖవిరేచనవటి:—మాత్ర మినపగింజకంటె నధిక ప్రమాణముండదు అసహ్యము లేకుండ సేవించదగినది. మలబద్ధకమును నివారించును. పశిబిడ్డలు కూడ నుపయోగింపనగును. వెల సీసా 1-కి 8-అణాలు.

అజీర్ణ పంచాననము:—అజీర్ణమువల్ల కలిగెడు అనేక వ్యాధులలో జ్వరము, నిద్రలేకపోవుట, రొమ్ములో బరువు, నిస్త్రాణ, బలహీనము, కడుపు నొప్పి యనునవి పోగొట్టుటకు రాజౌషధము. వెల డబ్బా 1-కి రు. 1.

తాంబూలవటి:—ప్రతిదినము తాంబూలముతో నుపయోగించుట కుద్దేశింపబడినది. మిక్కిలి బలమును కలుగజేయుటయే గాక, తాంబూలమునకు రుచిని పుట్టించి నోటిదుర్గంధమును పోగొట్టి, కంఠనాళములకును స్వరమునకును జీర్ణశక్తికిని సహాయముచేయును. 50 మాత్రలుగల సీసా 8-అణాలు.

కేశప్రసాదన తైలము:—శిరస్సు చల్లపడునట్లు చేసి వెంట్రుకలు ఊడిపోకుండ పెరుగుటను వృద్ధిచేసి, అకాలమున నెరవకుండునట్లుచేయును. మెరుగునూనెలకు బదులు దీని నుపయోగించుటచే కలిగెడు లాభము అసదృశము. వెల సీసా 1-కి రు. 1.

భృగువటి:—రెండురోజులలో సెగరోగములను పోగొట్టి మర్మస్థానమునుండి విషజల స్రావము నాపును. దీర్ఘకాలమునుండి బాధింపుచున్న వ్యాధియందు వారముదినముల సేవవలన రోగిని మిక్కిలి మంచిస్థితికి తెచ్చుట నిస్సంశయము. వెల 24 మాత్రలుగల సీసా 1-కి రు. 1—8—0.

చంద్రకల:—ఒంటికణతనొప్పులు, అన్ని విధములగు తలనొప్పులు, పడిశము, రొమ్ముపడిశము, కళ్లె, దగ్గు, సామాన్యవాపులు, కీళ్ళవాపులు మొదలగు వాటియందు దీనినిరుద్దినతోడనే, బాధ మాయమగును. ఇది ప్రతి యింటనుండదగిన కుటుంబౌషధము. వెల బుడ్డి రు. 0—8—0.



అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమగు నొప్పులను, ఇతరజబ్బులను, రజోగర్భాశయములు చెడుటవలన నేర్పడినవ్యాధులను మొదలంట రూపుమాపుటలో నిస్సందియము. వ్యాధినివారణమయినపిదప గర్భోత్పత్తియు సుఖప్రసవమును ఈ యౌషధ సేవవలన నేర్పడుచున్నవి. వెల సీసా 1-కి 12-అణాలు.

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణములచేతను, చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. కురుపులు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను నిర్మూలము జేయును, నోటిపూతలను, అపుడపుడువచ్చు కండ్లకలకను బోగొట్టును.
వెల బుడ్డి రు. 2—8—0.

అబలాసంజీవిని:—(స్త్రీలకుగలుగు మదమూర్ఛలకు సిద్ధౌషధము) యువతులగు స్త్రీలకు ననేక కారణములచే గలుగు అపస్మారములను, మూర్ఛలను, గర్భాశయదోషములను, పలువిధ మనోవికారములను, బోనణచును. గర్భిణీ స్త్రీలు దీనిని సేవించిన గర్భాశయమునకు మిక్కిలి బలమును, సుఖప్రసవమును, గలుగంజేయును, మఱియు, ఇయ్యది స్త్రీలకేకాక మనుజసామాన్యమున సంభవించు మూర్ఛలను అపస్మారములనుకూడ నశింపజేయును.
వెల బుడ్డి రు. 1—8—0.

వృశ్చికదంశ నివారిణి:—తేలుకుట్టినచోట దీనిని రుద్దినయెడల, 5 నిమిషములలోనే కుట్టినచోటకూడ బాధలేకుండునట్లు జేయునని అనేకవేల మహనీయులు గొనియాడుచున్నారు. వెల బుడ్డి 0—8—0.

జంబీరరసాయనము:—(పైత్యములకు మంచిది.) నోట నీళ్లూరుట, తలతిరుగుట, రొమ్మునొప్పి, రొమ్ములోమంట, కడుపులో త్రిప్పుట, వాంతియగుట, పసరువెళ్లుట—ఈ మొదలగు పైత్యవికారములకు మిగులమంచిది. మఱియు, పైత్యాజీర్ణములకు, మిక్కిలి గుణకారి. వెలబుడ్డి రు. 0—8—0.

చ్యవనప్రాశన:—ఉబ్బసము దగ్గులను, క్షయదగ్గులను, సామాన్యపు పొడిదగ్గులను, రొమ్ముపడిశము వలన కఫము జాస్తిగానుండుటను, నివర్తి జేయును. రొమ్మునకు, ఊపిరితిత్తులకు బలమును కలిగించును. క్షయరోగులంతటివారి కసమానపుష్టిని శరీరమునకు శక్తినికలిగించును. బాలురను, వృద్ధులు

నగూడ సేవించదగును. బలమునకు దీనికొను చాపనూనెకంటె (Cod liver Oil) వేయిరెట్లు పనిజేయును. ఉబ్బసమువగయిరాలను రాకుండ కాపాడును.

వెల టిన్ను రు. 2—8—0.

అశ్వనివటి:—ప్రతిదినము వచ్చెడి జ్వరములను, దినమువిడిచి దినము వచ్చెడి జ్వరములను, వర్షాంతములవరకు విడువని జ్వరములను, బల్లలతోకూడిన జ్వరములనుకూడ నతిశీఘ్రములో మాయము జేయును. వెల బుడ్డి రు. 0-12-0.

మకరధ్వజ:— రోగసామాన్యములను రాకుండ జేయుటయందును, అనేకకారణములచేత బలహీనతనొందిన వారికి బలమును కలుగజేయుటయందును, హిందూవైద్యశాస్త్రమున నింతటి ఖ్యాతిగలమందు వేరొకటిలేదు. నియ్యది, బంగారు మొదలగు మిక్కిలి విలువగల పదార్థములచేత తయారు చేయబడినది. వెల తు 1-కి రు. 24—0—0.

7 డోసులమందు రు. 1—0—0.

సిద్ధ మకరధ్వజ:—పై మందువలనే, అత్యధికమగు బలమును, మెదడుకు నరములకు శక్తిని కలిగించును. మఱియు నపుంసక దోషములనుకూడ బోగొట్టును. నియ్యది, ముత్యములు, బంగారు, మఱియు యితర లోహములతో చేయబడిన యమూల్యౌషధము. వెల తు 1-కి రు. 80—0—0.

7 రోజులమందు రు. 5—0—0.

నారాయణతైలము:—పక్షవాతములు, చచ్చువాతములు, కీళ్ళనొప్పులు, వాపులు, శిరోవాతములు, దీనిని పైన రుద్దుటచేత నిర్మూలము చేయును. వెల బుడ్డి రు. 2—8—0.

నాడీవ్రణాంతక:— నారికురుపులకు వజ్రాయుధమువంటిది. గొప్పవారనేకులు దీనిని యుపయోగించి దీనిపేరు సార్థకమనిరి.

వెల బుడ్డి రు. 0—12—0.

మాతులుంగరసాయనము:—(గర్భిణీ స్త్రీలకు సంజీవి) గర్భిణి స్త్రీలకు అనేక కారణములచే సంభవించు వాంతులు మొదలగు వ్యాధులను, బలహీనమును బోనణచును. మఱియు గర్భాశయమునకు బలమును కలుగజేయును. అధికప్రయాసచే ప్రసవించెడి స్త్రీలకు, బాధయనునది దెలియకనే సులభముగ ప్రసవముజేయుటలో, గర్భిణి స్త్రీపాలిటికి సంజీవనియిదియే.

వెల బుడ్డి రు. 1—8—0.



వ్రణదోషణి:—గజ్జి, చీడ, పాసినపుండ్లు, కాలినపుండ్లు, వీనిని నిస్సంశయముగ నిర్మూలము జేయును. వెల డబ్బా రు 0—4—0.

వసంత కుసుమాకరం:—బహువిధ మూత్రవ్యాధులకును, మూత్రమండలిగల తీపు దోషములకును, ఆర్యవైద్యశాస్త్రమున సుత్తమతమౌషధమని ఘంటాపథముగ జెప్పంబడుచున్నది. మఱియు, మధుమేహ బహుమూత్రవ్యాధులచే గలుగు రాచ కురుపులను రాకుండజేయును. గుండెకాయకును, నరములకును, బలమునిచ్చుటలో దీనికి సరిపోల్చుటకు వేరొకయౌషధము మాకు గోచరముగాకున్నది.

వెల తు 1-కి రు. 30—0—0; 7 రోజులమందు రు. 5—8—0.

ఆత్రేయవటి:—కీళ్ళనొప్పులు, సవామేహవాతనొప్పులు, కీళ్ళవాపులు మొదలగు వానిని, విడువకుండెడు దీర్ఘకాలపు నొప్పులనుకూడ రూపుమాపును. వెల బుడ్డి రు. 0—12—0.

బాలసంజీవనివటి:—ఈ మాత్రలను ప్రతి నిత్యము రేపుమాపువకటి చొప్పున యుపయోగించిన, అజీర్ణములు, దోమువిరేచనములు, జలుబు, దగ్గు, జ్వరము, మొదలగునవి రాకుండయుండును. వచ్చిన నిర్మూలము జేసి ఆరోగ్యమును గలిగించును. పసిబిడ్డల సంరక్షణకుగాను ప్రతికుటుంబమున నుండదగినది.

వెల 50 మాత్రలుగల సీసా 1-కి రు. 0—8—0.

విచిత్రరత్నలేపం:— చాలాకాలమునుండి పీడించెడు సవాయిపుండ్లు, కొరుకుపుండ్లు, భగందర వ్రణములు, గండమాలా వ్రణములు, ప్రధానావయవమందలి వ్రణసామాన్యములు, స్త్రీల మర్మస్థలములయందలి వ్రణములు, మేహవ్రణములు, మొదలగువానిని శీఘ్రములో గుణము జేయును.

వెల డబ్బా 1-కి రు. 1—8—0.

కదళీకందపాకం:—రక్తవిరేచనములను, నోటివెంట, ముక్కువెంట పండ్లవెంట రక్తముపడుటను, రక్తవమనమును, రక్తకుసుమమును, శరీరతాపమును, ఎదురుమ్రొమ్ము అరకాళ్లు అరచేతుల మంటలను, మూత్రనాళమందలి పోట్లు మంటలను బోనణచును. సెగరోగులకుగల మూత్రపు చురుకునకును చాలామంచిది. పసిబిడ్డల కారకములకు సంజీవనియె!

వెల టిన్ను 1-కి రు. 1—8—0.

మృగమదవటి:—కస్తూరి మాత్రలుగల ఒక ఈసీసా ప్రతికుటుంబములో నుండవలసియున్నది. సకాలములో నీ మాత్ర లుపయోగింపబడిన యెడల జ్వరమును రాకుండ జేసికొనవచ్చును, మఱియు జలుబు, రొమ్ము పడిశము, సన్నిపాతములను బోగొట్టును. వెలసీసా 1.కి రు 1.

సిద్ధగంధక రసాయనమ్:—రక్తశుద్ధిని చేయుటయందీ యౌషధము నంగల అత్యద్భుతమగు గుణమునుబట్టి చర్మవ్యాధులు కొద్దిరోజులీ యౌషధ సేవవలన నివారణమగుచున్నది, ఏడుదినముల యౌషధమునకు వెలరు. 2-8-0

వాశారిష్టం:—జలుబుతో కూడినట్టిగాని, జలుబులేనట్టిగాని ఉబ్బసములను నశింపజేయును. క్షయరోగులకు, రొమ్ముపడిశములకు, ఊపిరితిత్తులకు జేరిన ప్రతివ్యాధికిని, రక్తపిత్తమునకును, రత్నమువంటిది
వె. బుడ్డి రు. 1—0—0.

సారణపాకం:— రక్తముతో కూడిన మూలశంఖను అత్యద్భుతముగా కుదుర్చును. మఱియు మొలలతో కూడిన మూల జాడ్యమును కొంతకాలము సేవించిన నివర్తిజేయగలదు. వెల టిన్ను రు. 2—0—0.

స్వర్ణక్రవ్యాదరస:— చిరకాలమునుండియున్న అజీర్ణ వాతములకు అమ్లపైత్యములకు అసమానమైనది. కడుపుబ్బరములను, పులితేపులను, బోగొట్టును. 7 రోజులమందు రు. 4—0—0.

స్వర్ణవంగం:—శుక్లనష్టములకు, స్వప్నస్ఖలనములకు, సంజీవివంటిది. మఱియు చిరకాలపు శగరోగములను ధ్వంసముచేయును.
7 రోజులమందు వెల రు. 4—0—0.

చందనబలాలాక్షాతైలము:—ఉబ్బసరోగము, క్షయరోగము, పురాణ జ్వరములు, పాండు, తలనొప్పులు, శిరోవాతములు, శరీరతాపము,—ఊపుకు— ఇవియన్నియు, ఈతైలముచే నొకటిరెండుతడవలు అభ్యంజనము చేసుకొనిన గుణమగును. వెల బుడ్డి రు. 2—0—0.

ఖండకూశ్మాండలేహ్యము:—ఎండిపోవు శరీరస్వభావముగల బిడ్డలకు పెద్దలకును మాంసమునకు పుష్టిజేయును. క్షయము, ఉబ్బసము, పొడిదగ్గు, కలవాళ్లకు మిగుల మేలుజేయును. ఊపిరితిత్తులకు మంచి బలమును గలుగజేయును. వెల టిన్ను 1-కి రు. 2—8—0.

# వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు,
## ఎ. వి. ఎస్., ఎ. ఎమ్. బి., వారి

## జీవామృతము.

హిందూదేశమందలి మంచిమూలికలచే
తయారుచేయబడినది.

రక్తమును వృద్ధిజేయును
మేహవాతనొప్పులను బోగొట్టును
అన్నివిధములగు బలహీనములను అణచును
పాండురోగులకు మంచిది
గుండెదడను నివారణజేయును
గర్భకారకములను దురుమును
బాలులకు గర్భిణీలకు నుత్తమము
చనుబాలను వృద్ధబరచును
మూర్ఛలకు మంచిది
మెదడుకు బలము గలుగజేయును
నరములకు శక్తిని హెచ్చించును
విద్యార్థులకు ప్రాణమిత్రము
ప్రాణశక్తిని హెచ్చించును
క్షయరోగులకు మిగుల మంచిది
కాసరోగులకు అమృతము
గుండికాయకుమిక్కిలి బలమునిచ్చును
ఊపిరి తిత్తులకు అధిక బలముజేయును
ఉబ్బసరోగులకు మిగులహితము

వెలబుడ్డి 1-కి రు. 3-0-0.

12 బుడ్లు వెల రు. 34-0-0.

ప్యాకింగు పోస్టేజి వేరుగా
నివ్వవలెను.

## అమృతామలకతైలం

శిరస్సునకండ్లను సర్వదా కాపాడును
అన్నివిధ శిరోరోగములనుబోగొట్టును
పార్శ్వనొప్పులను దూరముజేయును
కణతనొప్పులను నిర్మూలముజేయును
పీనసరోగముల రానివ్వదు
మెదడుకు బలము జేయును
కర్ణరోగములను నశింపజేయును
కండ్లకు చలువజేయును
అపస్మారముల దూరముజేయును
తలనరములకు బలమునిచ్చును
నేత్రరోగములకు హితము
మూర్ఛలను బోగొట్టును
తలచుండును బోనణచును
వెంట్రుకలను నెరయకుండజేయును
విద్యార్థులకు సర్వదా హితము
వెంట్రుకలను పట్టుకుంచవలెబెంచును
యోచనజేయువారికి మిక్కిలి హితకరము
మాడుపోట్లను నిర్మూలము జేయును
చర్మరోగులకు మంచి జేయును
తలమంటలను మాన్పును
అధికనిద్రను తగ్గించును
నిద్రలేమిని బోగొట్టును [సును
దీనిగుణములను అనుభవజ్ఞులకు దెలు

వెల బుడ్డి 1-కి అణాలు 12.

# వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లు

ఎ. వి. ఎస్. ఎ. ఎమ్. బి., వారి

## ప్లేగుమందులు.

**మహామారి (ప్లేగు) నుండి ఎంతమాత్రము భయములేదు**

శ్రీ గద్వాల మహారాజుగారి మెప్పుచే బంగారు పతకమును బొందిన మాప్లేగు మందులను గడచిన పదునాలుగు వత్సరములుగ బర్మాలోను ఇండియాయందలి పలుభాగములయందును వుపయోగించి అనేక ప్రాణులు సుఖము బొందిరి.

ప్లేగుగల ప్రదేశముల దీనిని మేము చెప్పుప్రకారము సేవించుచుండిన ప్లేగుబాధ యెంతమాత్రము బాధించదు. చిన్నలు, పెద్దలు, గర్భిణి స్త్రీలకు కూడా నుపయోగించవచ్చును.

### హైమాదిపానకం.

పెద్దసీసా 1-కి రు. 1—0—0
చిన్నసీసా 1-కి 0—10—0

### శతధౌతఘృతం.

పెద్దసీసా 1-కి రు. 0—12—0
చిన్నసీసా 1-కి 0—8—0

## కలరామందులు.

మాకలరామందులు అనేక మ్యునిసిపాలిటీల వారిచేత బొగడబడి యున్నవి.

ఈరాజధానిలో నీకలరావ్యాధికై నుపయోగించెడు మందులలో నెల్ల మాకలరామందులు శ్రేష్ఠమైనవని ఖ్యాతి వహించెను.

మామందులుకలచోట కలరా లేదనియే నమ్మవచ్చును. మేము అనేకవేల జనులకు యిచ్చిచూచి దీనిమహిమను దెలిసికొనియున్నాము - అనుట అతిశయోక్తిగా నెంచకూడదు. పశిబిడ్డలు మొదలు పెద్దలకును, గర్భిణీస్త్రీలకు కూడా నుపయోగించనగును. ఇతర మందులవలె మాత్రము బంధించుట మొదలగు దుర్గుణములులేవు.

కర్పూరాద్యరిష్టం 0-8-0 }
విషూచిసంజీవని 0-4-0 } అ. 1[2]

ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

**ఆయుర్వేదాశ్రమం, జి. టి. మదరాస్.**

END OF TITLE